సమావేశము - IV
వాల్యూము - III
నెం. 4

వెల : రూ. 41-00
30 మార్చి, 2016
బుధవారం,
(శక సం. 1937,
చైత్రం - 10)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

1. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ... 1

2. లఘు చర్చలు :

1. రాష్ట్రంలో కరవు పరిస్థితి మరియు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో త్రాగునీటి సమస్య గురించి ... 1

2. విద్యా విధానం గురించి ... 46

3. ప్రభుత్వ బిల్లు : ... 77

2016, తెలంగాణ రాష్ట్ర (చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారులు) రుణ సహాయము కొరకు కమీషను బిల్లు (ప్రతిపాదించబడినది)

4. లఘు చర్చ (కొనసాగింపు) : ... 77

2. విద్యా విధానం గురించి

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - పదహారవ రోజు)

## బుధవారం, మార్చి 30, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Please resume your seats.

All the papers are laid on the Table of the House.

### సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

1. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Revenue Sector*** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on the ***Local Bodies*** for the year ended 31st, March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India on the ***Economic Sector*** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India on the ***General and Social Sector*** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***Public Sector Undertakings*** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India on ***State Finances*** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

7. A copy in each of the Report of the Comptroller and Auditor General of India on the ***Finance Accounts*** for the year 2014-15 (1st April to 1st June, 2014) pertaining to Government of Andhra Pradesh, as required under Article 151 (2) of the Constitution of India.

8. A copy in each of the Report of the Comptroller and Auditor General of India on the ***Finance Accounts*** for the year 2014-15 (02nd June, 2014 to 31st March, 2015), as required under Article 151 (2) of the Constitution of India.

9. A copy in each of the Report of the Comptroller and Auditor General of India on the ***Appropriation Accounts*** for the year 2014-15, as required under Article 151 (2) of the Constitution of India.

### లఘు చర్చలు

### 1. రాష్ట్రంలో కరవు పరిస్థితి మరియు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో త్రాగునీటి సమస్య గురించి

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల గత సంవత్సరం కానీ, ఈ సంవత్సరం కానీ, తీవ్రమైన కరవు పరిస్థితుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరమైతే కరవు మండలాల గుర్తింపు కానీ, కరవు సహాయక చర్యలు చేపట్టడం కానీ, పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పక తప్పదు. వీటికి తోడు ఈ సంవత్సరం సెప్టెంబరులోపు రావలసిన వర్షపాతం నైరుతి ఋతుపవనాలు రాకపోవడంతో, కరవు మండలాలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయాన్ని పొందడానికి చర్యలు చేపట్టలేని పరిస్థితుల్లో, గత శాసనసభలో ఆనాడు మీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 30 తేదీనాడు చర్చించడం జరిగింది. ప్రభుత్వం కరవు మండలాలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని, వెనువెంటనే కరవు మండలాలను గుర్తించాలని చర్చించిన తదుపరి, ప్రభుత్వం స్పందించి నవంబరు నెలలో కరవు మండలాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కరవు మండలాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయాన్ని అర్థించి

ఉంటే, మన రాష్ట్రానికి రూ.3వేల,69కోట్లు కావాలని మనం కోరితే, కేంద్రం రాష్ట్రానికి ప్రకటించింది రూ.791కోట్లు మాత్రమే. మనం ఇన్‌టైమ్‌లో స్పందించి ఉంటే, Definitely we have got more grants from the Government of India. నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, మహారాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల,50కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 2వేల,33కోట్లు, కర్ణాటక రూ.15వందల, 40కోట్లు, వెస్ట్ బెంగాల్ రూ.11వందల, 4కోట్లు, ఛత్తీస్ గఢ్ రూ.925కోట్లు, దేశంలోని కరువు పీడిత రాష్ట్రాలన్నీ కూడా తగు సమయంలో స్పందించి కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయాన్ని అర్థించడంతో వారికి కావలసిన మేరకు నిధులు సమకూర్చడం జరిగింది. కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో కరువు మండలాల గుర్తింపులో తగిన సమయంలో స్పందించకపోవడంతో ఈ రోజు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నామని చెప్పక తప్పదు. మిమ్మల్ని ప్రత్యేకంగా కోరేదేమంటే, ఒక విషయం కరువు మండలాల గుర్తింపు, రెండవ విషయం గుర్తించిన కరువు మండలాల్లో ప్రభుత్వం చేపట్టవలసిన సహాయక చర్యలు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను గుర్తించడంలో తగు సమయంలో స్పందించకపోవడంతో రాష్ట్రంలోని 443 మండలాలకు గాను, కేవలం 231 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించడం జరిగింది. ఈ మండలాలకు ఇంత వరకు త్రాగునీటికి నామమాత్రంగా నిధుల విడుదల చేయడం జరిగిందే తప్పా, అటు పశుగ్రాసాన్ని కానీ, పశువులకు నీటిని సమకూర్చడంలో కానీ, ఇన్‌పుట్ సబ్సిడీ కానీ, ఎఆర్‌ఈఎస్ రైతాంగానికి రైతు కూలీలకు పని కల్పనలో కానీ, ఏ రకంగా చొరవ చూపించకపోవడం వల్ల ప్రభుత్వం పట్ల ప్రజల్లో నిరుత్సాహం, ప్రభుత్వం పట్ల ఉన్న విశ్వాసం సన్న గిల్లుతుందని చెప్పక తప్పదు. గత శాసనసభలో సెప్టెంబరు 30 తేదీనాడు చర్చించినప్పుడు వ్యవసాయ శాఖామాత్యులు ఇచ్చిన స్టేట్‌మెంట్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో నిరంతర అనావృష్టి పరిస్థితుల వల్ల 50శాతం మేర వర్షాభావ పంటలు ప్రభావితమయ్యాయి. నిజామాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యధిక మండలాల్లో వర్షపాతం లోటు వల్ల 75 శాతం మేర పంటలు దెబ్బ తిన్నాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాతం అత్యల్పంగా ఉన్నందున పంట తీవ్రంగా ప్రభావితమై నూటికి నూరు శాతం దెబ్బతిన్నాయన్నారు. కరీంనగర్, నల్గొండ జిల్లాలకి సంబంధించి 50శాతం మేరకు వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతినడం జరిగిందని మీరే పేర్కొన్నారు. కరువు సహాయక చర్యలు ఏ విధంగానూ చేపట్టలేదు. కరువు మండలాల ప్రకటనతో ప్రజల్లో విశ్వాసం నింపవచ్చనుకుంటే...

**10.10 ఉ.** మీరు ఆ కార్యక్రమాలను చేపట్టే విషయంలో ఈ రోజు కరీంనగర్, నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న సభలో మాట్లాడుతూ కరువు మండలాల ప్రకటన అనేది కొన్ని మార్గదర్శకాలకు అనుగుణంగా చేయడం జరుగుతుందని చెప్పారు. అది నిజం. మనం ఏ మండలాన్ని బడితే ఆ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించరాదు. దానికి కొన్ని మార్గదర్శకాలు కేంద్రప్రభుత్వం యొక్క సూచనలు అవసరం. దానికి అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టే మార్గదర్శకాలు ఈ రెండింటిని జోడించి మీరు జిల్లా కలెక్టర్‌కు గైడ్ లైన్స్ ఇస్తారు. జిల్లా కలెక్టర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గైడ్‌లైన్స్‌కి అనుగుణంగా మాత్రమే నివేదికలు రూపొందించడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాకు సంబంధించి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని 40 మండలాలకు సంబంధించి నివేదిక రూపొందిస్తారు. నేను వీటి లిస్ట్ చదవాలంటే సమయం సరిపోదు ఈ 40 మండలాల్లో 25శాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. కొన్ని మండలాల్లో మైనస్ 30, 40శాతం వరకు వర్షపాతం నమోదు అయింది. ఈ మండలాలను కరువు మండలాలుగా గుర్తించి పంట విస్తీర్ణతను, పంట దిగుబడిని పరిగణనలోకి తీసుకొని నివేదికలను రాష్ట్రప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. 40 మండలాల్లో 21 మండలాలు శ్రీరాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఉండడంతో దానికి assured source of irrigation కలిగి ఉందనే భావనతో ఆ 21 మండలాలను ప్రక్కన పెట్టి కేవలం 19మండలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యమని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇన్‌పుట్ సబ్సిడిని షేర్ చేయవలసి ఉంటుంది. ఈ విధంగా షేర్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకుంటోంది. 21 మండలాలను మీరు గుర్తించకుండా ప్రక్కన పెట్టారు. ఆర్థిక శాఖామాత్యులు పెద్దలు ఈటెల రాజేందర్ గారు కూడా జిల్లా ప్రజా పరిషత్ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా ప్రజా పరిషత్ రాజకీయాలకు అతీతంగా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ గారు Repeatedly he has sent a Report to the Government. కలెక్టర్‌గారు అనునిత్యం క్షేత్ర పర్యటనలు చేస్తుంటారు కాబట్టి క్షేత్ర స్థాయిలో ఈ 21 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి రాష్ట్రప్రభుత్వానికి

నివేదికలు అందించారు. నేను లిఖిత పూర్వకంగా ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక శాఖా మంత్రిగారికి, వ్యవసాయ శాఖా మంత్రిగారికి లేఖలు రాశాను. వారి నుంచి ఎటువంటి స్పందన లభించలేదు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం "We are really surprised ...." ప్రాజెక్టులల్లో నీళ్లు లేని పరిస్థితులల్లో దాన్ని అస్యూర్డ్ సోర్స్ ఆఫ్ ఇరిగేషన్ క్రింద మీరు ఎట్లా పరిగణిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. Even Advocate General found a mistake therein. దాన్ని పునః పరిశీలన చేస్తామని చెప్పారు. They have ordered, "We thus hope and trust that the Committee shall take a decision within 3 weeks from today and communicate the same to the petitioner. We hope that the Committee shall not reject the prayer in the Representation on technical ground and shall verify whether Irrigation Projects in these Mandals have water. ఈ ప్రాజెక్టులకు నీరు చేరుతుందా లేదా అనేది వాస్తవంగా పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని పేర్కొనడం జరిగింది. యావత్ రాష్ట్రం ఈ రోజు మనల్ని చూస్తుంది. ఈ రోజు కరువుపై చర్చ జరుగుతుందంటే వాస్తవంగా ప్రభుత్వం యొక్క స్పందన ఏ విధంగా ఉండబోతుందని, ప్రజలు మన శాసనసభ వైపు చూస్తున్నారు.

ప్రస్తుతం రైతాంగం పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఇంత తీవ్రమైన అంశం సభలో చర్చిస్తుంటే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో లేరు. వారు సభలో ఉంటే బాగుంటుంది. త్రాగు నీటికి సంబంధించి రూ.50కోట్లు విడుదల చేశామని స్వయంగా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ విపత్తు నిధి నుంచి త్రాగునీటికి రిలీజ్ చేసింది కేవలం రూ.50కోట్లు. ముఖ్యమంత్రిగారు నిన్న సభలో రూ.33కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు. ఏ లెక్కను పరిగణలోకి తీసుకోవాలో మాకు తెలియడం లేదు. త్రాగునీటితోపాటు పశువులకు పశుగ్రాసం, నీటితొట్లెలు కూడా ప్రధానమైనవి. ఎక్కడైతే నీళ్లు అందుబాటులో ఉంటాయో, అక్కడ మాత్రమే పశువులకు తొట్టెలు కడతామని చెబుతున్నారు. ఇది వినడానికి చాలా ఆశ్చర్యంగా ఉన్నది. అది కూడా ఎన్ఆర్ఈజిఎస్ నిధి నుండి కడతామంటున్నారు. National Rural Employment Guarantee Scheme నుంచి రూ.40వేలు, రూ.50వేలతో ఎక్కడ నీరు అందుబాటులో ఉంటుందో అక్కడ మాత్రమే పశువులకు తొట్టెలు కడతామంటే ఎలా? పశువుల పట్ల మీరు ఇంత నిర్దయతో ఉండడం చాలా దురదృష్టకరం. త్రాగు నీరు అందరికి ప్రధానమైనది. దానితోపాటు పశువులకు నీటి సౌకర్యం కల్పించడం, పశు గ్రాసం కల్పించడం ప్రధానమైనది. పశువుల నీటి తొట్టెలకు సంబంధించి ప్రభుత్వం ఇంతవరకు ఒక్క రూపాయిని కూడా విడుదల చేయలేదు. నీటి సమస్య పరిష్కారం కావాలంటే జిల్లాకు రూ.100కోట్లు విడుదల చేయాలి. రాష్ట్రంలో పది జిల్లాలు ఉంటే కనీసం వెయ్యి కోట్లరూపాయలు విడుదల చేస్తే కొంత మేరకు త్రాగు నీటి సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే పశువుల నీటికి సంబంధించి జిల్లాకు ఒక రూ.10కోట్లు కేటాయిస్తే బాగుంటుంది. 10 జిల్లాలకు రూ.100కోట్లు ఖర్చు అవుతాయి. పశువులకు నీటి సదుపాయం ఏర్పాటు చేయాలంటే అందుకు బోర్ వెల్ కావాలి, మోటర్లు కావాలి, నీటి తొట్టెలు కావాలి. ఇవన్నీ కావాలంటే దాదాపు లక్షల ఖర్చు అవుతుంది. త్రాగునీటిని, పశువులకు గ్రాసం, నీటిని కల్పించకుండా ప్రభుత్వం ఏమి చేస్తుంది. ఇన్‌పుట్ సబ్సిడిని కేంద్రం విడుదల చేయడం జరగలేదు. కేంద్రం విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటుందా లేదా? ఇన్ పుట్ సబ్సిడి గురించి ప్రభుత్వ ఆలోచన విధానం ఏమిటి? కరువు మండలాలుగా ప్రకటింపబడిన మండలాలల్లో విధిగా రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడిని విడుదల చేస్తే బాగుంటుంది. కరువు మండలాలను ప్రకటించి నాలుగు మాసాలు గడుస్తున్నది. ఈ నాలుగు మాసాలలో రైతులకు పంట నష్ట పరిహారాన్ని విడుదల చేయలేదు.

**10.20 ఉ.** కరువు మండలాల ప్రకటన అనేది కేవలం ప్రకటనలకే పరిమితం అయితే దాని వల్ల ప్రయోజనం ఏమి ఉంటుంది? కరువు మండలాల ప్రకటనతో వచ్చేదేముంది, పోయేదేముంది అని ముఖ్యమంత్రి గారు స్వయంగా పేర్కొనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రైతాంగానికి శాశ్వతంగా నీటి సౌకర్యం కల్పించడానికి ప్రయత్నం చేయాలి. శాశ్వత ప్రయోజనాల ప్రయత్నాన్ని నేను కాదనడం లేదు. శాశ్వత ప్రయోజనాలు నీటి సౌకర్యం ఉన్నప్పటికీ, ప్రాజెక్టులలో నీరు చేరుకోలేని పరిస్థితులలో రైతాంగము ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా మాత్రమే కరువు మండలాలను గుర్తించడం జరుగుతుంది. అటువంటి పరిస్థితులలో రైతాంగాన్ని ఆదుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి): అధ్యక్షా, జీవన్‌రెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. వారు మాట్లాడే తీరు బాగోలేదు. వారు కొన్ని వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది. నిన్ననే ముఖ్యమంత్రి గారు హౌస్‌లో ప్రకటించారు. ఒకసారి కరువు మండలాలను ప్రకటించిన తరువాత ముందస్తు రాయితీ, (ఇన్‌పుట్

సబ్సిడీ) అనేది మళ్లీ వేసుకునే పంటకు ముందు పెట్టుబడి క్రింద కొంత డబ్బు ఇస్తారు. ఇన్‌పుట్ సబ్సిడీ అంటే నష్టపరిహారం కాదు. నష్టపరిహారం ఇచ్చేది ఇన్స్యూరెన్స్ కంపెనీలు. ముందస్తు రాయితీ అనేది కొన్ని గైడ్ లైన్స్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితి. వచ్చే పంట కోసం పెట్టుబడి పెట్టడానికి రైతుకు ఇచ్చే మొత్తమే ఈ ఇన్‌పుట్ సబ్సిడి. దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్ననే క్లారిటీ ఇచ్చారు. ముందే ఎంతమందికి ఎన్ని ఎకరాలకు పంట నష్టపరిహారం జరిగిందో వారందరికి ఇన్‌పుట్ సబ్సిడి నూటికి నూరు శాతం ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా, 2016 ఖరీఫ్ కంటే ముందే ఇస్తామని సభలో ప్రకటించారు.

జీవన్‌రెడ్డి గారికి చాలాసార్లు చెప్పాము. మళ్లీ, మళ్లీ రిపీట్ చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.644 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద పెట్టాము. ఆనాడు కరువు మండలాలను ప్రకటించినా ప్రకటించకపోయినా వారు ఇచ్చినటువంటి రిపోర్ట్‌ల ఆధారంగా టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత అంటే 02-06-2014 తరువాత ఈ ఇన్‌పుట్ సబ్సిడీ రూ.644 కోట్లే కాకుండా వారి హయాంలో ఉన్నటువంటి బకాయిలను కూడా చెల్లించాము. 2009, 2010 సంవత్సరాల నుంచి 2014, 2015 సంవత్సరాల వరకు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చే వరకు 13 లక్షల 45 వేల మందికి ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.480 కోట్లు ఆ ప్రభుత్వం బకాయి పడింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ బకాయిలను క్లియర్ చేసి రైతుల ఖాతాలోకి జమ చేసినటువంటి ఘనత టి.ఆర్.ఎస్. ప్రభుత్వానిది. అది వారికి కూడా తెలుసు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదంటున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్ననే సభలో ప్రకటించారు. మీరు కూడా విన్నారు. కరువు మండలాలుగా ప్రకటించిన మండలాల్లోని రైతాంగానికి ఎన్ని ఎకరాలకు ఇవ్వాలో, అన్ని ఎకరాలకు ఒక్క రూపాయి కూడా మిగలకుండా అందరికి చెల్లిస్తామన్నారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: ఇన్ పుట్ సబ్సిడి రిలీజ్ చేస్తామన్నారు. చాలా సంతోషం. మేము అదే కోరుతున్నాము. మీరు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసి ఉంటే నేను ఈ రోజు ఇక్కడ ఇలా మాట్లాడే పరిస్థితి రాకపోయేది. మీరు ఎప్పుడు ఇచ్చినా సంతోషం. దానికి మీరు ఏమి పేరు పెట్టినా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేది మాత్రం పెట్టుబడి కోసమే. ఎక్కడ ఏ రైతు కరువు వల్ల పంట నష్టపోవడం జరిగిందో, అక్కడ ఆ రైతుకు రాబోయే పంటకు పెట్టుబడి కోసమే ఈ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. దాన్ని 4 నెలలు గడిచినా విడుదల చేయలేదని అడుగుతున్నాము. ఆ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనే మేము కోరుకుంటున్నాము.

గౌరవ మంత్రి గారు మాటిమాటికి ఈ ఇన్‌పుట్ సబ్సిడీని గత ప్రభుత్వం ఇవ్వలేదు మేమే ఇచ్చామంటున్నారు. నవంబర్ 2015, లోని ఈ లెటర్ నేను రూపొందించింది కాదు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారు స్వయంగా రూపొందించింది. కరీంనగర్ జిల్లాలో చెల్లించాల్సినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ 6 కోట్ల 33 లక్షల రూపాయలు, పండ్ల తోటల నష్టపరిహారానికి సంబంధించి ఇంతవరకు చెల్లించలేదు. అది విడుదల చేయించమని ప్రభుత్వానికి లేఖ వ్రాశారు. నేను స్వయంగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమీషనర్ దేవేందర్ రెడ్డి గారిని కలిశాను. ఇంతవరకు మీరు చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప తీర్చడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు.

రుణ మాఫీ గురించి చెప్పాలంటే, ఏకమొత్తంలో రుణ మాఫీ చేస్తే రైతాంగానికి కొంత ఊరట లభిస్తుంది. రూ.17 వేల కోట్లలో చివరకు వచ్చాము. మూడు వాయిదాలు ఈ సంవత్సరం విడుదల కాబోతున్నాయి. 4వ వాయిదా కూడా విడుదల చేసినట్లైతే పూర్తి స్థాయిలో రుణ మాఫీ జరిగితే బ్యాంకర్ కబంద హస్తాల నుంచి రైతు విముక్తి కాగలుగుతాడని మేము అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే కేవలం రూ.4,250 కోట్లు మాత్రమే విడుదల చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం. పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని, పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు, నీరు, విద్యుత్, పన్ను రాయితీ వంటివి కల్పిస్తామని అంటున్నారు. రైతు ఏం పాపం చేశాడు? మేము సానుకూలంగా పరిశీలిస్తున్నాము. పోయిన సమావేశంలో అన్నారు. రైతాంగానికి ఏక మొత్తంలో రుణ మాఫీ చేయడానికి ఈ ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని చెప్పారు. 4 నెలలు గడిచిపోయింది.

కనీసం ఈ 443 మండలాలైనా కరువు మండలాలుగా ప్రకటించబడినట్లైతే లోన్స్ అన్నా రీ-షెడ్యూల్ అవుతాయి. రుణ వసూలు వాయిదా వేయబడుతుంది. రైతులు తెచ్చే పెట్టుబడులకు గాను తిరిగి అప్పులు చెల్లించే పరిస్థితి లేదు. అప్పు చెల్లించని పరిస్థితిలో తిరిగి అప్పు పుట్టే అవకాశం లేదు. ఈ కరువు మండలాల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరితే దానిపైన స్పందన లేదు. రైతు కూలీలకు ఉపాధి అనేది హక్కుగా కలిగించాలని ఆనాడు యు.పి.ఎ. ప్రభుత్వం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కార్యక్రమం చేపట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని లక్షలాది కూలీలు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ను ఆసరా చేసుకొని ఉపాధి పొందే పరిస్థితులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి.

గత మూడు నెలల నుంచి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కూలీలకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించకుండా నిధులు దారి మళ్లింపు చేయడంతో, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కూలీలకు వారం రోజుల్లో చెల్లించాల్సిన వేతనాలు మూడు నెలలు గడిచినా చెల్లించలేదు.

దయచేసి గౌరవ ఆర్థిక మంత్రిగారు చెబుతారో, లేదా రెవెన్యూ మంత్రి గారు చెబుతారో, 2016 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో పని చేసిన కూలీల వేతన భత్యం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. కేవలం కరీంనగర్ జిల్లాలోనే రూ.20 కోట్లు వ్యవసాయ కూలీలు చెల్లించాల్సి ఉంటే అవి ఇంతవరకు చెల్లించలేదు. ఈ రోజు రైతు కూలీలు పనికి వెళ్లాలంటే నిరాశక్తత. చేస్తే ఏమొస్తుంది, చేయకుంటే ఏమొస్తుందని. చేస్తే మనకు ఏమన్నా కూలి వచ్చేదుందా పోయేదుందా అన్న భావన వారి మనస్సుల్లో ఉంది. పని చేసే వారికి వారం రోజులు పని కల్పించాలి.

కరువు మండలాల్లో వంద పని దినాలను కల్పిస్తామంటున్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఉద్దేశ్యం ఏమిటంటే, సంవత్సరంలో కనీసం వంద రోజులను పని రోజులుగా కల్పించడం ఈ ప్రభుత్వ భాధ్యత. దయచేసి గమనించండి, కనీసం వంద పని రోజులు. మ్యాక్జిమమ్ టార్గెట్ పెట్టుకొని మీరు వంద కంటే ఎక్కువ కల్పించే అవకాశం లేదు. ఇటువంటి కరువు పరిస్థితులలో వంద అని లిమిటేమిటి? ఎన్ని రోజులైనా పని కల్పించవచ్చు. పని చేయించుకోవడానికి కూలీలు కావాలనుకొనే రైతులందరు, ఈ రోజు కూలీలు అయిపోయారు. రైతు కూలీ కాదు, మన పుణ్యామా అని రైతే కూలీగా మారిపోయాడు.

రైతాంగమే కానీ, రైతు కూలీలే గాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కింద ఎవరైతే వారి పేరు నమోదు చేసుకున్నారో వారికి విధిగా వారం రోజులు పని కల్పించే భాధ్యత మీరు తీసుకోవాలి. చెల్లించాల్సిన బకాయిలను మీ అసోసియేషన్‌కు పాస్ చేశాము. ఇప్పుడన్నా దయతలచి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి దయ చూపండి. రైతాంగము నిర్దయకు గురవుతోంది. పని చేద్దామంటే రైతుకు పని దొరకడం లేదు. అలాగే రైతులకు కరువు భత్యం చెల్లించండి.

ప్రభుత్వ ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ పెంచారు. చాలా సంతోషం. వారు పరిపాలనా దక్షులు. ఈ రాష్ట్రాన్ని, ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు కాబట్టి 43 శాతం ఫిట్‌మెంట్ ఇస్తున్నారు. ఇప్పుడున్నటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం కరువు భత్యం కింద ప్రతి వ్యవసాయదారుడి కుటుంబానికి నెలకు రూ.5,000 చొప్పున 6 నెలలు ఇవ్వండి. మళ్లీ రైతుకు సెప్టెంబర్‌లో పంట వస్తుంది. ఏప్రెల్, మే, జూన్, జూలై, ఆగష్ట్, సెప్టెంబర్ ఈ 6 నెలలు కరువు భత్యం ఇస్తే ఒక కుటుంబానికి 6 నెలలకు గాను రూ.30,000 ఇస్తారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలవాలంటే కరువుతో తల్లడిల్లుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి.

**10.30 ఉ.** వ్యవసాయ పంటలపై బోనస్ ప్రకటించమని కోరాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర రావడం లేదు. వరి ధాన్యానికి, మొక్కజొన్నకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు బోనస్ ఇచ్చింది. బోనస్ అడుగుదామంటే పంటే దిక్కు లేదు. బోనస్ ఇచ్చినా ఏమి చేసుకోవాలి? పంట దిగుబడి ఉంటేనే, దిగుబడికి, బోనస్ యాడ్, అయి ఉపయోగకరంగా ఉంటుంది. బోనస్ గురించి స్పందించడం లేదు. కరువు భత్యం గురించి స్పందించండి. కరువు భత్యం క్రింద ఆరు నెలలకు రూ.5వేలు చెల్లించి ఆదర్శంగా నిలవాలని కోరుతున్నాను. రూ.4250 కోట్లు రుణమాఫీని నాలుగవ టర్మ్ క్రింద ఏకమొత్తంగా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఎన్ఆర్ఈజిఎస్ పెండింగ్ వేతనాలు కూలీలకు సంబంధించిన బకాయిలను వెనువెంటనే చెల్లించి, పని దినాలు, 180 రోజులని లిమిట్ లేకుండా నాలుగు నెలల కోసం పని దినాలు ఉండాలని కోరుతున్నాను. త్రాగునీటి కోసం వీళ్లు ఎలాగు రూ.40 వేల కోట్లతో వాటర్ గ్రిడ్ కార్యక్రమం చేపడుతున్నారు. మీరు ఏ కార్యక్రమం చే పట్టినా ప్రాజెక్టులో నీళ్లుంటేనే వాటర్ గ్రిడ్ పథకం ఉపయోగకరమవుతుంది. ఇటువంటి కాలం వస్తే మీ వాటర్ గ్రిడ్ ఏమి చేయదు, మీ వాటర్ గ్రిడ్ దేనికి కనెక్ట్ చేస్తున్నారు? వాటర్‌గ్రిడ్‌ను సాగునీటి ప్రాజెక్టులకు అనుసంధానం చేస్తున్నారు. ఇదే సాగునీటి ప్రాజెక్టులలో నీరుంటే మాత్రమే మీ వాటర్ గ్రిడ్ సఫలీకృతం అవుతుంది. ఇటువంటి ప్రత్యేక పరిస్థితులు వస్తే వాటర్ గ్రిడ్ కూడా ఏమి చేయదు. కాబట్టి ఉన్న సోర్సు ఇంప్రూవ్ చేయడం కోసం జిల్లాకు ఒక రూ.100 కోట్లు విడుదల చేసి సాగునీటి ఎద్దడిని తీర్చాలని కోరుతున్నాను. పెద్దలు శ్రీనివాస రెడ్డిగారికి వ్యవసాయ అనుబంధం పట్ల ఆసక్తి ఎక్కువ ఉంది. పశువులంటే వారికి ప్రేమ కాబట్టి రూ.10 కోట్లు ఇచ్చి, క్యాటిల్ ట్రస్ట్ నిర్మాణం కోసం కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. కరీంనగర్ జిల్లా అని ప్రత్యేకంగా చెప్పడం కాదు. కలెక్టరుగారు చెప్పిన లిఖిలపూర్వక ఆధారాలున్నాయి కాబట్టి పేర్కొంటున్నాను. రాష్ట్రంలోని కరువు మండలాలన్నీ అదే పరిస్థితిలో ఉన్నాయి. హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

میں ڈپٹی سی ایم صاحب سے گزارش کرتا ہوں، آپ تو نرم دل والے ہیں جیسا کہ آپ کے سی ایم صاحب ہیں، آپ بھی نرم دل والے ہیں
مہربانی کرکے وہ 21 منڈلس کا آج اعلان کریں تو پورے تلنگانہ والے آپ کو دعا دیں گے بول کر میں بولتا ہوں۔

కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ గురించి, 448 మంది రైతాంగానికి సంబంధించి రుణమాఫీ పెండింగు బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. వాటికి సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలి. కరెంటు కోత లేకుండా చేశాము, వ్యవసాయానికి తొమ్మిది గంటలు కరంటు ఇస్తామంటారు కాని బావిలో నీళ్లు లేవు మోటర్లు కాలిపోతున్నాయని రైతులు ఏడుస్తున్నారు. తొమ్మిది గంటలు కరెంటు ఇప్పుడు ఇవ్వు, మేము వద్దంటలేము. దయచేసి ఆలోచన చేయండి. జూన్, జూలై మాసాల నుండి కరెంటు తొమ్మిది గంటలు ఇవ్వండి. నీళ్లు లేవు. రైతులను ఆదుకోవడం కోసం శ్రీనివాస్‌యాదవ్‌గారు గొప్పలు చెప్పుకోవడం కాదు, మీరు వ్యవసాయం చేస్తే తెలుస్తుంది, ఇక్కడ మార్కెట్ చేస్తారు, కడుపులు కాలేవి మాకు, కష్టాలేవి ఏ విధంగా ఉంటాయో మాకు తెలుసు. కరువు భత్యానికి సంబంధించి .....

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ : అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు సీనియర్ సభ్యులు. వారు మాట్లాడే విధానం చూస్తుంటే ప్రపంచంలో ఈయన కంటే మేధావి లేనట్లు, ప్రభుత్వం ఏమీ చేయనట్లు, ఏదో మొత్తం ఊర్లు పట్టుకుని తిరుగుతున్నట్లు ఉంది, ఏంది సార్? రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రిగారు నిన్న స్పష్టంగా చెప్పారు. ఆ విషయం మరల మాట్లాడుతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ గురించి వ్యవసాయ శాఖామాత్యులు వారు నాలుగు నెలల నుండి చెబుతున్నామని అంటే ఎలా? వీళ్లంతా ఏదో పొడిచినట్లు, మేము పొడవకుండా ఉన్నట్లు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఎవరూ మేధావులు కాదు. నేను గ్రౌండ్ రియాలిటీ చెబుతున్నాను. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాము కాబట్టి రైతుల యొక్క సమస్యలు, కష్టసుఖాలు చెబుతున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని కోరుతున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీలో వారు చేసిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాము. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయలేదు కాబట్టి ఆ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపెడుతున్నాను. సభలో లేవనెత్తిన అంశం కాబట్టి రైతాంగ సమస్యలపై మాట్లాడాము. రాజకీయాలు బాగా చేస్తాము. మేము రాజకీయాలలో పుట్టాము. నేను 1981లో సమితి ప్రెసిడెంట్‌గా పని చేశాను. నాకు రాజకీయాలు తెలియక కాదు.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అనవసరమైన రాజకీయాలు చేయడం వారికి తగదు. 2010 నుండి 2013వరకు ఎవరు అధికారంలో ఉన్నారు? టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 21560 మంది రైతులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 16374 హెక్టార్లలో పంట నష్టం అయితే ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు చెల్లించవలసిన హార్టీ కల్చర్ సబ్సిడీ రూ.21.71 కోట్లు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. మార్చి 2014లో ఎవరు అధికారంలో ఉన్నారు? మార్చి 2014లో 56700మంది రైతులకు గాను 26837 హెక్టార్లకు సంబంధించి రూ.23.91కోట్లు వ్యవసాయ సబ్సిడీ ఇవ్వాలి. ఆ సమయంలో అధికారంలో ఎవరున్నారు? మే నెలకల్లా ఇవ్వవలసిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో పరిశీలనలో ఉంది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వారు పరిశీలిస్తున్నారు. ఆ విషయం ఆర్థికమంత్రిగారి దృష్టిలో, మా దృష్టిలో ఉంది. 2010లో ఒకటి మిస్ అయింది. దానిని బట్టుకొని మీరు ఇవ్వవలసిన రూ. 480కోట్లు మేము ఇచ్చాము. మీరు ఇవ్వాల్సిన రూ.21.71 లక్షలు, రూ.23.90లక్షలు ఈ ప్రభుత్వమే ఇచ్చింది. ఇవన్నీ ఇచ్చిన తరువాత కూడా ఇలా మాట్లాడడం పద్ధతి కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ తప్పనిసరిగా చెల్లిస్తామని చెప్పారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి: గౌరవ మంత్రిగారు ప్రతిసారీ ఇదే మాట చెబుతున్నారు. గత ప్రభుత్వం చెల్లించవలసిన ఇన్‌పుట్ సబ్సిడీ మేము చెల్లించామని ఈ సభలో వందసార్లు చెప్పారు. ప్రతిసారి నేను అదే అడుగుతున్నాను. రూ.6.50కోట్లు ఎప్పుడు చెబుతారని ప్రతిసారీ అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుండి సహకార సంఘాలను బలోపేతం చేస్తామని చెప్పారు. దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి 6 శాతం రిబేట్ ఆన్ ఇంట్రస్టు ఇవ్వాల్సింది ఈ రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోవడం వల్ల రైతాంగం ఇబ్బంది పడుతోంది. కేవలం రిబేట్ ఆన్ ఇంట్రస్టుకు సంబంధించి వ్యవసాయ శాఖమంత్రిగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు ఆనవాయితీగా ఇస్తున్నాయి, మనం కూడా ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో పేర్కొన్నారు. ఇంతవరకూ ఉత్తర్వులు జారీ కాలేదు. దీర్ఘకాలిక రుణాల విషయంలో వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. మేము లేవనెత్తిన అంశాలపై సానుకూలతతో స్పందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**10.40 ఉ.** శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్): అధ్యక్షా, భారతదేశంలో కరవు జిల్లాగా పేరుమోసిన జిల్లా ఏదైనా ఉందా అని ప్రపంచంలో గూగుల్‌ని అడిగితే పాలమూరు జిల్లా అని చెబుతుంది. పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధిగా, కరవు రక్కసి పైన గొంతు విప్పే అవకాశం ఇచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కరవు కారణం చేత పొట్ట చేతపట్టుకొని, పట్టణాలకు వలస వెళ్లి అక్కడే ప్రాణాలను వదిలిన వలస కూలీలకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. కరవు అనేది మొత్తం భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య. దేశంలో 640 గ్రామీణ ప్రాంత జిల్లాలలో, ఇప్పటికే 302 గ్రామీణ జిల్లాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. అందులో మన తెలంగాణ జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ కరవు వల్ల గ్రామీణ చిన్న, సన్న కారు రైతుల ఆర్థిక స్థితి తలకిందులయ్యే పరిస్థితి ఉంది. ఎందుకంటే, మన తెలంగాణ పూర్తిగా వర్షాధార సేద్యం పైన ఆధారపడి ఉంది. అధ్యక్షా, "ఏరంచు ఊరు, ఊరంచు ఏరు, ఎటు పార చూసినా ఎడారి తీరు" అని ఒక కవి అన్నారు. గోదావరి, కృష్ణమ్మ రెండు అద్భుత జీవనదులు ప్రవహిస్తున్న పట్టణాలకు, పక్క రాష్ట్రాలకు, విదేశాలకు మన తెలంగాణలోని జిల్లా ప్రజలు వలస వెళ్తున్నారు అధ్యక్షా. అది మీకు తెలిసిన విషయమే. ఆ దృశ్యాన్ని కళ్లారా చూస్తున్నాము. ఇంకా కొనసాగుతూనే ఉంది. డెబ్బై ఏళ్లుగా చూస్తున్నాము, ఇంకా కొనసాగుతుంది. దీనికి కారణం ఎవరో మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. డెబ్బై సంవత్సరాలుగా ఎందుకు ప్రాజెక్టులు కట్టలేకపోయాము, స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలైనా ఎందుకు ప్రాజెక్టులు పూర్తి చేసుకోలేకపోయాము, డెబ్బై సంవత్సరాలైన కరెంట్ లేక రోడ్లు మీద ఎందుకు పడుకుంటున్నాము, ఎవరి పాలన వల్ల ఈ దుర్గతి పట్టిందో రైతులకు తెలుసు. పాలమూరు జిల్లా అంటే వలసల జిల్లా, లేబర్ జిల్లా, కరవు జిల్లా, వెనుకబడిన జిల్లా అధ్యక్షా. అన్ని రంగాలుగా వెనుకబడిన నా జిల్లాలో ఎద్దున్న వాడికి భూమి లేదు, భూమి ఉన్న వాడికి ఎద్దు లేదు, రెండూ ఉన్న వాడికి నీళ్లు లేవు అధ్యక్షా. సాగునీరు లేక పాడిని, పంటను నమ్మిన రైతాంగానికి ఉపాధి లేక, ఉన్న ఊరిని, కన్న వారిని వదిలి, కాన దేశం వెళ్లి అక్కడే ప్రాణాలు వదిలిన వారున్నారు, కొందరు భయాందోళనలో ఉన్నారు. ఈ దు:ఖానికి, దారిద్ర్యానికి కారణం ఎవరు? తెలంగాణ ప్రజలు రోడ్ల మీదకి వచ్చి గతంలో ఎన్నో ధర్నాలు చేశారు. ఈరోజు భారతదేశానికివెన్నెముకరైతాంగం అని చెప్పుకుంటున్నాము. ఎక్కడికి వెళ్లినా రైతే రాజు అని చెబుతాము. గత అర్వై, డెబ్బై ఏళ్లుగా పాలించిన నాయకులు, ఈరోజు ఈ నిండు సభలో, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చెయ్యలేదని అంటున్నారు. నేను రైతు బిడ్డగా ఒక్కటే అడుగుతున్నాను. ఈరోజు రైతుకు కావలసినది ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ కాదు. రైతులకు కావలసినవి మూడు ప్రధానాంశాలు. సాగునీరు, కరెంట్, దున్నుకోడానికి భూమి కావాలి. రైతుకు కావలసిన ఈ మూడింటితోపాటు, ప్రభుత్వం తరఫున, వ్యవసాయం చేసుకోడానికి సపోర్ట్ కావాలి. కాని ఈ అర్వై, డెబ్బై సంవత్సరాలలో రైతులకు సాగునీరు కోసం ప్రయత్నాలు చెయ్యలేదు. కరెంట్ కోసం ప్రయత్నాలు చెయ్యలేదు. అర్వై ఏళ్లు పాలించాము, మేము తప్పులు చేశాము, మా తప్పులు ఎక్కడ బయట పడతాయోనని ఈ విధంగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కరవుకు మానవ తప్పిదాలే కారణం కాదా అనేది చూడాలి. కరవు కోరల్లో చిక్కి తెలంగాణ రాష్ట్రం విలవిలలాడుతుంది. దానికి మూలాలు ఏమిటంటే, ఇన్నాళ్లుగా, అమలైనటువంటి సమైక్య రాష్ట్రాల విధానాలే అధ్యక్షా. తెలంగాణలో అమలైన దారుణమైన వివక్ష దీనికి ప్రధానం. దీని ఫలితంగా కరవు అనే మహమ్మారి తెలంగాణ ప్రాంతానికి చుట్టంగా మారిపోయింది. ఎప్పుడు వస్తుందో తెలియదు, ఎప్పుడు పోతుందో తెలియదు, అసలు ఉంటుందో పోతుందో తెలియదు, అది శాశ్వత చుట్టంగా తయారయ్యింది. దీనిని ఏ విధంగా అయినా బయటకు పంపించాలి. తెలంగాణ రాష్ట్రం పేరు చెబితే కరవు భయపడి పక్క రాష్ట్రాలకు పారిపోయే విధంగా చర్య తీసుకోవాలి. మనం రైతు బిడ్డలుగా ఎన్నికయ్యాము. ప్రతిపక్షంలో, అధికార పక్షంలో ఉన్నటువంటివారు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. రైతు కష్టాలలో ఉన్నప్పుడు ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటే, రైతుకు శాశ్వతంగా కష్టాలు పోతాయో అర్థం చేసుకోవాలి. రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి నేను వ్యతిరేకం కాదు. దానితోబాటు రైతుకు ఉపశమనమైన చర్యలు, శాశ్వతమైన పరిష్కారాలు తీసుకోవలసిన అవసరం, బాధ్యత మన సభ్యులపైన ఉంది. గతంలో గ్రామీణ వ్యవసాయం, విద్యుదీకరణను నిర్లక్ష్యం చేయడమే కాక కరవును ఎదుర్కొనే నిర్మాణాత్మక పథకాలు చెయ్యలేకపోయారు. కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాల వలన పాలకులు, ఇక్కడ వ్యవసాయాన్ని పట్టించుకోలేదు. రైతులు ఉసురుపోసుకున్నారు. ఎంత మాత్రం ముందు చూపు లేకుండా విద్యుత్ రంగాన్ని పూర్తిగా చిన్నాభిన్నం చేయడం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 1250 టీఎంసీల నీటిని

వాడుకునే హక్కు ఉన్నా ఇరిగేషన్ పై దృష్టి పెట్టలేదు. మన తెలంగాణాను ఎండబెట్టారు. ఇది మనకు వచ్చిన వారసత్వం. భూగర్భజలాలను పెంచడానికి ఎలాంటి ప్రయత్నాలు చెయ్యలేదు. అవకాశం ఉన్నా చివరకు ఆకాశం వైపు చూసే దుస్థితిని తీసుకొచ్చారు. వర్షాకాలంలో ఎప్పుడు వర్షాలు పడతాయో అని ఆకాశం పైకి చూసే దుస్థితికి తీసుకొచ్చారు మన పాలకులు. రెండు జీవ నదులపై నిర్మించవలసిన ప్రాజెక్టులను నిర్మించలేదు. తెలంగాణ ప్రజలు ఇదేమి అన్యాయమని ఆక్రోశించి తిరగబడ్డారు. కంటితుడుపు కోసం నిర్మించిన ప్రాజెక్టులు నలభై సంవత్సరాలైనా పూర్తి కాలేదు. ఏ ప్రాజెక్టులు పూర్తయ్యాయో మీకు తెలియని విషయమా? ఎస్ఆర్ఎస్పి, జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్ఎల్బీసి వంటి ప్రాజెక్టులు అసంపూర్ణంగా ఉన్నాయి. వాటిని మధ్యలో వదిలేశారు. పోగా, వెళ్లేటప్పుడు వీటికి పెండింగ్ ప్రాజెక్టులని మంచి పేరు ఇచ్చి పోయారు అధ్యక్షా. నలభై సంవత్సరాలు పాలించారు కాని ప్రాజెక్టులు కట్టాలో లేదా తెలియదు, అక్కడ నీళ్లు వస్తాయో రావో తెలియదు. తెలంగాణలో ఒక సామెత ఉంది. నీరు పల్లం ఎరుగు, నిజం దేవుడు ఎరుగుట అని. మొత్తం అరవై సంవత్సరాల పాలన దేవుడికి తెలుసు. ఆ దేవుడు గుర్తించాడు. ఈరోజు తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలను, నష్టాలను చూసి, ఈ విధంగా ఉంటే బాగోదని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాము. ఈ విషయం మీకు తెలియనిది కాదు. తెలంగాణలో ప్రాజెక్టులు కడతాము, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాము అని ఎన్నికలప్పుడు ప్రతి సారి తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబుతారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఓపెన్ చేస్తే, యాభై శాతం ప్రాజెక్టులపైనే ఉంటుంది. ఎక్కడా ప్రాజెక్టులు కట్టలేదు, నిర్మించతలపెట్టినవి పూర్తి చేయలేదు. అది నిజమని నమ్మి తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే అధికారంలోకి రావడం శంఖుస్థాపనలు చెయ్యడం, అంతర్ రాష్ట్ర వివాదాలు సృష్టించడం చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు శంఖుస్థాపన అయిపోతుంది. అంతర్ రాష్ట్రాల వివాదాలు సృష్టిస్తున్నారు. ప్రాజెక్టులను నిర్మించడానికి పర్యావరణ అనుమతులు, ఫారెస్ట్ అనుమతులు ఉండవు. ప్రాజెక్ట్ కడితే నీళ్లు వస్తాయో, రావో తెలియదు. ఎక్కడ ప్రాజెక్టులు కడితే నీళ్లు వస్తాయో అవగాహన లేదు. అవగాహన లేకుండా ప్రాజెక్టులు చేపట్టడం, ఈరోజు మళ్లీ టెండర్స్ వేయడం అడ్వాన్సులు తీసుకోవడం, ప్రజాధనాన్ని కాజెయ్యడం, జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చిన ఘనత గత పాలకులది అధ్యక్షా. తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి అవ్వకూడదు, తెలంగాణ పొలాలకు నీళ్లు రావద్దు. ఇదే వీళ్ల ప్రధాన ఉద్దేశ్యమని ఘంటాపథంగా చెప్పడం జరుగుతుంది.

**10.50 ఉ.** ఇవన్నీ గమనించిన ప్రజలు కేసీఆర్ గారి నాయకత్వంలో సుధీర్ఘ పోరాటం చేయడంతోబాటు ప్రాణ త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయం జగమెరిగిన సత్యం. తెలంగాణ ఉద్యమం ప్రధాన ఉద్దేశం నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ మూడింటిని ప్రధానమైన అజెండాగా పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు అహర్నిశలు కష్టపడి టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళుతున్న విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 21 నెలల్లోనే ప్రజాభిమానాన్ని చూరగొని ప్రపంచ దేశాలు, పక్క రాష్ట్రాలు కూడా కేసీఆర్ గారు చేస్తున్న మంచి పనులను గురించి అంటే నూతనంగా చేపట్టే ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రైతులకు శాశ్వతంగా పరిష్కారాలు చూపిస్తున్నటువంటి చర్యలను గమనించి తమ తమ రాష్ట్రాలలో కూడా ఈ వినూత్న ప్రాజెక్టులను అమలుపర్చడానికి ఆసక్తిని తెలియజేస్తున్నారు. ఈ విషయం ప్రతిపక్షాలు ఇప్పటికే గమనించాలి. కానీ ఇప్పటివరకు ఎందుకు గమనించలేదో నాకైతే అర్థం కావడం లేదు.

పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడం టీఆర్ఎస్ ప్రధాన అజెండా. గత ప్రభుత్వాలు అయిదు సంవత్సరాలలో ఖర్చు చేయనటువంటి నిధులు ఈ ప్రభుత్వం 21 నెలల్లోనే ఖర్చు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రధాన ఉద్ధేశాన్ని నేను స్వాగతిస్తున్నాను. నేను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నాకు రాజకీయ నాయకులంటే ఒక చులకన భావం ఉండేది. ఎందుకు నేను ఈ రాజకీయాల్లోకి వచ్చానా అని అనుకునేవాడిని. నేను రాజకీయాల్లోకి వచ్చి గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నందుకు ఒక తెలంగాణ బిడ్డగా, ఒక కరవు జిల్లా బిడ్డగా, ఒక రైతు బిడ్డగా నేను ఈరోజు సగర్వంగా తెలంగాణ తల్లికి వందనాలు చేస్తున్నాను. ఎందుకంటే గతంలో రాజకీయ నాయకులంటే దొంగలు అనే భావన నాకు ఉండేది. కానీ ఇప్పుడు ఏ ఒక్క ఎమ్మెల్యే గానీ ఏ ఒక్క మంత్రి గానీ అవినీతికి పాల్పడకుండా అహర్నిశలు తెలంగాణ రాష్ట్రమే అభివృద్ధి ధ్యేయంగా, బంగారు తెలంగాణగా మార్చేందుకు అడుగులు పడుతున్న విషయాన్ని అందరూ గమనించాలి.

టీఆర్ఎస్ ప్రభుత్వం ట్యాగ్‌లైనే కోటి ఎకరాలకు సాగునీరు అందించడం. దీంట్లో ప్రభుత్వం ప్రధానంగా మా పాలమూరు జిల్లాపైన దృష్టి సారించాలి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 14 సంవత్సరాలు అరణ్యవాసం చేసింది. నేను ఎమ్మెల్యేగా ప్రమాణ

స్వీకారం చేసిన తరువాత కల్వకుర్తి ప్రాజెక్టు దగ్గరికి వెళ్లి చూస్తే అందులో నుంచి పావురాలు బుర్రుమని పైకి వెడుతున్నాయి. కాంట్రాక్టరు లేడు, ఏ ఒక్క మనిషి గానీ అధికారులు గానీ అక్కడ లేరు. ఇదేమిటని నేను ఎంక్వైరీ చేస్తే ప్రాజెక్టు పనులు కొనసాగించడానికి నిధులు లేవు. కాబట్టి డబ్బులు చెల్లించనందున వాళ్లు పని బందేసి పదిహేను మాసాలైందని చెప్పారు. నేను వెంటనే గౌరవ మంత్రి హరీశ్‌రావు గారి దగ్గరికి వెళ్లి కల్వకుర్తి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి పద్నాలుగు సంవత్సరాలైంది, ఇప్పటికీ పూర్తి కాలేదని అడిగితే వారు వెంటనే నన్ను ముఖ్యమంత్రి గారి దగ్గరికి తీసుకెళ్లి కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.1000 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది టీఆర్ఎస్ పార్టీ కార్యదక్షత. కల్వకుర్తి ప్రాజెక్టును పద్నాలుగు సంవత్సరాల అరణ్యవాసం నుంచి ఇప్పుడు జనవాసంలోకి తీసుకురాబోతున్నాం. వచ్చే జూన్ మాసంలో నా నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం. అంటే నా జన్మ ధన్యమైంది. నేనొక పేదరైతు ఇంట్లో పుట్టి వలస వచ్చిన పాలమూరు జిల్లా వలసవాసిని. దేవుడి దయవల్ల, ప్రజల ఆశీర్వాదం వల్ల నేను ఈ శాసనసభకు వచ్చి నా కరవు జిల్లా ప్రజల సమస్యల గురించి మాట్లాడగలిగానంటే నిజంగా సంతోషిస్తున్నాను.

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.35,200 కోట్లు, డిండి ఎత్తిపోతలకు రూ.6,200 కోట్లు కేటాయించి ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు కావచ్చు, భక్త రామదాసు ప్రాజెక్టులకు గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. దశాబ్దాల తరబడి తెలంగాణ చవిచూసిన వివక్షను మనం బద్దలు కొట్టి గోదావరి జలాలను తెలంగాణ భూములకు మళ్లించడానికి మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయం. గౌరవ ముఖ్యమంత్రి గారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని తిరిగి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా అయిదు జిల్లాల ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. ఇటువంటి సందర్భంలో శాసనసభ ప్రారంభమైన తొలిరోజున కొంతమంది సీనియర్ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణకు ఒక బ్లాక్ డే అన్నారు. నిజంగా నేను నా జీవితంలో తొలిసారిగా ఆ అనుచిత వ్యాఖ్యల వల్ల బాధ పడ్డాను. అంతే కాకుండా మహారాష్ట్రకు తెలంగాణను తాకట్టు పెట్టారని అన్నారు. పద్నాలుగు సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రసాధన కోసం ఎంతమంది ఎన్ని రకాలుగా మాట్లాడినా వెనుదిరగకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినవారు తెలంగాణ అభివృద్ధిని పక్క రాష్ట్రాలకు తాకట్టు పెడతారా? తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని నమ్ముతారా? ఇవి మాట్లాడాల్సిన మాటలా? మాట్లాడటానికి, రాజకీయ ప్రకటనలు చేయడానికి కొన్ని హద్దులుంటాయి. కానీ నీతి, నిజాయితీ, వారికున్న హుందాతనాన్ని మర్చిపోయి మాట్లాడితే ప్రజలెవరూ హర్షించరు.

మిస్టర్ స్పీకర్: జనార్ధన్ రెడ్డి గారూ, రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, నేనొక కరవు జిల్లా వాసిని. కావాలంటే గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పి ఇంకొక రోజు పొడిగించుకుందాం.

( సభలో నవ్వులు )

మిస్టర్ స్పీకర్: ఆ సందర్భం వస్తే చూద్దాం గానీ రెండు, మూడు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, నేను మా జిల్లా గురించి, కరవు జిల్లా గురించి మాట్లాడాలి కాబట్టి ఇతర సభ్యులకు కొంచెం సమయం తగ్గించి నాకు ఎక్కువ సమయం ఇవ్వండి. గౌరవ ముఖ్యమంత్రి గారు అపర భగీరథ ప్రయత్నం చేస్తుంటే పొరుగు రాష్ట్రాలతో కొట్లాడకూడదు, అంతర్‌రాష్ట్ర వివాదాలు చేయకూడదు, అందరితో కలిసి ఉండాలి, నా తెలంగాణ రైతాంగానికి సాగునీరు రావాలని ప్రయత్నం చేస్తుంటే ఈరోజు బ్లాక్ డే అని, తాకట్టు పెట్టారని ప్రతిపక్ష సభ్యులు అనడం న్యాయమా? గత పాలకులు 60 సంవత్సరాల నుంచి ప్రాజెక్టులు కట్టలేదు. జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. మేం ఆ కుంపట్లోకి వెళ్లదల్చుకోలేదు. ఆ విషయం ప్రజలకు తెలిసింది కాబట్టే మా పార్టీకి అధికారమిచ్చి మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు.

ఇంత పెద్దఎత్తున ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ముందుకెళుతుంటే, ముఖ్యమంత్రి గారు అపర భగీరథ ప్రయత్నం చేస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. నేను మొట్టమొదటిసారిగా ఎన్నికైన శాసనసభ్యుడిని. శాసనసభ్యుడిగా అనుభవం తక్కువ ఉన్న సభ్యుడిగా చెబుతున్నదేమిటంటే నేను పాలమూరు జిల్లా వలసవాదిగా వలస వచ్చి రూ.1000కి పనిచేశాను. వలస జీవి కష్టాలు తెలిసిన వాడిని. రోడ్ల మీద పడుకొని మా తండ్రి రైతుగా వ్యవసాయం కోసం చేసిన అప్పులను తీర్చడానికి నేను హైదరాబాదు వచ్చాను. కరవు గురించి ఈరోజు శాసనసభలో చర్చ పెడుతున్నారంటే గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరిందేమిటంటే వారు సభాపతి గారికి చెప్పి నాకు గంట సమయం ఇప్పించండి, ఎందుకంటే

నేనొక కరవు జిల్లావాసిని అని కోరగా వారు సహృదయంతో తప్పనిసరిగా ఇప్పిస్తానని చెప్పారు. కాబట్టే ఈరోజు కరవు గురించి ఈ సభలో మాట్లాడే అవకాశం తీసుకోగలిగాను.

మొట్టమొదట కరవుకు శాశ్వత పరిష్కారం కనుక్కోవాలి. అప్పుడే ప్రజలు మనకిచ్చిన ఈ పదవికి న్యాయం చేసిన వారమవుతాము. ప్రజలు ఓట్లు వేశారు, గెలిచాం, అయిదు సంవత్సరాలు అయిపోయింది, ప్రకటనలు చేశాం, మేనిఫెస్టోలు పెట్టుకున్నాం కానీ పనిచేయలేదంటే మనకు ఓట్లు వేసిన ప్రజలు క్షమిస్తారేమో కానీ ఆపైన ఉన్న దేవుడు మాత్రం క్షమించడు. కరవు నివారణ జరగాలంటే ప్రకృతి కూడా సహకరించాలి. ప్రకృతి కురిపించే వర్షాల వల్ల కరవును నివారించవచ్చు. కానీ వర్షాలు కురువాలంటే వాతావరణ సమతుల్యం కూడా అవసరమని భావించిన గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక విధాలుగా పరిశోధించి, ఆలోచనచేసి హరితహారం అనే ఒక మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. నేను చిన్నప్పుడు స్కూల్లో చదువుకున్నాను. అశోకుడు చెట్లు నాటించెను అని మా మాస్టర్ చెప్పారు కానీ నాకు అశోక చక్రవర్తి ఎవరో తెలియదు. పాఠాలు చదివిన తరువాత రాజు అని అర్థమైంది. మేం మా గురువు గారిని అడిగిందేమిటంటే అశోక చక్రవర్తి చెట్లు నాటించాడు కాబట్టి మేం కూడా చెట్లను నాటుతామని అడిగితే మా గురువుగారు మా పాఠశాల ప్రహరీలో ఒకచెట్టు నాచేత నాటించాడు. తరువాత ఎంతో మంది రాజులు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా వచ్చారు. నాకు తెలిసి కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారు ఇక్కడ రాజు అయ్యారు. ఆ తరువాత నందమూరి తారక రామారావు గారు రాజు అయ్యారు. ఆ తరువాత చంద్రబాబునాయుడు గారు రాజు అయ్యారు. కొనిజేటి రోశయ్య గారు రాజు అయ్యారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా రాజు అయ్యారు. కానీ ఇంతమంది రాజులకు చెట్లు నాటించాలనే ఆలోచన రాలేదా అని అడుగుతున్నాను?

**11.00 ఉ.** కనీసం ఈ చెట్లు నాటితే, 33 శాతం ఉండాల్సిన అటవి సంపద ఎంత శాతం ఉన్నదో వాళ్లకు తెలువదా, నాకు తెలిసి ఇది 10 శాతం కూడా ఉన్నదో లేదో అన్న అనుమానం ఉన్నది. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అహర్నిశలు కష్టపడి తెలంగాణను సాధించి, అభివృద్ధికి పునాదులు వేయాలని అశోక చక్రవర్తిని, భగీరథుణ్ణి, కాకతీయ రాజులను ఆదర్శంగా తీసుకున్నారు. ఇది మా కేసీఆర్ గారి పాలన ఇది మా తెలంగాణ ప్రజలపై ఉన్న కమిట్‌మెంట్. ఆ రోజున వాళ్లకు కమిట్ మెంట్ లేదు. ఈ 5 సంవత్సరాల వరకు గెలిచాము. మరల ఏవిధంగా గెలవాలనే ఆలోచనతోనే ఉంటారు. కానీ, ప్రజలకు ఏమి చేస్తే మనని గెలిపిస్తారనే ఆలోచన వారికి లేదు. దీనికి నేను సిగ్గుపడుతున్నాను. తొలి శాసనసభ్యుడిగా, కరవు జిల్లా ప్రజా ప్రతినిధిగా సిగ్గుతో తల వంచుకునే పరిస్థితి వస్తుంది. నేను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నా నియోజకవర్గ ప్రజలకు 5 సంవత్సరాల పాటు మంచి పనులు చేయాలనుకున్నాను. కానీ, ఇక్కడికి వచ్చాక చేయని నేరాలను చేసినట్లు, అనని మాటలను అన్నట్లు, ప్రతి పక్షాలు ఏదేదో మాట్లాడి బట్టకాల్చి మీదేస్తాయి. ప్రతిపక్షాలు మార్గదర్శకంగా ఉంటాయని అనుకున్నాను. కానీ, తప్పులు మాట్లాడుతారని ఇక్కడికి వచ్చాక అర్థం అయింది. ఇంతలా తప్పు మాట్లాడి ప్రజలను తప్పు దోవ పట్టిస్తే ఏవిధంగా ఉంటుంది. మా కేసీఆర్ గారు ఉద్యమ సందర్భాల్లో వానలు వాపస్ రావాలి, వచ్చిన కోతులు వాపస్ పోవాలని చెప్పేవారు. ఈ విధంగా ఎందుకు చెబుతున్నారనేది నాకు అర్థం కాకపోయేది. మన అడవుల్లో వన సంపద లేనందునే కోతులు ఊర్లల్లోకి వస్తున్నాయని, మరల చెట్లు నాటితే వాపస్ పోతాయని చెప్పారని నాకు ఈ రోజు అర్థం అయింది.

(అంతరాయం)

వచ్చే మూడు సంవత్సరాల్లో, రాష్ట్ర వ్యాప్తంగా 2.30 కోట్ల మొక్కలను నాటి, రాష్ట్రంలో తక్కువగా ఉన్న అటవి శాతాన్ని పెంచాలని లక్ష్యం పెట్టుకున్నారు.

( ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

భట్టి విక్రమార్క గారు మీరు మాకు అన్న లాంటి వారు, నాకు లేక లేక అవకాశం వచ్చింది. మీ తమ్ముడు మాట్లాడే సమయంలో మీరు మాట్లాడతానంటే ఎలా అన్నా.

(అంతరాయం)

దురదృష్టవశాత్తు వర్షాలు లేకపోవడం వల్ల హరిత హారం కార్యక్రమానికి ఈ సంవత్సరం ఆటంకం కలిగింది. భవిష్యత్‌లో ఈ కరవు పరిస్థితులు రాకూడదని, హరితహారం కార్యక్రమం విజయవంతం కావాలని మనసారా దేవున్ని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్. రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: కరవు నివారణకై ప్రభుత్వం చేసిన మరో కార్యక్రమం "మిషన్ కాకతీయ". ఇంటిని, పంటని కాపాడేదే చెరువు. దానిని విస్మరిస్తే కరవు విలయ తాండవం చేస్తుంది. చెరువుంటే మన పల్లెకు, భూమాతకు, బ్రతుకమ్మకు భరోసా ఉంటుంది. గత కాకతీయ రాజుల కాలంలో, నిజాం రాజుల పాలనలో చెరువులను మరమ్మత్తులు

చేశారు. గత ముప్పై, నలుబది సంవత్సరాలుగా ఆ చెరువులు మరమ్మత్తులకు నోచుకోలేదు. రూ.5 కోట్లు, లేదా రూ.10 కోట్ల రూపాయలను ఖర్చు చేసి చిన్న చిన్న మరమ్మత్తులు మాత్రమే చేశారు. ఎక్కడా చూసినా కబ్జాలే. భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకున్నారు. చెరువులు కబ్జాలకు గురైనాయి. 299 టిఎంసిల నీళ్లు నిల్వ ఉన్న గొలుసు కట్టు చెరువులు, సమైక్య పాలనలో విధ్వంసానికి గురయ్యాయి. గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో దశల వారిగా 40000వేల చెరువులను పూర్తి చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం.

మిస్టర్ స్పీకర్: చాలా సమయం తీసుకున్నారు. రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి: కరవు నివారణ చర్యల్లో భాగంగా, స్వయంగా రైతు అయిన ముఖ్యమంత్రి గారు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తూనే, రైతులకు కావాల్సిన నాణ్యమైన, కల్తీ లేని విత్తనాలు, ఎరువులు, విద్యుత్ ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతున్నది. తెలంగాణ బీడు భూములకు నీళ్లు రావాలి, కోటి ఎకరాలకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం పని చేస్తున్నది. రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీతో బాటుగా రుణ మాఫి చేయడం జరిగింది. అన్ని రకాలుగా రైతులను ఆదుకొంటూ, రైతుగా ఉన్నటువంటి మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారే అని చెబుతున్నాను. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయని, ఏ పంటలు వేస్తే మేలు జరుగుతందనే అన్ని విషయాలు తెలిసిన వారు మన ముఖ్యమంత్రి. ఈ రాష్ట్రంలో మొట్టమొదటగా మేలు జరిగేది రైతులకే అధ్యక్షా. ఈ ప్రభుత్వం కరవు నివారణకు పక్కా ప్రణాళికతో పనిచేస్తున్నది. యావత్ తెలంగాణ రాష్ట్ర రైతుల, ప్రజల తరఫున ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం చేసే అన్ని ప్రయత్నాలు ఫలించాలని కోరుకుంటున్నాను. కరవు రక్కసికి భయపడి, వలసలు వెళ్లిన తెలంగాణ ప్రజలంతా, తిరిగి పల్లె తల్లి ఒడికి చేరాలి. "తెలంగాణ తల్లి పేరు చెబితే, కేసీఆర్ గారు తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉన్నరని, నేను రానని కరవు భూతం భయపడి పక్క రాష్ట్రాలకు తరలిపోవాలి". ఈ విధంగా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. కరవు నివారణకు పునాదులు వేస్తున్నాము. ప్రాజెక్టులు, కరెంటు, కల్తీ లేని విత్తనాలు, వంద శాతం వ్యవసాయ సబ్సిడి పథకాలను అందజేస్తున్న విషయాన్ని ప్రతి పక్షాలు గమనించాలని కోరుతున్నాను. నేను చిన్న వాడినైనా, మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేను అయినా, మనమంతా కలిసి రైతాంగానికి ఏమి చేస్తే బాగుంటందనే చర్చను పెడదామని, దాంట్లో మీ విలువైన సూచనలు ఇస్తే మా ముఖ్యమంత్రి గారు భేషజాలకు పోకుండా వాటిని తీసుకుంటారని మనవి చేస్తున్నాను. మనందరం కూడా రైతు బిడ్డలము. రైతు కోసం పాటు పడాలనే నిజమైన ప్రేమ ఉంటే, తెలంగాణ శాసన సభ ద్వారా వారందరికి "తెలంగాణ శాసన సభ ఉన్నంతవరకు రైతులకు ఏమాత్రం అన్యాయం జరగదనే మంచి భరోసాను" ఇద్దాము. ముఖ్యమంత్రి గారు రైతులకు న్యాయం చేస్తారనే నమ్మకం కలిగే విధంగా ఈ రోజు కరవుపై చర్చను చేపట్టడం జరిగింది. ఈరోజు యావత్ తెలంగాణ ప్రజలు మాకేమైనా మంచి నిర్ణయాలు వెలువరిస్తారా అని ఎదురుచూస్తున్నారు. మనందరం కలిసి యావత్ తెలంగాణకు భరోసా కలిగించే విధంగా, సూచనలు చేయాలని తెలియజేస్తున్నాను. జై తెలంగాణ, జై కేసీఆర్.

శ్రీ ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్(ఉప్పల్) : అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితి, దుస్థితిపై ప్రభుత్వం లఘు చర్చకు అవకాశం ఇచ్చి అందరి ఆలోచనలు, అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నందుకు ధన్యవాదములు. ఈరోజు తెలంగాణలో ఉన్న ఏ గ్రామానికి కానీ, మండలానికి వెళ్లి ఏవిధంగా పంటలు పండుతున్నాయని పరిశీలిస్తే, ప్రతి చోట ఎండి పోయిన పొలాలు, పంటలు పండకపోవడం, రాలి పోతున్న పండ్లు, రైతులు దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి కనబడుతున్నది. ఒకవైపున ఖరీఫ్ మొత్తం అదే రకమైన పరిస్థితి రావడం, అతివృష్టి లేదా అనావృష్టి ఏది సంభవించినా రైతులే పూర్తిగా నష్టపోయిన పరిస్థితులు కనబడుతున్నాయనేది వాస్తవం.

**11.10 ఉ.** ఒకవైపు రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే దేశానికి వెన్నెముక అని రైతును అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆలోచిస్తూ అడుగులు ముందుకు వేయాలని అనేక కార్యక్రమాల దిశగా ముందుకు వెళ్తున్నా, అవేవీ రైతులకు ఊరట కలిగిస్తున్న దాఖలాలు ఎక్కడా కనుపడకపోవడం వల్లనే రెండు సంవత్సరాల కాలంలో సుమారు 2,500 మంది రైతుల ఆత్మహత్యలు జరిగిన విషయం వాస్తవం. మరోవైపు ప్రకృతి సహకరించకపోవడం, ఋతుపవనాలు లేక జాప్యం కలగడం, వీటితోబాటు చెరువులు కుంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు పడిపోవడం వీటన్నింటి వలన కూడా రైతుకే తీవ్రమైన నష్టం దాపురించిన విషయం నగ్న సత్యం అనే విషయాన్ని తెలియజేస్తున్నాను. గతవారం రోజుల నుండి 2,3 ప్రధాన పత్రికల్లోని వార్తలను పరిశీలించినట్లైతే అనేక మంది రైతులు గ్రామాల నుండి

పట్టణాలకు తరలి వెళ్లి కూలి పనుల గురించి నిలబడి ఎదురు చూస్తూ, ఇంకా కొంత మంది రకరకాల పనులు చేస్తూ వారి జీవితం గడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మనవి చేస్తున్నాను. ఈ విధమైన కరవు పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాలని ఆరేడు నెలల ముందు నుండే కోడై కూస్తున్నా, ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తున్నా ప్రభుత్వం సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోలేదన్నది వాస్తవం. తరచుగా కరవు బారినపడే కరవు పీడిత ప్రాంతాలు, కరవు బాధిత జిల్లాలు, కరవుతో సతమతమవుతున్న కర్నాటక, తమిళనాడు, బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు ఎప్పటికప్పుడు ఆలోచించుకుంటూ, కరవు పరిస్థితులను సకాలంగా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలను అందించి లబ్ది పొందుతూ, కేంద్రం నుండి సహాయం పొందుతున్న విషయం మనకు కనబడుతోంది.

ఒకవైపు ఖరీఫ్ మొదలై నెలలు గడిచినా, సకాలంగా వర్షాలు పడకపోయినా అందరూ కరవుగా ప్రకటించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకో కొంత జంకి, ఆలస్యం చేసి, చివరి దశలోనైనా వర్షాలు పడి కరీఫ్‌ను ఆదుకుంటాయేమోనని, కరవు మీద దృష్టి సారించలేదు. ఎట్టకేలకు కళ్లు తెరచి, రైతుల కన్నీళ్లు తుడవాలన్న ఆలోచనతో కేంద్రాన్ని కోరి, డిసెంబరులో కేంద్ర బృందాన్ని రప్పించి, కేంద్ర రాష్ట్ర బృందాలు కలిసి నివేదికలతో ముందుకు వెళ్లే సరికి ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. వాస్తవంగా రెండు సంవత్సరాల్లోను కరవు వచ్చింది. అంతకు ముందు కూడా ప్రతి రెండు సంవత్సరాల్లో ఒక సంవత్సరం కరవు అనేది తారస పడుతూ ఉండేది.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : ప్రభాకర్ గారూ, ఒక్క నిమిషం. కరవు నివేదికలు రాష్ట్రాల వారీగా ఏ పద్ధతిలో ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ఆధారంగా పంపుతాము. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ అందరం పంపించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం ఏ రాష్ట్రానికీ ఇవ్వలేదు. కేంద్రం నివేదిక తయారు చేసినా తెలంగాణకు రూ.791కోట్లు ప్రకటించి రూ.56కోట్లు మాత్రమే ఇచ్చారు. అలాగే మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కూడా ప్రకటించిన మొత్తం డబ్బు ఇవవలేదు.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ : అధ్యక్షా, ఈ విషయం వాస్తవమే, మార్చి 31తేదీ తరువాత మనకు ఆ మొత్తం వచ్చే అవకాశం ఉంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి హైదరాబాదుకు వచ్చినప్పుడు కరవు ప్రాంతాలను పూర్తి స్థాయిలో ఆదుకోడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంత్రి గారు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం రూ.56కోట్లు విడుదల చేసిన మాట వాస్తవమే. మిగతా మొత్తం ఏప్రిల్, మే మాసాల్లో ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ రైతులందరూ మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారు. కేంద్ర సహాయం, కేంద్ర నివేదికలు, కేంద్ర బృందాల పర్యటనలు ఇవన్నీ చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. రాష్ట్రప్రభుత్వ పరంగా ఎప్పుడైతే వర్షాభావం తగ్గిపోయిందో, అప్పుడుగ 208 మండలాల్లో తీవ్రమైన లోటు వర్షపాతం ఉందని ప్రభుత్వమే తన నివేదికలో వ్యక్తపరచింది. అందులో 194 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయిందని కుడా ప్రభుత్వమే నివేదిక ఇచ్చింది. అసలు వర్షాకాలం యొక్క కాలాన్ని చూస్తే మనకు అర్థమైపోతుంది. సకాలంలో వర్షాలు పడకపోవడం వలన కరవుకు సంబంధించి అడుగులు ముందుకు వేయాల్సిన బాధ్యత, అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందనే విషయంలో ఎలాంటి సంశయం లేదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఉన్నప్పుడు రాష్ట్రప్రభుత్వం వెంటనే రెవెన్యూ రిలీఫ్ శాఖను, వ్యవసాయ శాఖను అప్రమత్తం చేసి భూగర్భ జలాల్ని పరిరక్షించుకోవడం గురించి కావాల్సిన చర్యల విషయంలో గాని, లేదా ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల విషయంలో గాని, ఇన్‌పుట్ సబ్సిడీ విషయాల్లో ఏ రకమైన జాగ్రత్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని ఏ రకమైన ప్రయత్నం చేశాం, ఎప్పటి నుండి రైతు యొక్క కరవును అర్థం చేసుకుని యాక్షన్ ప్లాన్ మొదలైంది అనే విషయంలో అందరూ ప్రశ్నిస్తున్నారని అనే విషయం గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వ సహాయం అందే సమయంలో అందుతుంది. అందుకు కావాల్సిన ఒత్తిడిని మేము కూడా పెంచడానికి ప్రయత్నం చేస్తాము. కరవు సహాయం విషయంలో రాష్ట్రప్రభుత్వం కూడా కోరితే అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి, పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి నిధులను తీసుకురావడానికి ప్రయత్నం చేద్దాము. ప్రభుత్వ పరంగా మాత్రం కరవు సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టవలసిన తరుణంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన విషయం వాస్తవమని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాలు మరియు పట్టణ ప్రాంతాలకు త్రాగు నీరు, సాగు నీరు, పశుగ్రాసం విషయాల్లో విడుదల చేయాల్సిన నిధుల్లో కేవలం ఒకసారి రూ.55కోట్లు, మరో సారి రూ.36కోట్ల 38లక్షలు మాత్రమే విడుదల చేశారు. ఈ నిధులు ఏ మాత్రం సరిపోవనే విషయం వాస్తవము. తెలంగాణ రాష్ట్రంలో 25లక్షల రైతులు బోరు బావుల మీద తమ జీవితం గడుపుతున్న విషయం వాస్తవము. రోజు రోజుకు భూగర్భ జలాలు

అడుగంటిపోతున్నాయి. మోటర్ల విషయంలో ఒకవైపు మనం కరెంట్ ఇస్తున్నామని అంటున్నా బావుల్లో, బోర్లలో నీళ్లు లేని పరిస్థితి మనకు కనిపిస్తోంది.

**11.20 ఉ.** అధ్యక్షా, కరువు మండలాల ప్రకటనలో మనం ఎంత జాప్యము చేశామనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కరువు మండలాలను గుర్తించి ప్రకటించిన తరువాత కరువు నివారణ చర్యలకు సంబంధించిన విషయాల్లో రైతు రబీ పంట వేయాలంటే ఎంత గడ్డు పరిస్థితి ఉందో అర్థమయ్యే నేపథ్యంలో, రైతును ఆదుకోవడం కోసం, రైతుల్లో మనోధైర్యాన్ని పెంచడం కోసం, రైతులకు కావలసిన సహాయాన్ని, సహకారాన్ని, అందించడంలో మేము చేసిన ప్రయత్నాల్ని మీరు తప్పుబడుతున్న విషయాలను మనవి చేస్తున్నాను. కరువు నివారణ విషయంలో ఆఘమేఘాలపై యుద్ధప్రాతిపదికపై రైతాంగాన్ని ఆదుకోవడం కోసం జిల్లాకి వంద కోట్ల రూపాయల్ని విడుదల చేయవలసిన అవసరం ఉన్నదని భావిస్తున్నాను. గత బకాయిల్ని మేము చెల్లించామని అంటున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలౌతోంది. ఒకవైపు 2,531మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు రుణ మాఫీకి అంచల వారీగా నిధులు కేటాయిస్తున్నారు. కరువు వల్ల వారి పరిస్థితి, దుస్థితి ఇంకా దిగజారితే ఎంత బాధ కలుగుతుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఆనాడు రామరాజ్యంలో ధర్మం నాలుగు పాదాలపై నడిచిన నాడు ప్రకృతి పూర్తి స్థాయిలో పులకించి వర్షాలు కూడా పడ్డాయని చెప్పే అంశం వాస్తవం. కనుక మనం చెట్టును, పుట్టను, గుట్టను పూజించాలి. ఆ వరుణ దేవుణ్ణి గోదావరి పుష్కరాల్లో కొంత పూజించి ప్రార్థించాము. కృష్ణా పుష్కరాల్లో కూడా భగవంతుణ్ణి పూజించి, ప్రార్థించి, ప్రకృతిని, రైతుని, రాష్ట్రాన్ని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను. ఏవైతే కరువు మండలాలను గుర్తించామో, అక్కడ ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇతర రంగాల్లో ఉన్న, విద్యార్థులకు అన్నిరకాల ఫీజుల మాఫీ కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రైతులకు సంబంధించిన అన్ని రకాల పన్నుల విషయంలో, కరువు మండలాల్లో ఇంటి పన్ను, ఆస్థి పన్ను, నీటి పన్ను వంటి మరే రకమైన పన్నులున్నా మాఫీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకవైపు పంట విస్తీర్ణం తగ్గిపోతోంది. రోజు రోజుకి పంట దిగుబడి తగ్గిపోతోంది. గిట్టుబాటు ధర లేక వ్యవసాయం లాభసాటి కాక రైతులు అన్నమో రామచంద్రా అని విలపిస్తుంటే, ఇతరప్రాంతాల్లో ఉన్న ప్రజలకు పట్టెడు అన్నం పెట్టే పరిస్థితి ఉండదన్న విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. వృద్ధులకు, వితంతువులకు, చేతి వృత్తుల వారికి పెన్షన్ ఇస్తున్నాము. ఎక్కడైనా కరువు దాపురిస్తే తరచుగా ఆ మండలాలు రెండు, మూడుసార్లు కరువు మండలాలుగా డిక్లేర్ చేయబడితే శాశ్వతంగా అక్కడ ఉన్న రైతుకి పెన్షన్ ఇవ్వడానికి, రైతుని ఆదుకోవడం కోసం కుటుంబానికి రూ.5,000 తగ్గకుండా ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా నేను కోరుకుంటున్నాను. అవసరమైతే రాష్ట్రప్రభుత్వం అఖిల పక్ష బృందాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లి కేంద్ర సహకారాన్ని పూర్తి స్థాయిలో తీసుకోవడం కోసం చొరవ చూపాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం వైపు నుంచి విడుదల చేయవలసిన మొత్తాన్ని కూడా ఏక కాలంలో ఏక మొత్తంలో విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను.

హైదరాబాదు మహానగరంలో కొన్నివేల బోర్లు ఎండిపోయిన విషయం వాస్తవం. నీటికి తీవ్రమైన కటకట ఏర్పడుతున్న విషయం కూడా నగ్న సత్యం. హైదరాబాదులోని నీటి ఎద్దడిని నివారించాలన్నా భూగర్భ జలాల్ని పరిరక్షించుకోవాలన్నా, కొత్త బోర్లు వేసుకోవాలన్నా, మరమ్మత్తులు చేయాలన్నా, మహా నగరంలో ఉన్న ప్రతి నియోజక వర్గానికి కనీసం వంద బోర్లను ఇచ్చి నగరంలోని నీటి ఎద్దడిని ఆదుకోవడం కోసం మనం ముందుగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతీసారి ఎండకాలం అయిపోయిన తరువాత సహాయక చర్యల నిధులు విడుదల అవటం, ప్రణాళికలు ప్రారంభమవటం జరుగుతుంది. మార్చిలోనే 41-42డిగ్రీలు ఉష్ణోగ్రతకి మనం చేరుకున్నాము. భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి. ఎండవేడిమికి తట్టుకోలేక ఐదారుగురు చనిపోయారని పేపర్లలో చూస్తున్నాము. మీ నియోజక వర్గంలో, ఉత్తర తెలంగాణలో వడగాల్పుల యొక్క ప్రభావం చాలా తీవ్రంగా ఉన్న మాట వాస్తవమన్న మాట తెలియచేస్తున్నాను. మన శాసన సభ్యుల కోసం గంజి కేంద్రాలని ఏ విధంగా ఏర్పాటు చేశారో, అదే విధంగా గంజి కేంద్రాల్ని కరువు జిల్లాల్లో మరియు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరుతున్నాను. చలివేంద్రాల్ని విస్తృతంగా స్వచ్ఛంద సేవా సంస్థలు, ఎన్‌జీఓల యొక్క సహకారం తీసుకుని ప్రభుత్వ పరంగా ఎక్కువగా చలివేంద్రాల్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శాశ్వత నివారణల కోసం ప్రణాళికలు రూపొందించాలని, ఆ దిశగా అడుగులు ముందుకు వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. భారత్ మాతా కీ జై..

11.30
ఉ.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! آج تلنگانہ کے اندر جو draught situation, جو پانی کی قلت ہے، اس سے نہ صرف حیدرآباد اور سکندرآباد بلکہ ریاست تلنگانہ کے تمام اضلاع میں آج کسان اور وہاں کی عوام پریشان ہورہے ہیں۔ نہ صرف عام انسان، نوبت یہاں تک آ گئی کہ جانوروں کو تک پلانے کے لئے پانی نہیں ہے۔ آج ہم کو اس بات پر غور کرنے کی ضرورت ہے کہ یہ حالات ہم کو کس طرف لے کر جارہے ہیں۔ اور حکومت کی جانب سے ہم یہ جاننا چاہتے ہیں کہ آنے والے دنوں کے اندر اسی طرح کے حالات رہے تو حکومت کا کیا منصوبہ ہے؟ آج کئی اضلاع کے اندر ہفتہ میں ایک دن پانی دیا جارہا ہے۔ نلگنڈہ ہے، کریم نگر ہے، محبوب نگر ہے، تقریباً تمام اضلاع کے اندر آٹھ آٹھ دن میں، دس دس دن میں ایک بار پانی دیا جا رہا ہے۔ اور اس کے ساتھ ہی ساتھ جہاں پر پانی کی تکلیف ہے، وہاں جتنا ممکن ہے ٹینکرس کے پانی سپلائی کیا جارہا ہے، لیکن اس میں بھی کسی طریقہ کا systematic programme نہیں ہے۔ جہاں پر ٹینکر آتا ہے، لوگ لوٹ مار کی طرح ٹینکر کی طرف بھاگتے ہیں، اس میں سے آدھا پانی زمین پر گر جاتا ہے، لوگ آدھا پانی ہی لے سکتے۔ تو حکومت کو اس کے اوپر غور کرنا چاہئے کہ جہاں جہاں پر بھی جو علاقہ thickly populated ہے، اور جہاں پانی کی تکلیف ہے، وہاں پر سنٹیکس ٹینکس لگائے اور لے جا کر ٹینکرس کے ذریعہ سنٹیکس ٹینکس میں پانی ڈالے تا کہ لوگ ہمیشہ ایک systematic طریقہ سے پانی لے سکیں۔ جہاں سے پانی سپلائی کیا جارہا ہے، وہاں کے عہدیداروں کی جانب سے اس میں systematic طریقہ نہ اپنانے کی وجہ سے اور زیادہ تکلیفوں سے لوگوں کو دوچار ہونا پڑ رہا ہے۔ آج حالات یہ ہیں کہ ہمارے تمام اضلاع ایک قحط کی طرف جارہے ہیں۔ اس کے لئے حکومت سے ہمارا مطالبہ ہے کہ ایک موثر action plan بنائے اور آنے والے دنوں کے اندر ان حالات سے نمٹنے کے لئے ہم کو کیا اقدامات کرنے چاہئیں، وہ تمام اقدامات کرے۔ اس کے ساتھ ہی ساتھ حیدرآباد اور سکندرآباد کے اندر آج پانی کا مسئلہ ہے۔ آج کرشنا Phase-I, Phase-II and Phase-III، تینوں فیزوں کا پانی آچکا ہے اور آج گوداوری کا پانی بھی آچکا ہے، لیکن ہمیں جتنا پانی ہونا تھا، کیا ہمارے لئے اتنا پانی آرہا ہے؟ نہیں آرہا ہے! اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ ہمارا total service area 688 sq.km. ہے old MCH area 169 sq.km. اور GHMC added area 519 sq.km. ہے اس طریقہ سے total added area 168 sq.kms. ہے۔ آج ضرورت ہے عثمان ساگر، حمایت ساگر، سنگور، منجیرا، zero water ہے پورا، وہاں سے کچھ بھی پانی نہیں آرہا ہے۔ ایک دور تھا کہ حیدرآباد میں رہنے والوں سے پوچھا جاتا تھا کہ کیا حیدرآباد میں آ کر تم نے گنڈی پیٹ کا پانی پیا؟ آج دور یہ ہے کہ پوچھنا پڑ رہا ہے کہ کیا کبھی تم نے گنڈی پیٹ کا پانی دیکھا ہے؟ پانی کی یہ حالت ہے! کرشنا فیز ون اور فیز ٹو سے ہمیں 270 MGD پانی کا وعدہ کیا گیا تھا، لیکن صرف 225 MGD ہی draw ہورہا ہے کیونکہ ناگرجونا ساگر پراجیکٹ کے اندر اسٹوریج لیول بالکل ہی نہیں ہے۔ تو اس کے لئے ہم کیا اقدامات کررہے ہیں؟ آج کرشنا فیز ون، فیز ٹو اور فیز تھری کا پانی آرہا ہے۔ فیز تھری کا پانی سینک پوری، ایسٹ مارڈپلی وغیرہ میں دیا جارہا ہے۔ آج west zone کے اندر کافی بری حالت ہے، پانی کی اتنی قلت ہے کہ ہفتہ میں ایک ہی دن پانی سپلائی ہورہا ہے۔ تو اس کے لئے حکومت کا کیا پروگرام ہے؟ واٹر ورکس نے اس کیلئے کیا پروگرام بنایا ہے؟ کئی دنوں سے reservoirs کے کام pending ہیں، آج reservoirs نہیں ہیں تو وہ reservoirs کب بنائے جائیں گے اور کب ہم کو پانی دیا جائے گا؟ آج کئی lines پرانی ہوچکی ہیں۔ بنڈلہ گوڑہ کے اندر reservoir نہیں بنا۔ کئی علاقے ہیں جیسے نوری شاہ نگر، جہانگیر نگر، شاہین نگر، یہ unserved area ہے، اس کے لئے آپ کے کیا اقدامات ہیں؟ یہ reservoir تو بنایا گیا، لیکن اس کو شروع نہیں کیا گیا کیونکہ ان علاقوں میں lines نہیں ہیں۔ حکومت کب اس پر اقدام کرے گی اور کب عہدیدار اس کا کام شروع کریں گے؟ حلقہ کاروان میں Golconda reservoir کا کام شروع کیا جاتا ہے، سبزی منڈی میں سمپ کا کام شروع ہوتا ہے، درگاہ حکیم شاہ باباؒ کے پاس reservoir کا کام شروع ہوتا ہے۔ احمد نگر میں reservoir بن تو گیا لیکن اس کو آج تک شروع نہیں کیا گیا۔ تو ان سب کاموں میں تاخیر ہونے کی وجہ سے لوگوں کو اور زیادہ تکلیف ہورہی ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہنا چاہوں گا کہ ان تمام علاقوں کے اندر پانی کی تکلیف ہے۔ فاطمہ نگر، بہادر پورہ میں پانی کی تکلیف ہے، فاروق نگر میں پانی کی تکلیف ہے آج حلقہ چارمینار میں ایک عرصہ دراز سے reservoir کا کام ٹھپ ہو کر رہ گیا ہے۔ اگر وہ reservoir بن جاتا ہے تو ایک لاکھ لوگوں کو اس سے پانی کی سربراہی کی جاسکتی ہے۔ حکومت نے پچیس کروڑ روپئے کا جی او تک جاری کیا، لیکن عہدیداروں کا یہ حال ہے کہ آج تک اس کے لئے ٹنڈرس نہیں بلائے جارہے ہیں۔ ہزاروں کروڑ کے پراجیکٹس کے نام پر پرانے شہر کے مختلف علاقوں میں lines بچھائے گئے چاہے وہ sewer lines ہوں یا water lines ہوں۔ سوچھ حیدرآباد پروگرام کے وقت ہم نے سی ایم صاحب سے گزارش کی تھی تو سی ایم صاحب نے پچیس کروڑ روپئے کا جی او جاری کیا، لیکن آج تک ان کاموں کے ٹنڈر نہیں ہوئے۔ میں آپ کے ذریعہ یہ معلوم کرنا چاہتا ہوں کہ کیا ٹنڈر بلانے کے لئے چھ چھ مہینے لگتے ہیں؟ کیوں یہ کام مکمل نہیں کئے جارہے ہیں؟ اس کی وجہ سے پورے علاقوں میں pollution آرہا ہے۔ کروڑہا روپئے خرچ کر کے پانی کے lines تو ڈال دئے، لیکن تھوڑے پیسے لگا کر اس کو junction کیا جائے تو lines شروع ہوسکتے ہیں۔ میں آپ کے ذریعہ یہ بھی کہنا چاہوں گا کہ آج جہاں جہاں پانی کی تکلیف ہے، ان علاقوں میں borewells کے maintenance کے کام کے لئے تک محکمہ آگے نہیں آرہا ہے۔ حیدرآباد کے تقریباً علاقوں میں آج بھی الحمدللہ ground water level اچھا ہے۔ جہاں پر بھی پانی کی facility ہے، آپ وہاں بورویلس کیوں نہیں ڈالتے؟ یہاں تک کہ نئے تو چھوڑ دیجئے، جو minor ہیں، پانچ دس ہزار روپئے کی وجہ سے جو بورویلس بند پڑے ہیں، وہ کام تک take up نہیں کر رہے ہیں۔ سنٹیکس ٹینکس پھوٹ چکے ہیں، لیکن پانی کی سربراہی اس میں نہیں ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ اس سلسلہ میں اقدامات کرے اور پانی کی سربراہی کو موثر بنائے۔ کرشنا فیز ون اور فیز ٹو کا جو allocated share تھا، وہ share برابر کیوں نہیں آرہا ہے؟ Reservoir کی capacity جی ایچ ایم سی علاقہ میں 1285 ML کی required ہے، اور آج تک جو بنایا گیا ہے، 554 ML reservoirs بنے ہوئے ہیں، 731 MLs required ہیں، اس کے لئے بارہ سو کروڑ کی ضرورت ہے، اس کے لئے حکومت نے کیا پروگرام بنایا ہے؟ یہ کب بنائے جائیں گے؟ Distribution system؟ پورے GHMC area میں 13,700 kms. ہے، جس میں صرف 6,000 kms. میں distribution lines ہیں، باقی 7,700 kms.

کہ جب حکومت ہر طرح سے اقدامات کرنا چاہ رہی ہے تو عہدیداروں کا بھی کام ہے کہ وہ اس کو اسی طریقہ سے take up کریں۔آپ seriousness کو سمجھئے۔آج water harvesting pitsبنانا ضروری ہے۔ہمارا water level کدھر چلا جا رہا ہے؟آپ اس کے اوپر seriousness کیوں نہیں دکھاتے؟ آج جس کو جو پانی ملنا ہے، water allocation کی جو بات کی گئی،آج اتنا پانی ہم کو نہیں مل رہا ہے۔تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہوں گا کہ آج حالات یہ ہیں،اور آنے والے دن حالات بد سے بدتر ہونے کا اندیشہ ہے۔میں عوام سے بھی اس ہاؤز کے ذریعہ کہنا چاہوں گا کہ ہم تو ایک ہی چیز کو مانتے ہیں،صرف اورصرف دعاء،دعاء سے پانی مل سکتا ہے۔ہم نے کئی وقت ہمارے شہر کے لئے،ہماری ریاست کے لئے دعاء کروائی ،آج بھی ہم یہی کہیں گے کہ دعاء کیجئے تا کہ زیادہ سے زیادہ بارش ہو سکےاور یہاں کے problems حل ہوسکیں۔اس کے ساتھ ہی ساتھ صرف دعاء سے کچھ نہیں ہوتا،دوا کی بھی ضرورت ہے۔دوا کا کام کرنا حکومت اور عہدیداروں کا کام ہے۔آپ اس کے لئے کیا precautionsلے رہے ہیں؟پانی کی جو قلت ہے،اس کے لئے 100 days کا پروگرام بنایا گیا،ہمارے کے ٹی آر صاحب نے Water Worksکے لئے 100 days Summer Action Planبنایا۔اس کے اندر آپ نے کیا کام کیا؟کوئی کام نہیں کر رہے ہیں!صرف اعلانات ہو رہے ہیں !اور amount releaseہونے کے باوجود عہدیداروں کا اس پر seriousness نہیں ہے۔تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہنا چاہوں گا کہ جو allocated waterہے،اس کو جدھر کا ادھر systematicطریقہ سے بنائیے۔ایسا نہ ہو کہ پنجاب اور ہریانہ وغیرہ میں پانی کی جو جنگ چل رہی ہے،پانی تو پرانے شہر سے جا رہا ہے،لیکن پرانے شہر کو پانی نہیں مل رہا ہے،تو ایسا نہ ہو کہ پانی کے لئے جنگ شروع ہو جائے۔پانی ہر ایک کے لئے ضروری ہے۔اس کو systematicطریقہ سے کر کے اگر سپلائی کریں گے تو سب کو پانی ملے گا۔میں آپ کے ذریعہ یہی کہوں گا کہ تلنگانہ کے تمام اضلاع کے اندر قحط ہے،آج کسان پریشان ہیں،عوام پینے کے پانی کے لئے پریشان ہیں،اس کے لئے موثر اقدامات کرےاور جہاں جہاں پر بھی جن فنڈس کی ضرورت ہے،ان کو release کرےاور عہداداروں کو تاکید کی جائے کہ ایک بار سب ہونے کے بعد works کو take up کریں۔کیاSummer Action Planلوگوں کو تکلیف ہونے کے بعد اور موسم گرما ختم ہونے کے بعد شروع کیا جائے گا؟تو اس سے کیا فائدہ ہوگا؟تو میں آپ سے یہی کہوں گا کہ آپ ان تمام چیزوں پر غور کرتے ہوئے جہاں جہاں پر بھی tail end areas ہیں،قریب میں reservoir ہے، میں آپ کو ایک چھوٹی مثال دوں گا۔چنچل گوڑہ reservoir ہے، وہاں سے hardlyایک کلومیٹر پر اعظم پورہ علاقہ ہے،اس علاقہ میں پانی آتا ہے میر عالم فلٹر سے !کئی بار نمائندگی کی گئی کہ یہ چنچل گوڑہ reservoirسے آدھا کلومیٹر پر ہے،اس کو آپ پانی کی سپلائی چنچل گوڑہ reservoirسے دیجئے،یہ tail end areaمیر عالم سے کیوں آتا؟یہاں سے آدھے کلومیٹر area پر بھی نہیں ہے،ایک فرلانگ،دوفرلانگ فاصلہ پر چنچل گوڑہ reservoirہے،وہاں سے دیجئے کیونکہ tail end areaہونے کی وجہ سے pollution آ رہا ہے اور pressure نہیں آ رہا ہے۔یہ چھوٹی چیزیں rectifyنہ کر کے ہزاروں عوام کو تکلیف میں ڈالا جا رہا ہے۔تو میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ چیز لانا چاہ رہا ہوں کہ آج ہم کو اس کے اوپر کب linesڈالیں گے۔جس کے لئے 3,545 کروڑ روپئے درکار ہیں۔تو حکومت اس پر کیا action planبنا رہی ہے ؟یہ چیزیں ضروری ہیں۔یہاں تک کہ آج پرانے شہر میں اور حیدرآباد کے ساؤتھ زون کے علاقہ میں کرشنا کا پانی دینے کی بات کی گئی،لیکن آج یہاں پر پانی نہیں دیا جا رہا ہے۔کرشنا فیز تھری کا پانی لے جا کر سینک پوری،ایسٹ مارڈپلی وغیرہ میں دیا جا رہا ہے،ضرور وہاں پر بھی پانی دینا ہے۔ہر جگہ،ہر شہری کو پانی ہونا ہے۔لیکن آپ ایک سسٹم بنائیے۔گوداوری کا پانی آ رہا ہے۔آپ گوداوری کا پانی ایک طرف اور کرشنا کا پانی ایک طرف دیجئے۔سب چیزوں کو آپ mix کرنے سے ہر جگہ پانی کی تکلیف ہو رہی ہے۔تو systematicطریقہ سے ایک سسٹم بنا کر،ہر جگہ پانی ملے،اس طریقہ سے ہم کو سوچنا چاہئے۔تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ 100 days action planبنایا گیا،لیکن عہدیداروں کی طرف سے کوئی عمل آوری نہیں ہے۔میں یہ کہنا چاہوں گا کہ آج حالات ایسے ہیں کہ اس کے اندر ہم سب کو مل کر کام کرنے کی ضرورت ہے۔آج حالات بد سے بدتر ہوتے جا رہے ہیں۔آج اپریل شروع بھی نہیں ہوا،گرمی کی یہ شدت ہےاور پانی کا یہ حال ہے۔اپریل پورا گزرنا،مئی پورا گزرنا،اگر خدانخواستہ بارش نہ ہوئی تو ہمارا کیا حال ہوگا،ہم کو ان تمام چیزوں پر غور کرنے کی ضرورت ہے۔اس کے لئے ہم نے کیا اقدامات کئے ہیں اور ہم کو اس پر کیا کرنا ہے؟Tail end areas ہیں،کوئی کام systematic نہیں ہو رہا ہے۔Extra divisionsبنانے کی بات کی گئی۔Divisionsکے de-limitation کی بات کی گئی۔وہ کب کیا جائے گا؟اس پر کوئیscientific programme نہیں ہے۔تو میں یہ کہنا چاہوں گا کہ آج اضلاع کے اندر بھی problem ہےاور شہر حیدرآباد کے اندر بھیproblem ہے۔آج ہم شہر کو آگے لے جانے کی بات کر رہے ہیں جیسا کہ سی ایم صاحب نے کہا،وہ ضروری ہے۔اگر ہمیں اپنے شہر کوworld class cityبنانا ہے تو ہمیں سب سے پہلے 24 گھنٹے پانی کی سربراہی کو یقینی بنانا پڑے گا،ہمیں برقی کی مسلسل سربراہی کرنی پڑے گی۔تو آج پانی کے سلسلہ میں بہت زیادہ تکلیفوں کا سامنا ہے۔تو میں آپ کے ذریعہ حکومت سے یہ پوچھنا چاہوں گا کہ اس کے لئے کیا اقدامات کئے گئے ہیں؟نور خاں بازار اور دارالشفاء کے reservoirکے لئے ٹنڈر کیوں نہیں بلاتے؟حکومت نے جب فنڈس بھی دے دئے ہیں،فنڈس کی کمی نہیں ہے،کسی چیز کی کمی نہیں ہے،تو اتنی لاپرواہی کیوں ہو رہی ہے؟کب یہ reservoirبنایا جائے گا اور کب وہاں کے لوگوں کو پانی دیا جائے گا؟نامپلی میں احمد نگر کاreservoir کب شروع کیا جائے گا؟آج ریڈ ہلز میں بھی پانی کی تکلیف ہے۔اگر پانی کا یہی حال رہا تو خاص طور پر جوبلی ہلز،ریڈ ہلزاور اس کے اطراف واکناف کے علاقوں میں قحط آ جائے گا۔آصف نگر پمپ شروع کرنا ضروری ہے۔تو میں آپ کے ذریعہ حکومت سے یہی کہنا چاہوں گا کہ اس پر اقدامات کرے۔اور water harvesting pits،جس کی وجہ سے ہمارا water levelبڑھتا ہے،تو آج water harvesting pitsبنانے کا ایک منصوبہ بنایا گیا،لیکن اس پر کسی قسم کی کوئی عمل آوری نہیں ہوئی۔تو اس کے اندر حکومت کے کیا اقدامات ہیں؟ایک ہزار جگہیں identifyکی گئیں کہ ان جگہوں پر water harvesting pitsبنائے جائیں گے۔اس میں سے بھی صرف700 جگہوں پر take up کرنے کی بات ہوئی،لیکن آج بھی آدھے سے زیادہ جگہوں پر کام شروع نہیں ہوا۔تو اگر ہم یہ اقدامات کریں گے تو ہم کو پانی کی تکلیف نہیں ہوگی،ہمیں اس کاseriousness سمجھنا چاہئے۔میں آپ کے ذریعہ یہی کہنا چاہوں گا

ایک systematic طریقہ سے کام کرنے کی ضرورت ہے۔ ہمارا پیسہ waste بھی نہ ہو، ہر ایک کو پانی ملے اور عوام کو سہولت ہو۔ جس طریقہ سے سہولت ہو، وہ تمام اقدامات کرنے کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ ایک بار پھر حکومت سے یہ کہوں گا کہ آپ اس کے اوپر اقدامات کریں اور آپ کے release کرنے کے باوجود بھی جو کام take up نہیں ہو رہے ہیں، ان کے اوپر توجہ دیجئے۔ شکریہ۔

**11.40 ఉ.** శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): సర్, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పంటలు పండాలి, ప్రజలందరు సంతోషంగా ఉండాలి. పండుగలు చేసుకోవాలి. కొత్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరు కూడా ఉత్సాహంగా ఆత్మగౌరవంతో బ్రతకాలని మనమందరం కోరుకోవడం జరిగింది. 2014వ సంవత్సరాన్ని గాని 2015వ సంవత్సరాన్ని గాని ప్రకృతి కరుణించ లేదు. పాలకులు కరుణించ లేదు. ఈ ప్రకృతి వైపరీత్యాలనేవి ప్రభుత్వం చేతిలో పాలకుల చేతిలో ఉన్నవి కాదు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వీటిని ఏ రకంగా ఎదుర్కోవాలి దీనికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు ఏవిధంగా ఉండాలి తాత్కాలికమైన ఉపశమనాలు ఏ రకంగా ఉండాలని ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలి.

14 సంవత్సరాల ఉద్యమాల సందర్భంగా పాలకుల గురించి కరువు గురించి, వలసల గురించి, ఆకలి చావుల గురించి మన పాలకుల నిర్లక్ష్యం గురించి మనందరం కూడా పదేపదే ప్రజల్లోకి వెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా, ఆ సమస్యల పట్ల అవగాహనతో మనం పోరాటాలు చేయడం జరిగింది. పాలకులే మారారు. కొత్త రాష్ట్రం వచ్చింది. మన పాలకులు మనల్ని పాలిస్తున్నా కూడా, ఆ సమస్యల పట్ల గత పాలకులు ఎంత నిర్లక్ష్య వైఖరితో ఉన్నారో, వారు ఏవిధంగా మన సమస్యల్ని పట్టించుకోకుండా ఉన్నారో అందుకు భిన్నంగా ఉన్నట్టు రాష్ట్రంలో ఎక్కడా కనిపించడం లేదు. ఎందుకు ఇలా మాట్లాడాల్సి వస్తోందంటే, 2014 వ సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు, మేము పదే పదే ఈ రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. ఈ రాష్ట్రంలో కరువు వచ్చింది. కరువు విలయ తాండవం చేస్తోంది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పశువులకు త్రాగడానికి నీరు లేక పశుగ్రాసం లేక వాటిని కబేళాలకు అమ్ముకుంటున్నారు. పశువులు కోతకు వెళుతున్నాయి. మండికి వెళుతున్నాయి. వాటిని కోసి అమ్ముతున్నారు. పాడి సంపద ఎక్కడైతే కన్నీరు పెడుతుందో, రైతు కంట నీరు పెడతాడో ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉండదని, చెప్పాము.

2014వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా విన్నపాలు ఇచ్చినా పట్టించుకోకపోవడం వల్ల, మేము కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి దగ్గరకు వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. కరువులను గాని వరదలను గాని మేము ప్రత్యక్షంగా నిలువరించ లేము, నిరోధించ లేము, చర్యలు తీసుకోలేము. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రంలో వచ్చిన ప్రకృతి వైపరీత్యాల పరిష్కారానికి కావాల్సిన నిధుల కోసం మాకు నివేదికలు పంపిస్తే ఆ నివేదికల ఆధారంగా ఇక్కడ నుంచి మేము అధికారులను పంపించి ఫీల్డ్‌లో వెరిఫై చేయిస్తాము. అక్కడ జరిగిన కష్ట, నష్టాలను చూసి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందే తప్ప మేము ప్రత్యక్షంగా నిధులు విడుదల చేయడానికి వీలు లేదు. తెలంగాణ ప్రభుత్వం మాకు ఇంతవరకు నివేదికలు ఇవ్వలేదని స్వయంగా ఆ మంత్రివర్యులే చెప్పడం జరిగింది.

ఆనాడు ఆ కేంద్ర మంత్రివర్యుల నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి నోట్ పెట్టించాము. మీ రాష్ట్రంలో కరువు ఉందని చెప్పి తెలుగు దేశం పార్టీ మాకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మీద మాకు నివేదికలు పంపండని ఆనాడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర చీఫ్ సెక్రటరీని అడగడం జరిగింది. వీళ్లు తేరుకొని సమాచారం తెచ్చుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపే లోపల జరిగాల్సిన నష్టం జరిగింది. ఇప్పుడు చేసేది కూడా ఏమి లేదని 2014-15వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అనడం జరిగింది. రెండవ సంవత్సరంలో కూడా కరువు రాష్ట్రంలో విలయతాండవం చేస్తోంది. మేము మొదటి నుంచి రైతులు చనిపోతున్న గ్రామాల వారీగా, ప్రతి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాము. ఈ కరువు వల్ల పశువులను మండీకి అమ్ముకోవడమే కాకుండా రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం లక్షల రూపాయలు అప్పులు చేసిన రైతాంగము ఆ అప్పులు తీర్చలేకపోతున్నారు. ఆ మధ్య కొన్ని టీ.వీ చానళ్లలో ఇంటర్వ్యూలు చూశాము. అప్పు ఇచ్చిన వాళ్లు ఇంటి మీదకు వచ్చి అప్పు కడతావా లేదా నీ భార్యను నాతో పంపుతావా అని ఆ రైతును నిలదీస్తే అతను ఆత్మహత్య చేసుకున్నాడని టీ.వీ. ల ముందు ఆ ఆడపడుచు కంటనీరు పెట్టింది. కాని ఈ రాష్ట్రప్రభుత్వానికి కనికరం కలగలేదు.

ఆనాడు మేము అన్ని జిల్లాలు తిరిగి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 50,000 చొప్పున తెలుగు దేశం పార్టీ తరఫున ఇచ్చి 1,000 మంది రైతులను ఈ 9 జిల్లాలలో ఆదుకోవడం

జరిగింది. పదే పదే విజ్ఞప్తి చేసి, పదే పదే ప్రభుత్వం మీద పోరాటం చేసి, చివరకు అన్ని పక్షాలు కలిసి ఇదే శాసనసభను స్తంభింప చేస్తే, మీరు మమ్మల్ని సభ నుంచి బహిష్కరించారు. అన్ని పక్షాలు కలిసి ప్రజల దగ్గరకు వెళ్లి వారం రోజులు ప్రతి జిల్లాలో తిరిగి రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం ముందుకు వచ్చి చనిపోయిన రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.6 లక్షలు నష్టపరిహారం ఇస్తామని జి.ఓ. ఇవ్వడం జరిగింది. ఆ జి.ఓ. ఇవ్వడం అయితే జరిగింది.

నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో వారు ఒక్క 2014 వ సంవత్సరంలోనే 898 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని నివేదికలు ఇవ్వడం జరిగింది. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా ఎంత నష్టపరిహారం ఇచ్చిందంటే, మొత్తం రైతులు ఆత్మహత్య చేసుకున్న దాంట్లో వరంగల్‌లో 220 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తిస్తే నష్టపరిహారం 54 మందికే చెల్లించడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో 139 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అక్కడ 69 మందికి మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. నల్గొండ జిల్లాలో 103 మంది రైతులు ఆత్మహత్య చేసుకొంటే, 64 మందికి మాత్రమే నష్ట పరిహారం కోసం ఎన్నిక చేయడం జరిగింది. ఆదిలాబాద్‌లో 95 మంది చనిపోతే 20 మందిని మాత్రమే గుర్తించడం జరిగింది. నిజామాబాద్‌లో 75 మందికి గాను నలుగురికే నష్టపరిహారానికి ఎన్నిక చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో 65 మంది చనిపోతే 43 మంది రైతులను మాత్రమే నష్ట పరిహారానికి ఎన్నిక చేయడం జరిగింది. మెదక్ జిల్లాలో 60 మంది చనిపోతే 45 మందికి మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 53 మంది చనిపోతే 27 మందికి మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లాలో 21 మంది చనిపోతే 16 మందికి మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. ఈ రకంగా రాష్ట్ర ప్రభుత్వం 831 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తిస్తే నష్టపరిహారానికి ఎన్నిక చేసింది మాత్రం 342 మందిని మాత్రమే అని సమాచారం. చనిపోయిన రైతుల గురించి జిల్లాల వారీగా ఒక టేబుల్ తయారు చేశాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: సోదరులు, గౌరవ సభ్యులు రేవంత్ రెడ్డి గారు ఆత్మహత్యల గురించి మాట్లాడారు. ఆత్మహత్యలు జరగకూడదనే అందరి అభిప్రాయం. ఏవో కొన్ని కారణాల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఏదో కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఆత్మహత్యలు జరుగుతున్నాయి, మా హయాంలో అసలు ఆత్మహత్యలే జరుగలేదు అన్నట్టుగా మాట్లాడుతున్నారు. చనిపోయిన వారందరికి కూడా నష్టపరిహారం ఇచ్చామంటున్నారు. ఒకవేళ వారు ఆ విధంగా చేసి ఉంటే వారి మాటకు విలువ ఉండేది. 1998 నుంచి 2014వ సంవత్సరం వరకు ఇక్కడ మొత్తం గణాంకాలు ఉన్నాయి. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ హయాంలో వారు చెప్పిన నేషనల్ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో నా దగ్గర కూడా ఉంది.

ఉమ్మడి రాష్ట్రంలో 34,073 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్టుగా ఎన్.సి.ఆర్.బి. నివేదిక ఇచ్చింది. ప్రభుత్వాలు వారికున్నటువంటి విధివిధానాలను అనుసరించి ఆత్మహత్యల యొక్క రిపోర్ట్ తెప్పించుకొని అర్హులైన వారిని గుర్తిస్తే ఆ రోజు కూడా ఉమ్మడి రాష్ట్రంలో34,000 మందికి గాను 6,212 మందికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చారు. ఆనాడు ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతంలో 7,304 మంది చనిపోతే 3,900 మందికి నష్టపరిహారం ఇచ్చారు. ఆంధ్రలో 26,769 మంది చనిపోతే 2,252 మందికి నష్టపరిహారం ఇచ్చారు. నా దగ్గర సంవత్సరం వారీగా గణాంకాలు ఉన్నాయి. ఆంధ్రలో 1998 వ సంవత్సరంలో 1,594 మంది చనిపోతే 20 మందికి 1999 వ సంవత్సరంలో 1562 మంది చనిపోతే 31 మందికి 2000 వ సంవత్సరంలో 1,302 మంది చనిపోతే 33 మందికి నష్టపరిహారం ఇచ్చారు.

**11.50 ఉ.** 2001వ సం.లో 1219 మంది చనిపోతే 52 మందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. మొత్తం 26769మంది చనిపోతే 2252మందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. ఇదేదో కొత్తగా జరిగినట్టుగా, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మహత్యలు జరిగినట్టుగా చెప్పడం భావ్యం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జి.ఓ నెం .421 వచ్చింది. వారి హయాంలో త్రీ మ్యాన్ కమిటీ వేశారు. ఆ నివేదిక ఆధారంగా మేము ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నాము. ఎక్స్‌గ్రేషియా సంఖ్య వారన్నట్టు 300 కాదు, రూ.6 లక్షల ప్రకారంగా 419 మందికి ఇచ్చాము. అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా చెబుతున్నాను. అంతేకాక ఎంతో మంది చనిపోయారు. తక్కువ చూపిస్తున్నారని అనడం భావ్యం కాదు. మరి ఆనాడు ఎవరు చూపించారు? ఈ రిపోర్టు సమాధానం ఏమిటి? ఆత్మహత్యలు అనేవి బాధాకరమైనవి.

వారు చెప్పేటప్పుడు మా హయాంలో చనిపోయిన వారందరికీ ఇచ్చాము, మీరు ఇవ్వలేదంటున్నట్టుగా ఉంది. కాని మీరు ఇచ్చి ఉంటే మీ మాటకు విలువ ఉండేది. ఆరోజు చేసింది మీరు, రికార్డు ఇక్కడ ఉంది. దయచేసి బట్ట కాల్చి మీదవేసే ధోరణిలో మాట్లాడితే

పద్ధతి కాదు. అందరం కలిసి వాస్తవాలు మాట్లాడుకుందాము. ఇక్కడ కూర్చున్నది అందుకే. శాశ్వత పరిష్కారం చేద్దామని ఒక మంచి మాట అన్నారు. Yes, we have to do it. శాశ్వత పరిష్కారం చేసి తెలంగాణను కరువు లేని రాష్ట్రంగా ఎలా చేయాలో చేద్దాము. అందరం కలిసి పని చేద్దాము, అది మంచి సలహా. దాని కోసం ఎంత ఖర్చు అయినా చేద్దాము, కరువు వచ్చిన తరువాత కరువు వచ్చింది, కరువు వచ్చింది, కరువు వచ్చిందంటే ఎందుకు వచ్చింది కరువు? 22 నెలల క్రింద వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కరువు వచ్చిందా? ఇన్నేళ్లు పరిపాలించిన ప్రభుత్వాలు నివారణ చర్యలు చేపట్టి ఉంటే ఈ రోజు కరువు ఉండేదా? దయచేసి కరువు రావడం అనేది బాధాకరమే. కరువు నివారణ చర్యలు చేపడదాము. అందరం కలిసి ఈ సభ ద్వారా రాష్ట్రంలో శాశ్వతమైన కరువు నివారణ చేయడం కోసం ఏమేమి చేయాలో అందరం కలిసికట్టుగా చేసుకుందాము. ఆత్మహత్యలు జరిగాయి, తక్కువ చూపిస్తున్నారు, ఇదంతా ఏమిటి?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, పెద్దలు పోచారం శ్రీనివాస రెడ్డిగారు వ్యవసాయ శాఖమంత్రి అయినప్పుడు వ్యవసాయం పట్ల అవగాహన ఉండి వ్యవసాయదారుల పట్ల, రైతుల పట్ల ప్రేమ ఉన్న వ్యక్తి మంత్రి అయ్యారు. తప్పకుండా రైతుల సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందని అనుకున్నాము. వ్యక్తిగతంగా వారంటే అభిమానం, గౌరవం . కాని ఈ రోజు వారు ఏదైతే మాట్లాడుతున్నారో, ఆ మాటలను నేను ఆమోదించలేకపోతున్నాను. ఎందుకంటే 1983 నుండి ఒకవేళ 35 సంవత్సరాల చరిత్రను తీసుకుంటే పెద్దలు చంద్రశేఖర్ రావు, కడియం శ్రీహరి గారు, పోచారం శ్రీనివాసరెడ్డిగారు, తుమ్మల నాగేశ్వరరావుగారు, శ్రీనివాసయాదవ్‌గారు వీళ్లందరూ ఆరోజు అధికారం చెలాయించారు. ఆరోజు జరిగిన చావులకు కారణం వారే కదా . ఆ రోజు చావులకు బాధ్యత ఉన్నవాళ్లు ఆనాడు అధికారంలో మంత్రులుగా ఉన్నవారు, ఆనాడు అధికారంలో ఉన్న పాలకులే కారణమైతే, ఆనాటి పాలకులలో వీరు భాగస్వాములు కాదా? దయచేసి ఆనాటి తప్పులను......

శ్రీ జి. జగదీష్ రెడ్డి (విద్యుత్ శాఖ మంత్రి): అధ్యక్షా, మాట్లాడేటప్పుడు ఏవిషయం మీద మాట్లాడుతున్నాము, ఎంత వరకు మాట్లాడుతున్నాము? ఇతరులు ఏమి మాట్లాడుతున్నారనేది విని మట్లాడితే బాగుంటుంది. రైతుల గురించి ప్రత్యేక చర్చ పెట్టుకున్నాము. రైతులకు ఊరట ఇవ్వాలని చర్చ పెట్టుకున్నాము. దీని ద్వారా మాకు కూడా ఏదైనా జరుగుతుందని అవతల ప్రజలు ఎదురు చూస్తున్నారు. మీరు మాట్లాడిన దానిని సరిచేస్తూ, మంత్రిగారు చెప్పారు. మీ మీద ఆరోపణలు చేయలేదు. ఒక రిమార్కుగా శాశ్వత నివారణ కొరకు ఏమి చర్యలు తీసుకుందాము, గతంలో ఏమీ తీసుకోలేదు. వాటి ఫలితంగా ఇబ్బంది వచ్చింది. ఒకటి రెండు సంవత్సరాలు వర్షాలు రానంత మాత్రాన పరిస్థితి ఇంత ఇబ్బంది లేకుండా ఉండేలా ప్రస్తుతం రేపటి భవిష్యత్తుకు ఏమి చేద్దాము, అటువంటి శాశ్వతమైన కరువు నివారణకు చర్యలు చేపడదాము, ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది, అందరం కలిసి చేద్దామని చెప్పారు. అన్ని పార్టీల వారం కలిసి ఆలోచన చేద్దామని చెప్పారు. మీ మీద విమర్శలు చేయలేదు. కాని పోచారం శ్రీనివాసరెడ్డి గారంటే గౌరవం ఉంది, రైతులకు ఏమో చేస్తాడనుకున్నా ఏమీ చేయలేదు. దానిని మరల ఇప్పటి ముఖ్యమంత్రిగారు, ఇప్పుడున్న మంత్రులు, మీరు చేయబట్టే జరిగింది, మరల ఆ చర్చలకు పోదలచుకుంటే అలాగే సభ నడుస్తుంది. కాని ఆ వైపుకు పోకుండా నిర్మాణాత్మక సూచనలు మీరు చేయదలచుకుంటే చేయండి. వారి వాఖ్యలను ఆమోదించడం లేదు, అమోదించకపోవడం అది మన ఇష్టం, చూస్తున్న ప్రజల ఇష్టం. ఎవరిని ఆమోదిస్తారనేది ప్రజలు నిర్ణయించుకుంటారు. వ్యక్తిగత విమర్శలకు పోయి ఈ చర్చను ఇంకొక తీరుగా తీసుకుపోయి ఏదో గడిబిడి కావాలని, దాని ద్వారా పత్రికలలో మైలేజ్ రావలనే ఆలోచనలు దయచేసి బంద్ చేయండి.

నిర్మాణాత్మక సూచనలు చేయదలచుకుంటే రైతులకు ఉపయోగపడే సూచనలు చేయదలచుకుంటే కరువు నివారణ కొరకు ప్రభుత్వానికి సూచనలు చేయదలచుకుంటే చేయండి, ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిన్న మొన్న చూశారు. ప్రతిపక్షాల నుండి మంచి సూచనలు వస్తాయనుకున్నప్పుడు ముఖ్యమంత్రిగారు నిమిషం కూడా ఆలోచన చేయకుండా ఆమోదిస్తున్నారు. ఈ విధంగా వ్యక్తిగతమైన దాడులు చేసి వ్యక్తిగతమైన విమర్శలు చేసి ప్రభుత్వ పక్షాన్ని రెచ్చగొట్టి చేద్దామనే ఆలోచన మంచిది కాదు. అటువంటి మాటలను మరల రానివ్వకుండా చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: మేము తెలుగుదేశంలో ఉన్నప్పుడు మంత్రులుగా శాసనసభలో ఉన్నాము. ఒక ఉదాహరణ చెప్పి ముగిస్తాను. నేను మంత్రిగా ఉన్నాను. ఆనాడు నాది నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజక వర్గం, బోదన్‌లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేటైజేషన్ విషయంలో అక్కడ షుగర్‌కేన్ గ్రోయర్స్‌కు అన్యాయం జరుగుతుందని ప్రయివేటైజ్ చేయవద్దని నేను ఆనాటి ముఖ్యమంత్రిగారితో వ్యతిరేకించాను.

ఆనాటి ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. అందులో ఆ జిల్లా మంత్రిని కమిటీలో వేయలేదు. విద్యాధరరావుగారిని, యనమల రామకృష్ణుడిగారిని కమిటీలో వేసి ప్రయివేటైజేషన్ తతంగం నడిపారు. అందరూ వినాలి, ఎప్పుడు చెప్పలేదు, ఇప్పుడు చెబుతున్నాను. అప్పటి సీనియర్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ ఇప్పుడు ఉండవచ్చు. ఫైనల్ నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబునాయుడుగారు ఇంటికి పిలిచారు, ఛీఫ్ సెక్రటరి, ప్రిన్సిపల్ సెక్రటరీలు –ఇండస్ట్రీ, ఎమ్.డి. షుగర్ శాఖ మంత్రిగారు ఎన్ఎస్ఎఫ్ – ఎమ్.డి. మొదలైన వాళ్లం అందరం ఉన్నాము. అప్పుడు, నిర్ణయం తీసుకుంటుంటే కూడా, సార్ చివరి నిమిషం ఆలోచించండి ఇది మదర్ యూనిట్ దీని వల్ల పది యూనిట్లు తయారయ్యాయి, ఆ నష్టాన్ని దీనితో భర్తీ చేయకండి. దయచేసి చేతులు ఎత్తి దండం పెడుతున్నా సార్, నిర్ణయం తీసుకోవద్దన్నాను. ఈ విషయం ఎప్పుడూ చెప్పలేదు నేడు ఈ విషయం చెబుతున్నాను. ఆ రోజు సోఫాలో కూర్చుంటే నా పక్కన షుగర్ మినిస్టర్ ఉన్నారు, చంద్రబాబు నాయుడుగారు లేచి నా తొడ మీద కొట్టారు, నేను వద్దు వద్దని మొరపెట్టుకుంటుంటే, కొడితే దోతి కదా సన్నంది పల్చగా ఉంది, తొడ ఎర్రగా అయింది, తరువాత ఆయన క్రిందికి వెళ్లిపోయాడు, నేను లేవలేదు, మరల గన్‌మెన్‌ను పంపించి నన్ను పిలిపించాడు, సారీ శ్రీనివాసరెడ్డి దెబ్బ తగిలిందా, నేను కొద్దిగా ఇరిటేషన్‌కో ఉండి కొట్టాను దెబ్బ తగిలిందా అంటే దెబ్బ అక్కడ కాదు సార్, ఇక్కడ తగిలిందని (హృదయాన్ని చూపిస్తూ) చెప్పాను.

**12.00 ప.** అయినా మేము వ్యతిరేకించాము. మేము ఏమి చేసినా ముఖ్యమంత్రి గారు కాబట్టి ఆయన చేయవలసింది ఆయన చేశారు. నేను ఎగ్జాంపుల్ చెబుతున్నాను. ఈ విషయం ఎప్పుడూ చెప్పలేదు, కావాలంటే ఆయన్ని అడగండి. నన్ను క్రిందికి దగ్గరకి పిలిపించారు కారులో కూర్చో శ్రీనివాస్ రెడ్డి, సెక్రటేరియేట్‌కి వెళ్దాము అంటే నేను రాను అని చెప్పాను, దండం పెట్టాను. సారీ, నీకు దెబ్బతగిలిందా, అని అడిగారు. దెబ్బ ఇక్కడ కాదు, ఇక్కడ (గుండెను చూపిస్తూ) తగిలింది అని చెప్పాను. ఆనాడు ముఖ్యమంత్రుల యొక్క పనితీరు ప్రభుత్వ పరిస్థితిపై ఆధారపడి ఉండేది. ఇవ్వాళ చంద్రశేఖర్ రావు గారి పనితీరుని దేశవిదేశాలు మెచ్చుకుంటున్నాయి. వారి పనితీరుని ప్రపంచమంతా మెచ్చుకుంటుంది. వారి నాయకత్వంలో పనిచేయడం నాకు గర్వంగా ఉంది. ఆనాటి పరిస్థితులు వేరు, పనితీరు వేరు, ఆనాటి ప్రభుత్వాలు వేరు. మేము మంత్రిగా ఉన్నాము కదా, ఈ ఎగ్జాంపుల్ చాలదా? నేను వద్దని మొరపెట్టుకున్నాను ఇంటి దగ్గర, దండం పెట్టాను, లాస్ట్ నిమిషంలో అయినా మానుకోలేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : స్పీకర్ సార్, గత ముఖ్యమంత్రి లోపల కొట్టిన దెబ్బల గురించి ఇప్పుడు బయట చెప్పారు. ఏమి ఫరవాలేదు. అది నిజమో, అబద్దమో నేను లోపలకి వెళ్లదలచుకోలేదు. ఈరోజు ముఖ్యమంత్రి గారు కొట్టే దెబ్బలు మళ్లీ ఇంకో రోజు బయటకి చెబుతుండొచ్చు. లోపల రూమ్‌లో ముఖ్యమంత్రులు కొడతారన్న సంగతి ఇప్పుడే తెలిసింది. గత ముఖ్యమంత్రి గారు కొట్టిన విషయాన్ని ఇప్పుడు చెబుతున్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి కొట్టే విషయాన్ని ఎప్పుడు చెబుతారో నాకు తెలియదు. డెఫినెట్‌గా అది కూడా చెప్పాలని నేను భావిస్తున్నాను. ఏది ఏమైనా నేను వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలచుకోలేదు. కరవు గురించి మాత్రమే ..........

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారు, గత ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేశాయి, ఈ ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో చెప్పారు. పార్లమెంటరీ ప్రాక్టీస్ మనకు తెలియనివి కావు. ఏ మంత్రి అయినా, ముఖ్యమంత్రి గారి నిర్ణయంతో విబేధిస్తే వారు రాజీనామా చేసి బయటకి రావాలి. ఇది పార్లమెంటరీ ప్రాక్టీస్. వారి మీద విశ్వాసం ఎప్పుడైతే వ్యక్తం కాబడలేదో అటువంటి కేబినెట్‌లో ఎందుకు కొనసాగారని అంటున్నాను. ఏ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పట్ల మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారో ...............

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి. మినిమమ్ ఆర్డర్‌లో పెట్టండి మాట్లాడతాను, నాకేమి అభ్యంతరం లేదు. పెద్దలు జీవన్ రెడ్డి గారు చెప్పినట్లు నిజంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు రాజీనామ చేసి ఉంటే, నిజంగా వారికి తెలంగాణ సమాజం ........

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, ఇదే నిండు సభలో, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అన్నప్పుడు, వారు ఎందుకు రాజీనామా చెయ్యలేదో చెప్పమనండి. ఒక్క రూపాయి కూడా ఇవ్వనని చెప్పాడు. ఆ రోజు ఏం చేశారు? ఆ రోజు ఏమయ్యింది? మాట్లాడేటప్పుడు కాస్త జాగ్రత్తగా ఉంటే బాగుంటుంది. ఒక్క రూపాయి ఇవ్వనని నిండు సభలో చెప్పారు. రాజీనామా చేశారా మీరు?

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఏకపక్షం కాదండి, రిలవెన్సీ ఉండాలి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : స్పీకర్ సార్, మంత్రి గారు నిజాం షుగర్స్ గురించి మాట్లాడారు. అందులో రాష్ట్రప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని రాష్ట్రప్రభుత్వం తిరిగి ప్రారంభిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయ్యింది. ఇంతవరకూ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించ లేదు. దీనికి ప్రధానంగా పోచారం శ్రీనివాస రెడ్డి గారు బాధ్యులు. ఈనాడు నిజాం షుగర్స్ మూత పడడానికి, కొన్ని వేల మంది రైతులు దెబ్బతినడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం, పోచారం శ్రీనివాస రెడ్డి గారే ప్రత్యక్షంగా బాధ్యులు అని మనవి చేస్తున్నాను. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ఎప్పటి లోగా తెరిపిస్తారు, ఆ రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకుంటారు? ఈ రోజు ఈ అంశం లేవనెత్తారు కాబట్టి కచ్చితంగా మంత్రి గారు నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ఎప్పటి లోగా తెరిపిస్తారో స్పష్టమైన హామీని నిజాం షుగర్స్ రైతులకు ఇవ్వవలసిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వ వాటా ఉన్న నిజాం షుగర్స్ ఫ్యాక్టరీకి సంబంధించి 102 రోజుల దీక్ష జరుగుతోంది, ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు జరుగుతున్నాయి. రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మంత్రి గారు వాటిని పట్టించుకోకుండా, ఈరోజు గత ముఖ్యమంత్రులపై ఆరోపణలు చేసి సమస్యను తప్పుదోవ పట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు, వీరిని కొట్టి ఉంటే, ఎందుకు ఆ తరువాత వారి దగ్గరే వీరున్నారు. అంటే, కొట్టినా, తిట్టినా ఫరవాలేదు కాని, పదవి కోసం చంద్రబాబు నాయుడు గారి దగ్గర వారు పడి ఉన్నారా? ఈనాడు కూడా కేసీఆర్ గారి మంత్రి వర్గంలో కొనసాగుతున్నారంటే వారు చేసే పాపాలను చూసుకుంటూ అదే విధంగా కొనసాగుతున్నారా? ఈరోజు ఈ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించకపోవడానికి చంద్రశేఖర్ రావు గారు కారకులని పోచారం శ్రీనివాస రెడ్డి గారు బాధ్యత తీసుకోవాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించకపోతే, అవసరమనుకుంటే వారు రాజీనామా చేసి బయటకి రావాలి. ఆ రైతులను ఆదుకోవలసిన బాధ్యత వీరిపైన ఉంది. నిజాం షుగర్స్‌ను తెరిపిస్తారా లేదా చెప్పవలసిన అవసరం ఉంది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వారికి నష్టపరిహారం విషయంలో రాష్ట్రప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఈరోజు మేము వివాదాల జోలికి వెళ్లదలచుకోలేదు. నిజాం షుగర్స్‌కి సంబంధించిన రైతులను ఏ విధంగా ఆదుకుంటారు, రాష్ట్రంలో చనిపోతున్న రైతులను ఏ విధంగా ఆదుకుంటారు? పశుగ్రాసం లేక, తాగడానికి నీళ్లు లేక కబేళాలకు తరలిపోతున్న ఈ పశువులను ఈ ప్రభుత్వం ఏ రకంగా కాపాడుతుంది? అదే విధంగా తాగడానికి నీళ్లు లేక వలసలు పోతున్న పేదలు, కన్నీటి పర్యంతమవుతున్న రైతులు, పాలమూరు జిల్లా నుండి ముంబైకి తరలిపోతుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కోయిల్‌సాగర్‌లో నీళ్లుంటే, కనీసం, ఈ పశువుల కోసం హాఫ్ టీఎంసీ అయినా ఇవ్వండి అంటే, మిమ్మల్ని ఎవరు పశువులు కొనుక్కోమన్నారు, పశువులకు మేత ఎవరు ఇస్తారు, పశువులను అమ్ముకోండని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతున్నారు. ఈ విధంగా మాట్లాడడం సమంజసమా? గతంలో కరువు వస్తే, సీనియర్ మంత్రులను, సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లాలకు ఇంఛార్జ్‌లుగా వేసేవారు. కరువు నివారణ చర్యలు చేపట్టేవారు. ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణ కోసం ఎందుకు ఇంఛార్జ్ మంత్రులను నియమించలేదు, ఎందుకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించలేదు. మహారాష్ట్రలో ఆత్మహత్యలు జరుగుతుంటే, ఫడ్నవీజ్ గారు రోజుకి 18 గంటలు బస్సు యాత్ర చేసి రైతులకు భరోసా ఇచ్చారు. ఈనాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని మేము డిమాండ్ ..............

(INTERRUPTIONS CONTINUED)

MR. SPEAKER: Now, tea break for ten minutes

(The House then adjourned at 12.09 PM)

12.50 మ. (స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ.12.50 గంటలకు సమావేశమైనది.)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్: రేవంత్ రెడ్డి గారూ, రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఈ సమస్య గంభీరమైనది. రాజకీయ విషయాల జోలికి నేను వెళ్లదల్చుకోలేదు. ప్రభుత్వాన్ని కూడా వివాదాల వైపు లాగదల్చుకోలేదు. నేను ఈ ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నది. ఈ సమస్య తీవ్రతను పరిష్కరించడానికి మనందరం కలసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరమున్నది. గ్రామీణ ప్రాంతాలలో తాగడానికి నీళ్లు లేక ఎక్కడైనా వ్యవసాయ బోరుబావులుంటే అక్కడినుంచి తాగునీటిని తెచ్చుకోవలసి వస్తున్నది. ట్యాంకర్లకు ప్రభుత్వం

రూ.370/- మాత్రమే ఇస్తున్నందున ట్యాంకర్లు విషయంలో ఎవరూ ముందుకు రావడం లేదు.

వ్యవసాయదారుని బోరుబావిలో నీళ్లు ఉన్నా కూడా వారు లీజుకు ఇవ్వడం లేదు. కాబట్టి ఎమ్మార్వోలకు, ఆర్డీవోలకు ఆదేశాలిచ్చి ప్రైవేట్ బోర్లు అంటే రైతుల పొలాలలో ఉన్న బోర్లలో నీళ్లు ఉంటే వాటిని ప్రభుత్వం గుంజుకొని, అవసరమైతే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించైనా వ్యవసాయదారునికి నష్టపరిహారం ఏదైతే చెల్లించాలో, ప్రభుత్వం అవసరమనుకుంటే కొంత ఎక్కువ చెల్లించి అంటే రైతు పంట వేసుకుంటే ఎంతైతే లాభం వస్తుందో, ఆ పంటకు అవసరమయ్యే నీళ్లు ఎన్ని ఎకరాలు పారగలిగేదో ఆ రకంగా రైతుకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలి.

** శ్రీ కె. జానారెడ్డి (నాగార్జున సాగర్): అధ్యక్షా, మా రిక్వెస్ట్ ఏమిటంటే సభ్యులు ఏదైనా మాట్లాడేటప్పుడు అందులో ఉన్న విషయాలను నోట్ చేసుకొని, ఆ విషయానికి సంబంధించి తగిన సమాధానం మంత్రిగారు డిబేట్ పూర్తియిన తరువాత ఇస్తే ఇంత ఆందోళన ఉండదు. కానీ మాట, మాటకు మంత్రులు లేచి సమాధానం చెబుతుంటే దానివల్ల అనవసరంగా ఎమోషన్‌లు వస్తున్నాయి. మంత్రులు ఏదైనా చెప్పదల్చుకుంటే సభ్యులు పూర్తిగా మాట్లాడిన తరువాత సమాధానం చెబితే బాగుంటుంది. ఆ తరువాత మరలా ఏమైనా ఉంటే క్లారిఫికేషన్ రూపంలో సభ్యులు అడుగుతారు. కాబట్టి సభాపతిగా మీరు సభను సజావుగా నడిపిస్తే ఇటువంటి ఎమోషన్‌లు రావు. మా సభ్యులు మాట్లాడినప్పుడు మేం చెప్పదల్చుకున్నది చెబుతాం, కాబట్టి మంత్రులు సమాధానం చెప్పేటప్పుడు సభ్యులందరి ప్రశ్నలకు ఒకేసారి సమాధానం చెబితే బాగుంటుంది. ఆ విధంగా సభను కొనసాగించేందుకు ప్రయత్నం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

**1.00 మ.** శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: రైతులు వలసలు పోతున్నారు, పశువులు కబేళాలకు తరలుతున్నాయనే విషయాల్లో ఎవరికి భేదాభిప్రాయాలు లేవు. ఈ రోజు ప్రభుత్వం దీర్ఘకాలికమైన ప్రణాళికలను చాలా వరకు రచిస్తోందని, వాటితో ముందుకు పోతున్నది. వాళ్లను కాపాడటానికి వెంటనే ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉన్నది. గతంలో ఎప్పుడైన కరవు వచ్చినప్పుడు అనుభవజ్ఞులైన మంత్రులను, సీనియర్ ఐఏఎస్‌లను జిల్లాలకు ఇన్‌చార్జ్‌లుగా వేస్తే, వారు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అన్ని రకాల సహాయక చర్యలను అందించి ఒక భరోసా ఇచ్చేవారు. ఈ రోజు మొట్టమొదట త్రాగడానికి నీళ్లను అందించే విషయంలో, గ్రామాల్లో ఎక్కడెక్కడ నీళ్ల వసతి ఉన్నదనే విషయాన్ని గ్రామ కార్యదర్శుల చేత విచారణ చేయించాలి. వ్యవసాయ బావుల్లో నీళ్లు ఉంటే వారి నుండి నిర్బంధంగా నీళ్లను తీసుకోవాలి. అక్కడి నుండి నీటిని ట్యాంకర్స్ ద్వారా తరలించడానికి స్టాండర్డ్‌గా రూ.375లు ఇస్తామని చెబుతున్నారు. కానీ, ఈ 375 రూపాయలకు ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెచ్చి పోసే పరిస్థితి లేదు. ట్యాంకర్స్‌కి ఇచ్చే ధరలను పెంచండి. ప్రభుత్వం కిలోమీటరుకు ఒకరేటుని నిర్ణయించి. ట్యాంకర్స్‌కి ఆ పద్ధతిలో చెల్లించండి. ఈ రోజు పశువులు కూడా నీళ్లు లేక చనిపోతున్నాయి. పశువులకు కూడా నీటి వసతిని కల్పించాల్సిన అవసరం ఉన్నది. పశు గ్రాసానికి సంబంధించి గతంలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడ మేత దొరికినా తీసుకొచ్చి గ్రామాల్లో, మండలాల్లో వరిగడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సబ్సిడీతో రైతులకు వరిగడ్డిని అందించేవారు. మనం సబ్సిడీ గురించి ఈ రోజు ఆలోచన చేయడం లేదు. రైతులకు ఇతర ప్రాంతాల్లో ఉన్న గడ్డిని తెచ్చుకోవడానికి రవాణ ఏర్పాట్లు లేవు. మంత్రులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించండి. అవసరమైతే పక్క రాష్ట్రాలతో చర్చించి, వరిగడ్డిని తీసుకువచ్చి పశువులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉన్నది. దయచేసి ఇన్‌ఛార్జ్ మంత్రులను, ఇన్‌ఛార్జ్ ఆఫీసర్స్‌ని నియమించి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాను. వలసల విషయాలపై వార్తా పత్రికల్లో ప్రతి రోజు పెద్ద పెద్ద ఫోటోలు, వివరాలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ప్రతి రోజు కొన్ని బస్సుల నిండా ప్రజలు బొంబాయికి తరలిపోతున్నారు. వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులకు సంబంధించిన స్వల్ప కాలిక చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్ర కరవు ఏర్పడిన పరిస్థితి అందరికి తెలుసు. ఈ రోజు కరవు సహాయం విషయంలో మీనమేషాలు లెక్కపెట్టకుండా చర్యలు చేపట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 459 మండలాలకు గాను 231 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. కమిటి నివేదికలను, నిబంధనలను పరిశీలనలోకి తీసుకొని కరవు మండలాలను ప్రకటిస్తారు. నేటికి కూడా ఈ 231 మండలాలలో కరవుకు సంబంధించిన చర్యలు పూర్తి స్థాయిలో తీసుకోలేదు. ఆయా ప్రాంతాల్లో రైతులను ఆదుకొనే విషయంలో,

** An asterisk before the name indicates confirmation by the Member.

కొంతవైఫల్యం కనబడుతుంది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, రైతులకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగు నీటి సరఫరా, పశువుల దాణా, విత్తనాల విషయంలో రూ.3064.75 కోట్లు సహాయం కోసం కావాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయగా, కేంద్ర ప్రభుత్వం రూ. 56.03కోట్లను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. కరవు సహాయక చర్యలు చేపట్టడానికి అవి ఏమేరకు సరిపోతాయనే విషయాన్ని ఆలోచించాలి. రాష్ట్రప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో కరవు సహాయక చర్యలు చేపట్టని పరిస్థితి కనబడుతుంది. రేపటితో మార్చి నెల కూడా పూర్తయి, ఏప్రిల్ నెల రాబోతుంది. కరవు పరిస్థితులపై ఎంత చర్చించినప్పటికీ, ప్రభుత్వం ఆచరణాత్మకంగా చర్యలు తీసుకొని, వాటి ఫలితాలను రైతులకు, ప్రజలకు అందే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.56.03 కోట్లను త్రాగునీటి అవసరాల కోసం ఇచ్చిన పరిస్థితి ఉంది. రైతులకు ఇప్పటివరకు ఒక పైసా కూడా సహాయం అందని పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, ఇవ్వకపోయినా, ముందుండి సహాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ, నేటికీ ఆ విధంగా సహాయక చర్యలు చేపట్టడం లేదు. దీని వల్ల రాష్ట్రంలో ఉన్న రైతాంగం, కూలీలు, పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రతి రోజు వార్తా పత్రికల్లో, టివిల్లో చూస్తున్నాము. కరవు వల్ల ఖరీఫ్ పండలేదు. 2015వ సంవత్సరంలో ఖరీఫ్‌లో సాధారణ పంటల విస్తీర్ణం 1.03 కోట్ల ఎకరాలు కాగా, 88.82 లక్షల ఎకరాల్లో, అనగా 86 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు సాగు కావడం జరిగింది. కరవు వల్ల 38.52 లక్షల ఎకరాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని, కరవు నివేదికలో ప్రభుత్వం వెల్లడించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పత్తి పంటకు సంబంధించి 42.22లక్షల ఎకరాల్లో సాధారణానికి మించి సాగు కాగా, 12.82 లక్షల ఎకరాల్లో నష్టం జరిగింది. మొక్క జొన్న,10.57 లక్షల ఎకరాల్లో సాగు చేయగా, 8.65 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లింది. సోయాబీన్‌కు సంబంధించి సాధారణానికి మించి 6.35 లక్షల ఎకరాల్లో సాగు కాగా, 4.10 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని నివేదికల్లో స్పష్టంగా పేర్కొన్నారు. 30.58లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లితే, ఈ మూడు పంటలే 25.57 లక్షల ఎకరాల్లో నష్టపోవడాన్ని గమనించాలి. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో కూడా ఎక్కువ మంది పత్తి రైతులే ఆత్మహత్యలు చేసుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. పత్తి రైతులే ఎక్కువ మంది ఆత్మహత్య చేసుకున్నారనే విషయాన్ని ప్రభుత్వం చెబుతోంది. కరవు ప్రభావంతో 20.91 లక్షల మంది రైతులు నష్టపోగా, దీనిలో 9.33 లక్షల మంది పత్తి రైతులు, 5.52 లక్షల మంది మొక్కజొన్న రైతులు, సోయాబీన్ రైతులు 3.06 లక్షల మంది ఉన్నారు. ఈ ఖరీఫ్ నెల మొదట్లో జూన్ నెలలో సాధారణానికి మించి వర్షపాతం నమోదైనందున వల్ల, రైతులు మొక్కజొన్న, సోయాబీన్, పత్తి పంటలను వేశారు. ఆ తరువాత వర్షాలు సరిగా లేనందున పంటలు ఎండిపోయాయి.

1.10 ఆ తరువాత నుండి వర్షాలు లేకపోవడం వలన పంటలు
మ. తగ్గుముఖం పట్టాయి. పంటలు కూడా ఎండిపోయాయి. పంటలకు సంబంధించిన తీవ్ర నష్టం జరిగి రైతులు ఆత్మహత్యల వైపు దారి మళ్లించిన పరిస్థితి ఏర్పడింది. కరవుకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 10జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాలైనటువంటి ఖమ్మం జిల్లా, అదిలాబాద్ జిల్లా, 2జిల్లాలను విస్మరించారు. ఈ రెండు ప్రాంతాల్లో కూడా సాధారణ వర్షపాతం నమోదు అయిందని మీ లెక్కల్లో చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి సంవత్సరం వర్షాలు పడినప్పటికీ సాధారణ వర్షపాతం నమోదు అయినా తిరుమలాయపాలెం మండలం తీవ్ర కరవు కాటకాలతో ఉన్నది. దానికి సంబంధించి జిల్లా కలెక్టరు గారు నివేదికలు రాష్ట్రప్రభుత్వానికి పంపించారు. పినపాక నియోజక వర్గం గుండాల మండలంలో సాధారణ వర్షపాతం నమోదు అయినప్పటికీ ఆ నీటిని నిల్వ చేసుకోడానికి చెరువులు కుంటలు లేకపోవడం వలన ఆ నీరంతా గోదావరిలో కలిసిపోయి తరువాత సముద్రం పాలైంది. కరవు మండలాల్లో వర్షాలు లేక ప్రత్తి, మిర్చి, వరి పంటలు వేయడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఇంకా కొన్ని మండలాలను కరవు జాబితాలో చేర్చి కరవు సహాయక చర్యలు చేపడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అపారమైన అనుభవం కలిగిన వ్యవసాయ శాఖ మంత్రి గారికి రైతు బాధలు, కష్టాలు అన్నీ తెలుసు. సెంట్రల్ స్కీమ్ అయినటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన తరువాత తెలంగాణలోని రైతులకు కూలీలు దొరకకుండా పోతున్నారు. ఈ పథకాన్ని వ్యవసాయానికి కూడా అనుసంధానం చేసే చక్కటి ఆలోచన చేయండి, రైతులకు పెట్టుబడులు తగ్గించండి, ఈ విషయంలో రైతులకు భరోసా ఇచ్చే విధంగా గౌరవ మంత్రి గారు స్పష్టం చేయాలని కోరుతున్నాను. కరవు మండలాల్లో 100 రోజులు ఉన్న ఉపాధి హామీ పథకం యొక్క పని దినాలు 150రోజులకు పెంచాలని కేంద్రానికి లేఖ వ్రాశారు. 150 దినాలకు సంబంధించి కేంద్రం ఒప్పుకుందా లేదా, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఏం సమాధానం చెప్పింది, రాష్ట్ర ప్రభుత్వం ఏవైపు ఆలోచన చేస్తోంది అనేది చెప్పాలి.

ఏదేమైనప్పటికీ రాష్ట్రంలోని కరవు పీడిత ప్రాంతాల్లో తప్పనిసరిగా ఈ ఉపాధి హామీ పథకాన్ని వంద నుండి నూటయాభై రోజులకు పెంచి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను.

కరవు ప్రాంతాల్లోని పేద రైతులకు, కూలీలకు, అన్ని వర్గాల ప్రజలకు మధ్యాహ్న భోజన పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం కరవు సమయంలో, కష్ట కాలంలో ఆదుకుందనే సంకేతాలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయి కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు మంత్రి గారు కూడా సూచనలు చేశారు. ఈ విషయమై గౌరవ ముఖ్య మంత్రి గారు ప్రకటన చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కంటే ముందుగానే మీ లక్ష్యం మేరకు రైతులకు ఈ ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఎండాకాలంలో, గ్రామీణ ప్రాంతాల్లో వేసిన బోర్లలో నీళ్లు రావడం లేదు. వర్షాలు పడలేదు, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి, మోటర్లు పని చేయడం లేదు, ఒకవేళ బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు కాబట్టి, ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి నివారణ చర్యలు చేపట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తెలంగాణలో ఏర్పడిన కరవు పరిస్థితుల బారి నుండి ముందుకు వెళ్లాలంటే వీటికి సంబంధించిన మండల స్థాయి అధికారులను, సిబ్బందిని ఈ రెండు నెలల వరకు ఏర్పాటు చేయాలి. కరవుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నిధులు ఇచ్చింది. కానీ, ఆ నిధులు సరిపోవు కాబట్టి ఇంకా నిధులు పెంచి పూర్తి స్థాయిలో సిబ్బందిని, అధికారులను నియమించే ఆలోచన చేయాలి.

కరవు ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ విద్యార్థుల ఫీజులు కూడా తప్పనిసరిగా మాఫీ చేయడానికి ఆలోచించాలి. కరవు మండలాలుగా ప్రకటించిన 231 మండలాల్లోని ప్రజలు తినడానికి తిండి కూడా లేదు కాబట్టి, వారు కరెంట్ బిల్లులు కట్టే పరిస్థితుల్లో లేరు. వారి కరెంటు బిల్లులను మరియు అన్ని రకాల బిల్లులను మాఫీ చేసి, కరవు సహాయక చర్యలు చేపట్టి, ప్రజలను ఆదుకునే విషయంలో రాష్ట్రప్రభుత్వం మీనమేషాలు లెక్క పెట్టకుండా మాటల్లో కాకుండా ఆచరణలో పెట్టే విధంగా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, ఈరోజు ప్రత్యేకంగా కరవు, మంచినీటి సమస్యలకు సంబంధించి లఘు చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు, గత దశాబ్దకాలం నుండి మన తెలంగాణ రాష్ట్రంలో 300 నుండి 400 మండలాల్లో కరవు విలయతాండవం చేస్తోంది. ఇది ప్రకృతి వైపరీత్యమే కాకుండా పాలకుల నిర్లక్ష్యం వలన కరవు వచ్చినట్లుగా మా సిపిఎమ్ పార్టీ తరఫున భావిస్తున్నాము. రాష్ట్రానికి కృష్ణా గోదావరి నదులు ఉన్నా, ఆ నీటిని సరిగ్గా ఉపయోగించడంలో విఫలమయ్యాము. టీఆర్ఎస్ పార్టీ వచ్చి 22నెలల కాలం గడిచింది. ఈ 22 నెలల కాలంలో సహాయక చర్యలు చేపట్టడంలో టీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందింది. ఈ రెండు నదులకు లిఫ్టులను ఉపయోగిస్తే కరవుని ఎదుర్కొనే అవకాశం ఉంది. కానీ, ఈ విషయమై సరైన దృష్టి పెట్టకపోవడమే ఈరోజు ఈ పరిస్థితికి కారణం. ఈ సంవత్సరం 235 మండలాలను మాత్రమే ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించింది. కానీ, ఎలాంటి నివారణ చర్యలు తీసుకోలేదు.

ప్రధానంగా కౌలు రైతులు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మొత్తం మన తెలంగాణ రాష్ట్రంలో 14లక్షల మంది రైతులు చెట్టు పుట్ట లేకుండా కౌలు మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. కాబట్టి, తక్షణం ఈ సహాయక చర్యలు వారికి అందించి మెరుగుపరచే విధంగా చేయాలి. రైతులకు ఋణ అర్హత కార్డులు ఇచ్చి పంట నష్టపరిహారం ఇవ్వాలి, అదే విధంగా గుర్తింపు కార్డులు ఇచ్చి ఒక భరోసా ఇచ్చి ఆత్మహత్యలు నివారించాలి. తెలంగాణ రాష్ట్రంలో పశుగ్రాసం లేకపోవడం వలన వందల వేల రైతులు పశువులను కబేళాలకు తరలించే పరిస్థితి వచ్చింది. వీటికి నివారణ చర్యగా ఫిక్స్‌డ్ దానా ఇచ్చి పశు పోషణ చేయాలి, మంచి నీటి సౌకర్యం కూడా కల్పించాలి. వీటన్నింటి గురించి కేంద్రానికి వ్రాసారు. కానీ, కేంద్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టేలోపు రాష్ట్రప్రభుత్వం ఒక వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నివారణ చర్యలు చేపట్టాలి. తరువాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మొత్తాన్ని వాడుకునే విధంగా చేయాలి.

కరవు నివారణకై మెట్ట పంటలు వేయడానికి రైతులకు ఉచితంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఉపాధికి సంబంధించి 2నెలల నుండి కూలీలకు బకాయిలు ఇవ్వడం లేదు. అసలే కరవుతో ఉన్న ప్రజలు కూలీ డబ్బులు చెల్లించక ఇంకా బాధ పడుతున్నారు కాబట్టి, కరవు నివారణ చర్యలు చేపట్టాలి. అదేవిధంగా 200 రోజుల పని దినాలు చేస్తూ, రోజుకు రూ.300/-ల చొప్పున కూలి చెల్లించాలి. ఎండలు చాలా తీవ్రమయ్యాయి. ప్రజలు సొమ్మసిల్లి పడిపోతున్నారు. కాబట్టి, ప్రజలకు త్రాగడానికి మంచినీరు, సేద తీరడానికి టెంట్లు, వైద్య సదుపాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలి.

1.20 మ. అధ్యక్షా, మిషన్ కాకతీయలో పనిచేయగలిగిన కూలీలకు పని కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. భద్రాచలం పట్టణంలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. పక్కనే గోదావరి నది ఉన్నా కూడా పబ్లిక్ హెల్త్‌వారు ప్రజల నడ్డి విరుస్తున్నారు. అన్ని కాలువలు ఎండిపోయిన పరిస్థితి ఉంది. దాహార్తితో గ్రామాల్లోని ఏజెన్సీలు, మన్యంలోని ప్రజలున్నారు. పట్టణంలో ఉన్న అన్ని కాలనీలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలి. గ్రామాల్లోని వాటర్ స్కీములు పనిచేయడం లేదు. బోర్లు పని చేయడం లేదు. గ్రామాల్లో ఉన్న ఎమ్‌డిఓ, ఎమ్ఆర్ఓ, సర్పంచులు, ఆర్‌డిఓ వంటి అధికారుల్ని అలర్ట్ చేసి వారి ద్వారా మానిటర్ చేయాలి. నా నియోజక వర్గంలో కొన్ని గ్రామాల్లో గొంతు ఎండిపోయే పరిస్థితి ఉంది. సితారాంపురం, కొత్తగుంపు, కడేకళ్లు వంటి ప్రదేశాలు ఎండి పోయాయి. మంచినీటి ఎద్దడి నివారణకి ప్రభుత్వం కూడా ప్రజలకి మంచి మెసేజ్ ఇచ్చే విధంగా అలాగే నేను సూచించిన వాటిని పరిగణనలోకి తీసుకుని అమలు చేయవలసిన అవసరం ఉంది. కరవు నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలి. రైతులకు భరోసా ఇచ్చే విధంగా కరవు ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఫీజు మినహాయించే విధంగా చూడాలి. ఖమ్మం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించలేదు. కొన్నిచోట్ల సగం మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారు. ఏజెన్సీ ఏరియాల్లోని మండలాలను యుద్ధ ప్రాతిపదికన ప్రకటించి ఏప్రిల్, మే, జూన్, జూలై నాలుగు నెలల్లోపు అన్ని విధాలుగా సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎమ్ పార్టీ తరఫు నుంచి కోరుతున్నాను. ఆ విధంగా సహాయక చర్యలను వేగంగా చేపట్టాలని, చర్యలు బలప్రదమై ప్రజలకు ఉపయోగ పడే పద్ధతిలో ఉండాలని మా పార్టీ తరఫున కోరుతూ, అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, మన రాష్ట్రం వరుసగా రెండు సంవత్సరాల నుండి తీవ్రమైన కరవు కాటకాలతో విలవిలలాడుతోంది. కరవుని నిర్ధారణ చేసే మాన్యువల్ చాలా లోపభూయిష్టంగా ఉందని మేము భావిస్తున్నాము. అసెంబ్లీ వద్ద వర్షం పడితే పక్కన ఉన్న సెక్రటేరియట్ దగ్గర పడే అవకాశాలు లేవు. అదే విధంగా గ్రామాల్లో కూడా ఒక పొలంలో వర్షం పడితే, పక్కన ఉన్న పొలంలో వర్షం పడనటువంటి పరిస్థితులున్నాయి. కాని మండలాలన్నీ యూనిట్‌గా తీసుకుని వర్షపాతాన్ని నమోదు చేసి ఆ పద్ధతుల్లో కరవు మండలాలుగా ప్రకటన చేసే పద్ధతి లోపభూయిష్టంగా ఉందని భావిస్తున్నాము. ఉదాహరణకు నల్గొండ జిల్లాకు సరిహద్దు మండలం, డిండి మండలం నల్లమల అడవుల దగ్గర మండల హెడ్‌క్వార్టర్ ఒక పక్కగా ఉంటుంది, గ్రామాలన్నీ దేవరకొండవైపు ఉంటాయి. అక్కడ రైన్ గేజ్ పెడతారు. నల్లమల అడవుల వల్ల వర్షాలు పడతాయి. గతసారి ఆ మండలం కరవు మండలం కింద రానందున మేము ఇబ్బంది పడ్డాము. ఆ మండలానికి మధ్యలో రైన్ గేజ్ ఏర్పాటు చేస్తే కరవు మండలంగా గుర్తించడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారు ఆలోచన చేయాలి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ నిబంధనలో రైన్ గేజ్ ముఖ్య మైనది కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. 231 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. రాష్ట్రం మొత్తం తీవ్ర కరవుతో ఉంది. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని కరవు రాష్ట్రంగా ప్రకటించి కేంద్ర సహాయం పొందితే బాగుంటుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. జిల్లా కలెక్టర్లద్వారా పంపిన 362 మండలాలను కనీసం గుర్తిస్తే బాగుంటుంది. కానీ కేవలం 231 మండలాలను మాత్రమే కరవు మండలాలుగా గుర్తించారు. రైతు ఎంతో కష్టపడి వేసిన పంట చేతికి వచ్చే క్రమంలో పంటలు ఎండిపోయి తిప్పలు పడుతున్నారు. ప్రజలే కాదు, పక్షులు, పశువులు, జంతువులు, వీటన్నిటికీ కూడ త్రాగే నీరు లేవు. ముఖ్య మంత్రి గారు ఎప్పుడూ చెబుతుంటారు, వర్షాలు బాగా కురవాలి, కోతులు వెళ్లి పోవాలని, కోతులు వెళ్లిపోతాయో లేదో తెలియదు కానీ, పులులు మాత్రము నీళ్ల లేక ఊర్లలోనికి వస్తున్నాయి. పులులు గ్రామాలపై పడి ప్రజల్లో భయానకమైన వాతావరణం సృష్టిస్తున్నాయి. కనుక ఈ క్రూర మృగాలకు, పక్షులకు, నీరు లేక మొత్తం గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయాలపై రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రజలందరూ తీవ్రమైన కరవు వల్ల ఉక్కిరి బిక్కిరవుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉన్న పనులు లేకపోవడం వల్ల నా నియోజక వర్గంలో చందంపేట మండలంలో గిరిజన తండాలున్నాయి. అక్కడ తండాలు మొత్తం ఖాళీ అయిపోయి తాళాలు వేసి గుంటూరుకి, ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారు. అటువంటి గిరిజన తండాల్నీ, గ్రామాల్నీ ఆదుకోవలసిన బాధ్యత మనపై ఉంది. ప్రస్తుతం ఉన్న తీవ్రమైన ఎండల వల్ల మార్చి నెలలోనే 40-42డిగ్రీల ఉష్ణోగ్రత వల్ల ఎండలు విపరీతంగా ఉన్నాయి. వడదెబ్బతో చాలా మంది చనిపోతున్న వారి కుటుంబాలను ఆదుకోడానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. వీటన్నింటికీ కూడా కేంద్రం రాష్ట్రప్రభుత్వాల కరవు సహాయక

చర్యల కోసం పంపే రూ.3వేల51కోట్లతో మనం ప్రతిపాదనలను పంపితే కేంద్ర ప్రభుత్వం రూ.791కోట్లకు ఒప్పుకుని ఇప్పటికికేవలం రూ.78కోట్ల, 59 లక్షలు మాత్రమే మన ప్రభుత్వానికి ఇచ్చినట్టుగా రూ. 56కోట్లు మాత్రమే బ్యాంకులో జమ చేసినట్టుగా మన వద్ద లెక్కలున్నాయి. మిగిలిన రూ.656కోట్ల, 11లక్షలు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందో వాటిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోయి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా కరువు సహాయక చర్యలు మరియు కరువు నివారణ కోసం ఏవైతే ప్రపోజ్ చేశామో, ఆ నిధులను సాధించడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రావాలి. మనం కోరిన నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకపోతే మిగిలిన రూ.3వేల కోట్లను ఏ రకంగా ప్రజలను ఆదుకోడానికి ఉపయోగపడుతుందో ఆ పద్ధతుల్లో మన ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది. కరువు మండలాలను గుర్తించి, ప్రకటించడంలో దారుణమైన కండీషన్స్ ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. వాటిపై మన ప్రభుత్వం ఆలోచన చేయాలి. కరువును నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విపత్తు నిధి కింద రూ. 3వేల కోట్లను పెట్టుకుని రాష్ట్ర ప్రజల్ని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి. వడదెబ్బతో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయాలి. ఎండ దెబ్బ కొట్టకుండా ప్రభుత్వం అంబలి, మజ్జిగకేంద్రాలను, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే విధంగా గ్రామాల్లో ప్రజలను ఆదుకునే విధంగా ఆలోచనలు చేయాలి. ఒక వ్యక్తికి రుపాయికి కిలో బియ్యం చొప్పున 6 కిలోలు ఇస్తున్నామో వాటిని 10 కిలోలకు పెంచాలి. ఎండిపోయిన వరి, మెట్ట పంటలకు ఎకరాకు రూ.10,000 ఇచ్చే విధంగా, పంటలకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తక్కువ నీటితో ఆహార పదార్థాలు ఉత్పత్తి చేయగలిగిన విత్తనాలను సరఫరా చేసి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉన్నది. ప్రైవేటు అప్పులపై మారిటోరియమ్ ప్రకటించి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉన్నది. రైతులకు సంబంధించిన రుణాలను ఏక కాలంలో మాఫీ చేసి, కొత్త రుణాలను ఇప్పించమని పదే పదే అడుగుతున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. కేంద్ర సహాయక చర్యల్లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కనీసం 200రోజులకి రూ.300 నెలసరి కూలీ వచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పని చేస్తున్న వారికి రెండు మాసాలుగా వేతనాలు రాక, దినసరి కూలీలు బకాయిలు పేరుకుపోయాయి, కనుక వాటిని వెంటనే అమలు చేయాలి. కరువు బారిన పడిన కుటుంబాలకు రూ.5వేలు ఇచ్చేటట్టుగా కౌలు రైతులను ఆదుకోవాలి. పశువులకు సంబంధించిన పశు గ్రాసం, త్రాగునీటి తొట్లు, శాశ్వతంగా కరువు నివారణకు చేపట్టే చర్యల్లో భాగంగా ప్రాజెక్టులున్నాయో వాటన్నిటినీ ప్రభుత్వం ఆలోచన చేయాలి. ప్రధానంగా త్రాగునీరు విషయంలో నీటి ఎద్దడి కోసం వెంటనే జిల్లాలకు రూ.200కోట్లు నిధులను కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎండిపోయిన బోర్లను ఫ్లషింగ్ చేయాలి. సింగిల్ ఫేస్ మోటర్లను ప్రభుత్వం ఇచ్చేట్టుగా ఆలోచన చేయాలి.

**1.30 ని.** ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన బోర్ బావులు, వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని వాడుకోవలసిన అవసరం ఉన్నది. వీటన్నింటిని కూడా మానిటరింగ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: వెంకట్ రెడ్డిగారు మీరు మాట్లాడండి. రవీంద్ర కుమార్ గారు మీరు పూర్తి చేయడం లేదు. ఒక అంశం నుంచి మరొక అంశంలోకి వెళుతున్నారు. మీరు మాట్లాడే అంశం గురించి సభ్యులందరూ మాట్లాడారు. మళ్లీ రిపీట్ చేస్తున్నాము. మీకు 11 నిముషాలు మాట్లాడటానికి అవకాశం ఇచ్చాము.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి (నల్లగొండ): అధ్యక్షా, కరువుపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ చర్చలో ముఖ్యమంత్రి గారు ఉంటే బాగుండేది. నేను 1999లో మొదటిసారి ఎమ్ఎల్ఏ అయ్యాను. అప్పుడు ఉన్న కరువు కంటే ఈ రోజు కరువు ఇంకా తీవ్రంగా ఉన్నది. నా సోదరుడు రాజయ్య గారు కరువుకు ప్రభుత్వం కారణం అన్నారు. ఆ విధంగా నేను విమర్శించడం లేదు. కానీ, ఇంత కరువు ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతతో కొన్ని చర్యలు చేపట్టి ఉంటే బాగుండేది. ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసం నుంచే ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. రెండు సంవత్సరాలుగా వర్షాలు లేక గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా కరువు ఉందని, ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయని ప్రతి రోజు న్యూస్ ఛానళ్లలో, పేపర్లల్లో చూస్తున్నాము. తెలంగాణ ఏర్పాటు అయిన నాటి నుంచి కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కోసం మీరు కృషి చేస్తున్నారు. అదే విధంగా ప్రజలను, రైతులను, రైతుకూలీలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కరువు మండలాలను ఎందుకు ప్రకటించలేదు, వాటికి ఎన్ని

నిధులనిచ్చారు అనే ప్రశ్నలు వేయడం లేదు. కొంత మంది మంత్రులు కొన్ని ప్రకటనలు చేశారు. 5సంవత్సరాల తర్వాత ఆత్మహత్యలు జరిగితే మాది బాధ్యతని చెబుతున్నారు. ఇలాంటి ప్రకటనలు చూస్తే చాలా బాధగా ఉంటుంది. ఈ ఎండలకు మంచి నీళ్లు లేని పరిస్థితిలో మనం ఉన్నాము. మీరు తాత్కాలికంగా ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారు. శాశ్వతంగా తీసుకుంటున్న చర్యల గురించి ప్రతి రోజు మీరు చెబుతున్నారు. పత్రికల్లో కూడా చూస్తున్నాము. వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. కొన్ని ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేస్తున్నారు. కానీ ఇంత తీవ్రమైన కరువు ఉన్నప్పుడు మీరు, మీ యంత్రాంగం స్పందించడం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు పోతే ఒక కార్యదర్శి 5,6గ్రామాలకు ఇన్‌చార్జిగా ఉంటారు. విఆర్ఓ పోస్టులు అక్కడ ఖాళీగా ఉంటున్నాయి. ఈ విషయం అందరికి తెలుసు. సర్పంచులకు మీరు ఈ రోజు ఇంటి పన్ను వసూలు చేయాలని మరొక బాధ్యత పెట్టారు. ఒక వైపు గ్రామాల్లో కరువు పరిస్థితి తీవ్రంగా నెలకొని ఉన్నది. ఈ సమయంలోనే ఇంటి పన్నులను వసూలు చేస్తే, వారు ఎలా బ్రతుకుతారు. గత నెల పెన్షన్ నెలాఖరుకు ఇచ్చారు. 1999లో రూ.75లు పెన్షన్ ఇచ్చేవారు. ఊరికి 5,6మందికి ఇచ్చేవారు. అప్పటి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం వంటి ఎన్నో కార్యక్రమాలు పెట్టినా ఎంత కరువు ఉన్నా ఊరూరు తిరిగే వాళ్లము. మళ్లీ అదే పరిస్థితి ఈ రోజు గ్రామాలల్లో కనిపిస్తుంది. గత సంవత్సరం ఫిబ్రవరి 20న ఆసరా పెన్షన్లు ఇప్పించుకున్నారు. మా నల్గొండ జిల్లాలో ఇప్పటికి కూడా ఆ పెన్షన్స్ రాలేదు. ప్రభుత్వం ఇటువంటి వాటిపైన చర్యలు తీసుకోవాలి. గతంలో కరువు వచ్చినప్పుడు మండల లెవల్‌లో ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేసేవారు. ఈ మూడు మాసాలకుగాను, గ్రామానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని ఏర్పాటు చేయాలి. నల్గొండ జిల్లాలో పానగల్లి నుంచి ఎ.ఎమ్.ఆర్.పి ప్రాజెక్టు ద్వారా ఏడెనిమిది గ్రామాలకు నీళ్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలి. ఈ రోజు బోర్లు వేస్తే పడడం లేదు. ప్రభుత్వం 250 లోతు కంటే ఎక్కువగా వేయవద్దు అన్నా కూడా 1000 అడుగులు లోతు వేసినా కూడా నీళ్లు పడడం లేదు. ఉదాహరణకు నార్కెట్‌పల్లి గ్రామంలో 20రోజుల క్రితం 11బోర్లు వేశాము. అది కూడా 1000అడుగుల కంటే ఎక్కువ లోతులోనే వేశాము. అందులో ఒక బోర్‌లో 5ఇంచుల నీళ్లు పడ్డాయి. సాగర్ వాటర్ బంద్ కావడం వలన మా గ్రామాలల్లో చాలా ఇబ్బందిగా ఉంటున్నది. అవి ఉంటే కనీసం రోజుకు వంట చేసుకోవడానికి అయినా ఆసరాగా ఉండేది. నీళ్లు పడిన బోర్‌ను చూడడానికి మా ఊరి జనం అంతా అక్కడకు వచ్చి పండుగను చేసుకున్నారు. ఈ రోజు తెలంగాణ మొత్తం కూడా కరువు ఉన్నది. హైదరాబాద్‌లో కూడా బోర్లు పడడం లేదు. గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రి లేకపోతే ముఖ్యమంత్రిగారిని మేము కలవడం జరిగింది. వారం రోజుల్లో పాత మోటర్లలను మార్పించి కొత్త మోటర్లు పెట్టిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రిగారు కూడా ఈ విషయంలో చొరవ చూపాలని కోరుతున్నాను. ప్రాజెక్టులు కట్టంగానే కరువంతా పోతుందని రైతులంతా బాగుంటారంటే అది సరైనది కాదు. మాకు ఎ.ఎమ్.ఆర్ ప్రాజెక్టు ఉన్నది. దాని ద్వారా లక్ష ఎకరాలకు నీళ్లు పారించుకోవచ్చును. సాగర్‌లో నీటిమట్టం లేదు. అవి పంప్ చేసుకోలేక ఈ సారి ఒక ఎకరానికి కూడా నీళ్లు రాలేదు. సమైక్య రాష్ట్రంలోని అనంతపురం జిల్లా తర్వాత ఎక్కువ బత్తాయి, నిమ్మ, మామిడి తోటలు ఉన్న జిల్లా మా నల్గొండ జిల్లా. మిషన్‌పల్లి గ్రామంలో బోర్ల రామిరెడ్డి అనే వ్యక్తి 56బోర్లు వేశారని ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెబుతూ ఉండే వారు. ఇటువంటి వారు నాకు తెలిసి వేల మంది ఈ రాష్ట్రంలో ఉంటారు. ఆ ఊరిలోనే 100మంది ఉన్నారు. ఆ గ్రామంలో ఒక్కొక్కరికి 4000ఎకరాలల్లో బత్తాయి తోటలు ఉన్నాయి. వారిని చూస్తే బాధ అనిపించి మనకు కూడా ఏడుపు వస్తుంది. మున్సిపాలిటీలకు వెళ్లి బిందెలతో నీళ్లను తెచ్చుకొని చెట్లను పోషిస్తున్నారు. ఎన్ని రోజులు ఈ విధంగా చేస్తారు.

1.40 మ.

ఎ.ఎమ్.ఆర్.ప్రాజెక్టు ఉంది. అది ఎండిపోయింది. సాగర్‌లో నీళ్లు లేవు. నల్గొండ జిల్లాలో 4 లక్షల ఎకరాలకు నీళ్లు కావాలంటే ఎస్.ఎల్.బి.సి. టన్నల్‌స్కీమ్ పూర్తి కావాలని మొన్ననే ఇరిగేషన్ మంత్రి గారు అన్నారు. ఆ 4 లక్షల ఎకరాలకు కనీసం గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయి. రెండవది నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్. సాగర్ కాలువకు రిపేర్ అవుతున్నందున ఈ సంవత్సరం అక్కడ పంటలు వేసుకోలేదు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఉన్న మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ లో త్రాగు నీటికి ఇబ్బంది వచ్చింది. అక్కడి మండలాలు కరువు మండలాల జాబితాలో లేవు. అక్కడ కనీసం త్రాగడానికి నీళ్లు లేవు. బోర్లు వేసినా నీళ్లు పడని పరిస్థితులు ఉన్నాయి.

తోటల గురించి చెప్పాలంటే, ముఖ్యమంత్రి గారి అల్లం తోట ఎండిపోతే ముఖ్యమంత్రి గారు బాధపడ్డట్టు పేపర్లలో, టి.వి.లలో వచ్చింది. ముఖ్యమంత్రి గారే బాధపడితే 10, 20 ఎకరాలలో బత్తాయి తోటలు వేసుకున్న రైతులు, మామూలు రైతులు ఎంత బాధపడాలి? లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి తోటలు పెంచుకుంటారు. ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఈ విషయాన్ని తీసుకోవాలి.

మంచినీటితో పాటు, పశువులను కాపాడడంతో పాటు, పశువులకు పశుగ్రాసం కూడా సప్లై చేస్తున్నాము. మంచి నీళ్ల కోసం స్కీమ్‌లు పెడుతున్నాము. వాటర్ గ్రిడ్ రావడానికి ఇంకా 3 లేదా 4 సంవత్సరాలు పడుతుంది. ఒకటే దగ్గర పంపింగ్ స్టేషన్లు పెట్టి చాలా గ్రామాలకు పెళ్లేలా పెట్టారు.

మా నల్గొండ నియోజకవర్గంలో సిద్ధిపేట కంటే కూడా మంచి మోడల్ పెట్టాము. యునిసెఫ్ వాళ్లు ఇచ్చిన ర్యాంకులలో సిద్ధిపేటకు 51 వ ర్యాంకు వస్తే నల్గొండ నియోజకవర్గానికి 41 వ ర్యాంకు వచ్చింది. 200 గ్రామాలకు ఒక దగ్గర నుంచే పంప్ చేయాలంటే 2, 3 గంటలు పడుతుంది. ఎందుకంటే మధ్యలో బ్రేక్ డౌన్స్ అవుతుంటాయి. దాంట్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి. అది కూడా విజయవంతం కావాలని కోరుకుంటున్నాము. ఆ కార్యక్రమాలు తీసుకుంటే తాత్కాలికంగా ఆర్.డబ్ల్యూ.ఎస్. స్టాఫ్ మొత్తాన్ని వాటర్ గ్రిడ్ కు మళ్లించారు. మా ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇ.ఇ. గారితో ప్రతిరోజు మాట్లాడుతున్నాను. జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల స్కీమ్‌ల గురించి నాతో వాళ్లు చర్చిస్తారు. ఏం చెయ్యమంటారు, ఒక్కణ్ణే స్టాఫ్ అయిపోయాను, ఎ.ఇ. లు తక్కువగా ఉన్నారు. అందరు వాటర్ గ్రిడ్ కోసం పని చేస్తున్నారు. ఈ రెగ్యులర్ స్కీమ్స్ నాతో కావడం లేదు అన్నాడు. ఇ.ఇ. గారు బాగా కష్టపడుతున్నారు. పగలనక రాత్రనక తిరుగుతున్నాడు. ఇదేమాట ఇ.ఎన్.సి. గారికి, అధికారులకు చెప్పడం జరిగింది. ఇప్పుడు నడిచే స్కీమ్స్‌ను రెగ్యులర్‌గా నడిపిస్తూ శాశ్వత పరిష్కారం చూడండి. తప్పకుండా ప్రజలు మిమ్మల్ని ఆదరిస్తారు. ఇప్పుడు పట్టించుకోము. 5 సంవత్సరాల తరువాత ఏమన్నా జరిగితే మాది బాధ్యత అంటే ఎలా? మంచినీళ్లు లేకపోతే మనం రెండు రోజులు కూడా బ్రతకలేము.

తోటలు ఎండిపోవడం వలన రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. మంచినీళ్లు లేక పశువులను కబేళాలకు రూ.50, రూ.100 లకు అమ్ముకుంటున్నారు. మంచినీళ్లు లేని పరిస్థితులలో యావత్ తెలంగాణ ప్రజలు ఇన్‌క్లూడింగ్ హైదరాబాద్ ప్రజలు కూడా ఉన్నారు. మీరు దీన్ని సీరియస్‌గా తీసుకోండి. ఎందుకంటే ఆకలైనప్పుడు అన్నం పెట్టాలి తప్ప మేము బ్రహ్మాండంగా 3, 4 సంవత్సరాల తరువాత పెడతామంటే అప్పటి దాకా మనిషి బ్రతికేది కష్టం.

పేపర్లో వచ్చినవి నమ్మము గాని ప్రాక్టికల్‌గా చూసిన వ్యక్తులుగా మేము చెబుతున్నాము. "Grim Drought" అన్న టైటిల్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చింది. నాగలి దున్నే రైతు సెక్యూరిటీ గార్డ్ డ్రెస్ వేసుకొని విధులు నిర్వహిస్తున్నాడు. ఇది ఆంధ్రజ్యోతి పేపర్లో చూశాము. నేను పేపర్‌లో వచ్చిన దాని గురించి ప్రస్తావించడం లేదు. ఇది మనకు 25 సంవత్సరాలుగా తెలుసు. 20 సంవత్సరాల నుంచి శాసనసభ్యుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాలను చెబుతున్నాను. ఈ పరిస్థితిని ఏవిధంగా నివారించాలన్నది ఆలోచించాలి.

గౌరవ మంత్రి గారు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు, పెద్దలు జీవన్ రెడ్డి గారు మాట్లాడినప్పుడు నువ్వు చాలా మేధావి లాగా మాట్లాడుతున్నావని అన్నారు. జీవన్ రెడ్డి గారు చాలా సీనియర్. గ్రామీణ ప్రాంతం నుంచి సమితి ప్రెసిడెంట్ గా ఎదిగారు. ముఖ్యమంత్రి గారే వారిని గౌరవిస్తారు. ఆ విధంగా తీసేసినట్లు మాట్లాడ్డం మంచిది కాదు. మా సోదర గౌరవ ఎమ్.ఎల్.ఎ. మర్రి జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ 40 నిమిషాలలో 30 నిమిషాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టారు. గత 60 సంవత్సరాల పాలకులు ఏమి చేశారని మాట్లాడారు. కరువు మీద చర్చిస్తున్నప్పుడు ఎవరిని కూడా విమర్శించడం ఏ ప్రభుత్వాలను కూడా విమర్శించడం మంచి పద్ధతి కాదు. సలహాలు ఇవ్వాలి.

గౌరవ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిగారు వ్యవసాయం కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. విశేషమైన అనుభవం ఉన్న వ్యక్తి. వారు కొన్ని భావాలు చెబుతున్నారు. ఆ దశలో, మధ్యలో తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు లేచి, నువ్వు పెద్ద మేధావివా అని ఆ విధంగా జీవన్ రెడ్డి గారిని తీసేసినట్లు మాట్లాడ్డం మంచి పద్ధతి కాదు. ఆయనొక రైతు నాయకుడు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు హైదరాబాద్‌లోని మోండా మార్కెట్ నుంచే ఎన్నికయ్యారు. మీ పార్టీ సభ్యుణ్ణి అగౌరవ పరిచినా మేము ఖండిస్తాము. నువ్వు మేధావివా, నువ్వు మేధావివా అని ఒకటికి నాలుగు సార్లు అనడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్: వెంకట్‌రెడ్డి గారు విషయానికి రండి. మీరు సబ్జెక్టు గురించి మాట్లాడకుండా వేరే విషయాలు మాట్లాడకండి.

(Interruptions from Sri Vemula Prashant Reddy)

Please maintain silence.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి: మా సబ్మిషన్ ఒకటే, నువ్వు మేధావివా, నువ్వు మేధావివా, అని ఒక సీనియర్ నాయకుణ్ణి అనడం మంచిది కాదు. పార్టీలకతీతంగా చెబుతున్నాను. ఎవరైనా సరే మంచి సలహాలు ఇచ్చినప్పుడు తీసుకోవాలి. జీవన్ రెడ్డి గారు ఏమీ అనలేదు. కరువు మండలాల మీద చర్చ జరుపుతున్నారు. దాని కోసం నువ్వు, నువ్వు అని ఆ విధంగా మాట్లాడ్డం, కనీసం వయసుకన్నా గౌరవం ఇవ్వాలి.

నా నియోజక వర్గంలోని తిప్పర్తి మండలం గత 10 రోజులలో 65 బోర్లు వేశారు. 65 లో 12 బోర్లు సక్సెస్ అయ్యాయి. మిగిలినవన్నీ ఫెయిల్ అయ్యాయి. మీ ద్వారా ప్రభుత్వాన్ని, రెవెన్యూ శాఖ మంత్రి గారిని, ఆర్.డబ్ల్యూ.ఎస్. మినిస్టర్ గారిని కోరేదేమిటంటే, మీరు దీని మీద స్పెషల్ రివ్యూ మీటింగ్ పెట్టండి. ప్రతి గ్రామానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేయండి. ఇటు ప్రజలు, రైతులు నమ్ముకున్న పశువుల్ని, పశు గ్రాసం, వాటికి సంబంధించిన విషయాల గురించి ఆలోచించండి. వెంటనే ప్రాజెక్టు తీసుకొచ్చి నీళ్లు ఇవ్వమని అనడం లేదు. కరువు వచ్చినప్పుడు మీరు కూడా ఏమీ చేయలేరు.

ఉద్యోగులకు మీరే కాదు మేము కూడా జీతాలు పెంచాము. పి.ఆర్.సి. మేము 27 శాతం ఇచ్చాము. మీరు 42 శాతం ఇచ్చారు, సంతోషం. ఆర్.టీ.సి. కార్మికులకు 43 శాతం అడిగితే 44 శాతం ఇచ్చారు. ఆఖరుకు మా ఎమ్.ఎల్.ఎ. లకు కూడా జీతాలు పెంచారు. కాని రైతు ఏం పాపం చేశాడు? మినిమమ్ సపోర్ట్ ప్రైస్ క్వింటాల్‌కు ఇప్పుడు రూ.1,100 కూడా కొనడం లేదు. పత్తిని 5 సంవత్సరాల క్రితం రూ.6,000 కు అమ్మాము. మొన్న రూ.3,500 కు అమ్మాము. పెట్టుబడి మాత్రం 300 శాతం పెరిగింది. మందులు, యూరియా ఇవన్నీ కూడా పెరిగాయి. లేబర్ కాస్ట్ పెరిగింది. సీజనల్ లేబర్ కూడా రావడం లేదు.

కరువు లేకున్నా, వర్షాలు పడినా రైతుకు వ్యవసాయం లాభసాటిగా లేదు. ఏ ప్రభుత్వం అయినా రైతులను కూడా ఒక పరిశ్రమ లాగా, ఒక ఉద్యోగి లాగ చూడాలి. మీరు ఇచ్చే మినిమమ్ సపోర్ట్ ప్రైజ్‌ను ప్రతి సంవత్సరం 5 శాతమో, 10 శాతమో పెంచే విధంగా పాలకులు చర్యలు చేపట్టండి. ఎందుకంటే వారి భార్య, కొడుకు, బిడ్డ, అందరికీ కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేము. అందరికీ ప్రయివేట్ ఉద్యోగాలు కూడా రావు. చాలా మంది రైతులు వాళ్లకొడుకులను కూడా వ్యవసాయధారులుగా తయారు చేస్తున్నారు. కాబట్టి రైతులకు మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ విషయం గురించి ఆలోచించాలి. రైతనేవాడు లేకుంటే మనకు అన్నం దొరికే పరిస్థితి ఉండదు. రైతులు ఈ రోజు చాలా ఆందోళనలో ఉన్నారు. ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, ప్రాజెక్టులు కట్టేవారికి, అందరికి మీ ద్వారా తెలియజేసేదేమిటంటే రైతులను ఆదుకోండి. ప్రాజెక్టులు అందరు కట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నాగార్జున సాగర్ డ్యామ్ కట్టింది. ఆ డ్యామ్ ఉన్నా సరే ఈ రోజు నల్గొండ జిల్లాలో ఉన్న మా భూములు మునిగాయి. ఆంధ్రాకు నీళ్లు ఇచ్చాము.

ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు కట్టుకున్నాము. టెంపరరీ లిఫ్ట్ తెచ్చుకోవడం ద్వారా, ఈ రోజు టన్నల్ సొరంగ మార్గం తెచ్చుకున్నాము. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. చాలా సంతోషం. మీరు త్వరగా ప్రాజెక్టులు పూర్తి చేయండి. ఇప్పుడున్న కరువు నుంచి బయట పడడానికి ముఖ్యమంత్రి గారితో సహా మంత్రులు అందరికి కూడా చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాము. దయచేసి దీన్ని రాజకీయం చేయకండి. మీరు మాట్లాడే ప్రతిసారి 60 సంవత్సరాల మీ పాపమే ఈ కరువుకు కారణమని బయట మాట్లాడుకుంటారు. ఇన్ని రోజులు రైతులు వ్యవసాయం చేసుకోలేదా?.

ఈ 23 నెలలల్లోనే ఎ.ఎమ్.ఆర్.పి., శ్రీశైలం డ్యాము, నాగార్జున సాగర్ డ్యాము, అన్నీ కట్టించింది మీరేనా? తెలంగాణ వచ్చింది. మిగులు రాష్ట్రంగా ఉన్నాము. మంచి ప్లానింగ్ చేస్తున్నారు, చేయండి. మేము ఏమి చెయ్యలేదు, మొత్తం మీ పాపమే అంటే ఇప్పటివరకు వ్యవసాయం చేసుకున్న రైతులు ఏమంటారు. కరువు వచ్చింది బాధ పడుతున్నాము కాబట్టి, శాశ్వత పరిష్కారం చేసుకుందా మంటున్నాను. కరువు రావడం మీ పాపం, మా పాపం కాదు. మీరు చూస్తుండగానే సగం టర్మ్ అయిపోయింది. ఇక మిగిలింది సగం కాలమే. ఎన్నికల సంవత్సరం తీసేయండి. ఈ రెండు సంవత్సరాలు మీరు మంచి కార్యక్రమాలు చేయండి. మంత్రులు జిల్లాలకు వెళుతున్నారని టీ.వీ.లలో చూస్తున్నాము. సమైఖ్య పాలనలో, గత 60 సంవత్సరాల పాలకుల్లో పదే పదే అనే ఈ మాటలు మానండి. 23 నెలలంటే not a joke. ఈ రైతుల గురించి, కరువు నివారణా చర్యల గురించి, మంచినీళ్లు ఏవిధంగా ఇవ్వాలి అని ఆలోచించండి. హెడ్ క్వార్టర్ ఎమ్.ఎల్.ఎ. గా నేను కూడా కష్టపడుతున్నాను. వాటర్ పైప్‌లైన్ ప్రతి గ్రామానికి వచ్చే విధంగా మా నియోజక వర్గంలో 5 రా వాటర్‌కు, 5 క్రిష్ణా వాటర్‌కు మొత్తం పది ట్యాంకులు ప్రతి ఊర్లో కట్టించాము.

1.50 మ. ప్రతి గ్రామ పంచాయతీలో ట్యాంకులు కట్టించాను. నేను బాధ్యతగా చేశాను. ఈ రోజ అవన్నీ నీళ్లు లేక ఎండిపోతున్నాయి. ఆ మోటర్లు రిపేయిర్ చేయాలి. పశువులను కాపాడాలి. మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరువు అంటే ప్రతి ఎండాకాలం ఉండే కరువు కాదు. వానదేవుడు కరుణించకపోవడం, అసలే వర్షాలు రాకపోవడం వల్ల వేసిన బోరువెల్స్ ఎండిపోతున్నాయి. నేను ప్రభుత్వాన్ని విమర్శించలేదు. మీరు విమర్శలు మాని పని చేయండి. మా ప్రాంతంలో లక్షా నలభై వేల

ఎకరాలలో బత్తాయి తోట వేసిన రైతులను తలుచుకుంటే నాకు ఏడుపు వస్తుంది. అక్కడ పరిస్థితిని చూస్తే, వాళ్లు కాదు మనం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉంది. సిగ్గుపడాలి. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. నేను కూడా బాధపడుతున్నాను. ఆ ప్రాంత రైతుల పరిస్థితి చూస్తే తెలుస్తుంది. దీని మీద ప్రత్యేకంగా చర్చ తీసుకొని ఆ తోటలను కాపాడమని కోరుతున్నాను. వ్యవసాయ శాఖమంత్రిగారు ప్రత్యేకంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ట్యాంకర్సుతో నీటిని సరఫరా చేసి ఆ తోటలను నిలబెట్టాలని కోరుతున్నాను. నేను కూడా మున్సిపాలిటీ నుంచి నీళ్లు ఇప్పిస్తున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్): ధన్యవాదాలు అధ్యక్షా. అనావృష్టి అనే పేరు చెబితేనే గుండె తరుక్కుపోతుంది. ఎందుకంటే అనావృష్టి అనేది క్యాన్సర్ కంటే కూడా భయంకరమైనది. క్యాన్సర్‌ను కూడా మొదటనే గుర్తించి మందు పెడితే నయమవుతుంది. అనావృష్టి ఏర్పడినప్పుడే నివారణ చర్యలు తీసుకుంటే ఇంత దూరం వచ్చేది కాదు. ఎందుకంటే 15 సంవత్సరాల క్రితం ఇక్కడ కూర్చున్న వాళ్లందరికీ తెలుసు.

పల్లె పల్లెనా పల్లేరు మొలిసే తెలంగాణలోన నా పంట సేలలోనా

పాత గోడలు పందిరి గుంజలు పాత గోడలు పందిరి గుంజలు సిన్నా బోయినాయి

ఇండ్లు దుమ్మురేగినాయి, చెట్టు మీద పిట్టలెగరవు

సేదబాయిలో వూటలూరవు, పచ్చపచ్చనూర్ల పలుగురాళ్లు తేలినాయి

పనీ పాట లేక ప్రజలూ తల్లాడిల్లినారు

ఈ పదము తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రెండు సంవత్సరాలకే పుట్టినటువంటి పల్లె మీద అల్లుకున్న పాట కాదు, 15 సంవత్సరాల క్రితం గుండె పగులుతూ పల్లె పల్లె తిరుగుతూ నెత్తి నోరు కొట్టుకున్న సందర్భాన్ని ప్రతి వేదిక మీద చెప్పిన సందర్భం ఉంది. అనావృష్టి దీర్ఘకాలికంగా జరుగుతున్నది. ఈ అనావృష్టి గురించి మీకు తెలియంది కాదు అధ్యక్షా, మీ వరంగల్ జిల్లాలోనే కాకతీయ రాజులు నిర్మించిన పెద్ద పెద్ద చెరువులు ఇప్పటికీ ఉన్నాయి. వాటిని అప్పుడప్పుడు నిండిన చెరువులను చూస్తుంటే గుండె నిండుగా ఆనందం కలుగుతుంది. ఎందుకంటే ఇదొక కుట్ర పూరితంగా అనావృష్టి ప్రాంతానికి నెట్టివేయబడ్డ సందర్భాన్ని ఈ రోజు గుర్తు చేస్తున్నాను. పెద్దలు ఇప్పుడే చెప్పారు. ఇటు జీవనది కృష్ణ, అటు జీవనది గోదావరి నడుమలో ఉన్న పరివాహక ప్రాంతం దక్కన్ పీఠభూమి తెలంగాణ అని చెప్పారు. ఈ దక్కన్ పీఠభూమికి బ్రతుకు దెరువుకోసం వచ్చిన పల్లెలు ఇప్పుడు సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి కదా. గుంటూరు పల్లె, కృష్ణ పల్లె, నారావారి పల్లె రైతు కూలీలుగా వచ్చి ఇక్కడ కూలి దొరుకుతుందన్న గడ్డ మీద వలసలు మోపయినాయంటే కారణాలు ఒకసారి తెలుసుకోవలసిన సందర్భం ఉంది. అందుకే కరువు నివారణ అనేది ప్రయత్నంలో భాగం కాదా. చెరువంటేనే కరువు నివారణ. చెరువును నమ్ముకున్న వాళ్లు ఎప్పటికీ చెడిపోరు.

కుమ్మరి వాములో తుమ్మలు మొలిసెను

కుమ్మరి కొలిమిలో దుమ్మురేగెను,

సాలెల మగ్గం సరుకు లిరిగెను

పెద్ద పరిషా మొద్దు వారెను చేతి వృత్తుల చేతులిరిగిపాయె నా పల్లెల్లో

సబ్బండ సకల కులాలకు జీవనాధారం చెరువు కదా. చెరువు నిండితే బ్రతుకు పండుతుంది. కాబట్టి కరువుకు నివారణ శాశ్వత పరిష్కారం చెరువు కాబట్టి చెరువు మీద చర్యలు తీసుకుంటున్నాము. ఎందుకంటే, ముందుచూపంటే ఎలా ఉంటుంది? మీకు తెలియందా అధ్యక్షా? మీ ఊరిలో చిన్నప్పుడు మక్క కంకులు రాగానే మంచి కంకులు తీసుకొని విత్తన కంకులు కట్టుకుంటాము, ఎందుకు కట్టుకుంటాము, మరల కాపుకు విత్తనాలు కావాలని కట్టుకుంటాము. గుమ్ముల నిండా వడ్లు పోసుకుంటాము. మరల కావాలని. కరువు అనేది ఎన్ని రోజులుంటుంది? వానకాలం నాలుగు నెలలుంటుంది. ఏ కాలమైనా నాలుగు నెలలే ఉంటుంది. భగవంతుడు ప్రసాదించిన ప్రకృతి, ఎండాకాలం ఎండ, వానాకాలం వాన, చలి కాలం చలి పెడతది, వానకాలం పడ్డ చినుకు పడ్డట్టు క్రింద నిలుపుకునే చెరువులను మంచిగా చేసుకుంటే కరువు నివారణ గురించి చర్చ అవసరం ఉండేదా? దీని గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నాము.

ఆ రోజున 16వేల పెద్ద చెరువులు, 50వేల చిన్న చెరువులు పెద్దగా గొప్పగా తెలంగాణ బ్రతికింది. బ్రతికి చెడ్డ తెలంగాణ మనది. 11వేల చెరువులకు చిరునామాల్లేవు. వాటన్నింటిని వెతికి వెతికి భవిష్యత్తు తరాలకు అందించాలని, కరువు అనే పదం ఉండవద్దని. ముఖ్యమంత్రిగారు వేల కోట్ల రూపాయలతో చేస్తున్న ప్రయత్నం కాదా? ఈ రోజు చర్చ ద్వారా రైతులకు భరోసా కల్పించాలని, ప్రయత్నం చేస్తున్నామని, చెరువులు త్రవ్వితే మరల కరువు అనే పదం

ఉండదని చెప్పే నాయకత్వం కావాలి కదా. ఆ నాయకత్వం మన ముఖ్యమంత్రిగారు అధ్యక్షా. నేను కూలి చేసుకున్నాను, కూలి బిడ్డను. మాది రావుట్ల, నా తల్లి నన్ను తీసుకుపోయి చెరువు గట్టు మీద కూర్చో పెట్టుకొని, పొద్దుమాపు కూలి చేసింది. బురద పొలంలో కోటొక్క పాటెత్తి నాటు పెట్టి, పాటలు పాడుకుంటూ, చేలలో పని చేసేది. గుమ్మల నిండా వడ్లు ఉండేవి, వరి నారు గుత్తులుగా పట్టుకొని నాట్లు వేసిన బ్రతుకులు మావి కదా. వాటిని వెతుక్కొని వెతుక్కొని వేల కోట్ల రూపాయలతో చెరువులను బాగుచేసే ప్రయత్నం చేస్తున్నాము. కాలం కలిసి వస్తే వానలు పడితే, చెరువులు నిండితే ఎలా ఉంటుంది చెప్పండి. ఒక్కొక్కటి చేస్తున్నాము. ఉత్తగా వానలు వస్తాయా? రావు. ఇందాక చాలామంది రకరకాలుగా మాట్లాడారు.

నాకు విచిత్రమనిపిస్తుంది. మా వాళ్లు ఏమైనా అంటే లొల్లి పెడతారు. గతంలో చూళ్లేదా? వానలు రావాలంటే విమానంలో పోయి, మేఘాల మీద ఎరువులు కొట్టిన రోజులు మనం చూడలేదా? కోట్ల రూపాయలు పెట్టి గమ్మత్తుగా చేశారు. ఏమో కొడతరట కదా, అయినా భూమిలో ఎరువులు వేయడం చూశాము కాని మేఘాలలో ఎరువులు కొట్టడం ఎక్కడా చూడలేదు. నాకు అర్థం కాలేదు. మా ముఖ్యమంత్రిగారు అలా ఆలోచించలేదు, ఆయన రైతు బిడ్డ కదా. వానలు రావాలంటే మేఘాలు కదలాలి, మేఘాలు కదలాలంటే ఇక్కడ చెట్లు ఊగాలనే సందర్భానికి చెట్టుకు వానకు చుట్టరికం పెట్టి 15 కోట్ల మొక్కలు నాటుకున్నాము కదా. మొలుస్తున్నాయి. వాటిని కాపాడుకుంటున్నాము చంటి బిడ్డల్లాగా మొక్క మొక్కను కాపాడుకుంటున్నాము మనము. మా ముఖ్యమంత్రి అది చేశాడు. వానలంటే ఎరువులు కొడితే రావు, చెట్లు పెడితే వానలు వస్తాయని చెట్లు పెడుతున్నాము.

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, అటవీ పరీవాహక ప్రాంతాలలో చెరువులు నిండినాయి. ఎందుకంటే అక్కడ చెట్లున్నాయి కాబట్టి మేఘాలున్నాయి. చెట్లు ఊగితే నీరు ఆవిరై మేఘాలలో ఉండి వానలాగ మరల క్రిందకు పడుతుందని మనందరం చదువుకున్నాము. మేఘాలలోకి ఎలా వెళ్లాలి, ఆవిరి కావాలి, ఆరోజు అడవులను కాపాడి ఉంటే, అటవీ సంపదను పెంపొందించుకుంటే ఈ రోజు వానలు రాకపోయేంతా? ఒక వైపు చెరువుల విధ్వంసం, మరో వైపు అడవుల విధ్వంసం జరుగుతోంది. ఇన్ని కష్టాల మధ్య తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే ఈ రోజు ఒక చర్చ. నాలాంటి వాడు మాట్లాడితే గుండె పగిలిపోతుంది. నేను రాజకీయాల నుండి రాలేదు, నేను కష్టాలను, కన్నీళ్లను కైగొట్టుకున్నాను, ఆ రోజు గద్వాల్ నుండి అలంపూర్‌కి ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేస్తున్నప్పుడు మీరు, నేను ఇక్కడ ఉన్న చాలామంది పాల్గొన్నారు. మనం ఉద్యమ ప్రయత్నం చేస్తున్నప్పుడు అలంపూర్ దగ్గర గద్దె మీద కూర్చున్న కూలీలతో ముచ్చట్లు పెట్టిన ఫోటో ఇప్పటికీ కనపడుతుంది. పాలమూరు కూలీలు అందరూ అన్నం తింటున్నారు. గొడ్డుకారం తింటున్నారు వారు. ఆ గొడ్డుకారంతో దొడ్డు మెతుకులు తింటుంటే ముఖ్యమంత్రిగారు వారిని అన్నం అడుక్కొని ముద్ద నోట్లో పెట్టుకొని అమ్మా ఇదెలా తింటున్నారు, కన్నీళ్లు వస్తున్నాయి గదా అని అంటే ఒకమాట అన్నారు. ఎంత కూలి ఇస్తున్నారంటే రూ.12లు అన్నారు. రూ.12లు ఎలా సరిపోతాయి, మీ సార్ లేడా, మీ యజమాని లేడా అంటే ఆమె ఒక మాట అంది. మా యజమాని ఎక్కడో లేడు, మా యజమాని మాతో ఇక్కడ గడ్డి పీకుతుంది అని చెప్పేసరికి యజమాని, పాలేరు ఇద్దరు కలసి కష్టపడిన రోజులు వాళ్లిద్దరు కలిసి వలసపోయిన రోజులు ఎక్కడైనా చూశామా? ఆమె చల్ల గా బ్రతకాలన్నాము, రైతుకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. రైతులు చల్లగా బ్రతకాలని కూలీ ఆలోచించిన రోజు మరల రావాలనే ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు ఇన్ని పథకాలు అమలు చేస్తున్నారు.

**2.00 మ.** ఇవన్నీ కరవు నివారణలో భాగం కాదా? మిషన్ భగీరథ, నీళ్ల కోసం మంత్రి కేటీఆర్ గారు ఇక్కడే ఉన్నారు. నీళ్ల కోసం నా నియోజకవర్గం మానకొండూరుకు కోటి రూపాయలిచ్చారు. మళ్లీ ఇరవై లక్షల రూపాయలు కావాలంటే తీసుకుపో అని నాకే ఫోన్ చేశారు. ఒక్క క్షణం కూడా మీరు నీళ్ల కోసం బాధపడొద్దు అని ఆ విధంగా చేశారు. ఆనాడు నీళ్లు అడిగితే గుంజి గుంజి కొట్టించి, గుర్రాలతో తొక్కించిన సంగతిని మనం చూశాము. ఉద్యమ కాలంలో మన ముఖ్యమంత్రి గారు ఆలోచించారు. మిషన్ భగీరథ పనులు మొదలయ్యాయి. నిన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంటింటికి పెద్ద పైపులు తీసుకొచ్చి, చిన్న పైపులు ఇళ్లలో పెట్టి, ప్రతి ఇంటికి నీళ్లు తీసుకొచ్చి మీ కాళ్లు కడుగుతామని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానం ఇచ్చింది. యస్, పనులు జరుగుతున్నాయి. గజ్వేల్‌లో ఆల్‌రెడీ నీళ్లు వచ్చాయి. మా దగ్గర పనులు మొదలయ్యాయి. మిషన్ భగీరథకు సంబంధించి ట్యాంకులు కట్టుకుంటున్నాము. అన్నీ శాశ్వతంగా ఉండాలి. దెబ్బతగిలితే కట్టుకడతానంటే అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. అసలు దెబ్బతగలకుండా చూడాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం. ముఖ్యమంత్రి గారి నిర్ణయాన్ని మనం స్వాగతించకుండా ఉండలేము. పంట పండినా చావే, పండక పోయినా

చావే, అన్నట్లు రైతులు పండిన పంటను తీసుకెళ్లి మార్కెట్‌లలో తగులబెట్టిన పరిస్థితిని మనం మరచిపోలేదు. రైతులెవ్వరూ మరచిపోలేదు. పంట ధరలు కూడా ముందే నిర్ణయించిన సందర్భం ఉంది. వొడ్లకి ఇంత, జొన్నలకింత, పత్తికి ఇంత ఉన్నదని పంట ధరను కూడా ముందే నిర్ణయించి రైతులకు భరోసా ఇచ్చింది ప్రభుత్వం. మీరు దళారీల దగ్గరకు వెళ్లకండి. ఇదిగో ఈ రేటు మీకు వస్తుంది, మీరు నష్టపోకండి, రైతులు మోసపోవద్దని, రైతులకు భరోసా ఇచ్చిన సందర్భాన్ని మనం మరచిపోలేము. తెలంగాణ రైతు ఎట్లా ఉంటాడు అంటే, పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి లాగ ఉంటారు, ఇది రాసుకోవచ్చు. "ఆవు లేగలకిన్ని పాల చుక్కలు లేక అంబా అని ఒర్లుతున్నది, కాళ్లు, చేతులు కట్టి కటికోనికిస్తుంటే పిల్లకేమి బతుకునిస్తది అని", ఆవు కన్నీళ్లు పెట్టిన దు: ఖాన్ని కళ్లారా చూసింది తెలంగాణ రాష్ట్ర ఉద్యమం. రైతులు నష్టపోవద్దని రైతులకు పాడిపరిశ్రమ మీద సబ్సిడీ పెట్టించిన చరిత్ర ఎవరికైనా ఉందా అధ్యక్షా. పాలకు సబ్సిడీ ఇచ్చాము. ఆవుకి గడ్డి కావాలి, నీళ్లు కావాలి. ఆయన ఏది కావాలంటే అది ఒక్క నిమిషంలో ఇస్తారు. నేను ఒక ఎంఎల్ఏగా చెబుతున్నాను, కృతజ్ఞత ఉండాలి కదా. పోయేటప్పుడు ఏమి కట్టుకుపోతాము. అశోకుడు చెట్లు నాటించాడు. మనం చూశామా? ఆయన చేసిన మంచి పనిని తలచుకుంటున్నాము. క్రీస్తు పూర్వం ముచ్చట అది అధ్యక్షా. కాకతీయ రాజులు చెరువులు తవ్వించారు. చూసానా నేను? ఆయన చేసే మంచి పనిని తలచుకుంటున్నాను. మా ఊర్లో గొల్ల మల్లమ్మ ఉంది. ఆ తల్లికి దండం పెడుతున్నాను. గొల్ల మల్లమ్మ పేరు చెబితే ఊరంతా ఎంత సంతోషపడతారో. ఆమె ఊరికి పెద్ద దిక్కు అన్నట్లు. ఆకలైతే, ఆమె ఇంటికి పోతే, అచ్చుగానికి, బిచ్చుగానికి అన్నం పెడుతది, మనిషికి ఆరోగ్యం బాగోకపోతే అక్కడే కూర్చుంటది. ఆమెకి నలుగురు కొడుకులు, వారికి పెళ్లిళ్లు చేసింది. ఆమె వద్ద నాలుగు వందల మేకలున్నాయి. ఇంత భూమి సంపాదించుకుంది, ఆమె వంద సంవత్సరాలు బతికి చనిపోయింది. చనిపోతే చుట్టాలందరూ వచ్చారు, చావును కూడా పండగ లాగ చేశారు. తెలంగాణలో చావును కూడా పండుగ లాగ చేస్తారు. ఆమె పోయిన తరువాత ఊరంతా ఏడ్చారు. దింపుడు కళ్లెం దగ్గెర దించారు. అందరూ చూశారు. అందరూ ఏడుస్తున్నారు, కొందరు సొమ్ములు పీకుతున్నారు. ఆఖరికి ఒక ఉంగరం రాకపోతే, తెల్లారి జల్లెడ పట్టుకొని బూడిదెలో ఏరుకొచ్చుకున్నారు. కాని ఆమె చేత లాభపడ్డ వాళ్లు ఆమెను గుర్తు చేసుకోవాలి. మల్లమ్మ గురించి అసెంబ్లీలో రసమయి మాట్లాడుతున్నాడంటే, ఆమె ఎంత గొప్ప వ్యక్తో అర్థం అవుతుంది. అశోకుడు చెట్లు నాటించెను, కాకతీయులు చెరువులు తవ్వించెను. కల్వకుంట్ల చంద్రశేఖరుడు చెట్లు నాటించాడు, చెరువులు తవ్వించాడు, కరువు నివారణకు శాశ్వతంగా చర్యలు తీసుకున్నారు, ఇవి చరిత్ర పుటల్లో అక్షరాలు అధ్యక్షా. రైతులపై రాజకీయాలు కావు. రైతులకు భరోసా, ఓదార్పు కావాలి. మూడు నెలలు వెళ్లదీసుకుంటే, మా చెరువులు నిండుతాయి, మా కడుపు నిండుతుంది. మా బతుకు పండుతుందని భరోసా ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, కరువు పైన గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు, జనార్ధన్ రెడ్డి గారు, ప్రభాకర్ గారు, బలాల గారు, రేవంత్ రెడ్డి గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, సున్నం రాజయ్య గారు, రవీంద్రకుమార్ గారు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు, చివరిగా రసమయి బాలకిషన్ గారు అనేక విషయాలను ప్రస్తావించారు. కొంత మంది మంచి సలహాలిచ్చారు, వారికి ధన్యవాదాలు అధ్యక్షా. ఒకరిని నిందించడమనేది మన రీతి కాదు. ఒకరిద్దరిని మినహాయిస్తే, కరువు నివారణకు ఏకైక మార్గం శాశ్వత పరిష్కారాలు చేపట్టడమే అని చాలా మంది గౌరవ సభ్యులు సూచించారు. నేను నూటికి నూరు పాళ్లు వారితో ఏకీభవిస్తున్నాను. పెద్దలందరూ ఇక్కడ ఉన్నారు. కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి గారు మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం ఒక మార్గమని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అనుభవజ్ఞులు, శాశ్వత పరిష్కారం చేసుకోవలసిన కర్తవ్యం మనకు ఉండాలి అన్నారు. వర్షాలు మన చేతిలో లేవు. వాతావరణం మన చేతిలో లేదు. వాతావరణానికి అనుగుణంగా మనం కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించుకోవాలి. మన అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో కోటి యాభై ఏడు లక్షల ఎకరాల సాగుకు యోగ్యమైన భూమి ఉంది. ఇందులో సాగు అవుతున్నటువంటి భూమి ఎంతా అంటే, ఒక కోటి రెండు లక్షల ఎకరాలు. ఉన్న గ్యాప్ ముప్పై మూడు లక్షల ఎకరాలు. ముప్పై మూడు లక్షల ఎకరాల్లో ఎలాంటి పంటలు వేయడం లేదు. అంటే ఆ భూమి ఇరిగేటెడ్ లేదు, రెయిన్ ఫెడ్ కాదన్నమాట. నెట్ ఇరిగేటెడ్ ఏరియా యాభై ఏడు లక్షల ఎకరాలు. బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్, ప్రాజెక్టుల కింద ఆ భూమి సాగవుతుంది. ఇంక మిగిలింది అరవై ఆరు లక్షల ఎకరాలు. ఆ అరవై ఆరు లక్షల ఎకరాల్లో ముప్పై మూడు లక్షలు టోటల్ క్రాప్ ఏరియా. ఇరిగేషన్ కల్చర్ ఉన్న ల్యాండ్ కేవలం యాభై లక్షల ఎకరాలు. అందులో బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్, మేజర్ ఇరిగేషన్ రిజర్వాయర్స్ ఉన్నాయి. మీడియం

ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. తెలంగాణ ప్రజలు రుణం తీర్చడానికి పోరాడి, తెలంగాణ తెచ్చుకున్నాము. కాబట్టి శాశ్వతంగా కరవుకు పరిష్కారం చెయ్యాలి. తాత్కాలికమైన చర్యలతో కాలయాపన చేయకూడదు. మనందరం రైతు బిడ్డలే. రైతులు సుఖంగా ఉంటే మనం సుఖంగా ఉంటాము.

2.10 ప. రాష్ట్రంలో కరవు వచ్చింది కాబట్టి ఎవరం కూడా సంతోషంగా లేము. ఇందాక వెంకట్‌రెడ్డి గారు చెప్పిన విషయాలను నేను అంగీకరిస్తున్నాను. కట్టి దీనికి ఏకైక మార్గాన్ని మనందరం కలిసి ముక్త కంఠంతో ముందుకు పోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు రేపు శాసనసభలో ఇరిగేషన్ ప్రాజెక్టులపైన ప్రవేశపెట్టే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మనకు గోదావరి బేసిన్, కృష్ణా బేసిన్‌లలో ఉన్న వాటా ఎంతైతే మన రాష్ట్రానికి అధికారికంగా ఉన్నదో దానిని ఏ విధంగా వాడుకోవాలి, ఎక్కడి నుంచి వాడుకోవాలి, లిఫ్టులు ఎక్కడ పెట్టాలి, గ్రావిటీ ఎక్కడ పెట్టాలి, డ్యాంలు ఎక్కడ కట్టుకోవాలి అనే దాని గురించి ఏ మాత్రం రాజకీయాలకు తావు ఇవ్వకుండా మనందరం కలిసి ముఖ్యమంత్రి గారు చూపించే కార్యక్రమాన్ని చూసి అందులో ఇంకేమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని ముందుకెళ్లాల్సిన అవసరమున్నది.

ఇప్పుడున్న యాభై లక్షల ఎకరాలు బోర్ల కింద ఉంటే ఆ బోర్‌వెల్స్ ఎండిపోయాయి. వాటికి అదనంగా ఈ ప్రాజెక్టులు పూర్తిచేసుకుంటే కోటి ఎకరాలకు సాగునీరు అందించగలుగుతాం. ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితులలో నాలుగు ఎకరాలు పంట వేసుకునే రైతు కేవలం రెండెకరాలు వేసుకున్నాడు. రెండెకరాల పంట వేసుకునే రైతు ఎకరమే రెండో పంటగా వేసుకున్నాడు. కాబట్టి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే దానికి ఏకైక మార్గం ప్రాజెక్టులను కట్టుకోవాలి. ఆ ప్రాజెక్టులను కట్టుకోవడానికి మనందరం కృషి చేస్తే వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో ఈ తెలంగాణ మొత్తానికి సాగునీటి వసతి కల్పించగలిగితే రైతులు రెండు పంటలు పండించుకొని సుఖంగా బ్రతికే రోజులు రాబోతున్నాయని తెలియజేస్తున్నాను.

పెద్దలు జీవన్‌రెడ్డి గారు మాట్లాడినప్పుడు కేంద్రం ఇచ్చే నిధుల గురించి కూడా మాట్లాడారు. వారికి తెలియంది కాదు. సెప్టెంబర్ మాసం తరువాత కేంద్రం నియమ నిబంధనల ప్రకారంగా నైరుతి రుతుపవనాల ప్రభావం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం 713 నార్మల్ వర్షపాతమైతే, కురిసింది మాత్రం 610 మిల్లీ మీటర్లు. అంటే మైనస్ 14%. జిల్లాలవారీగా తీసుకుంటే ఆదిలాబాద్ మైనస్ 18, నిజామాబాద్ మైనస్ 45, కరీంనగర్ మైనస్ 17, మెదక్ మైనస్ 35, రంగారెడ్డి మైనస్ 27, మహబూబ్‌నగర్ మైనస్ 25, నల్గొండ మైనస్ 1, వరంగల్ ప్లస్ 13, ఖమ్మం ప్లస్ 1, హైదరాబాద్ మైనస్ 11. ఈ గైడ్‌లైన్స్ కరవు మండలాలను ప్రకటించే క్రమంలో ఎవరికీ ఇక్కడ స్వార్థం లేదు. తెలంగాణ మొత్తం మనది. తెలంగాణ ప్రజలు మొత్తం మనవాళ్లు. కానీ కేంద్ర ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటించే క్రమంలో కొన్ని కండీషన్‌లను పెట్టింది. దాంట్లో నార్మల్ వర్షపాతమంటే మైనస్ 19 వర్షపాతం నుంచి ప్లస్ 19 వర్షపాతం, అవి కరవు మండలాల ప్రకటన కిందకు రావు. డెఫిసిట్ మండలాలు మైనస్ 20 నుంచి మైనస్ 59 ఈ మండలాలను కరవు మండలాలుగా తీసుకోవచ్చు. స్కాంటీ అంటే పూర్తిగా వర్షపాతం లేనివి మైనస్ 60 మరియు అంతకంటే ఎక్కువ. ఈ విధంగా లెక్క కట్టినప్పుడు నేను చెప్పిన జిల్లాలవారీగా, మండలాలవారిగా లెక్క కట్టుకొని 231 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. నేను ఎవరినీ నిందించడం లేదు. గతంలో కూడా జీవన్‌రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్‌రెడ్డి గార్లు మంత్రులుగా ఉన్నారు. 2006-07లో ఇవే నియమ నిబంధనలకు అనుకూలంగా 103 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. 2012లో మళ్లీ కరవు వస్తే కేవలం మహబూబ్‌నగర్ జిల్లాలో 5 మండలాలు, నల్గొండ జిల్లాలో 11 మండలాలు అంటే మొత్తం 16 మండలాలను కరవు మండలాలుగా గుర్తించారు. 2013లో మెదక్ జిల్లాలో 1 మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో 3 మండలాలు, నల్గొండలో 2 మండలాలు అంటే మొత్తం 5 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారు. ఇది తప్పు అని నేను అనడం లేదు. గత ప్రభుత్వ హయాంలో కుడా నేను చెప్పిన నియమ నిబంధనలకు అనుగుణంగానే కరవు మండలాలను ప్రకటించారు. కాబట్టి దీని గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు.

ఇప్పుడు కరవు నివారణ చర్యల గురించి మనం ఆలోచించుకుంటున్నాం. కరవు మండలాల ప్రకటన విషయంలో ఇంకా పెంచాలని పెద్దలు జీవన్‌రెడ్డి గారు చెప్పారు. అంతే కాకుండా పశుగ్రాసానికి సంబంధించి అసలు పైసలే ఇవ్వలేదని చెప్పారు. ఇప్పటివరకు 75 శాతం సబ్సిడీపైన రాష్ట్రంలో 2,080 మెట్రిక్ టన్నుల సగటు సీడు రూ.4కోట్ల 85 లక్షలు ఖర్చుపెట్టి రైతులకు సబ్సిడీపైన ఇచ్చాం. బోర్ల ద్వారా సాగునీటి వసతి ఉన్న రైతులు పంటలు వేసుకుంటామంటే వారికి అవసరమయ్యే సీడును సబ్సిడీపైన ఇచ్చాం.

తాగునీటి అవసరాల కోసం ఇప్పటికే 11,879 నీటితొట్లు ఉన్నాయి. ఇంకా అదనంగా 11వేలు కావాలని చెప్పారు. NREGS

కింద దానిని టేకప్ చేస్తారు. ఇప్పటివరకు టేకప్ చేసిన దాంట్లో ఇప్పటివరకు నాకొచ్చిన సమాచారం ప్రకారం 1400 క్యాటిల్ తొట్లు NREGS కింద కొత్తవి కట్టారు. ఒక్కొక్క తొట్టి యూనిట్ కాస్టు రూ.22వేలు. ఆ విధంగా ఇంకా అవసరమున్నచోట ఈ తొట్లను NREGS కిందకట్టడానికి అవకాశమున్నది. తాగునీటి పరిష్కారం విషయంలో మనుషులకు, పశువులకు సంబంధించి CRF కింద రూ.55 కోట్లు రిలీజ్ అయ్యాయి. Non CRF కింద రూ.217 కోట్లు, మొత్తం కలుపుకొని రూ.272 కోట్లు. ఇవి కాకుండా గత సంవత్సరం CRF, Non CRF కింద మిగిలిన రూ.57 కోట్లు కలుపుకుంటే రూ.329 కోట్ల 90 లక్షల రూపాయలు ఇవ్వాళ మంచినీటి సమస్య పరిష్కారం కోసం జిల్లాలవారీగా మంజూరు చేయడం జరిగింది. 2006-07 లో తెలంగాణ జిల్లాలకు మొత్తానికి రూ.32 కోట్లు ఇచ్చారు. 2012-13 లో తెలంగాణ జిల్లాలకు మొత్తానికి రూ.33 కోట్లు ఇచ్చారు. కానీ ఈరోజు ఒక్కొక్క జిల్లాకు రూ.21 కోట్లు ఇచ్చారు. అంటే ఇప్పుడు రూ.329 కోట్లు అందుబాటులో ఉన్నాయి. గౌరవ శాసనసభ్యులు చెప్పిన ప్రకారంగా తాగునీటి సమస్యగానీ పశువుల తొట్ల దగ్గర, బోర్‌వెల్స్ గానీ మొదలగు వాటికి ఈ డబ్బులను వాడుకోవచ్చు. ఈ రూ.329 కోట్లు పోను ఇంకా తక్కువ పడ్డాయంటే నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభలోనే అవసరమైతే ఇంకొక రూ.300 కోట్లు ఖర్చు అయినా సరే ఎండాకాలం వరకు సమస్య పరిష్కారం చేద్దామని కూడా వారు హామీ ఇచ్చారు. కాబట్టి అందరం కలిసి దీనిని రాజకీయం చేయకుండా సదరు డబ్బులను మనుషుల తాగునీటి అవసరాలకోసం గానీ పశువుల తాగునీటి అవసరాల కోసం గానీ సోర్సెస్ క్రియేట్ చేసుకోవడం గానీ చేసుకోవచ్చు.

ఇంకా పూర్తి వివరాలు కావాలంటే పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు చెబుతారు. ఇప్పటికే ట్రాన్స్‌పోర్టేషన్ రూపంలో 1033 గ్రామాలకు ట్యాంకర్లు నీటి సరఫరా కోసం వెళుతున్నాయి. రైతుల బోర్లను కూడా కిరాయికి తీసుకున్నాము. మొత్తం 3,108 బోర్లు కిరాయికి తీసుకుంటే 1870 గ్రామాలలో రైతుల బోర్ల ద్వారా కూడా మంచినీళ్లు సరఫరా అవుతున్నాయి. మునిసిపాలిటీలకు రూ.36 కోట్ల 38 లక్షలు ఇచ్చారు. గ్రేటర్‌హైదరాబాదుకు రూ.40 కోట్లు ఇచ్చాం. ఇవన్నీ చేస్తూనే పశుగ్రాసానికి, తొట్లకు, మంచినీళ్లకు NREGS కింద ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు మరింత వివరంగా చెబుతారు.

మిషన్ కాకతీయకు సంబంధించి this is also part of rehabilitation. కరవు నివారణ చర్యలు చేపట్టడానికి, భూగర్భ జలాలు పెంచడానికి వర్షాలు పడితే రాబోయే రోజుల్లో సమస్య పరిష్కారమవుతుంది. దానికి తోడు మైక్రో ఇరిగేషన్‌కు గత పాలకులైనా ఇప్పుడైనా రూ.300 కోట్లు ఇచ్చాం.

2.20 మ.

డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్ ద్వారా పంట పండించిన ప్రాంతాలు కరవును తట్టుకొన్నాయి. చుక్క చుక్క నీళ్లతో పంటలు పచ్చగా ఉన్నాయి. మా వ్యవసాయ శాఖ బడ్జెట్ రూపకల్పన రోజున రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే డబ్బుకి తోడుగా, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడి, బీసిలకు 90 శాతం సబ్సిడి, చిన్న, సన్నకారు రైతులకు 80 శాతం సబ్సిడి కోసం రూ.1000 కోట్లను "నాబార్డు" ద్వారా లోన్ తీసుకొని మా శాఖకి ఇప్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న మాకు మాట ఇచ్చారు. ఈ సంవత్సరం మైక్రో ఇరిగేషన్‌కు రూ.1300 కోట్ల పైచిలుకు ఖర్చు పెడుతాము. కేంద్రానికి కరవు నివేదిక పంపిన సందర్భంలో అన్ని గైడ్‌లైన్స్‌ని పాటించాము. రాష్ట్రంలో అన్ని జిల్లాల వారిగా సమాచారాన్ని తీసుకొని, 21.77,000 మంది రైతులు 13,52,000 హెక్టార్లల్లో వివిధ పంటలు నష్టపోయారని చెప్పడం జరిగింది. దీనికి ఇన్‌పుట్ సబ్సిడి కోసం రూ.989 కోట్లను అడగడం జరిగింది.

నేను, ఇద్దరు డిప్యూటి సీఎమ్‌లు కలిసి ఢిల్లీకి వెళ్లి ఒక గంట సమయం పాటు గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారికి పరిస్థితులను వివరించిన వెంటనే వారు కరవు బృందాన్ని రాష్ట్రానికి పంపిస్తామని చెప్పడం జరిగింది. గతంలో ఎన్నడూ పంపించినంత తొందరగా కరవు బృందాన్ని రాష్ట్రానికి పంపించినందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు. కరవు బృందం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో నేను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కి వెళ్లి వారిని రిసీవ్ చేసుకున్నాను. మంత్రీ జి

منتری جی! آپ کی ریاست کو input subsidy کے طور پر ہم اتنی رقم دیں گے کہ اس سے پہلے اتنی رقم کسی نے بھی نہ دی ہوگی۔ آپ فکرمت کیجئے۔

అని వారు మాట ఇచ్చారు. వారు ఆ విధంగా కూడా చేయడం జరిగింది. సిక్కింలో జరిగిన వ్యవసాయ శాఖ మంత్రుల సదస్సులో వారిని ఈ విషయమై అడగడం జరిగింది.

کیا صاحب! آپ 1400-1500 کروڑ تک دیتے بول کر بولے تھے، لیکن اب 791 کروڑ ہی دے رہے ہیں۔ انہوں نے جواب دیا کہ میں نے Agriculture Department کو لکھا، مگر ہوم منسٹری میں کٹ کر دیا گیا۔ تھوڑا وہاں pursue کرنا ہے۔

వారు సహృదయంతో రికమండ్ చేశారు. కానీ, హోం మంత్రిత్వ శాఖలో దానిని కట్ చేశారు. రూ.791 కోట్లల్లో రూ.56 కోట్లను ఇవ్వడం జరిగింది. కేంద్రంలో కొత్త ప్రభుత్వం అయినందున కొంత ఇబ్బంది ఉండవచ్చు.

اس اپریل کے مہینہ میں بھیج دیں گے۔امید ہے کہ وہ مل جائے گا۔

ఆ డబ్బు వస్తుందన్న విశ్వాసం ఉన్నది. ఆ డబ్బులు రావడం ఆలస్యమైనప్పటికి, ఖరీఫ్ పంట వేసుకోవడానికి ముందే, ఇన్‌పుట్ సబ్సిడి ఎన్ని కోట్ల రూపాయలైనప్పటికి, ఒక రూపాయి కూడా బాకీ లేకుండా ఇన్‌పుట్ సబ్సిడిని ఇస్తామని నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో తెలియజేయడం జరిగింది. ఆ విధంగా తప్పనిసరిగా ఇచ్చి తీరుతాము. పంట విస్తీర్ణం వేసుకోక కాదు. జూన్‌లో వర్షాలు పడ్డాయి. జులై, అగస్టుల్లో అప్పుడప్పుడు వర్షాలు పడ్డాయి. రాష్ట్రంలో 41.43 లక్షల ఎకరాల సాధారణ సాగు భూమి ఉండగా, 40 లక్షల ఎకరాల్లో పంటలు వేసుకున్నాము. 98 శాతం భూమిలో పంటలు వేసుకున్నాము. దీనిలో 13.52 లక్షల హెక్టార్లల్లో వివిధ పంటలు ఎండిపోయాయి. దీనిని అంచనా వేసుకొని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిని ఇస్తాము.

ఈ కరవు మండలాల విషయంలో స్పష్టతను ఇస్తాను. దీనికి నాలుగైదు క్రైటీరియాలు ఉన్నాయి. మొదటిది వర్షపాతం, ఇది కంపల్సరి. రెండోది, పంట విస్తీర్ణం 50 శాతం కన్నా తక్కువ ఉండాలి. కానీ, మనది 98 శాతం కన్నా అధికంగా ఉన్నది. పంట దిగుబడి, 33 శాతం కన్నా తక్కువ ఉండాలి. నాల్గోది డ్రై స్పెల్స్. వర్షాకాలంలో21 రోజులు 2.5మిమి.. కన్నా తక్కువ వర్షపాతం ఉంటే, ఒక డ్రైస్పెల్ అవుతుంది. ఆ విధంగా రెండు, మూడు డ్రైస్పెల్స్ ఉన్న వాటిని ఈ పరిధిలోకి తీసుకుంటారు. ఈ గైడ్ లైన్స్‌లో వర్షపాతం కంపల్సరి, మిగతా మూడింటిలో ఏ రెండు కలిసినా ఆ మండలాలను కరవు మండలాలుగా తీసుకుంటారు. ఆ విధానంతో కరవు మండలాలను తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పిన ఒక అంశం మిస్ అయింది. ఇన్‌పుట్ సబ్సిడి విషయాలను ఇంతకు ముందే చెప్పాను. 2010-11 సంవత్సరంలో పెండింగ్ ఉన్న ఇన్‌పుట్ సబ్సిడిని కూడా ఇచ్చాము. 2014 వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీలను ఇచ్చాము. గత సంవత్సరం మే, జూన్ 2015వ సంవత్సరంలో 47,850 మంది హార్టికల్చర్ రైతులకి 3,60,684 హెక్టార్లకు గాను రూ.62.79 కోట్లు ఇచ్చాము. ఎప్రిల్-మే 2015వ సంవత్సరంలో 1,20,000 మంది రైతులకు 42,423 హెక్టార్లకి గాను రూ.56.10 కోట్ల నష్టం వాటిల్లింది, గతంలో ఇవ్వాల్సింది కలుపుకొని రూ.644.99 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిగా ఇచ్చింది. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పిన విషయంలో ఆర్థిక శాఖ కొర్రి వేసిందని తెలిసింది. ఈ ఫైలుని తెప్పించుకొని గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఫైనాన్స్ మినిస్టర్ గారికి కూడా తెలిపి, ఆ విషయాన్ని కూడా పరిష్కారం చేసుకుందాము.

పెద్దలు చెప్పినట్లుగా కరీంనగర్‌లో కుడా కొంత మేరకు పంటలు ఎండిపోయాయి. సోయింగ్ పర్సంటేజీ స్టేట్ ఏవరేజ్ 98 శాతం ఉండగా కరీంనగర్ జిల్లాలో 82శాతంగా ఉంది. కరీంనగర్‌లో 5,14,953 హెక్టార్లు నార్మల్ సోయింగ్ కాగా, ఇరిగేటెడ్, రెయిన్ ఫెడ్ రెండూ కలుపుకొని 4,20,542 హెక్టార్లల్లో పంటలు వేశారు. దీనిలో నుంచి నష్టం జరిగిన మొత్తాన్ని చెప్పడం జరిగింది. నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడిని ఇస్తాము. ఈ కార్యక్రమాలన్ని జరుపుతూనే, ఇటువంటి పరిస్థితిలో నేను రైతుగా మాట్లాడుతున్నాను, చాలా బాధ పడుతున్నాను. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు MSP ఇవ్వాలని అన్నారు. వరి ధాన్యం, సోయా, మొక్క జొన్నలకు పెట్టుబడులకు ఇప్పుడున్న ధర సరిపోదు. కేంద్ర ప్రభుత్వం MSPని స్థిరీకరిస్తుంది. నూటికి నూరు శాతం స్వామినాథన్ కమిటి సిఫార్సులను అమలు చేయాలని మేము రికమెండ్ చేశాము. కేంద్రం పై ఒత్తిడి తీసుకువస్తే రైతుకు గిట్టుబాట ధర వస్తుంది. దీనికి మనందరం కలిసి ప్రయత్నం చేద్దాము. పంటల బీమా పథకం చాలా ఘోరంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ ప్రీమియాన్ని మేమే కడుతాము. లేదా రాష్ట్ర ప్రభుత్వం కట్టాలి అంటోంది. ప్రీమియం కట్టడం రాష్ట్రప్రభుత్వానికి సమస్యేమి కాదు. కానీ, వాస్తవాలు చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో 2010-15సం. వరకు 49,36,000 మంది రైతుల దగ్గర నుంచి 69,63,000ఎకరాలకు ముక్కు పిండి ఇన్స్యూరెన్స్ ప్రీమియాన్ని వసూలు చేశారు. క్రాప్స్ ఇన్స్యూర్డ్ రూ. 19,617 కోట్లు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, రైతులు కలిపి రూ.702 కోట్లు కట్టగా, కేవలం 9,93,000 మందికి 460 కోట్ల రూపాయలు ఇన్సురెన్స్ క్లెయిమ్‌గా వచ్చింది. మనం కట్టిన డబ్బులు కూడా ఇన్స్యూరెన్స్ కంపెనీ నుంచి రాలేదు. తెలంగాణలో, దేశ వ్యాప్తంగా ఈ పంటల బీమా పథకంలో మూడు సంవత్సరాల ఏవరేజీని తీసుకొని, థ్రెష్ హోల్డ్ ఈల్డ్ పేరుతో రకరకాల నిబంధనలు పెట్టడం వల్ల ఇన్స్యూరెన్స్ రావడం లేదని మొన్న సిక్కింలో జరిగిన రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశంలో కూడా ప్రస్తావించాను.

2.30 మ. 33శాతం నష్టపోయినప్పుడు ఏ పంటకా పంటకు, ఏ రైతుకారైతుకు నష్టపరిహారం ఇస్తేనే రైతు బాగుపడతాడని మనవి చేస్తున్నాను. అంత వరకు న్యాయం జరగదు. ఒకటి మినిమమ్ సపోర్ట్ ప్రైస్, రెండవది ఇన్స్యూరెన్స్ క్లైమ్స్. రైతుని యూనిట్‌గా తీసుకుంటేనే రైతుకు న్యాయం జరుగుతుంది. దీని కోసమే గత సంవత్సరం శాసన సభ, శాసన మండలి తీర్మానం చేసి ఏకగ్రీవంగా పంపించాము. మూడు సార్లు మేము ఈ విషయమై ప్రస్తావించడానికి కేంద్రానికి వెళ్లడం జరిగింది.

ہم کریں گے، کریں گے، ہم برابر بہت اچھا کام کریں گے---

కానీ, రైతు వారీగా రాలేదు కాబట్టి, మనందరం కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి ఈ విషయపై ప్రస్తావించి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పెంచాలి. ఇన్సూరెన్స్ నష్ట పరిహారం రైతు వారీగా, సర్వే నెంబరు వారీగా ఏ పంటకాపంటకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటేనే రైతుకు న్యాయం జరుగుతుంది, ఆత్మ హత్యలు కూడా కొంత నివారించగలుగుతాము. ఈ విషయంలో గౌరవ సభ్యులు అందరం కలిసి వెళ్దామని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

హైకోర్టు తీర్పు మీద సభ్యులు జీవన్ రెడ్డి గారు ప్రస్తావించారు. నేను ఇప్పటికే ఈ విషయం గురించి అడిగాను. దీనికి కరువు మండలాలు ప్రకటించినప్పుడే ఒక జీ.ఓ. ఇచ్చాము. అందులోనే in the reference first cited above, the Government constituted a Committee to scrutinize the proposals అని చెప్పారు. ఆ కమిటీకి మేము రిఫర్ చేశాము. ఇందులో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే, వారు మూడు వారాలని అన్నారు, కానీ, కొంత ఎక్కువ కాలమే అయింది. త్వరలోనే కమిటీ సిఫారసు మేరకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

కేంద్ర నిధుల గురించి సభ్యులు రేవంత్ రెడ్డి గారు అడిగారు. ముగ్గురం వెళ్లి స్వతహాగా కేంద్రానికి ఇచ్చి వచ్చాము, కేంద్ర ప్రభుత్వం వెంటనే టీమ్‌ను పంపించింది. కానీ, వారు నిధులు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగింది. నిధులు ఇస్తామని వారు మాట ఇచ్చారు, ఇస్తారని ఆశిస్తున్నాము.

3100 ప్రైవేటు బోర్‌వెల్స్ మనం వాడుకుంటున్నాము. ఈ బోర్ల నుండి 18వందల గ్రామాల రైతులు నీళ్లు తీసుకుంటున్నారు.

పాయం వెంకటేశ్వర్లు గారు "ఉపాధి హామీ పథకం" గురించి అడిగారు, ఇప్పటికే కరువు మండలాల్లో 150రోజుల పని దినాలు చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ అడిగారు అది ఇస్తాము. ఈ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సభ్యులు సున్నం రాజయ్య గారు శాశ్వత పరిష్కారం చేయమని అడిగారు, ఆ పనులు కూడా జరుగుతున్నాయి.

సభ్యులు రవీంద్ర కుమార్ గారు రైల్ గేటును మార్చాలని అడిగారు, అందుకు ప్రాక్టికల్‌గా కొంత ఇబ్బందిగానే ఉంది, వాస్తవమే. ఆ జిల్లా కలెక్టరుకు సూచన చేసి రైల్‌గేటును తగిన ప్రదేశంలో పెట్టినట్లైతే ఆ మండలానికి ఇబ్బంది ఉండదు కాబట్టి, డీటేల్స్ తీసుకుని చర్యలు చేపడతాము. బియ్యం 10కిలోలకు పెంచాలని వారు సూచన చేశారు. ఇప్పటికే 6కిలోలు ఇస్తున్నాము. పశుగ్రాసం గురించి అడిగారు, అది కూడా ఇస్తాము.

మండలానికి లేదా గ్రామానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని నియమించమని పెద్దలు వెంకట్ రెడ్డి గారు చెప్పారు. గ్రామానికి ఒక ఆఫీసర్‌ని కాకుండా, పంచాయతీ రాజ్ మంత్రి గారితో మాట్లాడి MDO, MRO, RWS-AE, MPTC, ZPTC, AGRICULTURE OFFICER, ANIMAL HUSBANDARY OFFICER అందరినీ కలిపి మండలానికి ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి వర్షాలు పడేంత వరకు కరువు నివారణ చర్యలు తీసుకుంటాము. త్రాగు నీటి సమస్య పరిష్కారం గురించి తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారి సలహాతో ఈ కార్యక్రమాన్ని చేపడతామని మీ అందరికీ తెలియపరుస్తున్నాను. వెంకట్ రెడ్డి గారు బత్తాయి తోటల గురించి చెప్పారు, వాస్తవంగా నల్గొండ జిల్లాలో అత్యధికంగా బత్తాయి తోటలు ఉన్నాయి. హైదరాబాదు నుండి మా హార్టికల్చర్ ఉన్నత అధికారులను నల్గొండ ప్రాంతానికి పంపిస్తాను, వీలుంటే నేను కూడా అక్కడికి వస్తాను, అందరం కలిసి అక్కడ తిరిగి అవసరమనుకుంటే ఏమి చేయాలనేది ఆలోచన చేద్దాము.

సభ్యులు రసమయి బాల కిషన్ గారు బ్రహ్మాండంగా అన్ని విషయాలు కవర్ చేశారు. కరువుపైన రకరకాల సలహాలు ఇచ్చారు. మంచి సలహాలు సహృదయంతో స్వీకరిస్తాము, తప్పనిసరిగా అమలు చేస్తాము. అందరినీ నేను కోరేదేమంటే శాశ్వతంగా కరువును దూరం చేసుకోవాలంటే ప్రాజెక్టులు, సాగునీరు ప్రతి గుంటకు అందించినప్పుడే సాధ్యమవుతుంది. ఇంటింటికి మంచి నీరు, గుంట గుంటకు సాగు నీరు అనేది ఈ ప్రభుత్వ నినాదం. ఆ నినాదంతో ముందుకు వెళ్తే శాశ్వత పరిష్కారం అవుతుంది. ఇటు త్రాగు నీటి

సమస్య, అటు సాగునీటి సమస్య తీరుతుంది. కాబట్టి, గౌరవ సభ్యులందరూ స్పందించి, ప్రభుత్వానికి మద్దతు తెలిపి ప్రభుత్వానికి సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని మనవి చేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు (పంచాయతీరాజ్ శాఖ మంత్రి) : అధ్యక్షా, అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు కరవు పరిస్థితులు, త్రాగునీటి ఎద్దడి గురించి సవివరంగా చెప్పారు. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు వర్షాభావ పరిస్థితులు మరియు పశుగ్రాసానికి సంబంధించి, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించిన వివరాలు వారు తెలియజేశారు. ప్రస్తుతం త్రాగునీటికి సంబంధించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలున్న 9జిల్లాలు మరియు హైదరాబాదు మహా నగరానికి సంబంధించిన కొన్ని వివరాలు తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను. ప్రస్తుతం ఒకవైపు వర్షాభావ పరిస్థితులు మరో వైపు అసాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఎండాకాలంలో ఉండే పరిస్థితి మార్చి నెలలోనే నెలకొనడం తమరితోబాటు అందరికీ తెలుసు. ఎన్నడూ లేని విధంగా ఇప్పటికే 42డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉంది. వర్షాభావ పరిస్థితుల వలన ఒక రెండు జిల్లాలు మినహాయిస్తే, దాదాపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ భూగర్భ జలాలు మొత్తం అసాధారణంగా అడుగంటిపోయాయి. ఆ వివరాలు కూడా తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తాను.

ప్రస్తుతం మనం మూడు రకాల వ్యూహాలతో ముందుకు పోతున్నాము. ఒకటి స్వల్పకాలికంగా ఏం చేయబోతున్నాము, మధ్యకాలికంగా ఏం చేయబోతున్నాము, దీర్ఘకాలికంగా ఏం చేయబోతున్నాము అనేది ఒక్కసారి సభ్యుల దృష్టికి తీసుకువస్తాను. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పిన విధంగా స్వల్పకాలికంగా చూస్తే, ఒకవైపు కలామెటీ రిలీఫ్ ఫండ్ మరొకవైపు నాన్ కలామెటీ రిలీఫ్ ఫండ్ నుండి గతంలో ఏనాడూ లేని విధంగా అసాధారణ స్థాయిలో ఈ సంవత్సరం మొత్తం అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా రూ.329కోట్లు ఇప్పటికే కలెక్టర్ల వద్ద వారికి అందుబాటులో ఉంచడం జరిగిందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కావాలంటే గడిచిన 10సంవత్సరాల లెక్కలు కూడా నా వద్ద ఉన్నాయి. గతంలో ఏ సందర్భంలో ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు చేశారో లెక్కలు నా వద్ద ఉన్నాయి కానీ, నేను వాటి జోలికి పోను. ఎందుకంటే మళ్లీ రాజకీయంగా విమర్శించామనే మాటలు వస్తాయి. కానీ, ఒకటి మాత్రం చెప్పగలను గతంలో ఏనాడూ లేని విధంగా పెద్ద మొత్తంలో నిధులు అంటే ఒక రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటే గతంలో కరవు వచ్చినప్పుడు రూ.32కోట్లు ఇస్తే, ఈనాటి ప్రభుత్వం రూ.329కోట్లు తెలంగాణలోని 9జిల్లాలే కాకుండా హైదరాబాదుకు అదనంగా రూ.60కోట్లు, అంటే రూ.389కోట్లు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. పెద్దలు వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పినట్టుగా ముఖ్యమంత్రి గారైతే సభాసమక్షంలో నిన్న మరియు ఇతర సందర్భాల్లో కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఇంతే కాకుండా ఇంకా పరిస్థితి తీవ్రమైతే, ఒకవేళ ఈ డబ్బులు సరిపోకపోతే మరిన్ని అదనపు నిధులు కూడా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటను గౌరవ సభ్యులందరికీ మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. మా ఊర్లోనే 65 బోర్లు వేస్తే కేవలం 11బోర్లు మాత్రమే పడ్డాయని పెద్దలు వెంకట్‌రెడ్డి గారు చెప్పారు.

2.40 మ. అధ్యక్షా, కాని ఇటువంటి అసాధారణ పరిస్థితులు నెలకొని ఉన్నప్పుడు, భూగర్భ జలాలు అడుగంటిపోయినప్పుడు కొత్తగా బోర్లు వేయడానికి ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదని. సభ ద్వారా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనం ఎన్ని బోర్లు వేసినా డబ్బులను వినియోగించడంలో తప్పు చేసిన వారవౌతాము తప్పా ఇంకొకటి కాదు. సాధారణంగా ఏ ప్రభుత్వమైనా నాలుగు రకాల కార్యక్రమాలు చేస్తుంది. పెద్దలు సూచించినట్టుగా సాధ్యమైనన్ని వ్యవసాయ బావులను అద్దెకు తీసుకోవడం, వాటి ద్వారా రైతులకు ఉపశమనం కల్గించే ప్రయత్నం చేస్తాము. అసాధారణ పరిస్థితుల్లో వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోయిన పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా పెద్ద మొత్తంలో నీటిని అందించడం చేస్తాము. కొన్ని సందర్భాల్లో కొత్త బోర్లు వేసుకోవడం కంటే, ఉన్న వాటిని డీపెనింగ్ చేసుకోవడం, ఫ్లషింగ్ చేసుకోవడం ద్వారా రైతులకు ఉపశమనం కల్గించే ప్రయత్నం చేస్తాము. ఈ కార్యక్రమాలన్నీ ఇప్పుడే వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. జిల్లాల వారిగా గణాంకాలున్నాయి. ఏ జిల్లాలో ఎన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు చేస్తున్నామో, ఆ వివరాలు తమరి ద్వారా సభకు తెలియచేస్తాను. ఈ సంవత్సరం రూ.329కోట్లను, కలెక్టర్లకు అందుబాటులో పెట్టాము. గౌరవ సభ్యులందరూ, మీ శాసన సభ నియోజకవర్గాల్లో రివ్యూ చేయండి. అన్నిచోట్ల పరిస్థితులు ఒకేలా లేవు. కరవు మండలాలను 231 ప్రకటించుకున్నాము. ఆ మండలాల్లో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అక్కడ వర్షాలు పడటం వల్ల చెరువులు నింపుకునే అవకాశం ఉన్నందు వల్ల సమస్య అంత తీవ్రంగా లేని పరిస్థితిని సభ

దృష్టికి తీసుకువస్తున్నాను. కాని కొన్ని పరిస్థితులు ఇబ్బందికరంగానే ఉన్నాయి. ఆ ఉద్దేశ్యంతోనే రూ.329కోట్లు విడుదల చేయడమే కాకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరం ఉంటే అదనంగా డబ్బును విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సభ దృష్టికి తెస్తున్నాను. మంచి నీటి కొరతను అధిగమించడానికి ఇప్పటికే సీ.ఎస్‌తో సమీక్ష సమావేశం జరిగింది. నేను 15రోజుల క్రితమే అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే జిల్లా కలెక్టర్లందరితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారి వద్ద ఉన్న నిధులు, అక్కడ ఉన్న పరిస్థితులు అన్నిటినీ సమగ్రంగా సమీక్ష చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుకు పోవడం, అలాగే వేరే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించే ప్రయత్నాలు చేస్తున్నాము. ఉభయ సభల సభ్యులను నేను కోరేదేమంటే, వారి వారి నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహించమని నేను కోరుతున్నాను. రకమైన ఇబ్బందులున్నా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం సహకరించి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పని చేస్తామని తెలియచేస్తున్నాను. హైదరాబాదు విషయంలో, గత సంవత్సరాన్ని, ఈ సంవత్సరాన్ని పోల్చి చూడవలసిన అవసరం ఉంది. అసాధారణ పరిస్థితులు ఇక్కడ నెలకొని ఉన్నాయి. గత సంవత్సరంలో ఉస్మాన్ సాగర్ నుంచి 15ఎమ్‌జిడీలు, హిమాయత్ సాగర్ నుంచి 15ఎమ్‌జిడీలు, మంజీరా నుంచి 45 ఎమ్‌జిడీలు, సింగూర్ నుంచి 75ఎమ్‌జిడీల నీరు అందేవి. కాని ఈ సంవత్సరం నాలుగు రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీరు అడుగంటిపోయి జీరో స్థాయికి వచ్చాయి. ఈ నాలుగు రిజర్వాయర్ల నుంచి ఈ సంవత్సరం చుక్క నీరు కూడా హైదరాబాదుకు వచ్చే పరిస్థితి లేదు. ముఖ్య మంత్రి గారు ముందు చూపుతో గమనించి గోదావరి ఫేస్-1 ద్వారా నీటిని సకాలంలో తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. కృష్ణా ఫేజ్-1,2,3, మరియు గోదావరి ఫేజ్-1 నుంచి వచ్చే మొత్తం 355ఎమ్‌జిడీల నీటిని కలిపి ఈ సంవత్సరం హైదరాబాదుకు అందిస్తున్నాము. గత సంవత్సరం 340ఎమ్‌జిడీలు నీళ్ల సప్లై చేస్తే, ఈ సంవత్సరంతో పోలిస్తే 15 ఎమ్‌జిడిల నీటిని అదనంగా తెచ్చుకోవడం వల్ల హైదరాబాదు మహానగరంలో ఇప్పుడున్న గడ్డు పరిస్థితుల్లో గత సంవత్సరంలో నీటిని ఏ విధంగా సరఫరా చేశామో, అదే స్థితిని మెయింటేన్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ప్రస్తుతం నాగార్జున సాగర్‌లో కూడా నీరు అడుగంటిన పరిస్థితి ఉంది. కనుక మరింత డీప్‌గా నీళ్లను తీసుకునే అవకాశం ఉంటే, రూ.7కోట్లతో ఒక ఎమర్జెన్సీ పంపింగ్‌ను ప్రారంభించి, ఈ నీళ్లను దాని ద్వారా మనం తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. తద్వారా హైదరాబాదుకి త్రాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నాము. హైదరాబాదులో రూ.60కోట్లతో అన్ని రకాల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి గడ్డు కాలంలో ఏ ఇబ్బందులు కలుగకుండా ఉండే విధంగా ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. హైదరాబాదు మొత్తం డిమాండ్ 150ఎల్‌టిసిడీలు. కనుక మనం గమనిస్తే ఇక్కడ దాదాపు 660ఎమ్‌జిడీల డిమాండ్ ఉంది. కానీ ఇటువంటి గడ్డు పరిస్థితుల్లో కూడా 355 ఎమ్‌జిడీలను సరఫరా చేస్తున్నాము. మిగతా లోటును సాధ్యమైనంత వరకు ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సరఫరా చేస్తాము. కానీ లక్ష్మణ్ గారు ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. ఉన్న పరిస్థితిని గమనంలో పెట్టుకుని ఈ కార్యక్రమాలను చేస్తున్నాము. సిఆర్‌ఫ్, నాన్ సిఆర్‌ఫ్ ద్వారా దాదాపు రూ.329 కోట్లు గ్రామీణ జిల్లాలకు, రూ.60కోట్లు హైదరాబాదుకు మొత్తం రూ. 389కోట్లతో షార్ట్ టర్మ్ మెజర్స్ తీసుకుంటున్నాము. మీడియమ్ టర్మ్‌లో చాలా పెద్ద మొత్తంలో వాటర్ హార్వెస్టింగ్ గురించి ప్రయత్నం చేస్తున్నాము. హైదరాబాదులోనే వంద రోజుల ప్రణాళిక పెట్టుకుని వెయ్యి హార్వెస్టింగ్ పెట్టుకుని కాలనీలు, పిట్స్‌లను పూర్తి చేయబోతున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే సంవత్సర కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 2లక్షల ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఉపాధి హామి పథకంలో కూడా సాయిల్, వాటర్ కన్జర్వేషన్ మెజర్స్ తీసుకుంటున్నాము. మీడియమ్ టర్మ్‌లో మిషన్ కాకతీయ, ఇతర పథకాల ద్వారా ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాము. దీర్ఘకాలికంగా ఆలోచిస్తే మిషన్ భగీరథ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. తెలంగాణలో హరిత హారం కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున తీసుకుంటున్నాము. ఎల్నినో ఎఫెక్ట్‌తో కూడా జూన్‌లో వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. తద్వారా కొంత రిలీఫ్ ఉంటుందని మేము ఆశాభావంతో ఉన్నాము. ఉపాధి హామికి సంబంధించి సభ ద్వారా కొన్ని విషయాలను తెలియజేయవలసిన అవసరం ఉంది. ఈ పథకం ప్రారంభించిన పది సంవత్సరాల్లో చరిత్రలో ఏనాడు లేనంత పెద్దమొత్తంలో ఈ సంవత్సరం దాదాపుగా 12 లక్షల మంది కూలీలు రెండు నెలల నుంచి పనిచేస్తున్నారని తెలుపుతున్నాను. 3.7లక్షల కుటుంబాలు వంద రోజుల పనిని పూర్తి చేసుకున్నాయి. రెండు సంవత్సరాల్లో పెద్ద మొత్తంలో పనులను తీసుకున్నాము. పని సమర్థవంతంగా జరుగుతోంది కనుక కేంద్ర ప్రభుత్వం మన పారదర్శకతకి సోషియల్ ఇన్‌క్లూసివ్‌నెస్‌కి, ఉత్తమ

రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని ఎంపికచేసి జాతీయ ఉపాధి హామీ పథకానికి ఒక సమ్మేళనంలో అవార్డు ఇచ్చింది. భారతదేశంలోనే నిజామాబాద్ జిల్లా ముందున్నదని ఈ జిల్లాకు అవార్డు ఇవ్వడం జరిగింది. దేశ వ్యాప్తంగా కరీంనగర్ జిల్లా వేములవాడ నియోజక వర్గం చెందుర్తి గ్రామం ఉపాధి హామీ పథకం కింద మొదటి స్థానంలో నిలిచింది. జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ, వేతనాలు సరిగా ఇవ్వడం లేదన్నారు. కొంత జాప్యము జరిగిన మాట వాస్తవం. కనుక ఆ జాప్యాన్ని సరిచేసే ప్రయత్నం చేస్తున్నాము. ఈ నెలాఖరు లోపు అన్ని వేతనాలను, బకాయిలను అన్ని జిల్లాల్లో మార్చి 31వ తేదీన ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఆసరా పెన్షన్ల విషయంలో ఈ నెలలో కొంత జాప్యము జరిగిన మాట వాస్తవం. కొన్ని అసాధారణ పరిస్థితుల వల్ల జరిగిందే తప్పా, వేరే ఏ ఉద్దేశ్యం లేదు. తప్పకుండా ఈ నెల మార్చి 31లోపు ఆసరా పెన్షన్లు కానీ, బకాయిలు కానీ మొత్తం ఎమ్ఎన్ఆర్‌జిఎస్ కింద అందచేయడం జరుగుతుంది. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, అలా చేస్తే రైతులకు రైతు కూలీలకు, లాభం జరుగుతుందని కొంత మంది పెద్దలు సూచనలు చేశారు. నిన్న కేంద్ర మంత్రిని కలిసి ఈ విషయాలను నివేదించాను. ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశమైనప్పటికీ రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా ప్రయోజనకారిగా ఉంటుందని విజ్ఞప్తి చేసినందున, వారు ఏప్రిల్ మాసంలో తెలంగాణకు వచ్చినప్పుడు మోడల్ ప్రజెంట్ చేస్తే దానిని పరిశీలించి ఒక పైలెట్ ప్రాజెక్టు చేయడానికి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఆ దిశగా మేము ప్రయత్నాలు చేస్తున్నాము. వ్యవసాయ శాఖ వారితో కలసి మంచి మాడల్‌ను ప్రెజెంట్ చేసి తెలంగాణలో ప్రయోగాత్మక కార్యక్రమాన్ని కూడా చేపడతామన్న విశ్వాసాన్ని కలుగచేసే ప్రయత్నాన్ని చేస్తున్నాను.

2.50 ప. ఉపాధి హామీ పథకాన్ని గత సంవత్సరం కూడా చూశాము. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు వడగాలులు, ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు మరణించిన సంఘటనలను ఎవరూ కూడా మరచిపోలేదు. అందుకే మా శాఖ ద్వారా ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నిన్న సి.ఎస్ గారు కూడా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి హామీ పనులను కేవలం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, అదే విధంగా సాయంత్రం 4గంటల నుంచి 6ఆరు గంటల వరకు నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వడగాలుల నుంచి రిలీఫ్ కలగాలని ఈ ప్రయత్నం చేస్తున్నాము. ఉపాధి హామి క్రింద ఎక్కడైతే పనులు జరుగుతున్నాయో ఆయా ప్రాంతాల్లో టెంట్లు వేయాలనీ, మంచి నీటి సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. అవన్నీ కూడా అందుబాటులో పెడతాము. ఎండతీవ్రత వలన ఎక్కడైనా ఇబ్బందులు వస్తే అక్కడ వెంటనే రిలీఫ్ ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాము. ఉపాధి హామీ పని దినాలను ఇప్పటికే 150 దినాలకు 231 కరువు మండలాల్లో పెంచడం జరిగింది. తద్వారా కొంత ఊరట కలుగుతుందని ఆశిస్తున్నాను.

సభ్యులు రేవంత్ రెడ్డిగారు మాట్లాడుతూ, ట్యాంకర్ రేట్లు పెంచాలని కోరారు. ఈ ట్యాంకర్ రేట్లు పెంచడమనే విచక్షణా అధికారం జిల్లా జాయింట్ కలెక్టర్లకే ఇచ్చాము. వారికి డబ్బులను కూడా అందుబాటులో ఉంచాము. కొన్ని చోట్ల నీళ్లు తీసుకొని పోవాలంటే దూరం ఎక్కువగా ఉండవచ్చు, కొన్ని చోట్ల దూరం తక్కువగా ఉండవచ్చును. అక్కడ ఉన్న స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని జాయింట్ కలెక్టర్లే ఈ నిర్ణయం తీసుకుంటారు. కాబట్టి ఎక్కడికక్కడ ఆ విచక్షణాధికారాన్ని వారికే ఇచ్చామని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను. ప్రతి గ్రామానికి ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జ్‌గా వేయమని సభ్యులు సూచించారు. ప్రతి గ్రామానికి ఇప్పటికే ఒక ఏజెంట్ పేరిట గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగానే అధికారులను నియమించాము. వారిని కూడా ఇప్పటికే అప్రమత్తం చేశాము. పంచాయతీ సెక్రటరీలు లేరని వెంకట్‌రెడ్డి గారు చెప్పారు. పంచాయతీ సెక్రటరీలు ఎక్కడైతే లేరో అక్కడ నియమిస్తాము. 5వేల పైచిలుకు క్లస్టర్లు ఉన్నాయి. ఆ క్లస్టర్లలో దాదాపు 1778వేల పైచిలుకు ఖాళీలు ఉన్నాయి. ఆ ఖాళీలను కూడా త్వరలోనే పూరించే ప్రయత్నం చేస్తున్నాము. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా కొత్తగా వెయ్యి పంచాయతీ సెక్రటరీలను నియమించబోతున్నాము. మిగతావారిని ప్రమోషన్ల ద్వారా పైకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాము.

సున్నం రాజయ్య గారు మాట్లాడుతూ, భద్రాచలంకు సంబంధించిన సమస్య గురించి చెప్పారు. ఈ భద్రాచలంకు సంబంధించిన స్కీమ్‌కి ఇప్పటికే రెండు విడుతల క్రింద దాదాపు రూ.24.30లక్షలు మంజూరు చేశాము. ఏప్రిల్ చివరి నాటి కల్లా ఆ పనులు పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు మాట్లాడారు. నల్గొండ జిల్లాకు సంబంధించి నిన్న ముఖ్యమంత్రిగారు మోటార్లు రీప్లేస్ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో నాన్ సిఆర్ఎఫ్ డబ్బులు ఇప్పటికే మీకు

అందుబాటులో ఉన్నాయి. వాటి నుండి రిపేర్లకు కూడా వెంటనే డబ్బులు తీసుకోవచ్చును. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. మంత్రిగారికి, జిల్లా కలెక్టర్ గారికి కూడా మళ్లీ ఒకసారి గుర్తు చేసి తప్పకుండా కార్యక్రమాలను పూర్తి చేస్తాము. తమరు కూడా సమీక్షించాలని నేను కోరుతున్నాను. స్టాఫ్ సరిపడా లేదని చెప్పారు. గౌరవ సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు మరో మాట చెప్పారు. ఆర్‌డబ్ల్యు యంత్రాంగం అంతా కూడా మిషన్ భగీరథలో పని చేస్తుంది. కాబట్టి, ఆన్‌గోయింగ్ స్కీమ్స్ అన్నీ కుంటుపడ్డాయని మాట్లాడారు. ప్రస్తుతం మిషన్ భగీరథ ఒక ప్రయారిటీ కార్యక్రమంగా నడుస్తున్న మాట వాస్తవం. 164సిపిడబ్ల్యు స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని కూడా మిషన్ భగీరథలో ఇంటిగ్రేట్ చేస్తున్నాము. దానితోపాటు వీటన్నింటిని నిర్వహించడానికి కొత్తగా డి.ఇలకు ప్రమోషన్లు ఇచ్చాము. కొత్తగా 386మంది ఏ.ఇలను తీసుకోబోతున్నాము. వారికి కూడా త్వరలోనే నియామక పత్రాలను ఇవ్వబోతున్నాము. 125మంది ఏ.ఇలను కొత్తగా నియమించుకున్నాము. ఆన్‌గోయింగ్ స్కీమ్స్‌ను నిర్వహించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఈ విధమైన నిర్ణయాలు తీసుకున్నాము. బలాల గారు మాట్లాడుతూ గతంలో రూ.25కోట్లు మంజూరు అయ్యాయి వాటికి సంబంధించి ఏమయిందని అడిగారు. ఇ టెండర్లను ఈ మధ్యనే ఓపెన్ చేయడం జరిగింది. రాబోయో వారం రోజులలోనే .....

اگلے ایک ہی ہفتہ میں یہ کام بھی ہم شروع کریں گے، یہ آپ کو میں یقین دلانا چاہتا ہوں۔ اس کے علاوہ آپ نے بہت سارے reservoirs کی بات کی۔ Rain water harvesting structures کی بھی آپ نے بات کی اور اعظم پورہ اور بنڈلہ گوڑہ کے بارے میں بھی بات کی۔ میں آپ کو یقین دلانا چاہتا ہوں کہ جو سات کروڑ روپے حکومت نے sanction کیے، HMWS&SB کے ذریعہ پوری طرح سے transparently خرچ کریں گے اور جہاں کہیں بھی کوئی بھی problem ہو رہا ہے ابھی فی الحال تو 355 MGD پانی سپلائی ہو رہی ہے۔ اس کے تحت کچھ حد تک راحت مل رہی ہے، لیکن اس کے علاوہ بھی پانی کی ضرورت ہے تو جہاں کہیں بھی tankers کی ضرورت ہے وہاں پر tankers کے ذریعہ ہم پانی دینے کی کوشش کر رہے ہیں ۔ اور سات کروڑ ہی نہیں اگر ضرورت پڑے تو اور بھی پیسے دینے کے لئے سرکار تیار ہے۔ میں آپ سے request بھی کرتا ہوں کہ آپ کے شہر کے جتنے بھی MLAs ہیں، آپ سب بھی review کیجئے۔ جہاں کہیں بھی ضرورت پڑے گی، جہاں کہیں بھی الگ problem ہے تو ضرور سرکار وہاں پر آپ کے rescue کے لئے آئے گی، یہ کہتے ہوئے....

మళ్లీ ఒకసారి గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేసేది ఒక్కటే కరువు విషయంలో కానీ, త్రాగు నీటి ఎద్దడి విషయంలో కానీ, ఉపాధి హామీని సమర్థవంతగా అమలు చేసే విషయంలో, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. గౌరవ శాసనసభ్యులు కూడా వారివారి పరిధిలో వారి వారి క్షేత్రంలో పర్యటించాలని చెబుతున్నాను. ఎందుకంటే రేపటితో సమావేశాలు కూడా ముగుస్తున్నాయి. నేను ఈ విషయాన్ని రికార్డులో ఉండాలని భావిస్తున్నాను. ఏప్రిల్ నెలలో ఎండలు తీవ్రంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పుడే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే కాలంలో పరిస్థితి తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. కాబట్టి గౌరవ శాసన సభ్యులందరూ రివ్యూ చేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇస్తే వెనువెంటనే ప్రభుత్వం డబ్బులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉంది. ఉపాధి హామీ కూలీలను కాపాడుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. గత సంవత్సరం జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని అడ్వాన్స్‌డ్ ప్లానింగ్ చేసి పెట్టుకున్నామని తెలియజేస్తూ మళ్లీ ఒకసారి తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్స్ లేవు. మంత్రిగారు ఎలాబరేట్‌గా రిప్లై ఇచ్చారు. వెంకట్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి: మేడమ్, మీ ద్వారా గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారికి విన్నపమేమంటే వారు హార్టీకల్చర్ ఆఫీసర్‌ను పంపించి, వారు కూడా స్వయంగా గ్రామాలకు వస్తున్నారు చాలా సంతోషంగా ఉన్నది. మినిమమ్ సపోర్ట్ ప్రైస్ మీద గౌరవ మంత్రిగారు కేంద్రానికి సిఫారసు చేస్తామని చెబుతున్నారు. రైతులు ఈ రోజు ఇబ్బందుల్లో ఉన్నారు. మనం వాళ్లని ఆదుకోవాలి. కేంద్రం ఒకవైపు గత రెండు మాసాలుగా ధాన్యం సేకరణను నిలిపి వేసింది. కరువు మండలాలకు రూ.3వేల కోట్లు అడిగితే వాళ్లు రూ.700కోట్లు మంజూరు చేస్తే, రూ.50కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా కేంద్రం పేరుతో రైతులను మోసం చేయకండి. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. అప్పులల్లో ఉన్నారు. తెలంగాణ వచ్చిన సంతోషంతో ఉద్యమంలో పాల్గొన్న వాళ్లందరికి న్యాయం చేసుకుంటూ పోతున్నారు. కానీ రైతాంగం గురించి మాట్లాడితే మంత్రిగారు కేంద్ర ప్రభుత్వం వద్దకు అన్ని పార్టీలు వారు పోయి అడుగుదామని అంటున్నారు. దేవాలయాలకు కూడా రూ.50వేలు పెట్టి అన్ని దేవస్థానాలను అభివృద్ధి చేసుకుంటున్నాము. రాష్ట్రప్రభుత్వం రైతులకు బోనస్ ఇవ్వాలని మంత్రిగారిని మరొక్కసారి అడుగుతున్నాను. నిన్న గౌరవ మంత్రి గారు లేకపోతే, నేను ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. మా జిల్లాలోని 700గ్రామాలకు సంబంధించి బోర్లు వేశాము అని చెబితే మంత్రిగారు ఎందుకు వేశారు అని అడిగారు. ఎందుకు వేశామంటే సాగర్ వాటర్ మాకు రావడం లేదు. మోటర్‌లను 30సంవత్సరాల క్రితం కొన్నాము రెండు మూడు రోజులకు ఒకసారి అవి కాలిపోతున్నాయి. నల్గొండ జిల్లా నుంచి యాదగిరి గుట్ట వరకు

అదే పంపింగ్ ఉన్నది. కొత్త మోటర్లు కావాలని మీకు లెటర్ రాసి మీరు లేకపోతే ముఖ్యమంత్రిగారికి లెటర్ ఇచ్చాము. వారు కొత్తవి ఇప్పిస్తామని చెప్పారు. మీ దగ్గర నాన్ సిఆర్ఎఫ్ ఫండ్ ఉన్నదని దానితో రిపేర్లు చేయించుకోండని మీరు అంటున్నారు. మాకు గ్రౌండ్ వాటర్ లేదు. రూ.400కోట్లు పెడితే కొత్త మోటర్లు వస్తాయి. సిబ్బందికి సంబంధించి కొత్తగా ఏ.ఇలను నియమిస్తున్నారని మంత్రిగారు చెప్పారు.

3.00 ప. ఆర్.డబ్ల్యూ.ఎస్. స్టాఫ్ బాగా కష్టపడుతున్నారు. అక్కడ సరిపడ సిబ్బంది లేదు. మీరు డిప్యూటేషన్‌కి అనుమతి ఇస్తారా? మీరు ఆ మండలంలో ఉన్న ఆఫీసర్స్‌ను ఆర్.డబ్ల్యూ.ఎస్. సిబ్బందీ కలిపి ఒక టీమ్ ఏర్పాటు చేయండి. ఈ విషయంలో మీద త్వరగా చర్య తీసుకోవాలి. డ్రౌట్ రిపోర్ట్ మీద గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించారు. 12 సంవత్సరాల నుంచి కండిషన్‌లో లేని మోటార్లను నేనే స్వయంగా మెయింటేన్ చేస్తున్నాను. ముఖ్య మంత్రి గారు కూడా వెంటనే ఒప్పుకున్నారు. కొత్తమోటార్లు ఇప్పించి నల్గొండ జిల్లా ప్రజానికాన్ని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: తరచుగా కరువు మండలాలుగా గుర్తిస్తున్న మండలాలల్లో తాత్కాలిక ఉపశమనం శాశ్వత చర్యలు చేపట్టాలి. తాత్కాలిక ఉపశమనంలో భాగంగా ఫ్రీక్వెంట్ కరువు మండలాలల్లో పన్నులు వసూలు చేయడం ఆపేయ్యాలి. విద్యార్థులకు సంబంధించినటువంటి ఫీజుల విషయంలో పూర్తిగా మాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. కరువు మండలాల రైతులను ఈ సమయంలో ఆర్థికంగా ఆదుకోవడానికి వారికి ఎంతో కొంత సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. హైదరాబాద్‌కు సంబంధించి మంచినీటి విషయంలో మీ మీ స్థాయిల్లో సమీక్షచేయమని మంత్రి గారు చెప్పారు. వాస్తవంగా చూస్తే తీవ్రమైన నీటి ఎద్దడి హైదరాబాద్ మహా నగరంలో కూడా మొదలైంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: సమాధానం రాని ప్రశ్నలు ఏమన్నా ఉంటే అడగండి. ప్రభాకర్ గారు ఎడ్యుకేషన్ మీద చర్చ కూడా ఉంది. మీరు మళ్లీ అవే ప్రశ్నలు అడుగుతున్నారు.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్: మంచినీటి విషయంలో రివ్యూ చేయాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనానికి సంబంధించి కరువు మండలాలు, కరువు జిల్లాల్లో రైతుల ఉపశమనం గురించి చెబితే బాగుంటుంది.

శ్రీ ఎస్.వెంకట వీరయ్య (సత్తుపల్లి): పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఇప్పుడు మా జిల్లాలో వర్షాలు పడ్డా ఉన్న నీరంతా వ్యవసాయానికి సరిపోయింది. ఫ్లోరైడ్ రహిత స్కీమ్స్ కింద మండల కేంద్రాలలో ఉన్న చెరువులు అన్నీ ఖాళీ అయ్యాయి. మా నియోజక వర్గం సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 కోట్ల రూపాయల కోసం హడ్కోకు పెట్టాము. కాని దానికి మనం సోర్స్ ఇవ్వలేదు. కల్లూరు మండలంలో ఉన్న 20 గ్రామాలకు సరిపడే చెరువు ఎండి పోయింది. పాలేరు రిజర్వాయర్ ద్వారా ఆ చెరువును నింపి నీళ్లు ఇస్తే బాగుంటుంది. అధికార పార్టీ శాసనసభ్యులు ఉన్న దగ్గర రివ్యూ కోసం అధికారులు రావచ్చు. అందుకే, మేము ఏమంటున్నామంటే మీరు ఈ మంచి నీటి సమస్య విషయం జిల్లా కలెక్టర్‌కు చెప్పి, ఎమ్.ఎల్.ఎ.లతో మీటింగ్ ఒకటి ఏర్పాటు చేయండి. మేము ఎక్కడున్నా ఉన్నా కూడా మీటింగ్ పెట్టే విధంగా మీరు జిల్లా కలెక్టర్లకు ఒక ఆదేశం ఇవ్వాలి. వ్యవసాయానికి ఎండాకాలం కరెంట్ ఎక్కువగా వాడడం లేదు. కాబట్టి ఫ్లోరైడ్ రహిత స్కీమ్స్‌కి ఎక్కువ గంటలు కరెంట్ ఇవ్వడం ద్వారా ఈ కొరతను తీర్చడానికి ప్రయత్నం చేయాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ఇంత చర్చ జరిగింది. మంత్రి గారు సమాధానం కూడా చెప్పారు. మళ్లీ అవే ప్రశ్నలు అడిగితే సమాధానం ఎలా వస్తుంది. వెంకట వీరయ్య గారు పూర్తి చేయండి ప్లీజ్.

శ్రీ ఎస్.వెంకట వీరయ్య: 831 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్టుగా మన ప్రభుత్వ యంత్రాంగం డి.ఇ. ల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ నిర్ధారించినట్టుగా కలెక్టర్ నివేదిక ప్రభుత్వానికి పంపారు. 342 మంది రైతులకు నష్టపరిహారం ఇచ్చినట్టుగా సమాచారం. 400 మందికి పైగా ఇచ్చామని మీరన్నారు. ఒకసారి ఆ జాబితాను మీరు పునఃపరిశీలన చేయాలి. పశు గ్రాసానికి సంబంధించి అన్ని ప్రాంతాలలో సమస్య ఉంది. రుణ మాఫీ గురించి, రైతు ఆత్మహత్యల గురించి పరిశీలించాలి. అదేవిధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి రైతులు 130 రోజుల నుంచి దీక్షలో ఉన్న విషయం మంత్రి గారికి తెలుసు. కాబట్టి ఆ విషయాన్ని పరిశీలించాలి. మహబూబ్ నగర్ జిల్లాలోని కోహెడ్ సాగర్ ప్రాజెక్టు కింద మంచి నీటి సమస్య ఉంది. అక్కడ యంత్రాగం కొంచెం నిర్లక్ష్యంగా ఉందంటున్నారు. దాన్ని కూడా సమీక్షించాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్: అధ్యక్ష, జి.హెచ్.ఎమ్.సి. పరిధి, హెచ్.ఎమ్.డి.ఎ. పరిధి తెలంగాణ లో దాదాపు 1/3 వంతు కన్నా ఎక్కువ ఉన్న ప్రాంతం. ఈ ప్రాంతంలో మంచి నీటి వసతిని ప్రతి

రోజు ఇచ్చే విధంగా ఒక ప్రణాళిక ను ప్రభుత్వం తరఫున చేపడుతున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో దాదాపు 6,000 బోర్లు రన్ అవుతున్నాయి. ఎక్కడ కూడా వాటర్ హార్వెస్టింగ్ లేదు. అన్నీ సిమెంట్ రోడ్లు ఉండడం వల్ల నీళ్ళు భూమిలోకి వెళ్లడం లేదు. ప్రస్తుతం ఉన్న చెరువులలో చాలా చెరువులు ఇప్పటికే అన్యాక్రాంతం అయిపోయాయి. ఉన్న చెరువులనే మిషన్ కాకతీయ కింద తీసుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో అలా తీసుకోవడం లేదు. కనుక హెచ్.ఎమ్.డి.ఎ. జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో ఉన్న చెరువులన్నిటిని మిషన్ కాకతీయ పరిధిలోకి తీసుకొని పూర్తిగా పూడిక తీయాలి.

రెండవది, డ్రైనేజ్ వాటర్ మొత్తం చెరువులలోకే చేరుతోంది. వర్షం నీళ్లు ఏ చెరువులోకి చేరడం లేదు. వర్షం పడగానే వరదలై పారుతున్నాయి కాని ఆ నీళ్లు చెరువుల్లోకి వెళ్లడం లేదు. చెరువులు పూర్తిగా డ్రైనేజ్‌వాటర్‌తో నిండి ఉన్నాయి. కనుక డ్రైనేజ్‌లైన్ సపరేట్‌గా వేసి వర్షం నీళ్లు చెరువుల్లోకి వచ్చేలా చేయాలి. రీసైక్లింగ్ ద్వారా సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టి, ఆ ప్లాంట్ ద్వారా నీళ్లను శుభ్రపరిస్తే ఆ రీసైక్లింగ్ ద్వారా వచ్చే నీటిని మనం వాడుకోవచ్చు. క్రిష్ణా, గోదావరి నుంచి వచ్చే నీటిపైనే మనం ఆధారపడి ఉన్నాము. హిమాయత్ సాగర్, గండిపేట, సింగూరు, మంజీర నదుల నుంచి వచ్చేది జీరో. గతంలో కొన్ని నీళైనా వచ్చేవి. ఇప్పుడు మొత్తం ఎండి పోయాయి. రాబోయే రోజుల్లో శాశ్వత పరిష్కారం కావాలంటే ఈ రెండు నదులనే కాదు ఉన్న వనరులను కూడా మనం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. రీసైక్లింగ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉన్న చెరువులు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. కనీసం ఉన్న చెరువులు ఎన్ని ఎకరాలు ఉన్నాయో వాటికి పూర్తిగా బౌండరీస్ ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో చెరువులు గాని నాలాలు గాని కబ్జాలు గాకుండా ప్రత్యేకమైన చట్టం తీసుకొచ్చి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జూలైలో వర్షాలు రాకపోతే నీళ్లు ఇంకా తగ్గిపోయే అవకాశం ఉంది. నీళ్లను పొదుపుగా వాడుకునే విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలి. చాలా మంది మంచి నీళ్లతోనే స్నానాలు చేస్తున్నారు. మంచి నీళ్లతోనే బట్టలు ఉతుకుతున్నారు. రకరకాలుగా నీళ్లు దుర్వినియోగం అవుతున్నాయి కనుక నీటి విలువ కూడా నగర పౌరులకు తెలియాల్సి ఉంది.

ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ కొత్త కొత్త కాలనీలు రావడానికి అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో ఆ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంది కనుక ఐ.టి. కంపెనీలు కూడా రావడానికి అవకాశం ఉంది. కాబట్టి ఇప్పుడే దూరదృష్టితో లక్ష్మీదేవుపల్లె లో రిజర్వాయర్ ప్రారంభం కాగానే అక్కడ నుంచి హిమాయత్‌సాగర్ గండిపేట నింపాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. కనుక ఆ ప్రాంతంలో కొత్త లైన్‌లు వేసే అవసరం ఉంది. కొత్త రిజర్వాయర్ తవ్వాలని ఇన్ని సంవత్సరాలుగా ఎవరూ ఆలోచన చేయలేదు. ఆనాడు నిజాం కాలంలోనే గ్రావిటీ ద్వారా ఇంటింటికి నీళ్లు వచ్చేవి. ఈనాడు ముఖ్యమంత్రి గారు రెండు కొత్త రిజర్వాయర్లు ఏర్పాటు చేసి శాశ్వతంగా ఈ హైదరాబాద్ నగరానికి మంచి నీటి కొరత లేకుండా చేయాలనుకోవడం చాలా అభినందనీయం. ప్రజా ప్రతినిధులందరూ సమర్థవంతంగా ఇందులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలి.

శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి: అధ్యక్షా మీ ద్వారా గౌరవ పంచాయతీ రాజ్ మంత్రి గారిని కోరుతున్నాను. కరువుకు సంబంధించి శాశ్వత పరిష్కారం చేయాలనుకుంటున్నారు కాబట్టి, కచ్చితంగా వాటర్ షెడ్ ప్రోగ్రామ్ తీసుకుంటే శాశ్వత పరిష్కారం అవుతుంది. వాటర్ షెడ్ ఎక్కడ తీసుకోవాలంటే, గతంలో పాలకులు ఖాళీ స్థలంలో వాటర్ షెడ్‌లు తీసుకున్నారు. వాస్తవంగా గుట్టలు, హిల్‌ఎక్స్, మంచి కాంటెక్స్‌లో తీసుకోవాలి. మా ఏరియాలో గాని జుక్కల్‌లో ఇంకా చాలా ఏరియాల్లో వాటర్‌ను, ట్యాంకర్లతో తీసుకువస్తున్నారు. గౌరవ మంత్రి గారు, నేను చెప్పేదేమిటంటే, ఎక్కడైతే వాటర్ షెడ్స్‌ను తీసుకువస్తే శాశ్వత పరిష్కారం అవుతుందో, నిజంగా కరువు పోతుందో దయచేసి ఆవిధంగా చేయాలని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. దాంతో కొంత లాభం చేకూరుతుంది. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చుకోవడం శాశ్వతంగా ఆగిపోతుంది. జుక్కల్‌లో ఉన్న 4 మండలాలను కేంద్ర ప్రభుత్వం స్పెషల్‌గా బ్యాక్‌వార్డ్ ఏరియా అని డిక్లేర్ చేసింది. దయచేసి ఈ నాలుగు మండలాలను కరువు మండలాలలో పెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (ఎల్లారెడ్డి): ఇంతకు ముందు నాన్ సి.ఆర్.ఎఫ్. ఫండ్‌ని జిల్లాలకు ఇచ్చారు. దీని వల్ల సింగిల్ ఫేజ్ మోటార్లు కొనడానికి అవకాశం ఉండేది. మొన్న నేను రివ్యూ మీటింగ్ పెట్టాను. అధికారులు ఏమన్నారంటే, సింగిల్ ఫేజ్ మోటార్లు కొనడానికి అవకాశం లేదంటున్నారు. ఎందుకంటే త్రి ఫేజ్ మోటార్ కొంటే, కరెంట్ ఉంటే నీళ్లను బాగా లాగేస్తుంది.

3.10 మ. చిన్న గిన్న గ్రామాలలో గిరిజన తాండాలలో సింగిల్ ఫేజ్ మోటారు వల్ల చాలా ఉపయోగం ఉంటుంది. మొన్న ఇచ్చిన సిఆర్‌ఎఫ్‌లో లేదంటున్నారు. మంత్రిగారు ఆలోచన చేయాలి. మా

నల్గొండ జిల్లా ఎన్‌రూటెడ్ గ్రామాలు 100 ఉన్నాయి. వాటిలో నీళ్లు ఇస్తున్నారు కాని సరిపోవడం లేదు. ఆ కెపాసిటీ పెంచాలి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సంబంధించిన నీటి కేటాయింపులు ఇవ్వడం వల్ల సరిపోవడం లేదు. గ్రామాలలో పని చేసే కార్మికుల వేతనాలు జిల్లా పరిషత్ నిధుల నుండి ఇచ్చే వారు. ఆ నిధులు సరిగా కేటాయించడం లేదు. కాబట్టి దాదాపుగా రూ.86 కోట్లపైనే బకాయి ఉంది, ఆ బకాయిలు ఇవ్వలేమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపారు. అక్కడ పనిచేసే వర్కర్లు ధర్నాలు చేస్తున్నారు. దాని మీద గౌరవ మంత్రిగారు స్పందించాలి. ఎన్‌ఆర్‌ఇజిఎస్‌కు సంబంధించి మండల పరిషత్ సమావేశానికి వెళ్లాను. అక్కడ దాదాపు రెండు నెలల నుండి ఎన్‌ఆర్‌ఇజిఎస్‌కు సంబంధించి పని చేసిన వారి బకాయిలున్నాయని వారు చెప్పారు. ఎండాకాలం కూలీలు పని చేశారు. పెండింగు పెట్టకుండా నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: చిన్నారెడ్డిగారు one of the speakers గా ఉన్నారు. మావాళ్లు ఆ సమయాన్ని వినియోగించుకున్నారు. వారు రెండు మూడు క్లారిఫికేషన్స్ అడిగి క్లోజ్ చేస్తారు.

** డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, సభలో ఉండే సభ్యులందరం ఏకాభిప్రాయంతో అంగీకరిస్తున్నాము. రాష్ట్రంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగునంత కరువు ఉంది. అది కేవలం ఈ ఒక్క సంవత్సరం కాదు, పోయిన సంవత్సరం కూడా గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు స్టాటిస్టిక్స్ అన్నీ చెప్పారు. అంతకుముందు సంవత్సరం అయితే జూన్‌లో వర్షాలు బాగా పడ్డాయి, నార్మల్ వర్షపాతం కంటే జూన్‌లో 70 శాతం వర్షం ఎక్కువ ఉంది. దాని వల్ల వారు చెప్పిన విధంగా 98 శాతం విత్తనీకరణ చేసుకున్నాము. రైతు పెట్టుబడి పెట్టాడు. కాని పోయిన సంవత్సరం జూన్‌లో వర్షపాతం చాలా తక్కువ ఉండడం వల్ల సోయింగ్స్ కాలేదు. పోయిన సారికంటే ఈ సారి రైతు ఎక్కువ నష్టపోయాడు. రెండు సంవత్సరాలు వరుసగా కరువు వచ్చింది. పోయిన సంవత్సరం మన అనాలోచిత చర్య వల్ల కరువుగా ప్రకటించకపోవడం వల్ల రైతుకు రావలసినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రాలేదు. ఈ సంవత్సరం రు.2989కోట్లు సహాయం చేయమని కేంద్రానికి నివేదిక పంపాము, కేంద్రం ఇచ్చినా, ఇవ్వకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో తెలిపిన విధంగా ఖరీఫ్ మొదలయ్యే లోపల రైతుకు ఇస్తామని చెప్పడం జరిగింది. సంతోషకరమైన విషయం చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖామాత్యులు చెప్పినట్టుగా కరువు రావడం అన్నది మన చేతులలో లేదు. ప్రకృతి వైపరీత్యం . దానికి తాత్కాలిక చర్యలు, కొన్ని శాశ్వత చర్యలుంటాయి. తాత్కాలికంగా వారు చెప్పినట్లుగా రూ.329కోట్లు గ్రామీణ ప్రాంతాలలో మంచినీటికి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జంటనగరాలకు రూ.60 కోట్లు మంచినీటి కోసం ఇవ్వడం జరిగిందనే మాట చెప్పారు. మా బాధ ఏమిటంటే మనకు సెప్టెంబర్‌తో ఖరీఫ్ పూర్తి అయింది, ఆరు మాసాలు అవుతుంది, పోయిన సంవత్సరం వర్షాలు లేవు, ఈ సంవత్సరం వర్షాలు లేవు. గ్రౌండ్ వాటర్ పూర్తిగా డిప్లీట్ అయింది. కొన్ని చోట్ల పదిహేను మీటర్లు, పందొమ్మిది మీటర్లకు గ్రౌండ్ వాటర్ పడిపోయింది. ఆ విధంగా గ్రామాలలో మంచినీరు లేని పరిస్థితి. మంత్రిగారు చెప్పిన విధంగా రేపొక్కరోజు అయిపోతే అందరం నియోజక వర్గాలకు వెళతాము, అక్కడ ప్రజలంతా మంచినీటి గురించి అడుగుతున్నారు.

మంచినీటి విషయంలో మీరు ఇచ్చిన రూ.329కోట్లు సరిపోవు. ఎంత డబ్బు అయినా ఇస్తామన్న మీరు మాట తప్పకుండా చెప్పవలసిన అవసరం ఉంది. రేపు ఏప్రిల్ మొదటి వారం కాని పదవ తేదీ లోపల ప్రతి జిల్లాలో కూడా మీరు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులతో జిల్లా స్థాయిలో రెవ్యూ సమావేశం జరిగితేనే అందరి సలహాల మేరకు ఒక కంటింజెన్సీ ప్లాన్ తయారు చేసుకొని ఈ కరువును ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుంది. దాని తరువాత నాకు నోరుంది కాబట్టి నీళ్లు కావాలని అడుగుతున్నాను, డబ్బు కావాలని అడుగుతున్నాను, కాని పశువులు అడగలేవు. ఈ రోజు గడ్డి లేక గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు సబ్సిడీపై గడ్డి విత్తనాలు ఇచ్చామని చెబుతున్నారు. అవి ఎక్కువగా డెయిరీ పశువులకు మాత్రమే ఉపయోగ పడతాయి, వ్యవసాయానికి వాడుకునేటువంటి పరిస్థితులు ఏవైతే ఉన్నాయా? మూగ జీవుల కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గడ్డి కేంద్రాలు పెట్టడం జరిగింది. ఆ విధంగా గడ్డి కేంద్రాలు పెట్టడానికి మీరు ప్రయత్నం చేయండి. ఆ విధంగా పెడితేనే బాగుంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

అదే మాదిరిగా రెండు నెలల నుండి ఉపాధి హామీ కూలీలకు డబ్బులు రాకపోతే ఏ కూలీ అయినా మరల నమ్మకంతో పనికి వస్తాడా? కరువున్నప్పుడు కూడా ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేస్తే ఎలా? ఆసరా పెన్షన్లు ఇస్తున్నారు. నేను కూడా గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగా పని చేశాను. నెలలో 5న తేదీ లోపల పెన్షన్లు వారి ఇంటికి అందించే వాళ్లము. నెలాఖరుకు కూడా పెన్షన్ రాకపోతే వాళ్ల బాధ ఎలా

** An asterisk before the name indicates confirmation by the Member.

ఉంటుందనే మాట మనవి చేస్తున్నాను. మనకు శాశ్వతంగా వారు చెప్పినట్లుగా వంన వ్యవసాయశాఖామాత్యులు కాని గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు కాని కోటి ఎకరాలకు సాగునీరు ఇస్తాము, ఇది శాశ్వత చర్య అన్నారు. చాలా సంతోషం కాదనడం లేదు. త్రాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇస్తామన్నారు, చాలా సంతోషం. వారి శాఖ పరిధిలోనే ఉంది. మన రవీందర్ రెడ్డిగారు చెప్పిన విధంగా వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ జాతీయ ఉపాధి హామీలో 60 : 40 వేజ్ కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ ఉందో వేజ్ కాంపోనెంట్‌లోనే 60 శాతం వ్యవసాయంలో వాడుకోవడానికి ఉంది. అందులో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ , ట్రీ ప్లాంటేషన్‌కు 60 శాతం ఉంది కాబట్టి ఇక్రిశాట్ ద్వారా రంగారెడ్డి జిల్లాలో కొత్తపల్లి గ్రామంలో వాటర్‌షెడ్ పథకం అమలు చేశారు. ఒకప్పుడుఆ గ్రామంలో మంచినీళ్లు లేని పరిస్థితి. ఈ రోజు వారు మూడు పంటలు పండిస్తున్నారు. అందులో వాటర్ షెడ్ ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. ఎక్కడైతే సాగునీరు రాదో, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్...................

(మైక్ కట్ అయింది.)

శ్రీ కె. తారక రామారావు: గౌరవ పెద్దలు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ కొత్త మోటర్సు గురించి ప్రస్తావించారు. మోటర్సు పది సంవత్సరాల పైబండి ఉంటే మాత్రం తప్పకుండా వాటిని రీప్లేస్ చేస్తాము. గౌరవ జిల్లా మంత్రిగారికి ఇప్పుడే విజ్ఞప్తిచేశాను. అవసరం అనుకుంటే ఒకవేళ పది సంవత్సరాల పైబడ్డ మాట వాస్తవమైతే వెంటనే రీప్లేస్ చేస్తామని తెలియ చేస్తున్నాను. ఆర్‌డబ్ల్యుఎస్ స్టాఫ్ గురించి చెప్పారు. నేను మరల వారికి చెబుతున్నాను. ఆన్‌గోయింగ్‌స్కీమ్స్‌ను మెయింటెయిన్ చేస్తూనే, మిషన్ భగీరథను చేయమని చెప్పాము తప్ప అవి వదిలివేసి మొత్తంగా అందరూ మిషన్ భగీరథ మాత్రమే చేయమని ఎక్కడా చెప్పలేదు. ఆన్‌గోయింగ్ స్కీమ్స్, సింగిల్ విండో స్కీమ్స్, మల్టీ విండో స్కీమ్స్ ఆర్‌డబ్ల్యుఎస్ మెయింటెయిన్ చేస్తుంది, ఆ విషయంలో అనుమానాలు వద్దని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్‌గారు వ్యక్తిగతంగా హైదరాబాదులో సమీక్ష చేయమన్నారు. తప్పకుండా త్వరలోనే ఆ కార్యక్రమం చేపడతాము, అందరు శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను ఆహ్వానిస్తామని వారికి తెలియ చేస్తున్నాను. వెంకట వీరయ్యగారు మాట్లాడుతూ సత్తుపల్లి వాటర్ సప్లై స్కీమ్ గురించి అడిగారు. ఆ స్కీమ్ రూ.23 కోట్లతో హడ్కో నిధులతో మంజూరు అయింది. అక్కడపదమూడు ఎమ్అండ్‌డి డబ్ల్యుటి కూడా కట్టాము. ఒక రెండు నెలల్లో మొత్తం కార్యక్రమాలు అన్నీ పూర్తి అవుతాయి. ఒక ఇన్‌టేక్ స్ట్రక్చర్ పెండింగు ఉంది. అది కూడా పూర్తి అవుతుంది. స్కీమ్ పూర్తి అయినా బత్తులపల్లి చెరువు అనుకుంటాను, ఆ చెరువులో నీరు లేకపోతే స్కీమ్ పూర్తి అయినా లాభం లేదు. అయినప్పటికీ మొత్తం వర్క్స్ మరో రెండు నెలల్లో పూర్తి చేస్తాము. పాలేరు రిజర్వాయర్ నుండి నీళ్లు తీసుకొని నింపాలన్నారు. కాని పాలేరులో నీటి లభ్యత సరిగా లేదు. అది లైవ్ రిజర్వాయర్, చెరువు నింపే అవకాశం ఏ మాత్రం ఉన్నా, ఇరిగేషన్ శాఖతో చెక్ చేసి అది కూడా చేస్తాము, జిల్లా స్థాయిలో కూడా సమీక్షలు చేయాలన్నారు. ఈ సమావేశాలు పూర్తి అయిన వెంటనే మా గౌరవ జిల్లా మంత్రులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. అందరికీ మొట్ట మొదట ప్రియారిటీ క్రింద త్రాగునీటిని జిల్లా స్థాయిలో రెవ్యూ చేయాలని అందరినీ కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఈ విషయంలో ఆదేశాలు ఇచ్చి ఉన్నారని తెలియ చేస్తున్నాను.

శ్రీనివాసగౌడ్‌గారు మాట్లాడుతూ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ అన్నారు. ఇప్పటికే హైదరాబాదు మహా నగరంలో వెయ్యి వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను జూన్ 2వ తేది లోపల పూర్తి చేయాలని పెట్టుకున్నాము. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే ఆ వెయ్యిని అధిగమించే పరిస్థితి ఉంది. ఆ దిశగా ఆలోచిస్తామని తెలియ చేస్తున్నాను. నగరంలో ఉన్న చెరువులు గురించి అడిగారు. 2700 పై చిలుకు చెరువులు హైదరాబాదులో హెచ్‌ఎమ్‌డిఎ పరిధిలో ఉన్నాయి. హైదరాబాదులో 169, హెచ్‌ఎమ్‌డిఎ పరిధిలో 2700 ఉన్నాయి. వాటిని అర్బన్ మిషన్ కాకతీయ క్రింద టేకప్ చేస్తామని తెలియ చేస్తున్నాను. రీసైక్లింగ్ వాటర్ గురించి అడిగారు. ఆ విషయంలో రీ సైక్లింగ్ ఆన్ ఇండస్ట్రియల్ వాటర్‌తో సహా అన్నిటి మీద దృష్టి పెట్టామని తెలియ చేస్తున్నాను.

3.20 మ.

రవీందర్ రెడ్డిగారు మంచి విలువైన సూచన చేశారు. వాటర్ షెడ్‌కి సంబంధించి చిన్నారెడ్డి గారు ప్రస్తావించారు. ప్రధాన మంత్రి కిసాన్ సంచార యోజన అని ఒక కార్యక్రమం వచ్చింది. మన రూరల్ డెవలప్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లు సంయుక్తంగా కలసి ఈ కార్యక్రమాలు చేస్తారు. ఎక్కడెక్కడ వాటర్ షెడ్స్ తీసుకోవాలో చూసి ముందుకెళ్లడం జరుగుతుంది. మీ జిల్లా మంత్రి గారు వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్నారు. వారు, నేను కలసి, అవసరమైతే రాష్ట్ర స్థాయిలో సమావేశం నిర్వహించి ఏ ప్రాంతంలో వాటర్‌షెడ్ తీసకుంటే లాభం జరుగుతుందో, వాటిని గుర్తిస్తాము, పీయంకెఎస్‌వై క్రింద ఆ కార్యక్రమం తీసుకుంటామని

తెలియజేస్తున్నాను. రవీంద్రకుమార్ గారు మాట్లాడుతూ సింగిల్ ఫేజ్ మోటార్లకు నాన్ సీఆర్ఎఫ్‌లు అనుమతులు ఇవ్వడం లేదని చెప్పారు. అది వాస్తవమైతే తప్పకుండా తగిన విధంగా చర్య తీసుకుంటాము. తాండాలలో ఎక్కడెక్కడైతే ఈ పరిస్థితి ఉందో అక్కడ కచ్చితంగా సింగల్ ఫేజ్ మోటార్స్ అవసరం. నా నియోజకవర్గంలో కూడా చాలా తాండాలున్నాయి. తప్పకుండా ఆ రకంగా ఆదేశాలిస్తాము. నల్గొండ జిల్లాలోని గ్రామాలకు సంబంధించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ఆ విషయంలో కొంత వాస్తవం ఉంది. వారి వేతనాలు కొంత కాలం నుండి పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవం. దాన్ని కూడా తొందరలోనే పరిష్కరిస్తామని వారికి తెలియజేస్తున్నాను. చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ, మంత్రుల స్థాయిలో జిల్లా స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఇప్పటికే నేను ప్రస్తావించిన విధంగా జిల్లా స్థాయిలో వరంగల్‌లో సమీక్ష జరిగింది. మిగతా జిల్లాలలో కూడా ఈ సమావేశాలు ముగియగానే సమీక్షలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. వారు ఇంకొక మాట కూడా అన్నారు. ఎన్ని డబ్బులు కావాలన్నా ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. నిన్ననే గౌరవ ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారి సూచన మేరకు అనుకుంట, ముఖ్యమంత్రి గారు ఎంఎల్‌ఏ నిధులను మూడు కోట్ల రూపాయలకు పెంచారు. అది కూడా ఇండిపెండెంట్‌గా అధ్యక్షా. గత ప్రభుత్వ హయాంలో ఉన్నట్లు సగం నిధులు ఇంఛార్జ్ మినిస్టర్ చేతిలో పెట్టకుండా, చాలా ఉదారంగా ముందుకు వచ్చి, కొత్త సాంప్రదాయానికి తెర లేపుతూ మంచి నిర్ణయం తీసుకున్నారు. నేను అందరినీ కోరుతున్నాను. మనకు ఏసీడీపీలో కొన్ని నిబంధనలున్నాయి. కొన్ని నిధులు తాగునీటికి ఇవ్వాలని ఉంది. 160 మంది శాసనసభ సభ్యులు, శాసనపరిషత్ సభ్యులు ఉన్నారు. 160x3 కోట్ల రూపాయలు వేసుకుంటే రూ. 480 కోట్లు అవుతుంది. అందులో తగు మొత్తంలో తాగునీటికి ఇచ్చినట్లయితే ప్రజలకు ఉపశమనం లభిస్తుంది, అందరికీ కొంత రిలీఫ్ ఉంటుంది అని తెలియజేస్తున్నాను. Definitely, the Government is committed. My appeal to you is that the Government is committed. మంత్రులకు కేటాయించిన డబ్బులే కాకుండా ముఖ్యమంత్రి గారి దగ్గరున్న హెచ్‌డీఎఫ్ నిధులను కూడా అంతే ప్రయారిటీగా డ్రింకింగ్‌వాటర్ కి ఇస్తాము. ఈ సమ్మర్‌లో ఇంతకంటే ప్రయారిటీ లేదు. ఆ దిశగా మేము కూడా ప్రయత్నం చేస్తాము. The Government is committed. మీరు కావాలి అనుకుంటే, పెద్ద మొత్తంలో రిలీఫ్ కోసం నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి గారు ఇదివరకే చెప్పారు. ఆసరా పెన్షన్స్‌కి సంబంధించి కొన్ని రోజుల నుండి జాప్యం జరిగిన మాట వాస్తవం. నెలల తరబడి జాప్యం జరిగిన మాట వాస్తవం కాదండి, అది ఇదివరకే చెప్పాము. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పెన్షన్స్ ఫిబ్రవరిలో ఇచ్చాము. కొన్ని రోజులు జాప్యం జరిగింది, ఒకటో, రెండో వారాలు జాప్యం జరిగిన మాట వాస్తవం. ఈ నెలలోని ఆసరా పెన్షన్స్‌కి సంబంధించిన బకాయిలు అదే విధంగా ఈజీఎస్ నిధులు 31వ తేదీలోపల చెల్లిస్తాము. ఇందులో ఎవరికీ అనుమానం అక్కరలేదు. దయచేసి ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని, నిర్లక్ష్యం వహిస్తుందనే మాట అనకండి. ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్‌లో కొన్ని రకాల ఇబ్బందులుంటాయి. ఆ అడ్జస్ట్‌మెంట్‌లో జరిగిన జాప్యం తప్ప మరొకటి కాదు. మీరందరూ మంత్రులుగా పనిచేశారు, ప్రభుత్వాన్ని నడిపినవారే, తమరికి కూడా తెలుసు. కాబట్టి ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని, నిర్లక్ష్యం చేస్తుందనే మాట కరెక్ట్ కాదు. We are committed. We are serious. It was just at the end of financial year and therefore there must have been a little bit of delay. కాని, తప్పకుండా కమిట్‌మెంట్‌తో ఉన్నాము, కమిట్‌మెంట్‌తో పూర్తి చేస్తామని సభకు హామీ ఇస్తున్నానని తెలియజేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు ఆత్మహత్యల గురించి ప్రస్తావించారు, ముఖ్యమంత్రి గారు ఏదైతే ఎక్స్‌గ్రేషియా ప్రకటించారో ఆ విషయమై త్రీ మెన్ కమిటీ ఎంత మందికి సిఫారసు చేస్తే అంత మందికి ఆ పెంచిన ఎక్స్‌గ్రేషియాను ఇప్పిస్తామని తెలియజేస్తున్నాను. చిన్నా రెడ్డి గారు గడ్డి కేంద్రాల గురించి అడిగారు. గడ్డి విత్తనాల కోసం 75 పర్సెంట్ సబ్సిడీ కింద రూ.15 కోట్లు 68 లక్షల రూపాయలు రిలీజ్ చేశాము. 2080 మెట్రిక్ టన్నులకు ఇప్పటికే నాలుగు కోట్ల ఎనభై లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. మిగతా డబ్బు జిల్లాల వారీగా ఉంది. గడ్డి అందుబాటులో ఎక్కడ ఉందో ఎంక్వైరీ చేసి ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకొని, అలాంటి ప్రాంతాలలో గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమాలను చేపడతాము. గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న కూడా భాస్కర్ రావు గారు ఆవేదనతో మాట్లాడారు. ఇప్పుడు డ్రై సీజన్ కాబట్టి గేదెలు కొనడానికి నిబంధనలు అడ్డం వస్తాయి. నేను ప్రాక్టికల్‌గా చూసాను. నిజామాబాద్ జిల్లాలో నా నియోజకవర్గంలో దగ్గర ఉండి చేశాను, కొంత సక్సెస్ అయ్యాము. వలసలు నివారించగలిగాము. మేనేజర్, శ్రీనిధి అని రూరల్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన వ్యక్తి ప్రతి

జిల్లాలో ఉన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఏరియా కోఆర్డినేటర్ ఉంటారు ఐకెపి కింద, ప్రతి మండలానికి ఒక ఏపియం ఉంటారు. వారిని సంప్రదించాలి. ఏ కేటగిరీ, బి కేటగిరి డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు యాభైవేల రూపాయలు ఒకగేదెకు ఇస్తారు, తిరిగి ఆరు నెలల తరువాత మళ్లీ అరవైవేల రూపాయలు ఇస్తారు. జూలై నెలకు వర్షాలు పడి, నిబంధనలు తొలగించే వరకూ, ప్రపోజల్స్ తయారు చేసి పెట్టుకుంటే, జూన్, జూలై నెలల లోపు మనం చెక్కులిచ్చి గేదెలను కొనే అవకాశం ఉంటుంది. అదే మనం జూలైలో మెదలుపెడితే మళ్లీ రెండు నెలలు పట్టే అవకాశం ఉంటుంది. ఎండాకాలంలో కొనడానికి నిబంధనలు అడ్డు ఉన్నాయి కాబట్టి ఈ ప్రపోజల్స్‌తో మీ ఏరియా కోఆర్డినేటర్‌ను పట్టుకొని దీనిపై శ్రద్ధ వహించాలని గౌరవ శాసనసభ్యులను కోరుతున్నాను. శ్రీనిధి ద్వారా ఇచ్చేటువంటి గేదెలకు సబ్సిడీ పై దాణా బాగా ఇస్తున్నాము. ఆరు నెలలకు ఆరు రూపాయలైతే, మూడు వేల రూపాయల సబ్సిడీని ఎనిమల్‌హస్బెండ్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇస్తున్నాము. ఇది గతంలో లేదు. ఇదివరకూ ఈ స్కీమ్ లేదు, ఈ సబ్సిడీ లేదు. కొత్తగా ఇస్తున్నాము. అదే విధంగా ఎన్‌సీడీసి విషయం గురించి చాలా సార్లు చెప్పాను. డబ్బు రెడీగా ఉంది. గొర్రెకాపరులకు ఊరట కలుగుతుంది. మొత్తం రాష్ట్రంలో మహబూబ్‌నగర్‌తో కలుపుకొని రూ.464 కోట్లు మనకు అందుబాటులో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌కి మొదటి విడతలో రూ. 21 కోట్ల 28 లక్షల రూపాయలిచ్చాము. దాదాపు 3370 గొర్రెలు ఇచ్చాము. రెండవ విడతకి సంబంధించి రూ. 42 కోట్లు రెడీగా ఉన్నాయి, ఆ నిధులు కూడా ఖర్చు చేయడానికి రెడీగా ఉన్నాము. ఇది మూడు సంవత్సరాల స్కీమ్ అధ్యక్షా. ఈ సంవత్సరం పది కోట్ల రూపాయలు, తరువాత సంవత్సరం ఇరవై కోట్ల రూపాయలు, ఆ పై సంవత్సరం ఇరవై కోట్ల రూపాయలు చొప్పున ప్రతి జిల్లాకి యాభై కోట్ల రూపాయలు ఆ విధంగా ఈ విధంగా ఎనిమిది జిల్లాలకు నాలుగు వందల కోట్ల రూపాయలు, మహబూబ్‌నగర్ జిల్లాకు అరవై నాలుగు కోట్ల రూపాయలు ఇస్తాము. అధ్యక్షా, 464 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 8,70,000 గొర్రెలను ఖరీదు చేసుకోవచ్చు. నలభై వేల మందికి సహాయం చేయవచ్చు అధ్యక్షా. ఆల్‌రెడీ ఈ స్కీమ్‌కి సంబంధించి ప్రపోజల్స్ తయారుచేస్తే దరఖాస్తు తీసుకుంటామన్నారు. గౌరవ శాసనసభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ శాసనసభ సమావేశాలు ముగిసిన తరువాత మీ ప్రాంతాలలోని పశుసంవర్ధక శాఖ జేడీలను పిలిపించుకొని ఈ విషయంపై దగ్గరుండి పర్యవేక్షించవలసిందిగా కోరుతున్నాను. దీనికి తోడుగా, అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల అనేక సంవత్సరాలుగా ఇబ్బంది వచ్చింది. రేపు ఏప్రిల్ నుండి ప్రతి నియోజకవర్గానికి ఒక ఏడీ ఉండే విధంగా ఆర్డర్స్ ఇస్తున్నాము. కన్‌ఫ్యూజన్ లేకుండా, ఓవర్‌ల్యాపింగ్ లేకుండా అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏడి, మండలానికి ఒక ఏఓ, ప్రతి రెండు వేల హెక్టార్లకు ఒక ఏఈఓ ఉండే విధంగా గవర్నమెంట్ అనుమతించింది, దానికి ఇంటర్వ్యూస్ కండక్ట్ అయ్యాయి. ఈ విధంగా రీసర్చ్ చేశాము. రీ ఆర్గనైజ్ చేసి దానిని అమలు చేస్తాము. హార్టికల్చర్‌కు సంబంధించి వెంకట్‌రెడ్డి గారు చెప్పారు. అధికారులు లేకపోవడం వల్ల ఇబ్బంది వచ్చింది. మండలానికి ఒక హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను నియమిస్తున్నాము. నియోజకవర్గానికి ఒక హార్టికల్చర్ అధికారి, మండలానికి ఒక హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారిని నియమించబోతున్నాము. వెటర్నరీ విభాగానికి సంబంధించి చాలా రోజుల నుండి ఖాళీలున్నాయి. 489 వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు, 276 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులు ఖాళీలున్నాయి, రైతులకు సంబంధించి సాయం చెయ్యాలి కాబట్టి ముఖ్యమంత్రి గారు సంతకం పెట్టారు. వాటిని తొందరలోనే భర్తీ చేస్తాము. బోనస్ గురించి వెంకట్‌రెడ్డి గారు చెప్పారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకెళ్లవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు చాలా మంది సూచనలు చేశారు. ఈ కరువుకు సంబంధించి తాత్కాలికంగా ఏం చెయ్యాలి, శాశ్వతంగా ఏం చెయ్యాలని ఆలోచించి, అందరం కలిసి మూకుమ్మడిగా ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేద్దామని మీకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

3.30 మ. శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్న పరిస్థితులను సభ్యులందరూ వివరిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి యొక్క గోడును వినిపించారు. కానీ ఇప్పుడున్న పరిస్థితి మీకు తెలియంది కాదు. గత ఆరు మాసాల నుంచి రైతు గుండె పగిలి ఉన్నాడు. రైతు కూలీ దిక్కుతోచకుండా ఉన్నాడు. ఇటువంటి పరిస్థితులను గురించి ఇవ్వాళ సభలో చర్చించాం. రైతులకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం హామీ ఇచ్చింది. రైతుల పక్షాన వారి బాధలను, నా విచారాన్ని వెలిబుచ్చుతున్నాను. వీరు ఇచ్చిన హామీలను నిలబెట్టడమే కాదు కనీసం రూ.4,200 కోట్లు జూన్ మాసం వరకైనా పునఃపరిశీలించి మళ్లీ రైతుకు అప్పు పుట్టే విధంగా రైతుకు అందజేసేందుకు ప్రయత్నం చేస్తారనే ఆ తరువాత అవసరమైన అన్ని చర్యలను రెండు నెలల్లోయుద్ధప్రాతిపదిక మీద ఈ ప్రభుత్వం పనిచేసి ప్రజల బాధలు తీరుస్తుందనీ ఒక నమ్మకంతో నేను నా విచారాన్ని, వాళ్ల బాధను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MADAM DY.SPEAKER: Now, discussion on Education. Sampath Kumar Garu.

## 2. విద్యా విధానం గురించి

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ (అలంపూర్): అధ్యక్షా, ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకునే ప్రాధాన్యతలలో ప్రప్రథమమైన ప్రాధాన్యత ఇవ్వాల్సిన రంగం విద్యారంగం. అటువంటి ప్రప్రథమమైన ప్రాధాన్యత ఇవ్వాల్సిన విద్యారంగం అధమ ప్రాధాన్యంలోకి పోయిందేమోననే బాధ ఉన్న సందర్భంలో గౌరవ మంత్రిగారు విద్యపైన చర్చకు అంగీకరించారు. కాబట్టి విద్యా రంగంలో తీసుకోవలసిన చర్యల గురించి మీద్వారా ఈ సభకు కొన్ని సూచనలు చేయదల్చుకున్నాను.

ప్రధానంగా ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యా విషయంలో మా సోదర సహచర శాసనసభ్యుడు ఆ రంగంలో నిపుణుడై వచ్చిన విద్యార్థి సంఘం నాయకుడు వంశీచంద్‌రెడ్డి గారు మాట్లాడతారు. హయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ రంగం గురించి కొన్ని విషయాలను మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకురాదల్చాను. జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్య, వైద్య విద్య, యూనివర్సిటీల విషయంలో గానీ ఉన్నటువంటి పరిస్థితులను బేరీజు వేసుకుంటూ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటూ ఈరోజు ఉన్న పరిస్థితులలో సరైన పరిష్కార మార్గాలను వెతుక్కుంటూ వచ్చినటువంటి నూతన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు కూడా పదేపదే చెబుతున్నట్లుగా కొత్త రాష్ట్రం, కొత్త విధానం, కొత్త ఆలోచనలతో, ముందుకు పోదామనే ఆలోచనతో ముందుకు పోవడానికి నేనిచ్చే ఈ కొద్ది స్టాటిస్టిక్స్ గానీ సూచనలు గానీ ఉపయోగపడతాయని నమ్ముతూ జూనియర్ కళాశాలల విషయానికొస్తే దాదాపు 4,500 పైచిలుకు లెక్చరర్ పోస్టులు అవసరముంటే 3,000 వరకు ఖాళీలున్నాయి. అదే విధంగా 130 డిగ్రీ కళాశాలల్లో 3,000 లెక్చరర్లు అవసరముంటే దాదాపు సగం వరకు వేకెంట్‌గా ఉన్నాయి.

ప్రధానంగా డిగ్రీ కళాశాలలకు సంబంధించి న్యాక్ గుర్తింపు, రూసా వంటి గుర్తింపుల వల్ల వచ్చే నిధులతోబాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కళాశాలలు, యూనివర్సిటీలు నడుస్తాయి. న్యాక్, రూసాలకు ఉండే నియమ నిబంధనలను పాటిస్తూ వారి గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ముందుకు పోతే తప్ప అటువైపు నుంచి వచ్చే నిధులు మనకు అందే పరిస్థితి ఉండదు.

ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి రెండు సంవత్సరాలలో దాదాపు రూ.230 కోట్లు యూనివర్సిటీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కేటాయిస్తే ఉస్మానియా యూనివర్సిటీలో జీతభత్యాలకే సరిపోని పరిస్థితి ఉన్నది. ఎందుకంటే అన్ని నియమనిబంధనలకు అనుగుణంగా రిక్రూట్‌మెంట్ చేస్తే potential for excellence కింద రూ.50 కోట్లు, 12వ పంచవర్ష ప్రణాళిక క్రింద యూజీసీ రూ.30 కోట్లు, రూసా ఇచ్చే రూ.20 కోట్లు యాడ్ చేస్తే వచ్చే 100 కోట్లు కలిపితే కొంతవరకు యూనివర్సిటీలు ముందుకెళ్లే అవకాశముండేది. కానీ ఈ మూడు ఇవ్వాలంటే న్యాక్ అక్రెడేషన్ కావాలి. న్యాక్ అక్రెడేషన్ కావాలంటే ఉన్నటువంటి అన్ని వేకెన్సీలు ఫిలప్ అయి క్వాలిటీ విద్యను అందించగలిగిన పరిస్థితులలోనే రూసా గానీ న్యాక్ గానీ గుర్తింపునిచ్చి నిధులు ఇవ్వగల్గుతాయి. ఇటువంటి గైడ్‌లైన్స్ నుంచి మనం వెసులుబాటు కలిగించుకోవాలంటే నియమనిబంధనలకు అనుగుణంగా రిక్రూట్‌మెంటు చేసుకోవాలి. కానీ ఆ రిక్రూట్‌మెంటు జరగలేదు కనుక న్యాక్ గుర్తింపు ఇవ్వలేదు, అక్కడి నుంచి రావలసిన నిధులు కూడా రాలేదు. రూసా గుర్తింపు గానీ రూసా నుంచి రావలసిన నిధులు గానీ రాలేదు. మనకు 11 యూనివర్సిటీలు ఉంటే మన రాష్ట్రంలో ఒకే ఒక్క యూనివర్సిటీకి తప్పితే మిగిలిన ఏ యూనివర్సిటీకి కూడా న్యాక్ గుర్తింపు రాలేదు. ఆ ఒక్క యూనివర్సిటీకి కూడా న్యాక్‌లో సి — క్లాస్ గుర్తింపు వచ్చింది.

గౌరవ విద్యాశాఖామాత్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు డిగ్రీ కళాశాలలను మంజూరు చేశాయి కానీ పక్కా భవనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయలేదని చెప్పారు, అది వాస్తవమే. కానీ ఈ మధ్య కాలంలోనే నా నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాల, ఒక పాలిటెక్నిక్ కళాశాల రెండు సంవత్సరాల క్రింతం మంజూరు అయింది. ఒక జి.ఓ ద్వారా one degree college sanctioned in so and so place అని ఒక పేపరు ద్వారా ఇవ్వడం తప్పితే వాటికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమీ ఈ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. దీని గురించి నేను గత రెండు సమావేశాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు కూడా ఇవ్వలేదు. కాబట్టి ఈ చర్చ సందర్భంగానైనా పాజిటివ్ దిశగా విద్యా వ్యవస్థను ముందుకు తీసుకుపోతారని ఆశిస్తున్నాను.

రాష్ట్రీయ ఉచిత శిక్షా అభియాన్ అని రూసా ఉన్నది, దాని క్రింద దాదాపు 52 కళాశాలలకు భవనాలు లేవు. ఒకవేళ బడ్జెట్‌లో మాడిఫికేషన్స్‌కు అవకాశముంటే ఇప్పుడైనా మాడిఫికేషన్ చేసి

ముందుకెళ్లాల్సిన అవసరమున్నది. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కళాశాలలకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మ్యాన్‌పవర్ ఇవ్వకపోయి ఉండవచ్చు. అందువల్లనే మేం ఇవ్వాళ ప్రతిపక్షంలో ఉన్నామేమో. 14 పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరుచేసి రెండు సంవత్సరాలు అయింది. దాదాపుగా 320 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి వాటిని కూడా భర్తీ చేయాలి. నా నియోజకవర్గంలోని శాంతినగర్‌లో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయింది, ఆ కళాశాల మాత్రం వనపర్తిలో నడుస్తున్నది. డిగ్రీ కళాశాల కూడా వడ్డేపల్లిలో మంజూరు అయితే దాంట్లో లెక్చరర్లు లేక సొంత డబ్బులతో లెక్చరర్లను నియమించుకుంటున్నాము. మన విద్యా వ్యవస్థలో చాలా మార్పులు రావలసిన అవసరమున్నది. చాలా విపులంగా గౌరవ విద్యాశాఖామాత్యులు కూడా ఒక నోట్ ఇచ్చారు. ఈ నోట్ ద్వారా తెలిసిన సమాచారాన్ని బట్టి చూసినా కూడా ఇంకా చాలా మార్పులు రావలసిన అవసరమున్నది.

మా పాలమూరు యూనివర్సిటి విషయానికొస్తే ఆరోజు ఉన్న విద్యావ్యవస్థలో మార్పులు రావాలని అందరం అడిగాము. విద్యా ప్రమాణాలు పెరగాలి. విద్యా పరంగా ఇంకా కొన్ని సంస్కరణలు రావలసిన అవసరమున్నదని చెబితే ఆరోజు ఉన్న కాంగ్రెస్ పార్టీ దాదాపు జిల్లాకొక యూనివర్సిటీని ఇవ్వడంలో భాగంగా మా మహబూబ్‌నగర్ జిల్లాకు పాలమూరు యూనివర్సిటీని ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో రిక్రూట్‌మెంటు పూర్తి అయింది. కానీ ఇప్పటివరకు నియామకపత్రాలు మాత్రం ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న మాట్లాడుతున్న సందర్భంలో యూనివర్సిటీలలో వీసీలను అపాయింట్‌మెంట్ చేయడంలో తాత్సారం జరిగిన మాట వాస్తవం, కొన్ని చోట్ల రిక్రూట్‌మెంటు విషయంలో మిస్‌యూజ్ జరిగిందని చెప్పారు. అది వాస్తవం కావచ్చు. కానీ మా పాలమూరు యూనివర్సిటీకి సంబంధించిన పోస్టులకు రిక్రూట్‌మెంటు పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు అపాయింట్‌మెంటు ఆర్డర్లు ఇవ్వలేదు.

**3.40  మ.** ఇవ్వకపోవడమే కాకుండా, మాకున్న సమాచారం మేరకు కొంత మంది అస్మదీయులకు, తస్మదీయులకు ఇచ్చారని, మరికొంత మందికి అమ్మారనే ఆరోపణలు ఉన్నాయి. రిక్రూట్‌మెంట్‌లో అటువంటివి జరుగుతున్నాయని ముఖ్యమంత్రి గారే ప్రస్తావించారు. ఈ విషయంలో దృష్టి సారించి, క్వాలిటి అకడమిక్ స్టాండర్డ్స్‌ని అందించడానికి ఈ సభ ప్రయత్నం చేస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్గిద్దామని కోరుతున్నాను. 11 యూనివర్సిటీల్లో 2,753 ప్రొఫెసర్ పోస్టులకుగాను 1504 ఖాళీలు ఉన్నాయి. విద్య ప్రథమ ప్రాధాన్యంగా ఉండాల్సిన అవసరం ఉన్నది.

ఈరోజు యావత్ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మేధా సంపత్తిని భావి తరాలకు అందించేవి విద్యాలయాలే. ఆ మేధా సంపత్తిని సరైన పద్ధతిలో మనం తీసుకెళ్లకపోతే, మేధా సంపత్తికి కావాల్సిన అన్ని సౌకర్యాలను మనం అందించకపోతే, ఆ సెగ్మెంట్స్‌ని మనం నిర్లక్ష్యం చేసినట్లైతే రాబోయే తరాలకు ఏ డిపార్ట్‌మెంట్స్‌లో కూడా మంచి క్వాలిటి దొరకదేమో అనే భావన కల్గుతుంది. కావున, వీటిని స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరం ఉంది. దీనితోబాటుగా, ఈరోజు టెక్నికల్, ఫార్మా విద్యా రంగం చాలా దౌర్భాగ్యంగా ఉన్నది. దయచేసి గౌరవ విద్యా శాఖ మంత్రి గారు తన సమాధానంలో వీటి గురించి క్లారిటీగా చెబుతారని అనుకొంటాను. ప్రైమరి, మాధ్యమిక, ఉన్నత విద్య, సాంకేతిక, యూనివర్సిటి విద్యను ఒకే గొడుగు క్రిందికి తెస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడాన్ని మా పార్టీ తరఫున అభినందిస్తున్నాము. ఆ రకంగానే ఉండాలనే సూచనను చేస్తున్నాము. All educational institutions should be under one umbrella. అప్పుడే కేంద్రీకృతమైన వ్యవస్థ ఉండి, ప్రైమరి, మాధ్యమిక, ఉన్నత విద్య, సాంకేతిక విద్య మొదలైన వాటిపై ఒకరే సూపర్ విజన్ చేయడం వల్ల ముందుకు పోయే అవకాశం ఉంటుందనే విశ్వాసాన్ని, నమ్మకాన్ని తెలియజేస్తున్నాను. మేము పాఠశాలలో చదువుకునే రోజుల్లో నాకు ఇంజనీర్ కావాలనే ఆశయం ఉండేది. కానీ, ఈ రోజు, ఇంజనీరింగ్ ఎటూ కానీ వాడు చదివే పరిస్థితి వచ్చింది, ఇంజనీరింగ్ కళాశాలల స్టాండర్డ్స్, ఫెసిలిటీస్ కూడా అలా దిగజారే పరిస్థితిలో ఉన్నాయి. ఈ విధంగా ప్రమాణాలు పడిపోతున్న సందర్భంలో సమూలమైన మార్పులు రావాల్సిన పరిస్థితి ఉన్నది. అటువంటి మార్పులు తీసుకు వచ్చే విధంగా గౌరవ మంత్రి గారి ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ ముందుకు పోతుందని ఆశిస్తున్నాను. నాణ్యమైన, నైపుణ్యమైన విద్యకు, మేధా సంపత్తికి కేంద్రంగా ఉండాల్సిన యూనివర్సిటీలు ఈరోజు అనేక సమస్యలకు నిలయాలుగా మారుతుండటాన్ని మనం చూస్తున్నాము. ఈ పరిస్థితులకు ఇప్పుడు ఉన్న ప్రభుత్వాన్ని నిందించడం లేదు. పరిస్థితులకు అనుగుణంగా మారని విద్యా ప్రమాణాల వల్ల ఈ విధంగా జరగవచ్చు. మీ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నది. విద్యా వ్యవస్థలో రెండు సంవత్సరాలు చాలా పెద్ద సమయమే, మూడో విద్యా సంవత్సరంలోకి అడుగిడుతున్నాము. ఒకవేళ ఆవిధంగా అడుగులు వేసి ఉంటే చాలా మార్పు వచ్చేది. ఈచర్చ ద్వారా అయిన, ఈరోజు మనందరం ఈ శాసన సభ

దృష్టిని కేంద్రీకరించడం వల్ల కాస్తో, కూస్తో మార్పులు వస్తాయనే నమ్మకాన్ని వెలిబుచ్చుతున్నాను. నిధులు లేకుండా, స్టాఫ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లేకుండా, వీటిని పర్యవేక్షించే వైస్ ఛాన్సిలర్, అధిపతి లేకుండా, ఒక వ్యవస్థను నడపడం ఎంతవరకు సమంజసం అనే విషయాన్ని ఆలోచన చేయాల్సి ఉంది. ఈ రోజు విద్యార్థుల ఫుడ్ విషయంలో, హాస్టల్స్, రూమ్స్, క్లాస్ రూమ్స్, ల్యాబ్స్, లైబ్రరీ మొదలైన అన్ని విషయాల్లో క్వాలిటి తగ్గిన విషయాన్ని మనం చూస్తున్నాము. దాదాపు 70 శాతం రీసెర్చ్ స్కాలర్స్ డ్రాప్ అయ్యారు. నేనొక రిసెర్చ్ స్కాలర్‌గా చెబుతున్నాను. 2010లో నేను అడ్మిషన్ తీసుకున్నాను. అప్పుడు ఒక సారి మాత్రమే రిక్రూట్‌మెంట్ జరిగింది. మరల ఇప్పటివరకు పిహెచ్‌డిల రిక్రూట్‌మెంట్ జరగలేదు. ఎంట్రన్స్‌లను పెట్టలేదు. పిహెచ్‌డి చేస్తున్న నాలాంటి వాళ్లు థిసిస్ సబ్మిట్ చేసినా, అవార్డు తీసుకోవాలంటే విసి కావాలి, కానీ, ఏ యూనివర్సిటీలో వీసి లేరు. వీసి నుంచి ఎన్ఓసి వచ్చిన తరువాత కమిటి వాటిని పూర్తి చేస్తే కానీ, పిహెచ్‌డి పూర్తయ్యే పరిస్థితి లేదు. విద్యా శాఖ మంత్రి గారు చాలా అనుభవజ్ఞులు, విద్యా వ్యవస్థపై పట్టు ఉన్నవారు. బకాయిల విషయం చాలా దౌర్భాగ్యమైనది. ఈ విషయమై నేను మంత్రి గారికి అనేక సార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్. 15 నిమిషాలు అయ్యింది.

SRI S.A. SAMPATH KUMAR: I am giving some suggestions. రెండు, మూడు సార్లు యూనివర్సిటి డెలిగేషన్ కూడా వచ్చింది. I am only confining to one University. Same problems are there in every University. ఒక ఉస్మానియా యూనివర్సిటిని దృష్టిలో పెట్టుకొని చెబుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటిలో రూ.7 కోట్ల బకాయిలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు, మీరు జి.ఓ ఇచ్చామని చెబుతున్నారు. జి.ఓ సెక్రటేరియట్ నుంచి యూనివర్సిటికి పోవడానికి రెండు నెలల సమయం పడుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు ఎన్ఓసి ఇవ్వడానికి యూనివర్సిటీలో మెస్ బకాయిలు పెండింగ్ ఉన్నందున ఎన్ఓసి, టీసి ఇవ్వమని వారు చెబుతున్నారు. ఇవి ఇస్తేనే పై చదువులకు, ఉద్యోగాలకు పోయే పరిస్థితి ఉంటుంది. ఇంకా కూడా యూనివర్సిటి అకౌంట్స్‌లోకి డబ్బులు చేరలేదు.

(అంతరాయం)

పెద్ద పెద్ద కాంట్రాక్టులకు వేల కోట్ల రూపాయలు ఆన్ లైన్ లో ట్రాన్స్‌ఫర్ అవుతున్నాయి. కానీ, మూడు నెలలైనప్పటికి, రూ.7 కోట్ల యూనివర్సిటి బకాయిలు సెక్రటేరియట్ నుంచి యూనివర్సిటీకి ట్రాన్స్‌ఫర్ అవడంలో ఇబ్బంది అవుతున్నది. విద్యార్థులకు రావాల్సిన బకాయిలు, విద్యార్థులకు ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, యూనివర్సిటిలో 15 మంది విద్యార్థులకు రేషియో ప్రకారం ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్స్, 6 గురు అసిస్టెంట్స్ ప్రొఫెసర్స్ ఉండాలనే యూజిసి నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనలకు అనుగుణంగా మనం పోవడం లేదు. కావున, ఆ విధంగా పోవాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. వేరే రాష్ట్రాలకన్నా, వేరే ప్రభుత్వాల కన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. ఆ విద్యార్థుల బలిదానాలపైననే మనం ఈ రోజు శాసనసభలో కూర్చోగలిగాము. వేరే రాష్ట్రాల కంటే, వేరే ప్రభుత్వాల కంటే, వేరే సభ్యుల కంటే విద్యార్థుల మీద, విద్యా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఎవరికైనా ఉన్నదా అంటే అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే ఉన్నది. ఆ బాధ్యతను విస్మరించకుండా ఉండాల్సిన బాధ్యతను గుర్తు చేస్తున్నాను. యావత్ భారత దేశంలో ఉన్న నమోదు నిష్పత్తిని మన రాష్ట్రంలో విద్యార్థుల నిష్పత్తిని చూస్తే, మన రాష్ట్ర ఆవరేజ్ అధికంగా ఉంది. యావత్ భారతదేశంలో కల్పిస్తున్న సౌకర్యాలు, రిక్రూట్‌మెంట్స్ కన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు అడుగులు ముందర ఉండాల్సిన అవసరం ఉన్నది. విద్యా వ్యవస్థపై ప్రభుత్వం వెళుతున్న వేగానికంటే అధిక వేగంతో వడివడిగా అడుగులు పడితేతప్ప విద్యా వ్యవస్థలో మార్పు వచ్చే పరిస్థితి లేదు. గౌరవ మంత్రి గారు చాలా చక్కగా విద్యా వ్యవస్థ మీద చక్కటి వివరతాత్మకమైన నోట్ఇచ్చారు.

3.50 ప. దానిలో భాగంగానే హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో నాణ్యత, అధ్యాపకుల పాత్ర అని అంటున్నారు. నాణ్యత అనేది ఏ విధంగా వస్తుంది, వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యను ఇచ్చిన తరువాత నాణ్యతను బేరీజు వేసుకోవచ్చు. అధ్యాపకులే లేనప్పుడు నాణ్యత ఏ విధంగా వస్తుంది, "నాక్" ఏ విధంగా అంగీకరిస్తుంది, "రూసా" ఏ విధంగా అంగీకరిస్తుంది? "నాక్", "రూసా" అంగీకరించనప్పుడు, రావాల్సిన రూ.100కోట్లు రానప్పుడు, రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు సరిపోనప్పుడు ఏ రకంగా విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయగలుగుతాం, పటిష్టం చేయగలుగుతాం, ఏ రకంగా నాణ్యమైన విద్యను తెలంగాణ ప్రజలకు ఇవ్వగలుగుతాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయితే నాకు మాత్రమే కాకుండా నా భావి తరాలకు మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ దొరుకుతుందని ఏ విద్యార్థులు, యువకులు అనుకున్నారో ఆ విధంగా జరగలేదు. ఆ రోజు వలస పాలకులు ఆంధ్ర విద్యాలయాలు విద్యా వ్యవస్థను వారికి అనుగుణంగా మార్చుకున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నేను వేరే పార్టీ అయినా, వారు వేరే పార్టీ అయినప్పటికీ ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్రం వస్తే తప్ప మా జీవితాలు బాగుపడవని ఆర్ట్స్ కాలేజీలో ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుంటే పోలీసులు నిర్బంధిస్తున్న సమయంలో ఈటల రాజేందర్ గారు, సోమారపు సత్యనారాయణ గారు, జూపల్లి కృష్ణారావు గారు యూనివర్సిటీ ప్రక్కన ఉన్న నా నివాసానికి వస్తే మేమందరం తెల్ల ఖద్దరు బట్టలు తీసేసి టీషర్టులు వేసుకుని యూనివర్సిటీ వెనక బాగం నుండి అక్కడికి వెళ్లి ఉద్యమానికి అండగా నిలిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చింది కనుక మన ప్రథమ ప్రాధాన్యాల్లో ఉస్మానియా యూనివర్సిటీ గానీ, ఆర్ట్స్ కాలేజీ గాని, తెలంగాణ విద్యా వ్యవస్థ ఉండవలసిన అవసరం ఉంది. ఆ యూనివర్సిటీ లేకపోతే మనం ఈరోజు తెలంగాణ శాసన సభలో ఉండే పరిస్థితి లేదు. ఒకవేళ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు, విద్యా వ్యవస్థలు పటిష్టం చేసి ముందుకు పోకపోతే తీవ్ర పరిణామాలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలుపుతూ, అదే ఆర్ట్స్ కాలేజీ సాక్షిగా అదే యూనివర్సిటీల్లో ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడే ప్రయత్నం చేయక ముందే, ముందు జాగ్రత్త వహించాలి. ఎందుకంటే అందరి కంటే ఎక్కువ ఆవేశము, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడంలో విద్యార్థులు ముందు ఉంటారు. ఆర్ట్స్ కాలేజీ సాక్షిగా టిఆర్ఎస్ పార్టీగా వెలుగుతున్న ఉజ్వల దీపము, అదే ఆర్ట్స్ కాలేజీ సాక్షిగా పాడె కట్టే పరిస్థితులు రానివ్వకండి అని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల తరఫున, యువకుల తరఫున, నిరుద్యోగుల తరఫున మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. మనోహర్ రెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు రేపటి సమాజాన్ని బాగుచేసుకోవాలి, మానవ వనరులను అభివృద్ధి చేసుకోవాలనే గొప్ప ఆలోచనతో రాష్ట్రంలోని సాగునీటి వ్యవస్థపై, మౌలిక సదుపాయాల వ్యవస్థపై తగిన నిర్ణయాలు తీసుకుని ఆ క్రమంలోనే విద్యావ్యవస్థను కూడా ప్రక్షాళన చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ చర్చ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాథమికవిద్య, ఉన్నత విద్య, కళాశాల విద్య, సాంకేతిక విద్య వీటన్నింటి పైన సమూలంగా చర్చించి మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై రాష్ట్రం ఏర్పడిన 22నెలల నుండి సుదీర్ఘంగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలోనే దాదాపుగా ఈ రిక్రూట్‌మెంట్ గాని పాఠశాలలు గాని ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల స్థాయిలో 25966 పాఠశాలలు ఉంటే అందులో దాదాపు 1,30,000 మంది టీచర్లు పని చేస్తున్నారు. ఇంత మంది టీచర్లు పని చేస్తూ మనం సాధించిన అక్షరాస్యతా శాతం 66శాతం మాత్రమే. ఇది చాలా ఆలోచించాల్సిన విషయం. ఏ సమాజం అయినా ముందుండాలి, బాగుపడాలి అంటే ఆ సమాజం విద్యలో ముందుండాలి. దానికి సజీవ సాక్ష్యం మనం దేశంలోనే 32వ స్థానంలో ఉన్నాము. అదే కేరళ రాష్ట్రం విద్యలో ప్రథమ స్థానంలో ఉంది. మరి అక్కడ మానవ వనరులు ఎంతగా అభివృద్ధి చెందాయో చెప్పడానికి అక్కడ చదువుకున్న యువకులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి కేరళ రాష్ట్రానికి సౌభాగ్యాన్ని కలిగించే పరిస్థితిలో ఉన్నారు. 66శాతం అక్షరాస్యతతో ఈరోజు దేశంలో 32వ స్థానంలో ఉన్నామంటే దీనికి కారణం గతంలో జరిగిన పొరపాట్లని ఘంటాపథంగా చెబుతున్నాను. దీనిని మనం బాగు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు ఇంత మంది టీచర్లు, ఇన్ని పాఠశాలలు ఉన్నప్పటికీ ఎస్‌సిఇఆర్‌టి వంటి సంస్థలు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల స్థాయిని పరీక్షించినప్పుడు దాదాపు 40శాతం మంది విద్యార్థులు చదవడం, వ్రాయడం రాని పరిస్థితిలో ఉన్నారు. ఇది శోచనీయమైన విషయం. నేటి బాలలు రేపటి పౌరులు, రేపటి సమాజానికి అవసరమైన వీరు చదువులో వెనుకబడి ఉంటే ఈ సమాజం ఏ విధంగా బాగుపడుతుంది, బంగారు తెలంగాణ ఏ విధంగా నిర్మించుకుంటామనేది ఆలోచించాల్సిన విషయం. రేపు మన పిల్లలు బాగా చదువుకుని, బాగా ఎదిగి సమాజాన్ని బాగు చేసే పరిస్థితిలో ఉంటేనే బంగారు తెలంగాణ నిర్మించుకునే పరిస్థితిలో ఉంటాము. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తగు నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇన్ని పాఠశాలలు ఉన్నప్పటికీ సరైన నియామకాలు లేక, సరైన తనిఖీలు లేక వెనుకబడి ఉండడం వీటన్నింటికీ కారణాలు. ఎమ్ఇఓ, డిప్యూటి ఇఓ వంటి ఇన్స్‌పెక్షన్ అథారిటీల నియామకాలు పూర్తి స్థాయిలో లేవు. వాస్తవంగా ఒక డిప్యూటి ఎడ్యుకేషనల్ ఆఫీసర్ 15 నుండి 16 మండలాలకు తనిఖీలు నిర్వహించాల్సి వస్తోంది. సుమారుగా నెలకు 209 పాఠశాలలను ఆయన విజిట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇది సాధ్యమౌతుందా అనేది ఆలోచించాల్సి ఉంది. ఒక మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దాదాపు నెలకు 60 పాఠశాలలను విజిట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇది కూడా వీలు కాని పరిస్థితి. ఒక డిప్యూటి డిఇఓ పాఠశాలలకు వెళ్లి కేవలం చూసి రావడం జరుగుతోంది తప్ప వాస్తవంగా పిల్లల నైపుణ్యాలు ఏమిటి, పిల్లలకు ఏం చదువులు చెప్పారు, వారి పుస్తకాలు ఏమిటి, వాళ్లు ఏం నేర్చుకున్నారు, వారు వ్రాయగలుగుతున్నారా, చదవగలుగుతున్నారా, గణితంలో ఉన్న నాలుగు ప్రక్రియలు చేయగలుగుతున్నారా అనే ఆలోచన లేని పరిస్థితి ఈరోజు జరుగుతోంది. ఇది మొక్కుబడి తంతుగా ఉన్నది కనుక

మనం ఈ రకంగా వెనుకబడుతున్నాము. దీనిని మనం పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ తనిఖీ విభాగాలన్నీ అవసరమైనవి గనుక గౌరవ మంత్రి గారు ఈ విషయాలన్నీ గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

4.00 సా. అధ్యక్షా, దాదాపు 5 మండలాలకు ఒక డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌ని నియమిస్తే ఉపయోగం ఉంటుందని తెలియచేస్తున్నాను. విద్యపై మన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక విద్యార్థిపై రూ.37వేల ఖర్చు పెడుతోంది. ఇంత ఖర్చు పెట్టడం సాధారణ విషయం కాదు. కానీ ఇంత డబ్బు ఖర్చు పెట్టినా కూడా అనుకున్న ఫలితాలు రాబట్టుకోలేక పోతున్నాము, సరైన విధంగా పిల్లల్ని తీర్చిదిద్దుకోలేకపోతున్నాము. వారందరూ కూడా తెలంగాణ బిడ్డలే. పిల్లలు చదువులో వెనుకబడితే సమాజం వెనుకబడే అకాశం ఉంటుంది. చదువు ఒక్కటే సమాజాన్ని మార్చగలిగేది, సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లేది. కనుక మంచి నైపుణ్యంతో కూడిన విద్యను అందించగలిగితే ఈ రాష్ట్రం బాగు పడుతుంది కనుక అటువంటి నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రాథమిక విద్యలో ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో దాదాపు 12వేల పాఠశాలల్లో 20 నుండి 60మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ప్రాథమిక స్థాయిలో మ్యాపింగ్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. మ్యాపింగ్ చేసుకుని సింగిల్ టీచర్, డబుల్ టీచరని కాకుండా ఆ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకునే విధంగా చూడాలి. ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతులకు సబ్జెక్టులు బోధించాలంటే ఒకరు, ఇద్దరు టీచర్ల వల్ల కాదు. కనీసం 5గురు టీచర్లు ఉండాలి. దీనిని సరిచేయవలసిన అవసరం ఉంది. సెకండరీ స్థాయిలో రేషనలైజ్ చేసుకుని ప్రతి 5 కిలోమీటర్లు దూరానికి హైస్కూలును ఏర్పాటు చేసుకోవాలి. ఈ విధంగా చేసినప్పుడే విద్యలో ముందుకు వెళ్లగలము. హైస్కూల్లో 8వ తరగతి నుండి సాంకేతిక విద్యను అందించినట్లైతే పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుంది. తద్వారా టెక్నికల్ కోర్సులపై ఒత్తిడి లేకుండా విద్య ఆగిపోయినప్పటికీ వారు నేర్చుకున్న సాంకేతిక విద్య వల్ల వారి కాళ్లపై వాళ్లు నిలబడగలిగే అవకాశం ఉంటుంది. వారు సమాజంలో వృత్తిని ఏర్పరచుకుని మంచి స్థానంలో ఉంటారు. పాఠశాల విషయంలో స్టాండర్డ్స్ పెంచుకోవాలి. అక్కడక్కడ డ్రాపౌట్స్ కూడా ఉన్నాయి. పిల్లలు వందశాతం పాస్ కావాలని చెప్పడంతో, వారి టార్గెట్ పూర్తి చేయడానికి పిల్లల్ని ఆ స్థాయికి తెస్తున్నారు. దీని వల్ల ఎటువంటి క్వాలిటీ వస్తుందో మనందరికీ తెలుసు. దీని వల్ల ఇంటర్మీడియట్ పిల్లల్ని గమనిస్తే ఇంటర్‌కి వచ్చిన తరువాత ఇంగ్లీషులో ఒక వాక్యం రానటువంటి పరిస్థితిని నేను చూస్తున్నాను. ఈ పరిస్థితుల్లో పిల్లలు ఉన్నారు. దీనికి కారణాలు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. డిగ్రీకి వెళ్లిన తరువాత కూడా అదే స్థాయిలో ఉన్నారు. సాంకేతిక విద్యకి వెళ్లినా కూడా అదే పరిస్థితిలో ఉన్నారు. కనుక ప్రైమరీ స్థాయి నుంచే మనం కృషిచేయవలసిన అవసరం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని తగు నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. పాఠాలు చెప్పే టీచర్స్ విషయంలో కూడా ఆలోచించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో బాగా చదువుతున్న చాలా మంది పిల్లలు టెక్నికల్ కోర్సులకు వెళ్లడం జరుగుతోంది. ఆవరేజ్, బిలో ఆవరేజ్, పిల్లలు ఇన్‌స్టిట్యూట్స్‌లో పాఠాలు చెప్పడానికి వెళుతున్నారు. దానిని బట్టి మనం ఎటువంటి స్థాయిలో ఉన్నామో ఊహించుకోవాలి. కనుక టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా స్ట్రెంగ్తెన్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ప్రైవేటు పాఠశాలల్లో 53.94శాతం ఉంటే, ప్రభుత్వ పాఠశాలలో 46శాతం ఉంది. దీనికి కారణం కొన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలలు నమ్మకాన్ని కోల్పోతున్నాయి. తల్లితండ్రుల యొక్క నమ్మకాన్ని పొందే ఆలోచనలు మనం చేస్తే బాగుంటుంది. కనుక దానిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక పాఠశాలల్లో ఆకర్షవంతమైన వ్యవస్థను క్రియేట్ చేసుకోవడం జరగాలి, తరువాత దానిని దృష్టిలో ఉంచుకుని మంచి ఫీచర్స్‌ని ఏర్పాటు చేసుకోవడం జరగాలి. ప్రాథమిక పాఠశాలల్ని మ్యాపింగ్ చేసి అన్ని సబ్జెక్టులు బోధించే విధంగా టీచర్స్‌ను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. సామాన్యమైన జీవితం గడుపుతూ, రోజు వారి కూలీ చేసుకునే వారు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకి పంపాలని, పిల్లల్ని చదివించుకోవాలనే ఆలోచనతో తమ పిల్లల చదువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోంది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో లోపం ఎక్కడ జరుగుతోందో ఆలోచించవలసిన అవసరం ఉంది. అందరూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని కోల్పోవడమే ప్రధాన కారణం. ఆ నమ్మకాన్ని పాఠశాలల్లో పెంచుకుంటే తప్పా విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉండదు. దానిని దృష్టిలో పెట్టుకుని తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థుల సంఖ్య 6లక్షలు పైచిలుకు ఉంది, దీనిలో కేవలం లక్షా 51వేల మంది మాత్రమే ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ కళాశాలకు కేవలం 25శాతం మంది మాత్రమే వెళ్లే పరిస్థితి ఉంది. మిగిలిన 75శాతం ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్నారు. గతంలో నాలుగు కార్పొరేట్ సంస్థలు అన్నిచోట్ల కళాశాలను పెట్టి, వాస్తవంగా బోర్డు అంటే వారిదే అనే విధంగా ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని

నియంత్రించడానికి ప్రయత్నం జరుగుతోంది. తప్పకుండా రాబోయే రోజుల్లో ఇటువంటి కార్పొరేట్ విద్యను నియంత్రించి, పూర్తి స్థాయిలో తగ్గించవలసిన అవసరం ఉందని తెలియచేయడం జరుగుతోంది. ఇంటర్మీడియట్ విద్యలో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. ఉద్యోగ కల్పనకు బేసిక్ పాయింట్ కనుక దానిని దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో ల్యాబ్స్, లైబ్రరీ, శిక్షణ గల స్టాఫ్ వీటన్నిటినీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఏ పరీక్షకు వెళ్లినా ఇంటర్మీడియట్ పునాది కనుక దానిని స్ట్రెంగ్తెన్ చేసుకుంటే తప్పా మన పిల్లలు ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదు. తెలంగాణ రాష్ట్రంలో 1150 డిగ్రీ కళాశాలలున్నాయి. చాలా మంది విద్యార్థులు ఒక పుస్తకంతో కళాశాలకు వెళ్తున్న పరిస్థితి ఉంది. డిగ్రీ అంటే హాలిడే కోర్సులా ఉంది. అటువంటి పరిస్థితి నుంచి పిల్లల్ని బయటకు తీసుకు రావాలి. గతంలో డిగ్రీ చదువుతున్నారంటే విలువ ఉండేది.

**4.10 సా.** సామాన్యంగా తల్లిదండ్రులను, మీ పిల్లలు ఏమి చదువుతున్నారు అని అడిగితే డిగ్రి చదువుతున్నాడని ఎంతో గొప్ప ఫీలింగ్‌తో చెప్పేవారు. కానీ ఈ రోజు ఆ స్థాయి దిగజారిపోయింది. డిగ్రి కోర్స్ కానీ, పిజి కోర్స్‌లను మనం దిగజార్చుకునే పరిస్థితి వస్తున్నది. అందుకే దానిని దృష్టిలో పెట్టుకొని మనం స్ట్రెంథెన్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. డిగ్రి చేసి ఐఏఎస్ పాస్ అయ్యారనే సంఘటనలు చాలా విన్నాము. ఈ రోజు డిగ్రి పాసైన విద్యార్థి మాములు పరీక్షలు పాస్ కాలేనటువంటి పరిస్థితి ఉన్నది. అందుకే అకడమిక్స్ విషయంలో, యూనివర్శిటీల విషయంలో పూర్తి నియంత్రణ అవసరం. గౌరవముఖ్యమంత్రిగారు ఈ మధ్యనే యూనివర్శిటీలను బాగు చేసుకోవాలి అనే ఒక గొప్ప నిర్ణయం తీసుకొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మనం పూర్తి స్థాయిలో ఆలోచన చేయాలి. అలాగే సాంకేతిక విద్య విషయంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విషయంలో ఒక స్థాయి లేనటువంటి పిల్లలు ఇంజనీరింగ్ కాలేజీలల్లో చేరుతున్నారు. కేవలం ఎంట్రెన్స్ పరీక్షల్లో 30,35శాతం మార్కులు వచ్చినా ఆ పిల్లలకు మనం అడ్మిషన్లు ఇస్తున్నాము. ఈ విధంగా ఉన్నవ/డు ఏ రకంగా స్థాయిని పెంచుకునే పరిస్థితి ఉంటుంది. అలాగే ఇంటర్‌లో కూడా తక్కువ శాతం మార్కులు వచ్చినా కూడా వాళ్లకు ఇంజనీరింగ్‌లో సీట్లను ఇవ్వడం జరుగుతున్నది. ఈ సందర్భంగా నేను ఒక సూచన చేస్తున్నాను. దానికి ఒక మంచి క్వాలిటీ రావాలి. మంచి పిల్లలు చేరాలని అనుకున్నప్పుడు తప్పకుండా 50శాతం ఎమ్‌సెట్ మార్కులతో 60శాతం ఇంటర్‌లో మార్కులు ఉన్న వాళ్లకే మాత్రమే టెక్నికల్ కోర్స్‌లల్లో కానీ, మెడికల్, ఇంజనీర్ల కోర్సులల్లో చేరడానికి అవకాశం ఇస్తే ఈ సమాజం బాగా అభివృద్ధి చెందుతుంది. అలాగే విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంట్ చాలా మంది పిల్లలకు అవసరం ఉన్నది. వాస్తవంగా శ్రేయో రాజ్యంలో తప్పకుండా పిల్లలందరు చదువుకోవాలి. రాజ్యాంగాన్ని చదువుకునే అవకాశం కల్పించాలి. ఎందుకంటే మనం చదువు కోసం పెట్టే ఖర్చు వృధా ఖర్చు కాదు, రేపటి కొరకు పెట్టే ఇన్వెస్ట్‌మెంట్ అని గతంలో నేను ఆర్థిక శాఖామంత్రిగారికి చాలా సార్లు చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని బాగా చదివే పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి.

పిల్లలకు విద్యతోపాటు శారీరక సౌష్టవం పెరగాలి. అందుకు ప్రతి పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు అవసరం . ప్రస్తుతం ఏ పాఠశాలల్లో చూసినా వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండడం లేదు. వ్యాయామ విద్యే మనకు కొరతగా ఉన్నది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పాఠశాలల్లో ఖచ్చితంగా పిఇటిల నియామకం జరగాలి. విద్యార్థులకు పూర్తి స్థాయిలో శారీరకమైనటువంటి విద్యను అందించినట్లయితే వాళ్లు మానసికంగా కూడా ఎదిగే పరిస్థితి ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లయితే బాగుంటుంది. అలాగే మనం రేపటి తెలంగాణ భవిష్యత్తు గురించి రేపటి సమాజం గురించి ఈ రోజు ప్రాథమిక స్థాయిలో కానీ, సెకండరీ స్థాయిలో కానీ మనం స్థాయిని పెంచుకోవలసి ఉంటుంది. ఆ స్థాయిని పెంచుకోకపోతే భవిష్యత్‌లో చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవమంత్రిగారు ఈ రోజు చేస్తున్న ఆలోచన చాలా గొప్పది. రాబోయే విద్యా సంవత్సరం నుంచి తప్పకుండా దీనిని అమలులోకి తీసుకొని వచ్చి రేపటి తెలంగాణ బిడ్డలందరికి గొప్ప చదువును అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆశిస్తున్నాను. కె.జి. టు పి.జి. విద్య అని ముఖ్యమంత్రిగారు గొప్ప ఆలోచన చేస్తున్నారు. ఇప్పుడున్నటువంటి పరిస్థితులల్లో ప్రతి చోట ఎస్.సి, ఎస్.టి, బి.సి స్కూల్ అని పెడుతున్నారు. అన్ని రకాల పిల్లలు చదువుకునే విద్యనే కె.జి. టు పి.జి. విద్య. గ్రామంలోని ప్రతి ఒక్కరు క్యాస్ట్ ఫీలింగ్ లేకుండా వాళ్లందరు కలిసి చదువుకుంటే బాగుంటుంది. అలాగే మరో ముఖ్యవిషయం. చాలా రకాల మేనేజ్‌మెంట్స్ మనకు ఉన్నాయి. ఇన్ని మెనేజ్‌మెంట్స్ అవసరం లేదని నా భావన. గౌరవమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దీని గురించి ఆలోచించాలి. వీటన్నింటిని కలిపి ఒకే మెనేజ్‌మెంట్ క్రింద నిర్వహించినట్లయితే గొప్పగా ఉంటుంది. వాస్తవంగా స్కూల్స్ అన్నీ ప్రభుత్వ పాఠశాల అని, పరిషత్ పాఠశాల అని, రకరకాలుగా ఉన్నాయి. వీటన్నింటి

కంటే ముఖ్యంగా అన్ని పాఠశాలను ఒకే వేదిక క్రిందకు తీసుకొని వచ్చి ఒకే డిపార్ట్‌మెంట్‌గా నిర్వహించినట్లయితే నిర్వహణ సక్రమంగా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా మంది టీచర్లు సెలవులు పెట్టుకుంటుంటారు. సెలవులు పెట్టుకోవడం వాళ్ల హక్కు. కానీ అలా సెలవులు పెట్టుకున్నప్పుడు ఒక టీచర్‌కు 15రోజులు క్యాజువల్ లీవ్స్ ఉంటాయి. స్పెషల్‌క్యాజువల్‌లీవ్స్, ఎర్న్ లీవ్స్ ఉంటాయి. ఈ లీవ్స్‌ను వాళ్లు ఎంజాయ్ చేసినప్పుడు వాస్తవంగా అక్కడ ఎవరూ టీచర్లు ఉండరు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు విద్యా విషయంలో పిల్లలు వెనుకబడే పరిస్థితి ఉంటుంది. అలాంటి సందర్భంలో హెడ్ మాస్టర్‌కు అధికారం ఇచ్చి టెంపరరీగా అయినా ఒక టీచర్‌ను ఏర్పాటు చేసే పరిస్థితి ఉంటే ఆ పిల్లలు వెనుకబడే పరిస్థితి ఉండదు. అలాగే మన విద్యా వ్యవస్థలో చాలా యూనియన్స్ ఉన్నాయి. ఇన్ని యూనియన్స్ అవసరమా అని మనం ఒకసారి ఆలోచించవలసి ఉన్నది. వీటన్నింటిని బాగుపరచుకొని ముందుకు తీసుకొని వెళితే మన సమాజం బాగుపడే అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని రేపటి బంగారు తెలంగాణను నిర్మించుకునే క్రమంలో రేపటి మన బిడ్డలను అర్థవంతమైన విధంగా జ్ఞానవంతమైన సమాజంలోకి తీసుకు వెళ్లే విధంగా వాళ్లను తీర్చి దిద్దే పరిస్థితి ఉన్నట్లయితే మనం ఆశించిన బంగారు తెలంగాణను నిర్మించుకునే పరిస్థితి ఉంటుంది. అందుకు తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు మంత్రిగారు తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

** డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): మేడమ్ స్పీకర్, విద్యావిధానం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ విద్యాశాఖ మాత్యులు చాలా వివరంగా వాస్తవాలన్నీ కూడా అందులో పొందుపరచి ఎక్కడా వాస్తవాలను గోప్యంగా పెట్టకుండా చక్కటి నివేదికను అందించినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. విద్యావ్యవస్థ తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఉన్నది. దానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒక సుదీర్ఘమైన చర్చ జరగాలని అందరం కోరుకున్నాము. ఆ దిశలోనే చర్చ కొనసాగాలని నేను భావిస్తున్నాను. ఎందుకంటే అందరం గొడవపడి తెలంగాణను సాధించుకున్నాము. ప్రొఫెసర్ జయశంకర్‌గారు గొప్ప మేధావి. ఉద్యమంలో ఒక మార్గదర్శంగా ఉన్నటువంటి వ్యక్తి, విద్యారంగం నుంచి వచ్చిన వ్యక్తిగా వారు ఉద్యమానికి ఏ విధంగా బాటలు వేశారు , వారు ఆలోచనలు ఏ విధంగా పంచుకున్నారనే విషయాలన్నీ మనకందరికి తెలుసు. విద్యారంగ అభివృద్ధి ద్వారా నూతన పౌరులను తీర్చి దిద్దడమే కాకుండా వారికి సమాజ నిర్మాణంలో తగిన ప్రాతినిధ్యం కల్పించమని వారు భావించారు.

**4.20 సా.** ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి విద్య ఒక చోదక శక్తి గా పని చేస్తుందని ఆయన నమ్మారు. ప్రతి ఒక్కరికి కూడా చదువుకునే అవకాశం కల్పించడం, ప్రభుత్వాల యొక్క ప్రధాన బాధ్యత అని ఆచార్య జయ శంకర్ గారు చెప్పారు. వారు కలలు కన్నట్టుగా తెలంగాణలో విద్యా రంగాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మంత్రి గారు ఇచ్చిన నివేదికను చూస్తే మనందరికి కూడా ఆందోళన కలుగుతుంది. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి 36 రాష్ట్రకేంద్ర పాలిత ప్రాంతాలలో, తెలంగాణ రాష్ట్రం అక్ష్యరాస్యతలో 32వ స్థానంలో ఉండడం ఆవేదన కలిగించే విషయం. తెలంగాణ మిగులు బడ్జెట్‌తో ఉన్నటువంటి రాష్ట్రం. ఇదొక ధనిక రాష్ట్రమని మనం గర్వంగా చెప్పుకుంటున్నాము. మన బడ్జెట్ కూడా గొప్ప బడ్జెట్. ఈ రోజు రూ.1,30,000 కోట్లకు బడ్జెట్ పెట్టుకున్నాము.

ఈ రాష్ట్రంలో 66 శాతం మాత్రమే అక్ష్యరాస్యత ఉంటే, 34 శాతం నిరక్షరాస్యులు ఉన్నారు. అక్షరాస్యత గురించి నేను పదే పదే చెబుతాను. ఎక్కువ స్ట్రెస్ చేస్తుంటాను. When I speak of literate, it means who can be able to read, write and go for minimum arithmetic. కనీస అక్షర జ్ఞానం ఉన్నవాళ్లు 66 శాతం మాత్రమే ఉన్నారు. 34 శాతం కనీస అక్షర జ్ఞానానికి దూరంగా ఉన్నారంటే మనం కలలు కంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం ఏవిధంగా సాధ్యమవుతుందో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ విద్యా రంగం మీద మాట్లాడాలంటే చాలా వివరంగా దీన్ని చర్చించాలి. నేను రాజకీయాలలోకి వెళ్లదలుచుకోలేదు. I feel it is the responsibility of every citizen. ఎందుకంటే ఇది అందరి సామాజిక బాధ్యత. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే అని విమర్శించడం లేదు. 66 శాతం అక్షరాస్యత ఉంటే అందులో పురుషుల్లో 75 శాతం మహిళల్లో 64 శాతం ఉంది. ఇదేమీ శోభనిచ్చేటువంటి అంకెలు కాదు. హైదరాబాద్ రాష్ట్రరాజధాని కనుక, ఇక్కడ 83 శాతం అక్షరాశ్యత ఉంది. మన పొరుగున ఉన్న, మనం ముద్దుగా పిలిచే పాలమూరులో 55 శాతం మాత్రమే అక్షరాశ్యత ఉంది. నూటికి 45 మంది నిరక్షరాస్యులు కనీస అక్షర జ్ఞానం లేనటువంటివారు మనకు వంద కిలో మీటర్ల దూరంలోనే ఉన్నారంటే, వలస కూలీలుగా ఇంకా పరిగణింపబడుతున్నారంటే ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉంది.

** An asterisk before the name indicates confirmation by the Member.

How best ఏ మెథడాలజీని అడాప్ట్ చేసుకొని, వంద శాతం అక్షరాస్యతను సాధించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలో ప్రభుత్వం దీని మీద ఆలోచించాలి. కేరళ లాంటి చిన్న రాష్ట్రం వంద శాతం అక్షరాస్యతను సాధించినప్పుడు why not we? కాబట్టి ఈ ప్రశ్నతో మనమందరం కూడా ఈ విద్యా విధానం గురించి ఆలోచించాలి. స్వాతంత్ర్యం తరువాత కూడా ఈ దేశాన్ని పాలించిన బ్రిటిష్ పాలకులు వదిలివేసినటువంటి మెకాలె విద్యా విధానాన్ని ఈ రోజు కూడా కొనసాగించడం అదృష్టమో, దురదృష్టమో గాని ఇది చాలా బాధాకరమైన విషయం.

మనకున్న వనరులు, సంస్కృతి, సాంప్రదాయాలు, జనాభాకు అనుగుణంగా మనకున్నటువంటి అవకాశాల మేరకు విద్యా విధానాన్ని రూపుదిద్దుకోవాలి తప్పితే ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నటువంటి విద్యా విధానాన్నే కొనసాగించడం ఏమాత్రం భావ్యం కాదు. మంత్రి గారు ఇచ్చిన నివేదికల ఆధారంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం, ప్రయివేట్, ఎయిడెడ్ సంస్థలన్నీ కలిసి నడిపిస్తున్నటువంటి పాఠశాలలు 40,821 ఉన్నాయి. దాదాపు 60 లక్షలకు పైగా విద్యార్థులు ఇందులో చదువుతున్నారు. 1,30,000 టీచర్లు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే లక్షకు పైగా టీచర్లు ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. వాస్తవంగా అందరికి విద్య అనేది ప్రభుత్వం యొక్క బాధ్యత. చదువుకుందామంటే చదువు కొందామనే పరిస్థితులు ఈ రోజు ఉన్నాయి.

పేదవాడు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి చదువుకోవడానికి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో ప్రోత్సాహకాలు ఇచ్చి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. కొంతమంది చేతులలో, కార్పొరేట్ శక్తుల కబంద హస్తాలలో ఈ విద్యా వ్యవస్థ, విద్యా రంగం చిక్కుకుపోయి చదువు “కొనే” పరిస్థితి రావడం చాలా బాదాకరం. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాన్ని అందర్ని నేను తప్పు పట్టడం లేదు. మన తెలంగాణ బిడ్డలు, చదువుకున్న యువకులు, ముందుకు వచ్చి గ్రామాలలో, ఎక్కడైతే ప్రభుత్వం ఇంకా ఈ విద్యను అందించలేకపోతోందో అక్కడ చిన్న చిన్న పాఠశాలలు పెట్టి విద్యావకాశాలను కల్పించడంలో ఏమాత్రం తప్పు లేదు.

25,966 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 24 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. 11,470 ప్రైవేట్ పాఠశాలలు ఉంటే 31 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారంటే ప్రభుత్వం ద్వారా సాధ్యం కాని పరిస్థితుల్లో కొంతమంది ముందుకు రావడంలో తప్పు లేదు. కొంతమంది విద్యను వ్యాపారీకరణ చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా భావించే వాళ్లను నేను తప్పు పడుతున్నాను. కొంత లాభంతో విద్యను సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావడంలో తప్పు లేదు. విద్య అనే దానిని వ్యాపార కోణంలో చూస్తూ, దానిని పెట్టుబడిగా భావించి ఆ రకంగా లాభాపేక్షతో కార్పొరేట్ విద్య కొనసాగుతోంది. దాని మీద మనం దృష్టి సారించాలి.

Madam speaker I feel very sorry to say that Hyderabad is the highest fee collection state in the entire country. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక ఫీజులు ఎక్కడున్నా వసూలు చేస్తున్నారంటే అది హైదరాబాద్ ప్రైవేట్ పాఠశాలల్లోనే అంటే ఇది గర్వకారణమా? లేక సిగ్గుతో తల దించుకోవాలా? ఒకసారి ఆలోచన చేయాలి. మన విద్యా శాఖ నుంచి 12 పాఠశాలలకు నోటీస్ వచ్చిందని నేను చాలా సంతోషపడ్డాను. 4 లక్షలు, 5 లక్షల రూపాయల ఫీజలు వసూలు చేసే పాఠశాలలు హైదరాబాద్‌లో ఉన్నాయంటే ఆశ్చర్యపోతారు. ఫీజు నియంత్రించే అన్ని జీ.ఓ.లకు కూడా ఈ రోజు తూట్లు పొడిచి అనేక రకాల జీ.ఓ.లు ఉన్నప్పటికి వాటిని తుంగలో తొక్కేసి విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చుకొనే కార్పొరేట్ వ్యవస్థ మీద అందరికి ఆందోళన కలుగుతోంది. మన రాష్ట్రంలో విద్య అనేది పద్మవ్యూహంలో చిక్కుకుపోయింది. ఈ పద్మవ్యూహం నుంచి ఏవిధంగా బయటకు రావాలి? ఒక సాహోసోపేతమైన నిర్ణయాన్ని ప్రభుత్వం గాని, విద్యా శాఖ మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని చేయకపోతే ఈ కబంధ హస్తాలలో ఉన్న విద్యను, సరస్వతీ దేవిని ఇప్పటికైనా విముక్తి చేయలేకపోతే సామాన్యుడు కనీస విద్యకు కూడా నోచుకోలేడు.

ఎంత పెట్టుబడి పెడితే అంత ఉత్తమ విద్య వస్తుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు పెడితే అంత ఉన్నత స్థాయి విద్యలు పొందుతామనేటువంటి భావన కల్పిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయోజకులు కావాలని వారి చదువుల కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. దీని మీద ఒకసారి ఆలోచన చేయాలి. జిల్లా స్థాయిలో ఉన్నటువంటి District fees regulatory committee ల ఊసే ఎక్కడా లేదు. వాటి జాడే లేదు. నిర్వీర్యమైపోయాయి. విద్యా శాఖమంత్రి గారిని చాలా స్పష్టంగా నేను కోరుతున్నాను. దయచేసి వాటికి జీవం పోయండి. ప్రొఫెషనల్ కాలేజీలు ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలు కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి ఆ కళాశాలలను స్థాపిస్తున్నప్పుడు fees regulatory committee ని ఏర్పాటు చేసి. అడ్మిషన్ల ప్రక్రియలో కన్వీనర్ కోటా క్రింద ర్యాంక్ హోల్డర్స్‌కి అందులో అడ్మిషన్లు కల్పిస్తూ, కొద్దిపాటి మేనేజ్‌మెంట్ కోటా క్రింద ఆ ఫీజ్ రెగ్యులేటరి కమిటీలు పని చేస్తుంటే. ఎందుకు ఈ fees regulatory

committee ప్రైవేట్ పాఠశాలలను శాసించలేకపోతున్నదో అర్థం కాని ప్రశ్న.

ప్రైవేటు పాఠశాలల వారు పెట్టుబడి పెట్టొచ్చు. కాని లాభం 5 శాతం లేదా 10 శాతం వరకు మాత్రమే ఆశించాలి. 50 శాతం మించి లాభార్జనతో ఉన్న పాఠశాలలకు నోటీసులు ఇచ్చామని పత్రికలలో వచ్చిన విద్యా శాఖ మంత్రి గారి ప్రకటనలు చూశాను. ఆ పాఠశాలల యాజమాన్యాలు ఏం సంజాయిషీ ఇచ్చారో, ఏమి జవాబు ఇచ్చారో, గాని ఖచ్చితంగా ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ప్రభుత్వం రాజీ పడే మనస్తత్వంతో వ్యవహరించినట్లైతే ఈ విద్యా వ్యవస్థ మీద ఉండే నమ్మకాన్ని పేదవాడు కోల్పోయే ప్రమాదం ఉంది. దయచేసి ఆ సంస్థలు ఏవైనప్పటికి కూడా విద్యను వ్యాపారీకరణ చేసి ఈ రకంగా కోట్లు సంపాదించే మార్గానికి ఫుల్ స్టాప్ పెట్టక పోయినట్లైతే మనం కోరుకున్నటువంటి బంగారు తెలంగాణ నిర్మాణం కాదనే విషయాన్ని మీరు మదిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

4.30 సా. వాస్తవంగా కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. ప్రైమరీ స్కూల్సులో రూ.9వేలు ఫీజు కలెక్ట్ చేస్తున్నారు. రూరల్ బ్యాక్ గ్రౌండ్‌లోని స్కూల్సులో రూ.7800 కలెక్ట్ చేస్తున్నారు. హైస్కూల్సులో రూ.12000 రకరకాలుగా ఫీజులు కలెక్ట్ చేస్తున్నారు. హైదరాబాదులో కొన్ని విద్యాసంస్థలలో పేద వాళ్లను పీల్చుకుతింటున్నారు.

హైదరాబాదులో ఈరోజు కాన్సెప్ట్ స్కూల్సు, ఒలింపియాడ్ స్కూల్సు, ఇంటర్నేషనల్ స్కూల్సు అని ఐఐటి ఫౌండేషన్ అని రకరకాలుగా తల్లిదండ్రులను భ్రమలో పెట్టి విద్య పేరు మీద దోపిడీ చేస్తున్నారు. విద్యా వ్యాపారాన్ని, విద్యా దోపిడిని అరికట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని స్పష్టంగా తెలియ చేస్తున్నాను. ఈ స్కూల్సు ఆదాయ వ్యయాలను బట్టి భోధనా సిబ్బందికి చెల్లిస్తున్న పే స్కేల్సు ఆధారంగా స్కూల్సుకు రేటింగ్ ఇవ్వాలి, దాని ఆధారంగా ఫీజులు నిర్ధారణ చేయాలి. వారి ఇష్టానుసారంగా ఫీజులు కలెక్ట్ చేసే విధానాన్ని మానుకోవడానికి ప్రభుత్వం ఒక సాహసోపేతమైన చర్య తీసుకుంటే తప్ప మీరు ఆశించిన విద్య వ్యవస్థను నిర్మాణం చేయలేరని స్పష్టంగా తెలియ చేస్తున్నాను. విద్యా విధానంలోని లోపాలను సంస్కరించి, కొత్త విద్యా విధానానికి శ్రీకారం చుట్టవలసిన అవసరం ఉంది. మొన్న ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. విద్యాశాఖమంత్రిగారు కూడా ప్రస్తావిస్తోన్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి పిల్లలను డే స్కాలర్స్‌గా కొనసాగించాలి. 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు రెసిడెన్షియల్ విధానంలోకి తీసుకువస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

ఈ రోజు టిఆర్ఎస్ మ్యానిఫెస్టో చూశాను. ఆ రోజు ముఖ్యమంత్రిగారు 15 ఎకరాల విశాల ప్రాంగణంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తామని చెప్పారు. We need it. We welcome it. కాని దీనిని ఆచరణలో పెట్టడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఈ రోజు ఇంగ్లీషు మీడియమ్‌లో సిబిఎస్ఇ బోధించే చర్యలు తీసుకుంటామని, మ్యానిఫెస్టోలో కూడా చాలా స్పష్టంగా ఉంది. దీనిని మేము కోరుకుంటున్నాము. ఇది అమలు చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రయివేటు విద్యా సంస్థలలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే 40 లక్షల మంది గురుకుల పాఠశాల ద్వారా ఉచిత నిర్బంద విద్య అందించాలని టిఆర్ఎస్ సంకల్పిస్తుంది. Yes, we want that. కాని ఈ 40 లక్షల మంది ఈ ప్రయివేటు పాఠశాలలో ఉండే వారు, ఏ రకంగా ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతుందో ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రిగారు తన యాస మాట్లాడుతుంటారు. కేసిఆర్‌గారి మనుమడు అయినా, కేసిఆర్‌గారి డ్రైవర్ కొడుకు అయినా ఒకే పాఠశాలలో చదవాలనే సంకల్పం ఏదైతే ఉందో, ఆ సంకల్పాన్ని ఆచరణలో పెట్టడానికి చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు విలువైన విద్యా సంవత్సరాలు పూర్తి అయ్యాయి. మూడవ అకడమిక్ విద్యా సంవత్సరంలో ఎంటర్ అవుతున్నాము. కాబట్టి దాని మీద దృష్టి పెట్టండి. ప్రజలు నిజంగా విశ్వసించారు, ఒక పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్ ఒక కామన్ స్కూల్ కాన్సెప్ట్. అమెరికా, బ్రిటన్‌లాంటి దేశాలలో ప్రయివేటు, పబ్లిక్ అనే వ్యత్యాసం లేకుండా అందరూ ఒకేస్కూలులో చదివే విధానం మన తెలంగాణ రాష్ట్రంలో వస్తే అది అమలవుతుందని, వారి ఆశలు చిగురించడానికి ఈ ఎన్నికల ప్రణాళిక దోహద పడింది కాబట్టి దానిని అమలు చేసే ప్రయత్నం చేయాలి. ఇప్పటికే ఆలస్యం జరిగింది. ఇప్పటికైనా ఒక ఆలోచనకు రావలసిన అవసరం ఉంది. ఆచరణలో పెట్టండి. కేజీ నుండి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య అన్నారు. పాఠ్య ప్రణాళిక తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక అంశాలతో ఉండాలి. నూతన యూనివర్సిటీల నిర్మాణం జరగాలి.

విద్య అనేది ఒక సంపద. ఒక మహానుభావుడు చెప్పాడు. What is 'Education'? Is it big learning? No. Is it diverse knowledge? Not even that. The training by which the current and expression of view are brought under control and become fruitful is called 'Education'. మన స్వామి వివేకానందగారు ఒక గొప్ప మేధావి, ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుతూ 'Education is the manifestation of perfection already in mand' ప్రతి

మనిషిలో దాగి ఉన్న మేధా సంపత్తిని వెలికి తీసుకువచ్చే ప్రయత్నమే మనం చేయవలసిన అవసరం ఉంది. అందుకని Our Education should be mainly educational, moral and intellectual. ఆ విధంగా భావితరాల నిర్మాణం చేయడానికి మనం ముందుకు రావలసిన అవసరం ఉంది. ఇంకా గొప్ప పోరాట వీరుడు, ఉద్యమకారుడు నెల్సన్ మండేలా కోట్ చేసింది ఏమిటంటే 'Education is the most powerful weapon which you can use to change the World.' ప్రపంచాన్ని మార్చే శక్తి ఒక విద్యలోనే, విజ్ఞానంలోనే ఉంది. అటువంటి విద్యను తెలంగాణకు అందించగలిగితే అటువంటి ఉద్యమకారులను, మేధావులను నిర్మాణం చేసుకునే అవకాశం ఉందని స్పష్టంగా చెబుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల పట్ల మనం శ్రద్ధ చూపాలి. ఈ రోజు 40లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలు రాకుండా ప్రయివేటు పాఠశాలల్లో మొగ్గు చూపుతున్నారనే విషయాన్ని ఆలోచన చేయాలి. వారందరినీ ప్రభుత్వ పాఠశాలల వైపు దృష్టిమళ్లించాలి. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేయాలి. ఆ విధమైన విశ్వాసం కల్పించాలి. నేను ప్రధానంగా విశ్వసించేది Unless we go for residential - అది సాధ్యం కాదు, కాబట్టి ఈ రోజు రూపాయికి కిలో బియ్యం, మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నాము, హాస్టల్ వసతి కల్పిస్తున్నామంటే సాధ్యమయ్యే పని కాదు. Make it compulsory 5వ తరగతి నుండి కనీసం రెసిడెన్షియల్‌స్కూల్సును ముందుకు తీసుకుపోగలిగితే ఖచ్చితంగా మనం ఆశించే వంద శాతం అక్షరాస్యత సిద్ధిస్తుంది. ఇక్కడున్న చాలమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నటువంటి వారే.

నా నియోజక వర్గంలో గెలిచిన తరువాత ఒక్కో స్కూలుకు మూడు నాలుగు సార్లు వెళ్లి పూర్తి నివేదిక తయారు చేశాను. 14 ప్రభుత్వ పాఠశాలలుంటే ఒక్కో స్కూలులో ఉన్న లోపాలను, వ్యవస్థను అనేక సందర్భాలలో ప్రభుత్వ దృష్టికి, కలెక్టరు దృష్టికి, ఆనాటి విద్యా శాఖమంత్రి జగదీష్‌రెడ్డిగారి దృష్టికి తీసుకువచ్చాను. ప్రతి పాఠశాలకు వెళ్లినప్పుడు ఒకటే చెప్పే వాడిని. You take inspiration of such personalities who have come from Government Schools. ఎ.పి. జె. అబ్దుల్‌కలామ్‌గారి గురించి అక్కడి పిల్లలకు చెబుతుంటాను. He started his Career as a News Paper Boy. He has become a man of Missiles. అటువంటి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. ఒక గొప్ప శాస్త్రవేత్తగా ప్రపంచం గర్వించే వ్యక్తిగా పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఏదో కార్పోరేట్‌స్కూల్‌లోనో, కాన్వెంట్ స్కూల్‌లోనో, టెక్నో స్కూల్‌లోనో చదివిన వ్యక్తి కాదు. అటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ ఉంటారు.

Our beloved Prime Minister – Sri Narendra Modi garu - ఒక టీ వెండర్‌గా తన కుటుంబాన్ని పోషించడానికి వచ్చిన వ్యక్తి ఈ రోజు ప్రపంచం మొత్తం గర్వించే స్థాయికి ఎదిగాడంటే ఏ కాన్వెంటు స్కూలులో చదివిన వ్యక్తికాదు. ఆయన కార్పోరేట్ స్కూల్‌ల్లో, ఇంటర్నేషనల్ స్కూల్‌ల్లో, కాన్సెప్ట్ స్కూల్‌ల్లో, చదివిన వ్యక్తి కాదు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన వ్యక్తి. ఎక్కడో ఎందుకు లైవ్ ఎగ్జాంపుల్ ఆంధ్రప్రదేశ్‌లోని ముత్యాల రాజు అనే వ్యక్తి గోదావరి జిల్లాల్లో మత్స్య కార్మికుడి ఇంటిలో జన్మించారు. ఆ గ్రామంలో స్కూల్ లేకపోతే ప్రక్క గ్రామానికి పడవలో వెళ్లి చదువుకున్నాడు. చేపలు పట్టే వృత్తిలో ఉన్న కుటుంబం వారిది. పక్క గ్రామంలోని స్కూల్‌లో చదువుకున్న వ్యక్తి ఈ రోజు హైదరాబాదుకు వచ్చి కోచింగ్ తీసుకొని ఐ.ఎ.ఎస్ ప్రిపేర్ అయితే – he was the topper in Civils. వారి తల్లిదండ్రులకు రవీంద్ర భారతిలో ఫెలిసిటేట్ చేస్తే, నాకు హృదయం చలించిపోయింది. ఆ తల్లిదండ్రులకు కనీసం కాళ్లకు చెప్పులు లేకుండా వేదిక మీదకు వస్తే హృదయం కలచివేసింది.

**4.40 సా.** మెరిట్ అనే అంశం ధనికులకు, డబ్బున్న వర్గాలకు పరిమితం కాదనే విషయాన్ని గ్రహించాలి. సమానమైన అవకాశాలు కల్పిస్తే పై స్థాయికి ఎదుగుతారనడానికి ఇది నిదర్శనం అని మీ ముందు పెట్టదలుచుకున్నాను. స్కూల్స్‌కి సంబంధించి మనం చర్చించుకుంటూ పోతే చాలా విషయాలున్నాయి. మంత్రి గారు చాలా స్పష్టంగా బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి చెప్పారు. వారిచ్చిన గణాంక వివరాలు చూస్తే, మనకున్నటువంటి 22,966 స్కూల్స్‌లో తాగునీటి వసతి లేని స్కూల్స్ ఏడు వేలు పైచిలుకు ఉన్నాయని తెలుస్తోంది. కరెంట్ కనెక్షన్స్ లేకుండా ఉన్న స్కూల్స్ మూడు వేల పైచిలుకు, ప్రహరీ గోడలు లేనటువంటి స్కూల్స్ పది వేల పైచిలుకు, వంటశాలలు లేని స్కూల్స్ పది వేల పైచిలుకు, ఆటస్థలాలు లేని స్కూల్స్ పదకొండు వేల పైచిలుకున్నాయని వారు చెప్పడం జరిగింది. మనందరం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజాప్రతినిధులుగా, శాసనసభ్యులుగా ఖచ్చితంగా ప్రభుత్వంతోబాటు మనం కూడా బాధ్యత తీసుకోవాలి. బాలికలకు సెపరేట్ టాయిలెట్స్ లేకపోవడంతో హైస్కూల్స్‌కి వచ్చేసరికి, టీచర్స్‌కి చెప్పుకోలేక, తల్లిదండ్రులకి చెప్పుకోలేక అర్ధాంతరంగా చదువులు మాన్పించే దుస్థితి ఏర్పడుతుందని సాక్షాత్తు ప్రధాన మంత్రి గారు కంపల్‌సరీ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద విధిగా ఈ టాయిలెట్స్ నిర్మాణం ఈ అమ్మాయిల కోసం జరిపించాలని

ఆలోచించారు. ఆ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన సామాజిక ఉద్యమంగా కొనసాగుతోంది. సమాజంలో అందరూ కూడా బాధ్యతగా తీసుకోవాలి. లేకపోతే ఈ ఎడ్యుకేషన్ అనేది ఏ రకంగా మారుతుందో మనకు తెలుసు. కాబట్టి మీరు దయచేసి ఆ కోణంలో ఆలోచన చేస్తారని నేను భావిస్తున్నాను.

విద్యార్థులంతా ఎస్ఎస్‌సి పూర్తి అయిన తరువాత ఇంటర్మీడియేట్‌లో బైపీసి తీసుకోవాలో, ఎంపీసి తీసుకోవాలో, సీఈసీ తీసుకోవాలో వారికి అర్థం కావడం లేదు. వారికి సరైన అవగాహన కల్పించే విధంగా మన విద్యావిధానం ఉండాలి. వారి యొక్క ప్లస్ టు విద్యావిధానం పై దృష్టిసారించాలి. మనం బోల్డ్ స్టెప్స్ తీసుకునే ముందు ఒకటికిరెండు సార్లు ఆలోచించాలి. ఖచ్చితంగా అన్ని విద్యా సంస్థలను ఒక గొడుగు కిందికి తీసుకొస్తామని ముఖ్యమంత్రి గారు వెల్లడించారు అందులో తప్పు లేదు. దాని గురించి మళ్లీ ఒకసారి ఆలోచించాలి. 11 రకాలుగా మన పాఠశాలలు నడుస్తున్నాయి. . కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం, ఎయిడెడ్, బీసి, ఎస్‌సి, ఎస్‌టి వంటి వివిధ రకాలుగా విద్యాసంస్థలు నడుస్తున్నాయి. ప్రవీణ్‌కుమార్ గారి సంగతి చూశాము. మంచి ఆణిముత్యాల్లాంటి పిల్లలను తయారుచేసుకోగలుగుతున్నాము. ఆ రకంగా ఇంటర్మీడియేట్ విషయంలో తప్పకుండా తగు నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవలసిన అవసరం ఉంది. చాలా మండలాలలో మంచి స్కూల్స్ ఉన్నాయి. కొన్ని ఎకరాలలో స్కూల్స్ ఉంటున్నాయి. మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కూడుకున్న స్కూల్స్ ఉన్నాయి. దాతలు భూములిచ్చిన స్కూల్స్ ఉన్నాయి. అందుకని మనం కొత్తగా 15 ఎకరాలలో నిర్మాణం చేయదలచిన స్కూల్స్ కంటే, మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో, మంచి ప్రాంగణంలో ఉన్న స్కూల్స్‌ని ఐడెంటిఫై చేసి, వాటిని రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కన్వర్ట్ చేస్తే బాగుంటుంది. ఉన్న పళంగా అన్ని మండలాలలో రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం సాధ్యం కాకపోవచ్చు. కాబట్టి మంత్రి గారు ఈ విషయమై ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. మంచి ప్రాంగణంలో ఉన్న స్కూల్స్ గ్రామాలలో ఉన్నాయి, మండలాలలో ఉన్నాయి. వాటి మీద ప్రధాన దృష్టి సారించాలని కోరుతున్నాను. డెబ్బై మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అని మొన్న చెప్పారు. డిమార్కేషన్ లేకుండా ఉండాలంటే, అన్ని సామాజికవర్గాలకు చెందిన వారు ఒకహాస్టల్‌లో, ఒక ఆవరణలో ఉంటే ప్రపంచమంతా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ ఉన్నాయి. కేజీ టు పీజి ఉచిత నిర్బంధ విద్య అమలులోకి వస్తే ప్రైవేట్‌స్కూల్స్ పరిస్థితి ఏమిటి? వాళ్లకున్నటువంటి ఇబ్బంది దృష్ట్యా వారికి కొన్ని మినహాయింపులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రాపర్టీ ట్యాక్స్, ఎలక్ట్రిసిటీ బిల్ కమర్షియల్ స్లాబ్ ప్రకారం పే చెయ్యాలని అంటున్నారు. రాయితీలు లేకుండా ప్రభుత్వ బాధ్యతను చేపడుతున్నాము, కొద్ది లాభసాటిగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని వారు చెబుతున్నారు. వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని మీ ద్వారా కోరుతున్నాను. హయ్యర్ ఎడ్యుకేషన్‌కి వచ్చేసరికి జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పీజీ కాలేజీలు ఉంటాయి. సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్‌స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కేజీబీవి స్కూల్స్, జ్యోతిరావుపూలె రెసిడెన్షియల్ స్కూల్స్‌ని స్ట్రెంగ్తెన్ చేస్తూ, వాటిల్లో ఇన్‌టేక్ పెంచడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. చాలా చోట్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పటికీ నేను పదే పదే చెబుతుంటాను. కంపల్‌సరీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి, కొంత మంది దాతలు ముందుకు వస్తున్నారు. టాయిలెట్స్ కడుతున్నారు కాని వాటి నిర్వహణకు ఆ స్కూల్స్‌లో స్వీపర్స్, వాచ్‌మెన్ ఉండడం లేదు. దాని వల్ల ఆ స్కూల్స్ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో కూడా చూస్తున్నాము. చక్కటి టాయిలెట్స్ కడుతున్నారు, చక్కటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో స్కూల్స్ ఉంటున్నాయి, ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నారు కాని దానికి కావలసిన నిర్వహణ, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కాపాడే పరిస్థితి లేకపోయినట్లయితే ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంది. ప్రభుత్వ పాఠశాలలు ప్రత్యేకంగా సంఘవ్యతిరేక శక్తులకు ఆవరణగా మారిపోతున్నాయి. దాని పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. పాఠ్యపుస్తకాల విషయంలో, ఈ ఏడాది నుండి ప్రైవేట్ పాఠశాలల్లో వాడాలని ప్రభుత్వం చెబుతుంది. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం వస్తోంది. ఓపెన్ మార్కెట్‌లో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠపుస్తకాలు అందుబాటులోకి వస్తాయనేది సందేహమే. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ ఉన్న పాఠ్యపుస్తకాలు ప్రామాణికంగా లేవని, పోటీపరీక్షలకు పనికి వచ్చే విధంగా లేవని, చాలా మంది మేధావులు, అధ్యాపకులు అంటున్నారు. తల్లిదండ్రులకు కూడా ఇబ్బంది కాబట్టి దాని పైన దృష్టిసారించాలి. ఈ ఉన్నత విద్య విషయంలో పర్టిక్యులర్‌లీ మెడిసిన్, ఫార్మా గ్రూపులు వదిలేసి మిగతా అన్నీ కూడా హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకురావాలన్న ఆలోచన మంచిది. నేను వెలకమ్ చేస్తున్నాను. ఇంజనీరింగ్ ఫీజ్‌రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి వారు ఏ రకంగా దాన్ని substantiate చేశారు? ఇంజనీరింగ్ కాలేజీలలో దాదాపు 266 కాలేజీలు ఇప్పుడు కొనసాగుతున్నాయని అన్నారు. దానిపై

చాలా సీరియస్‌గా ఆలోచించాలి. 2007-08 తరువాత, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత కాలేజీల సంఖ్య పెరిగిపోయిందని, ఇన్‌టేక్ ఆఫ్ స్టూడెంట్స్ సంఖ్య పెరిగిపోయిందని, నాణ్యత కొరవడిందని చెబుతున్నారు. తప్పకుండా దానిపైన దృష్టి సారించండి.

4.50 సా. వాస్తవంగా నాణ్యత లేనటువంటి కళాశాలలు ఉంటే ఖచ్చితంగా వాటి మీద చర్యలు తీసుకోండి. ఏదో ఒక విధంగా ఫీజు రీయింబర్స్‌మెంటు భారం తగ్గించుకోవడం కోసం విద్యార్థుల సంఖ్యను తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్న ఫలంగా అటువంటి కళాశాలలను మూసివేసేందుకు కావలసిన సమయాన్నిచ్చి వారికి ఫ్యాకల్టీ కానివ్వండి, ప్రొఫెసర్లు కానివ్వండి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర సౌకర్యాలు కల్పించుకునేందుకు వారికి సమయం ఇవ్వండి. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎంసెట్ నిర్వహించాల్సిన అవసరం ఉన్నదా అనేది ఆలోచన చేయాలి. ఎందుకంటే 1,26,408 సీట్లు ఉంటే దానికి పోటీపడే పరిస్థితి చాలా తక్కువ ఉన్నదని చెప్పకనే చెప్పారు. ఇందులో డిస్‌ప్యారిటీ ఏమిటంటే ఆదిలాబాద్‌లో రెండు ఇంజనీరింగ్ కళాశాలలుంటే రంగారెడ్డిలో ఇంత పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. ఇంజనీరింగ్ కళాశాలలను రేషనలైజేషన్ చేసే ప్రయత్నం చేయండి. ఆర్థిక భారం ప్రభుత్వం మీద పడుతుందని ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యను తక్కువచేసి చూపే ప్రయత్నం చేస్తున్నది. ఇవ్వాళ ఆదిలాబాద్‌లో ఇంటర్మీడియట్ పాసై MPC కోసం 4,200 మంది ఉంటే 480 సీట్లు మాత్రమే ఉన్నాయి. అంటే ఇంజనీరింగ్‌సీట్లు పొందే విద్యార్థుల శాతం 9%. రంగారెడ్డి జిల్లాలో 155%, నల్గొండ జిల్లా 164% ఉన్నది. యూనివర్సిటీలో ప్రతి పదిహేను మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు ఉండాలి.

అదే విధంగా 22,472 మంది ఎంటెక్ అర్హత పొందిన వారు గానీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు గానీ 11,200 మంది డాక్టరేట్లు ఉంటే గానీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా కొనసాగడానికి చాలా గ్యాప్ కనబడుతున్నది. మనకు కేవలం 1500 మంది మాత్రమే డాక్టరేట్లు ఉన్నారు. ఇంతకు ముందు సంపత్ కుమార్ గారు చెప్పినట్లుగా 11 యూనివర్సిటీలలో సగానికి పైగా ఫ్యాకల్టీ లేరు. యూనివర్సిటీలలో వీసీలు, ప్రొఫెసర్లు లేరు. కనీసం గైడ్ చేయడానికి కూడా ప్రొఫెసర్ల ఎలిజిబిలిటీ కూడా చాలా తక్కువగా ఉన్నది. కాబట్టి ఇంత పెద్దఎత్తున డాక్టర్లు కావాలంటే ఇది అయ్యే పని కాదు. ఉస్మానియా యూనివర్సిటీలో 158 మంది ప్రొఫెసర్లు అవసరముంటే దాదాపు సగానికి పైగా ఖాళీలు ఉన్నాయి. అలాగే 1264 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు అవసరముంటే కేవలం 669 మంది మాత్రమే ఉన్నారు. ఇవన్నీ అటానమస్ బాడీలు కాబట్టి రాష్ట్రప్రభుత్వం ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా, పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా యూజీసీ వంటి సంస్థలు JRF కింద SRF కింద ఫెలోషిప్‌నిచ్చి చక్కటి పరిశోధనలు జరపడానికి అవకాశం కల్పిస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా మనకు సపోర్ట్ చేస్తుంది. నేను ప్రత్యేకంగా కోరేదేమిటంటే జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ దాదాపుగా రూ.40వేల వరకు వస్తున్నది. మేం చదువుకునే రోజుల్లో it was hardly Rs.6,000/-. కాబట్టి మంచి ప్రమాణాలు కలిగిన పరిశోధనలు జరగాలి, మంచి ప్రమాణాలు కలిగిన ప్రొఫెసర్లు కావాలి. Unless and until we have such professors, we will have such faculty, it is not possible. కాబట్టి దయచేసి అది దృష్టిలో పెట్టుకోవాలి.

రెండవది హైదరాబాదుకు ఉన్న గొప్పదనాన్ని బట్టి హైదరాబాదులో కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలున్నాయి. అటువంటి సంస్థలకు ఉపయోగపడే విధంగా చూడాలి. హైదరాబాదు ఒక విశ్వ నగరం. ఒక ఫార్మాసిటీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాము. ఫార్మాసిటీకి హయ్యర్ ఎడ్యుకేషన్‌ను ఏ రకంగా అనుబంధం చేయాలనే విషయం ప్రభుత్వం ఆలోచన చేయాలి. మన హైదరాబాద్ నగరంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు అనేకం ఉన్నాయి. R.R.LABS, DRDL మొదలైన సంస్థలకు ఇండస్ట్రియల్ పాలసీని అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంతే గానీ ఏదో డిగ్రీలు సంపాదించే విద్య కాకుండా ఆ రకమైన ఆలోచనతో ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా ఈ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే విద్యను ప్రవేశపెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

యూనివర్సిటీల విషయంలో ప్రత్యేకమైన దృష్టి సారించాలి. యూనివర్సిటీల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలన్నీ అన్‌రెస్ట్‌కు కేంద్రబిందువు అవుతున్నాయి. మేము మొన్న ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రి ఉండే విషయంలో ఎందుకు విభేదించామంటే యూనివర్సిటీలన్నీ అటానమస్ బాడీలు కాబట్టి ఖచ్చితంగా రాష్ట్రప్రభుత్వాల ప్రమేయం లేకుండా ఉండాలి. ఆ రకంగా వీసీలను కూడా నియమించాలి. 11 యూనివర్సిటీలలో ఇన్‌ఛార్జ్ వీసీలు కొనసాగుతున్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ లేకుండా పోతున్నాయి. గవర్నింగ్ బాడీస్ లేకుండా పోతున్నాయి. నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేకుండా పోతున్నది. కేంద్రం నుంచి వచ్చే నిధులు తప్పితే రాష్ట్రప్రభుత్వం కూడా రూ.220

కోట్లు ఉస్మానియా యూనివర్సిటీకి ఇవ్వడం వల్ల అవి జీతాలకే సరిపోతున్నాయి కాబట్టి ఆ వేకెన్సీలను మొత్తం భర్తీచేయడంతోబాటు ఎడ్యుకేషన్ సిస్టంను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. సిలబస్‌లో కూడా ఏదో ఒక భావజాలంతో కూడిన సంస్థకు సంబంధంగా ఒక పాఠ్యాంశాన్ని పొందుపర్చడం మంచి పద్ధతి కాదు. మనకు అనేక మంది జాతీయ నాయకులున్నారు, అనేక మంది ఉద్యమకారులున్నారు. కాబట్టి వారి చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయండి.

Hyderabad is supposed to be one of the best Pharma and I.T. Industry. But there is no effort on the part of the Government to integrate Industrial Industry. ఫార్మా గానీ ఐ.టి గానీ ఇంటిగ్రేట్ చేసే విధానానికి దయచేసి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సిసిఎమ్‌బి, ఐఐసిటి వంటి అనేక సంస్థలు ఉన్నాయి. కాబట్టి వీటిపైన ప్రభుత్వం దృష్టి సారించాలి.

చివరగా మెంటల్లీ రిటార్డెడ్ విద్యార్థులకు లేదంటే ఐక్యూ తక్కువ ఉన్న విద్యార్థుల గురించి ప్రత్యేకంగా కొనసాగుతున్న పాఠశాలల్లో టీచింగ్ ఫ్యాకల్టీ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. వీరిని నార్మల్ స్కూల్స్‌కి పంపించే పరిస్థితి లేదు. మెంటల్లీ రిటార్డెడ్ విద్యార్థులకు ప్రత్యేకమైన టీచింగ్ ఫ్యాకల్టీతోబాటు ప్రత్యేకమైన ఎక్విప్‌మెంట్లు కావాలి. అమెరికా వంటి దేశంలో ఇటువంటి వారికి ఏ రకమైన థెరపీనిచ్చి సామాన్య పిల్లలతో సమానంగా వారిని పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తారో ఆ రకంగా మన రాష్ట్రంలో కూడా ప్రయత్నిస్తే సమాజంలో ఇంత పెద్ద మొత్తంలో పిల్లలను కోల్పోయే ప్రమాదముండదు.

అందువల్ల ఇప్పటికైనా ఈ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను, విద్యా రంగాన్ని కార్పోరేట్ సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలి. ఫీజు నియంత్రణకు సంబంధించి అనేక రాష్ట్రాలలో అనేక చట్టాలున్నాయి. కాబట్టి వారు ఏ రకంగా వ్యవహరిస్తున్నారో అదే పద్ధతిలో మనం కూడా ఉన్న చట్టాలకు పదును పెట్టడంతోబాటు అవసరమైతే కొత్త చట్టాలను కూడా రూపొందించుకొని ఫీజు నియంత్రణ చేయాలని కోరుతున్నాను. రెసిడెన్షియల్ సిస్టం ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ఈ ప్రభుత్వం ప్రపోజ్ చేస్తున్నది. కాబట్టి తప్పనిసరిగా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారానే పేదవారిని ఆ పరిధిలోకి తీసుకొస్తే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని విశ్వసిస్తూ ఆ కోణంలోనే ప్రభుత్వం ఆలోచనచేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు విద్య మీద చర్చించేందుకు ప్రత్యేకంగా ఈరోజు కేటాయించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే విద్య అనేది సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనం. మానవ అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి, దేశాభివృద్ధికి మూలాలు, పునాదులు విద్యలోనే ఉన్నాయి. ఆది మానవుని నుంచి నేటి నాగరికత మానవుని వరకు కూడా విద్య ద్వారానే మానవ వికాసం చెందింది, సైన్స్ వికాసం చెందింది, విజ్ఞానం వికాసం చెందింది. ఇలాంటి విద్యను పరిపుష్టి చేసుకోవడం కోసం సంపూర్ణత ప్రతి వ్యక్తికి, ప్రతి పేదవాడి నుంచి ఉన్నత స్థాయి వ్యక్తి వరకు కూడా అందరికీ విద్య అందుబాటులోకి రావడానికి ఎలా చేస్తే బాగుంటుందని చర్చ జరుపుకుంటున్నాం. కాబట్టి ఈ చర్చ చర్చగా మిగిలిపోకుండా సభ్యులిచ్చిన విలువైన సూచనలను తీసుకొని ప్రభుత్వం స్పందించి సమగ్రమైన మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చినప్పుడే ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రధానంగా పాఠశాల విద్య, కళాశాల విద్య, సాంకేతిక విద్య, యూనివర్సిటీ విద్య ఈ నాలుగింటి మీద సంక్షిప్తంగా నా వివరణ ఇవ్వడానికి నావంతు ప్రయత్నం చేస్తాను. పాఠశాల విద్య ఇప్పుడు రెండు భాగాలుగా విడిపోయింది. ఒకటి ప్రభుత్వ విద్య. రెండవది ప్రైవేట్ కార్పోరేట్ విద్య. ప్రైవేట్ కార్పోరేట్ విద్య ఎప్పుడైతే రంగంలోకి వచ్చిందో ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఒకరోజు జీరోతో మొదలైన కార్పోరేట్ విద్య ఇప్పుడు 54 శాతానికి చేరుకుంది. అటువంటి దానిని మనం ఏ విధంగా పరిమితులతో అరికట్టాలి? గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, సుప్రీం కోర్టు జడ్జీలు, ఐఏఎస్ అధికారులయ్యారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ విద్య అంటే చిన్న చూపుకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. అందుకే ప్రభుత్వ విద్యను ఏ విధంగా పటిష్టం చేయాలి? ఏ విధంగా బలోపేతం చేయాలి? కార్పోరేట్ విద్యను ఏ విధంగా అరికట్టడానికి వాటికి పరిమితులు విధించాలనే అంశం మీద మనందరం కూడా నిష్పక్షపాతంగా చర్చించుకోవాల్సిన అవసరమున్నది. ప్రైవేట్ విద్య రోజు రోజుకు విస్తరిస్తుంటే ప్రజలందరు కూడా దానిని ప్రచార సాధనాలతో దాని వ్యామోహంలోపడి కరపత్రాల ద్వారా టీవీల ద్వారా రకరకాల మనుషులను పంపించి గ్రామాలలోని ప్రజలను మభ్యపెట్టి, ప్రలోభపెట్టి పిల్లలను తీసుకొచ్చి ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే ప్రయత్నం చేస్తున్నారు.

5.00 సా. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద మొత్తంలో రూ.10,000 కోట్ల బడ్జెట్‌ని కేటాయించినా, విద్యావ్యవస్థ

బలోపేతం కాకపోవడానికి గల కారణాలను అన్వేషించాలి. ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి మూలాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా ప్రజలంతా ఆంగ్ల మాధ్యమం వైపుకి పరుగెత్తుతున్నారు. మనం ఆంగ్లమాధ్యమన్ని ప్రవేశ పెట్టడమా లేదా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కంపల్సరీగా భోదన చేయాలనే విషయంలో స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియాన్ని పెట్టినట్లైతే విద్యార్థులు కూడా ఇక్కడకు రావడానికి అవకాశం ఉన్నది. లేదా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో తెలుగును కంపల్సరీగా పెట్టాలి. తమిళనాడు, ప్రపంచంలోని అన్ని దేశాల్లో మాతృ భాషలోనే విద్యా భోదన జరుగుతున్నది. ప్రైవేట్‌కార్పొరేట్ పాఠశాలల వారిని మీకోరలు పీకేస్తాం, మీరు కూడా మాతృబాషలోనే చెప్పాలని చట్టాన్ని తీసుకువచ్చినట్లైతే, అప్పుడు కంపల్సరీగా ఈ ప్రభుత్వ స్కూల్స్‌కి విద్యార్థులు వచ్చే అవకాశం ఉంటుంది. ఈరెండు అల్టర్నేటివ్‌లను పరిశీలన చేసి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని సూచిస్తున్నాను. ప్రధానంగా ప్రజలు ఆంగ్ల మాధ్యమం వైపు, పరుగెత్తుతున్నారు. కావున, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెడితే బాగుంటుందని సూచిస్తున్నాను. తెలుగులో చదువుకుంటే తక్కువ ఉద్యోగావకాశాలు ఉంటాయని, ఆంగ్లమాధ్యమంలో అధిక ఉద్యోగావకాశాలు ఉంటాయని, అమెరికా, ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలకు పోవచ్చని, ప్రపంచం గ్లోబల్ సిటీగా మారినందున ప్రపంచంలో ఎక్కడికైనా పోవచ్చని అనుకుంటారు.

ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని పెట్టినట్లైతే, తప్పనిసరిగా ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలపై మొగ్గు చూపుతారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కోసం అనేక చర్యలు తీసుకున్నప్పటికి ఇంకా టాయిలెట్స్ లేని పాఠశాలలు చాలా ఉన్నాయి. ఈ కారణాల వల్ల ఆడపిల్లలను పాఠశాలలకు పంపడానికి కొంత మంది ఆలోచిస్తున్నారు. మౌలిక సదుపాయలు లేనందున మేము అప్పు చేసైనా ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తామని తల్లిదండ్రులు చెబుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించడానికి కేంద్రం నుంచి గ్రాంట్‌ని తీసుకొనైనా ప్రస్తుతం ఉన్న ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్‌ని పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. గ్రామాల్లో ఉన్న పేదలు తమ పిల్లలను పాఠశాలలకు పంపించడం కంటే తమతో పొలం పనులకు తీసుకుపోవడానికే శ్రద్ధ చూపుతున్నారు. విద్య యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి గ్రామాల్లో విస్తృతమైన ప్రచారం కల్పించడమే కాకుండా, రేడియో, టీవి మాధ్యమాల ద్వారా, కళా బృందాల ద్వారా ప్రచారం చేస్తే, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించే అవకాశం ఉంటుంది. మీ పిల్లలు చదువుకుంటే డాక్టర్స్, ఇంజనీర్స్, కలెక్టర్స్ అవుతారని, మీ పేదరికం పోతుందనే ఆలోచనలకు అంకురార్పణ చేసినట్లైతే, గ్రామాల్లో ఉన్న పేదప్రజానికం, అబ్బాయిలను ముఖ్యంగా అమ్మాయిలను చదివించడానికి అవకాశం ఉంటుంది. బీసి, ఎస్సీ, ఎస్టీ లాంటి బీద కులాల్లో అబ్బాయిలను చదివిస్తున్నారు. కానీ, అమ్మాయిలను చదివించడం లేదు. కాబట్టి, ప్రభుత్వం ఈ విస్తృతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉన్నది.

టీచర్ పోస్టులను భర్తీ చేయాలని మొన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పడాన్ని మేము అభినందిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలే కాకుండా, రెసిడెన్షియల్, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్‌ల్లో ఉపాధ్యాయులు లేరు. కొంత మంది బయటకు వెళ్లడం వల్ల ఉపాధ్యాయుల సంఖ్య తగ్గింది. ప్రతి పాఠశాలలో ఒకే విధానాన్ని పాటించాలి. ఉపాధ్యాయులందరిని ఒకే గొడుగు కింద రిక్రూట్‌మెంట్ చేస్తామని విద్యాశాఖ మంత్రి గారు ఇప్పటికే చెప్పడాన్ని నేను హర్షిస్తున్నాను. ఎయిడెడ్ పాఠశాలల్లో, కస్తూరిబా పాఠశాలల్లో , మోడల్ స్కూళ్లల్లో కూడా పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయి. వాటిని కూడా ఇదే గొడుగు కింద నింపినట్లైతే టీచర్లు ఫ్లక్చుయేషన్ అవడానికి వీలు ఉండదు. మోడల్‌స్కూళ్లల్లో జీతం ఎక్కువగా ఉందని ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగాన్ని వదిలి అక్కడికి వెళ్తారు. కొంత మంది వార్డెన్ పోస్టులకు కూడా వెళ్లడం వల్ల ఖాళీలు ఏర్పడుతున్నాయి. బిఈఓడి, డిఈఓడి ద్వార వచ్చే జాబ్స్‌కి ఒకే గొడుగు కింద ఒకే దఫాలో రిక్రూట్ చేసినట్లైతే, వేకన్సీలు వచ్చే అవకాశం ఉండదు. ఒకసారి టీచర్లు అందరు లీవ్ పెట్టేసి వార్డెన్ పోస్టులకు రావడం వల్ల అక్కడ టీచర్ పోస్టుల్లో ఖాళీలు ఏర్పడ్డాయి. చాలా మంది ప్రభుత్వ టీచర్లు రాజీనామ చేసి మోడల్‌స్కూల్స్‌కి వచ్చారు. కాబట్టి, ఒకే డిఎస్సీ కింద వార్డెన్స్‌ని, ఆల్ క్యాడర్ టీచర్స్‌ని ఒకే దఫాలో రిక్రూట్‌చేస్తే బాగుంటుంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. కాబట్టి, ఆ స్కూల్స్‌ల్లో కూడా ఖాళీలు భర్తీ చేయాలని కోరుకుంటున్నాను. పిఈటి పోస్టులను, పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్న ఆర్ట్స్, క్రాఫ్ట్స్ టీచర్ పోస్టులని భర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. స్కూల్స్‌ని డెవలప్ చేయడానికి తీసుకునే చర్యలు కొన్ని చేదుగా ఉన్నప్పటికి వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

40 ప్రభుత్వ టీచర్స్ యూనియన్స్ ఉన్నాయి. చాలా మంది టీచర్సే మాకిన్ని యూనియన్స్ వద్దని, చదువు చెప్పకుండా టీచర్లు

తిరుగుతున్నారని, ప్రభుత్వం ఒకే యూనియన్‌కి గుర్తింపు ఇచ్చి ఎన్నికలు జరిపి ఒకే యూనియన్‌ని చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. చాలా మంది టీచర్స్ ఈ విధానాన్ని కోరుకుంటున్నారు. టీచర్స్ అందరూ యూనియన్ యాక్టివిటీస్ చేద్దామని, పాఠాలు చెప్పకుండా దుమ్మాలు కొడదామనే విధంగా ఉండరు. 99శాతం ఉపాధ్యాయులు యూనియన్ యాక్టివిటీస్ వల్లనే చదువు దెబ్బతింటున్నదని అంటున్నారు. కావున, దానిని తగ్గించడం కోసం ప్రభుత్వం రికగ్నైజ్డ్ యూనియన్‌ని పెట్టి అందరూ పాఠాలు చెప్పే విధంగా చేయాలని అంటున్నారు. అదే విధంగా, మహిళ టీచర్స్ చాలా బాగా పనిచేస్తున్నారు. జనాభ ప్రాతిపదికన అన్ని రంగాల్లో ప్రభుత్వం రిజర్వేషన్స్‌ను అందిస్తున్నది. టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 50శాతం రిజర్వేషన్స్‌ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మూలాల్లో మార్పులు రాకుండా వ్యవస్థను మార్చలేము. గతంలో పరీక్షల విషయంలో డిటెన్షన్ విధానం ఉండేది. చాలా మంది డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకించారు. ఆ విషయానికి వెళ్లడం లేదు. మంత్లీ, క్వార్టర్లీ మొదలైన అన్ని పరీక్షలను పెట్టి ఎప్పటికప్పుడు వాళ్ల ప్రొగ్రెస్‌ను చెక్ చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ విధంగా చేయడం వల్ల విద్యపై శ్రద్ధ పెరుగుతుంది. మేము పరీక్షలు పెట్టం, డిటెన్షన్ లేదంటే విద్యార్థి పుస్తకాలను నెత్తి కింద పెట్టుకొని పండుకుంటాడు. దాని వల్ల చివరికి దేనికి కొరగాని పరిస్థితి ఉంటుంది. ప్రభుత్వం, పెద్దలమన్నప్పుడు, సమాజం అన్నప్పుడు మనం వ్యవస్థను గాడిలో పెట్టాలి. ప్రజలు కోరుకున్న విధానంలో పోదామని కాకుండా, సమాజం యొక్క ఆలోచనను ప్రభుత్వ విధానాలు శాసించాలి. తప్పనిసరిగా విద్యార్థులకు సరైన క్రమశిక్షణ, విద్య ఉన్నప్పుడు మాత్రమే సమాజం ముందుకు పోతుంది. కాబట్టి చదువు, పరీక్షల విషయంలో ఆ దిశగా కొన్ని సంస్కరణలను తప్పకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**5.10 సా.** రెసిడెన్షియల్ స్కూళ్లలో క్వార్టర్లు ఉన్నాయి, ఇక్కడ అకామిడేషన్ లేదని టీచర్లు వ్యాఖ్యానిస్తూ ఉంటారు. చదువు చెప్పే సమయమంతా జర్నీలోనే పోయే టీచర్లు కూడా ఉన్నారు. కాబట్టి, టీచర్ల యూనియన్‌లతో మాట్లాడి టీచర్లు స్కూలుకి 5 నుండి 6 కిలో మీటర్లలోపే నివాసం ఉండే విధంగా నియమ నిబంధనలు పెడితే బాగుంటుంది. ఎందుకంటే ఇది జాతి మరియు విద్యార్థుల భవిష్యత్తు. కనుక ఒక విద్యార్థికి చిన్నతనంలోనే పునాదులు వేసినట్లైతే జీవితంలో వారు గొప్పవారు అవుతారు. దేశ, రాష్ట్ర, సమాజ భవిష్యత్తు ఒక తరగతి గదిలో నిర్ణయించబడుతుందని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అన్నారు. భావి భారత పౌరులంతా తరగతి గది నుండే బయటకు వెళ్తారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు, చిన్నప్పుడు మనం పునాదులు వేస్తే జీవితాంతం అదే పునాదుల మీద జీవితాలు నిలుస్తాయి, కాబట్టి, విద్యా విధానంలో రాజీ పడని ధోరణితో ఖచ్చితంగా ప్రభుత్వం కొన్ని చట్టాలను చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ప్రధానంగా కార్పొరేట్ పాఠశాలలు వారికి ఇష్టం వచ్చిన విధంగా ఒకే యాజమాన్యం క్రింద వందల పాఠశాలలు ప్రారంభించి విద్యను వ్యాపార వస్తువుగా మార్చేశారు. ఈ విధంగా కాకుండా ఒక యాజమాన్యం క్రింద ఒకే పాఠశాల ఉండేలా పరిమితం చేయాలి. గతంలో జరిగిన పొరపాట్ల విషయంలో ఇప్పుడైనా మీరు కొన్ని చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాము. అదే విధంగా ప్రభుత్వానికి తలకు మించిన భారంగా విద్యావ్యవస్థలు మారిపోతాయి. కాబట్టి, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లోను, కళాశాలల్లోను టీచర్ల నియామకాలకు సంబంధి ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో నియమించే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లోను, కళాశాలల్లోను వారికి ఇష్టం వచ్చిన సిలబస్‌ను ఎంచుకుంటున్నారు. ఆ విధంగా కాకుండా ప్రభుత్వం ఇచ్చిన కామన్ సిలబస్‌ను అవలంబించే విధంగా కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో గేమ్స్, స్పోర్ట్స్ లేకుండా, బట్టీ చదువులతో కాకుండా సృజనాత్మకమైన విద్యను, తులనాత్మకమైన విద్యను అందించి వాళ్లలోని కల్పనా శక్తిని పెంచే విద్యను విద్యార్థులకు ఇవ్వాలి. ఈ విధమైన విద్య రావాలంటే గేమ్స్, స్పోర్ట్స్, కల్చరల్ యాక్టివిటీస్, డిబేట్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, క్విజ్ కాంపిటిషన్ అన్నింటినీ ప్రభుత్వ పాఠశాలల్లోనూ, ప్రైవేటు పాఠశాలల్లోనూ ఖచ్చితంగా అమలు చేయాలి. విహార యాత్రలు, సమాజంలో జరుగుతున్న విషయాల మీద ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి, ఎప్పటికప్పుడు నూతనత్వాన్ని, నూతన ఆలోచనా విధానాన్ని కలిగించే విధంగా కరిక్యులమ్ యాక్టివిటీలను ప్రభుత్వం జీఓల ద్వారానో, చట్టాల ద్వారానో ఖచ్చితంగా అమలు చేసే విధంగా నిర్బంధం చేయాలి. ప్రైవేటు వారు చదువులు చెబుతున్నారని వదిలి పెడితే రేపు వారు ప్రభుత్వానికి, సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి భారమవుతారు. అందుకే వారి యొక్క శక్తియుక్తులను, మేధా శక్తిని, ఆలోచనా విధానాన్ని సమాజ ప్రగతికి, జాతి వికాసానికి, దేశాభివృద్ధికి వినియోగించాల్సిన అవసరాన్ని మనం చిన్నప్పుడే అంకురార్పణ చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా చట్టాలను గానీ, జీఓ విధానాలను గానీ, పర్యవేక్షణ బృందాల ద్వారా గాని మొత్తం విద్యా

విధానాన్ని ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. విద్యా విధానానికి ఈరోజు బడ్జెట్ పెట్టాము అయిపోయిందని కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఉప ముఖ్యమంత్రి గారు మంచి నిర్మాణాత్మకమైన కృషిచేస్తున్నారు, వారికి మంచి ఆఫీసర్ల టీమ్ ఉన్నారు. కాబట్టి, ఈ విషయం పట్ల కొన్ని ధృఢ నిర్ణయాలు తీసుకోకపోతే విద్యా వ్యవస్థ తప్పనిసరిగా గాడి తప్పుతుందని మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. విద్యార్థులకు చదువును ఏ విధంగా నేర్పించాలంటే, విద్యార్థులు ఆట పట్ల ఏ విధంగా ఆసక్తి చూపుతారో ఆ విధంగా కథల ద్వారా, రకరకాల విధానాల ద్వారా, మహాత్ముల జీవిత చరిత్రల ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తిని, కల్పన శక్తిని పెంచే అనేక పరిశోధనా కేంద్రాలు మన దగ్గర ఉన్నాయి. అందులో పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల 70 నుండి 80 శాతం ఖాళీలు ఉన్నాయి. వాటిని తక్షణమే భర్తీ చేసినట్లైతే తప్పనిసరిగా మనకు మంచి టీమ్ దొరుకుతుంది. పటిష్టమైన విద్యా యంత్రాంగం వస్తుంది, అనేక సంస్కరణ చర్యలకు కూడా అవకాశం వస్తుందని గుర్తు చేస్తూ, కొన్ని సూచనలు చేస్తున్నాను.

ప్రతి రోజూ విద్యార్థులకు ఒకగంట గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఖచ్చితంగా అమలు చేయాలి. రెండవది టీచర్లు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తారు, తమ పిల్లల్ని కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తారు. టీచర్లందరూ తమ పిల్లల్ని ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలో, అంటే తాము చదువు చెప్పే పాఠశాలలోనైనా లేదా తమ ఇంటికి దగ్గరలో ఉండే పాఠశాలలోనైనా చేర్పించే విధంగా చేయాలి. మూడవది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వెయిటేజ్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తే బాగుంటుంది. గతంలో తెలుగు మీడియం చదివిన విద్యార్థులకు కాంపిటీటివ్ పరీక్షల్లో 5శాతం మార్కులు వెయిటేజ్ ఉండేది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి ఉద్యోగ నియామకాల్లో కొంత వెయిటేజ్ ఇవ్వడానికి ప్రభుత్వానికి చట్ట పరంగా, న్యాయ పరంగా ఏమైనా అవరోధాలు ఉంటాయా, వాటిని అధిగమించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటే బాగుంటుందా, ఒకవేళ చర్యలు తీసుకోవాలంటే ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది ప్రభుత్వం ఆలోచించాలని సూచిస్తున్నాను. ప్రతి పాఠశాలకు లైబ్రరీ సౌకర్యం కల్పించాలి, ఇప్పుడు కొన్ని సౌకర్యాలు ఉన్నాయి కానీ ఈరోజు కొత్త కొత్త సిస్టమ్స్ వచ్చాయి కాబట్టి, ఇంకా మెరుగు పరచాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థను అరికట్టడానికి ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కార్పొరేట్ విద్యా వ్యవస్థల్లోని అడ్మిషన్ల సిస్టమ్‌ను విద్యా శాఖ ద్వారా సూపర్‌వైజ్ చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఎందుకంటే ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు, ఎమ్‌బిఏ, ఎమ్‌సిఏ అన్ని కాలేజీలకు ఎమ్‌సెట్ తదితర పద్ధతుల ద్వారా అడ్మిషన్లను కంట్రోల్ చేస్తున్నాము. కానీ, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఇష్టం వచ్చినట్లు డొనేషన్లు తీసుకుని అడ్మిషన్లు ఇస్తున్నారు కాబట్టి, ఆ అడ్మిషన్లను నియంత్రణ చేయడానికి ఏ విధమైన అవకాశాలు ఉంటాయో పరిశీలించాల్సిన అవసరం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఫీజుల రేట్ల మీద ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఇంతకు ముందు సోదరులందరు చెప్పినట్లు సుప్రీం కోర్టు తీర్పును అడ్డం పెట్టుకుని ఒక్కొక్క స్కూల్లో, కాలేజీలో ఇష్టం వచ్చినట్లు లక్షల రూపాయల ఫీజులు ఉన్నాయి. కానీ, సుప్రీం కోర్టు తీర్పును అధిగమించడానికి మనం అనేక ప్రత్యామ్నాయ సాధనాలను వెగ్గి తద్వారా వారిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలి. కాబట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అసెంబ్లీలో పెట్టి వివిధ కాలేజీలకు గ్రేడులు పెట్టిన విధంగా మనం కూడా కాలేజీల సిబ్బంది, సౌకర్యాలను, స్టాండర్డ్స్‌ను దృష్టిలో పెట్టుకుని A,B,C,D అని నాలుగు గ్రూపులుగా తీసుకుని ఫీజుల నియంత్రణ చట్టం క్రింద ఫీజుల రేట్లను నిర్ధారించినట్లైతే ఖచ్చితంగా పాఠశాల వ్యవస్థలో సమూలమైన మార్పు వచ్చి అడ్డగోలుగా బ్రాంచ్‌లు ఓపెన్ చేసే సిస్టమ్ పోతుందని తెలియజేస్తున్నాను. వారి యొక్క లాభాలను కంట్రోల్ చేసి ప్రజలను దోపిడి చేసే విధానాలను నియంత్రించగలిగితే అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు తగ్గుతాయి. పరోక్షంగా ప్రభుత్వం పాఠశాలల సంఖ్య పెరగడానికి అవకాశం ఉంటుంది.

**5.20 సా.** అధ్యక్షా, టీచర్ల నియామకం, ఫీజుల నియంత్రణ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో వారిని కంట్రోలు చేసినట్లైతే తప్పని సరిగా విద్యపై వారి దోపిడీ ఆగిపోతుంది. విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. ఒకే యాజమాన్యం కింద పాఠశాలలు, కళాశాలలు విచ్చల విడిగా తెరిచే విధానం ఆగిపోతుంది. వీటి వల్ల ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి అవకాశం ఉంటుంది. విద్య, వైద్యం ప్రజలకు రాజ్యాంగ పర హక్కులు. ఈ విషయాలు చేయడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కానీ, విద్యను కార్పొరేట్ వారు లాక్కుని వెళుతున్నారు. దానిని అరికట్టడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియమ్‌ను ప్రవేశ పెడితే, పాఠశాలల్లోని టీచర్లకు ఓరియంటేషన్ క్లాసులు పెడితే బాగుంటుంది. ప్రతి సంవత్సరం టీచర్లకు సెలవుల్లో ఓరియంటేషన్ క్లాసులు పెట్టి, విద్యార్థుల్లో వర్క్ కల్చర్‌ను పెంచడం, సైన్స్‌పై జిజ్ఞాసను పెంచడం, మహాత్ముల జీవిత చరిత్రలను చదివించడం వంటి కార్యక్రమాలను చేపడుతూ, విద్యార్థుల లోపల నిద్రాణంగా,

నిగూఢంగా నిభిడీకృతమైన శక్తియుక్తులకు పదును పెట్టి ఈ సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా, వారి సర్వ శక్తులను బయటకు తీసుకు వచ్చే విధంగా మరియు దేశభక్తి, జాతీయత, సంస్కృతి, జాతి రూపంలో నర నరాల్లో ప్రవహించే విధంగా టీచర్లు కృషి చేయాలి. విద్యార్థుల్లో కూడా మార్పు తీసుకు వస్తే విద్య సమూలంగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు లీవ్ పెట్టి వెళ్లి మోడల్ స్కూళ్లలో పని చేస్తున్నారు. ఈ విధంగా మోడల్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకి సంబంధించిన పిఆర్‌సి, సర్వీసు రూల్స్‌ను ప్రభుత్వం చేపట్టాలి. మోడల్ స్కూళ్లల్లో వారికి పర్మినెంట్ కావడం లేదు. వీరి పరిస్థితి డోలాయమానంగా ఉన్నది. ఈ ఉపాధ్యాయులు మరల ప్రభుత్వ పాఠశాలలకు వచ్చినట్లైతే మోడల్ స్కూల్స్‌లో స్టాండర్డ్స్ దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక వీరికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం ఒక ప్రకటన చేసి జీ.ఓ. ఇస్తే ఉపయోగ పడుతుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ విద్యను దోపిడీ చేస్తున్నాయి. కొన్ని నియమాలను అప్లై చేసి ప్రైవేటు, కార్పొరేట్ విద్యను అరికట్టే విధంగా చేసి, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పెంచి ప్రోత్సహించడం, అక్కడ ఇంగ్లీషు మీడియమ్ పెట్టడమూ అనే అంశాన్ని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పెద్ద ఎత్తున ఖాళీగా ఉన్న జూనియర్ కాలేజీ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలి. ఇంటర్మీడియట్‌లో హెల్త్, అగ్రికల్చర్ మొదలైన వొకేషనల్ వృత్తి విద్యని చాలా మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. కానీ ఈ వొకేషనల్ కోర్సులు చదివిన విద్యార్థులకు ఎక్కడా ఉద్యోగాలు రావడం లేదు. నియామకాలు చేసుకునే వారు పాలిటెక్నిక్ డిప్లొమా, ఐటిఐ చేసిన వారే కావాలంటున్నారు. కానీ, ఇంటర్మీడియట్‌లో వొకేషనల్ కోర్సులు చేసిన వీరిని మాత్రం తీసుకోవడం లేదు. కనుక ఈ విషయాలపై ప్రభుత్వం రివ్యూ చేసి వృత్తి విద్యా కోర్సులు చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించేట్లు, ఆ విద్యను ప్రోత్సహించేట్టు చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వ విధానం ప్రకారం ప్రతి మండలానికి ఒక మండలాఫీసు, ఒక పోస్టాఫీసు, ఒక ఆసుపత్రి, పోలీస్ స్టేషన్ ఉండాలి. కానీ, కొన్ని మండలాల్లో జూనియర్ కాలేజీలు లేవు. కనుకమండలానికి ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి నియోజక వర్గానికి ఐటిఐని ఏర్పాటు చేసి, వాటిల్లో పాత కోర్సులే కాకుండా, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఐటి, టెక్నాలజీ, సైన్స్ రంగాల్లో నూతనంగా వస్తున్న కోర్సులను చేరిస్తే రూరల్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది. డివిజన్‌కి ఒక పాలిటెక్నిక్ కాలేజీ, జిల్లాకి ఒక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఏప్రిల్ మాసంలోగా చెల్లిస్తామని, ఆ తరువాత నెల నెలా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని తెలిపినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. ఫీజులు భారమయ్యాయని చాలా మందికి అపోహలున్నాయి. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్ పెట్టిన తరువాత, గుడిసెలో పుట్టిన వాళ్లు కూడా విదేశాల్లో ఇంజనీర్లు, డాక్టర్లు అవుతున్నారు. కనుక అప్పుడు వారి తల్లితండ్రులకు ఇక్కడ రేషన్ కార్డు, పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, అవసరం ఉండదు. కనుక వారందరూ స్వయం సమృద్ధిగా మన ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా యువతీ, యువకులందరూ తమ కాళ్లపై తామే నిలబడ గలుగుతారు. కనుక విద్యపై పెట్టే ప్రతి పైసా ఉత్పాదకమే, పెట్టుబడే. కనుక ఎటువంటి చిన్న లోపాలున్నా సరిదిద్ది, ప్రజా ధనం దుర్వినియోగం అవకుండా చేస్తూ, అన్యాయం, అవకతవకలున్నా వాటిని సరిచేసి ఈ స్కీమును మరింత పటిష్టం చేస్తే ప్రజలకు మరింత ఉపయోగపడుతుంది. కనుక సాంకేతిక విద్యను ప్రజలకు మరింత చేరువగా తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. కొన్ని ప్రైవేటు కాలేజీలు సిక్ కావడంతో కాలేజీలను నడుపలేమని అంటున్నారు. కావున, ఆ కాలేజీలను ప్రభుత్వం బార్గెయిన్ చేసి అక్కడ రెసిడెన్షియల్ పాఠశాలలు, రెసిడెన్షియల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, వేటిని పెట్టడానికి వీలౌతుందో ఆలోచన చేసి సిక్ అయిన కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోకి తీసుకోవాలి. ముఖ్య మంత్రి గారు పాఠశాల విద్యను రెసిడెన్షియల్ విద్యగా చేస్తామని అన్నారు. మైనారిటీ వర్గాల వారికి 70 స్కూళ్లు పెట్టి మంచి పని చేశారు. ఇటువంటి స్కూళ్లను సోషియల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ వంటి రెసిడెన్షియల్ పాఠశాలలను జనాభా ప్రాతిపదికన పెంచవలసిన అవసరం ఉన్నదని, రెసిడెన్షియల్ పాఠశాలలను డిగ్రీ వరకు అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్య మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, పిల్లలు ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ వరకు చదివి మధ్యలో ఆపివేయకుండా ఉండేందుకు వీలుంటుంది. అదే విధంగా సివిల్స్, గ్రూప్స్‌కి సన్నద్ధులయ్యి మంచి పరిజ్ఞానంతో చదువు పూర్తి చేసుకుని బయటకు వెళ్లి తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. రెసిడెన్షియల్ పాఠశాలల సిస్టమ్ అన్ని వర్గాల వారికి, వేరు వేరుగా ఉండకుండా కామన్‌గా ఉండాలని కొందరు సభ్యులు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం బిసి వెల్ఫేర్, ఎస్‌సి, ఎస్‌టి, వారికి రకరకాలుగా నిధులు ఇస్తారు. కనుక ఏ వర్గానికి ఆ వర్గానికి ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టాలి. గతంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో మేము ఉండే వాళ్లము. మంచి స్కూళ్లు, విద్య లేదని 1980వ దశకంలో, రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టమని పెద్ద

سرکاری اسکولوں میں furniture اور دیگر سہولتوں کی کمی ہے جس کو پورا کیا جائے۔ بی ایڈ کورس کے تعلق سے ایک سال کا کورس رکھنے کے لئے طلباء مسلسل مطالبہ کر رہے ہیں۔ حکومت سے گزارش ہے کہ اس سلسلہ میں جو قانون منظور کیا گیا ہے اس کو واپس لینے کے لئے مرکزی حکومت سے نمائندگی کی جائے۔ سرکاری جونیر کالجس، سرکاری ڈگری کالجس میں تدریسی اور غیر تدریسی عملہ کی کمی ہے۔ کئی جونیر اور ڈگری کالجس کرایہ کی عمارتوں میں چلائے جا رہے ہیں اور ان کو تمام سہولتوں سے محروم رکھا گیا ہے۔ اسپیکر صاحب! میں آپ سے یہ کہتے ہوئے خوشی محسوس کر رہا ہوں کہ 2018 میں ہمارے پاس عثمانیہ یونیورسٹی کی صد سالہ تقاریب ہونے جا رہی ہے کیونکہ عثمانیہ یونیورسٹی کو قائم ہوئے 2018 میں 100 سال کا عرصہ ہو رہا ہے۔ ریاستی حکومت سے ہمارا مطالبہ ہے کہ اس کے اچھے تقاریب منعقد کرے اور اس کی تیاریوں کا فوری آغاز کرے۔ عثمانیہ یونیورسٹی سے تعلیم یافتہ، قابل، اعلیٰ مقام پر فائز لوگوں کو اس تقریب میں مدعو کرے اور ان کو تہنیت پیش کرے۔ عنقریب ہمارے وائس چانسلر کا تقرر ہونے والا ہے۔ ریاست کی دس یونیورسٹیز میں کم از کم دو یونیورسٹیز کے وائس چانسلرس کو مسلمانوں میں سے مقرر کیا جائے تو بہتر ہوگا۔ اسکولس اور کالجس میں part time اور Contract بنیاد پر اساتذہ کی خدمات لی جا رہی ہیں، یہ ٹھیک نہیں ہے، مستقل طور پر Lecturers اور Teachers کا تقرر ہونا بے حد ضروری ہے۔ گزشتہ دو دہوں میں پیشہ وارانہ کالجس اور Engineering colleges، فارمیسی، MBA and MCA colleges کو کھولا گیا، اسی وقت کئی ڈگری کالجس میں B.A., B.Com. and B.Sc. courses کے کالجس کو بند کر دیا گیا۔ ابھی حال ہی میں پیشہ وارانہ کورس کے کالجس میں طلباء کی تعداد میں کمی کی وجہ سے ان کالجس کو بند کرنا پڑا۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں کہ تمام سرکاری مدارس میں جو بنیادی سہولتیں فراہم ہوتی ہیں، ان سہولتوں سے مدارس محروم ہیں۔ یہاں پر سہولتیں نہ ہونے کی وجہ سے طلباء کی تعداد گھٹتی جا رہی ہے۔ نہ تو پانی کا انتظام ہے، نہ toilets کا انتظام ہے، نہ furniture ہے، نہ light ہے، کسی قسم کی سہولت سرکاری مدارس میں ہم کو نظر نہیں آتی ہے۔ حکومت کا کام ہے کہ ریاست تلنگانہ میں تعلیمی شعور میں اضافہ کرنے کے لئے اقدامات کرے اور خصوصی دلچسپی لے کر جو بجٹ خرچ کرتے ہیں، اس بجٹ کے ذریعہ ان تمام مدارس کو ترقی دے تاکہ یہاں کے بچوں کے تعلیمی رجحان میں اضافہ ہو سکے۔ کیرالا کے ماڈل کے طور پر ہم کو کام کرنا چاہئے۔ پورے ملک میں نمبر 1 جو آتا ہے وہ ریاست کیرالا ہے جہاں کے عوام میں تعلیمی رجحان سب سے زیادہ ہے۔ اسی انداز پر کام کرتے ہوئے تعلیمی معیار کو بہتر بنانا حکومت کی ذمہ داری ہے۔ میں امید کرتا ہوں کہ حکومت ان مسائل پر غور کر کے اس پر فیصلے لے گی اور اس کا جواب دے گی۔ شکریہ۔

**5.40 సా.** శ్రీ పాయం వెంకటేశ్వర్లుః అధ్యక్ష, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానంపై సభలో చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు ఉపముఖ్య మంత్రి మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు అయిన గౌరవనీయులు శ్రీ కడియం శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యా విధానంలో ఉన్న లోపాలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని కూడా వాస్తవ రూపంలో వారు ఇచ్చినటువంటి పుస్తకంలో తెలియ జేసినందుకు, వారికి ప్రత్యేక ధన్యవాదాలు. వాస్తవాలు పరిశీలిస్తే విద్యా శాఖలో ఈ సమస్యలు అన్నీ కూడా ఈ రోజు వచ్చినవి కావు. ఈ సమస్యలు అనేక సంవత్సరాల నుంచి ఆ క్రమంలో వస్తున్న పరిస్థితుల వల్ల ఏర్పడ్డాయి. విద్యా విధానంలో ఉన్నటువంటి లోపాల గురించి మొన్న గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు చెప్పారు.

ఎడ్యుకేషన్ డిమాండ్ పైన మాట్లాడుతూ 28 వ తేదీన సభలో చెప్పారు. వాస్తవంగా విద్యా శాఖ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లు, సమస్యల గురించి ఉప ముఖ్య మంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది గౌరవ సభ్యులు చక్కటి సలహాలు సూచనలు ఇస్తూ, విద్యా విధానంలో ఉన్నటువంటి లోటుపాట్లన్నింటిని కూడా చాలా చక్కగా సభకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భారతదేశంలో ఉన్నటువంటి అక్షరాస్యత రేటును చూస్తే దేశవ్యాప్తంగా 73 శాతం ఉంటే, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత రేటు 66.54 శాతం ఉంది.

పాఠశాల చదువులో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ అని మూడు విభాగాలు చోటు చేసుకున్నాయి. పాఠశాల విద్యలో చూసినప్పుడు, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 28 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ప్రమాదం ముంచుకొచ్చే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థల మరియు కార్పొరేట్ విద్యా సంస్థల పోటీని తట్టుకోలేక గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా దెబ్బతింటున్న పరిస్థితి ఈ కోణంలో కనబడుతోంది. ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అవుతున్నారంటే అనేక కారణాలు ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన మండల విద్యా శాఖ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారి, డిప్యూటి ఇ.ఒ.ల పోస్టులు అన్నీ కూడా గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉంటున్నాయి. దీనిపైన ఎలాంటి మానిటరింగ్ వ్యవస్థ గాని పర్యవేక్షణ వ్యవస్థ గాని లేదు. ప్రభుత్వ విద్య సమస్యల సుడిగుండంలో ఉంది. దాని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. 46 శాతం పిల్లలకు తమ తరగతికి చెందిన పాఠాలే చదవడం రాదు. ఉపాధ్యాయులకు సంబంధించి ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలు కూడా ఇదే పరిస్థితిలో మన రాష్ట్రంలో ఉన్నాయి. అక్కడ కూడా సరైనటువంటి ఫ్యాకల్టీ లేదు. యూనివర్సిటీలకు సంబంధించి సరేసరి. గౌరవ సభ్యులు చెప్పినట్టు విద్యా శాఖలో అన్నీ సమస్యలే కనబడుతున్నాయి. విద్యా శాఖకు వివిధ పథకాల క్రింద ప్రతి సంవత్సరం బడ్జెట్ లో రూ.10,000 కోట్లకు పైగా నిధులు ఖర్చు పెడుతున్నాము. లక్షలు వెచ్చిస్తున్నా లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నా సర్కారు విద్య సంక్షోభంలో ప్రయాణిస్తోంది. దీనికి కారణం, వాటిని అధిగమించే క్రమంలో పర్యవేక్షణ గాని, మానిటరింగ్ కాని లేకపోవడం. జవాబుదారీ తనం లేకపోవడం. ప్రైవేట్ విద్యా విధానం, కార్పొరేట్ విద్యా విధానం ముందుకు రావడం. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రభుత్వ విద్య నిలదొక్కుకోవాలంటే ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే

2011-2012 విద్యా సంవత్సరం నుంచి ఈ రోజు వరకు, అంటే గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి విద్యార్థుల శాతం తగ్గిపోతోంది. 2011-12 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల 76 వేల 652 మంది విద్యార్థులు ఉంటే అది ఈ రోజు 27 లక్షల 92 వేల 514 మందికి పడిపోయిందంటే దానికి వెయ్యి కారణాలు.

పిల్లలు ఉండి టీచర్లు ఉన్న చోట కూడా సరైనటువంటి విద్యా బోధన కరువైంది. ప్రైవేట్ విద్యా సంస్థల్లో చూస్తే అక్కడ బాత్‌రూమ్స్ శుభ్రం చేయడానికి, పాఠశాల శుభ్రం చేయడానికి స్వీపర్లు ఉంటారు. పాఠశాల పర్యవేక్షణ కోసం నైట్ వాచ్‌మెన్‌లు ఉంటారు. అన్ని వసతులు ఉంటాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వసతులన్నీ కొరవడ్డాయి. తల్లిదండ్రులల్లో కూడా వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనే ఆలోచన రోజురోజుకు తగ్గిపోతోంది. దీనికి కారణం ప్రభుత్వ పాఠశాలల్లో సరైన విద్యా బోధన లేకపోవడం. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల కమిట్‌మెంట్ కూడా సరిగ్గా లేకపోవడం. ఇవన్నీ కూడా కారణాలు.

డ్రాప్ ఔట్స్ ప్రతి సంవత్సరం ఒకటో తరగతిలో చేరిన వారు పదవ తరగతికి వచ్చే సరికి 38.21 శాతం విద్యార్థులు పాఠశాల మానేస్తున్నారు. 38.21 శాతం విద్యార్థుల్లో ఎస్.సి.ల్లో 40.32 శాతం ఎస్.టి. ల్లో 62.81 శాతం విద్యార్థులు ఉంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలల పైన ప్రభుత్వ విద్య పైన నమ్మకం కోల్పోవడం. నిరంతర పర్యవేక్షణా లోపమే దీనికి కారణం. రాష్ట్రంలో పాఠశాలలు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని పర్యవేక్షించడానికి 462 మండల విద్యా అధికారి పోస్టులు ఉండగా. వాటిలో 420 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉప విద్యాధికారి పోస్టులు 67 ఉంటే అందులోను 59 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల పర్యవేక్షణకు ప్రస్తుతం ఉన్నది కేవలం 50 మంది మాత్రమే. పర్యవేక్షించే వారు లేక క్షేత్ర స్థాయిలో విద్యా వ్యవస్థ ఇవాళ పూర్తిగా గాడి తప్పింది. చిన్నాభిన్నమై పోయింది. ప్రభుత్వ విద్య అనేది పేద వారికి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు, అందని ద్రాక్ష లాగా మారింది. కొత్తగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రంలో, మన ముఖ్య మంత్రి గారు, ఉప ముఖ్య మంత్రి గారు కూడా విద్యా విధానంపైన ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు వెళుతున్నారు. ఈ విషయాల మీద ప్రక్షాళన చేసి, విద్య యొక్క నాణ్యతా ప్రమాణాలు పెంచి, నమ్మకం కలిగించే దిశగా ముందుకు వెళ్లాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పాఠశాలలు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉంది. కాని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం లేకపోవడం వలన మారుతున్న సమాజంలో గ్రామీణ ప్రాంతాల్లో గానీ, పట్టణ ప్రాంతాల్లో గానీ, కూలి చేసుకునే వారు కూడా వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో, ఇంగ్లీష్ మీడియంలో చదివించాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఎల్.కె.జి., యు.కె.జి. ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం తప్పనిసరిగా ప్రారంభించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టే ప్రయత్నం చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచి విద్యార్థుల శాతం పెంచేలా చర్యలు తీసుకొనే ఆలోచన చేయాలి.

**5.50 సా.** విద్యావ్యవస్థలో అనేక రకాలున్నాయి. పాఠశాల విద్యతోపాటు కళాశాల విద్య, టెక్నికల్ విద్య, విశ్వ విద్యాలయాలు మొదలైనవి ఉన్నాయి. క్షేత్ర స్థాయి నుండి దశల వారీగా రకరకాల విద్యా విభాగాలున్నప్పటికీ వాటిలో ఎన్ని సమస్యలున్నాయనేది రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదు. ఆ సమస్యలు క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు, పోస్టుల ఖాళీల విషయంలో, బోధనా విషయంలో, పోస్టుల భర్తీకి సంబంధించి, జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్రప్రభుత్వానికి సమగ్రమైన ఆలోచన విధానం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ క్రమంలో చూసినప్పుడు విశ్వ విద్యాలయాలలో వైస్ ఛాన్సలర్‌ల నియామకంలో, ప్రొఫెసర్ల నియామకంలో చూస్తే సగానికి పైగా ఖాళీలున్న పరిస్థితి. విశ్వ విద్యాలయాలలో పూర్తి స్థాయిలో విద్యాప్రమాణాలు పడిపోయిన పరిస్థితి ఏర్పడింది. విద్యా ప్రమాణాలు పక్కదారి పట్టాయి.

భారతదేశంలో గర్వించదగ్గ గొప్ప మేధావులను తయారు చేసిన విశ్వ విద్యాలయాలలో కొరతలు ఉండడం వల్ల అధిగమించలేకపోతున్నామని గుర్తు చేస్తున్నాను. ఈ రోజు కనీస మౌలిక సదుపాయాలు సరిగా లేవు. మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులో కూడా చెప్పారు. కళాశాలల్లో మంచినీటికి సంబంధించి 6074 స్కూల్సులో మంచినీరు లేనటువంటి పరిస్థితి ఉంది. విద్యుచ్ఛక్తికి సంబంధించి 2415 స్కూల్సులో విద్యుచ్ఛక్తి లేదు. ప్రహరీ గోడలు కూడా లేనటు వంటి పాఠశాలలు 10,203 ఉన్నాయి.

ప్రభుత్వం కూడా సన్నబియ్యంతో చక్కటి మంచి భోజనం పెడుతూ ఉన్నారు. కాని రాష్ట్రంలో 25,966 పాఠశాలలు ఉంటే వంట శాలలు లేనటువంటి పాఠశాలలు 11,206 ఉన్నాయి. వంట శాలలు లేకుండా మధ్యాహ్న భోజనం ఏరకంగా చేస్తారో రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. వంటశాలల ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పాఠశాలల్లో 11937 స్కూల్సులో ఆటస్థలాలు లేవు.

పిల్లలు ఆడుకోవడానికి అనువైన పరిస్థితులు లేవు. టాయిలెట్సు లేవు. టాయిలెట్సు ఉన్న పాఠశాలల్లో స్కావెంజర్స్ లేకవాటి నిర్వహణ సరిగా లేక పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ పాఠశాలలు దుర్గంధ కూపాలుగా ఉన్నాయి. వీటి విషయాలలో హైస్కూలు లెవెల్ చూసినా పాఠశాలల లెవెల్‌లో తప్పనిసరిగా వాచ్‌మెన్ ఉండాలి. కోట్ల రూపాయలతో బిల్డింగ్సు కడుతున్నాము, ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుంది, వాటికి రాత్రి పూట వాచ్‌మెన్ ,అటెండర్, స్వీపర్, స్కావెంజర్ నియామకం విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వం పర్మినెంట్‌గా భర్తీ చేస్తారా, కాంట్రాక్టు విధానంలో భర్తీ చేస్తారా, అవుటు సోర్సింగ్‌లో భర్తీ చేస్తారా అనే విషయాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

పాఠశాలలకు ఇచ్చే నిర్వహణ గ్రాంటును పెంచే ఆలోచన చేయండి. చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు పాఠశాలల లెవెల్‌లోనే పరిష్కారం అవుతాయి. వాటిని పెంచే విషయమై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. చాలా పాఠశాలల్లో , కళాశాలల్లో ల్యాబ్స్ లేవు. గ్రంథాలయాలు లేవు. ల్యాబ్స్ విషయంలో, గ్రంథాలయాల విషయంలో త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. క్షేత్ర స్థాయిలోని పాఠశాలల్లో కూడా నామ మాత్రంగా స్కూల్‌మేనేజ్‌మెంట్ కమిటీలు వేస్తూ ఉన్నారు. వాటి మీద పర్యవేక్షణ కూడా కొరవడింది. గౌరవ మంత్రిగారు ఆ విషయంలో కూడా కమిటీలు వేయడమే కాకుండా పిల్లలు మానివేస్తే, మానివేసిన పిల్లలను ఏరకంగా బడికి తీసుకురావాలో, అక్కడ ఎమ్ఇఒలు కోఆర్డినేట్ చేస్తారా, హెచ్ఎమ్‌గారు కోఆర్డినేట్‌చేస్తారా ఎవరు చేస్తారు? దానిని లింకప్ చేసి ఆ తల్లి దండ్రులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ డ్రాపవుట్సు శాతాన్ని తగ్గించవచ్చు. దాని గురించి ఆలోచన చేయమని కోరుతున్నాను.

పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్, టెక్నికల్, విశ్వవిద్యాలయాలలో అనేక సమస్యలు, సవాళ్లున్న పరిస్థితి ఏర్పడింది. దానికి తగ్గట్టుగా విద్యావ్యవస్థలోని లోపాలను సరిచేసే సంస్కరణలతో కూడినటువంటి పకడ్బందీ నిర్ణయాలతో కూడిన నూతన విద్యావిధానం ప్రభుత్వం తీసుకురావడం కోసం, ఆ వైపుగా ప్రభుత్వం విద్యపై నమ్మకం కోల్పోయిన ప్రజలకు, నమ్మకం నిలబెట్టడం కోసం, వారికి విశ్వాసం కల్పించడం కోసం పటిష్టమైన చర్యలు తీసుకునే వైపు రాష్ట్రప్రభుత్వం గౌరవ మంత్రిగారు ఆ వైపు ఆలోచన చేసి, బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించాలని, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేను కోరుతున్నాను. విద్యా విధానంపై మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి నా వైపు నుండి వైఎస్ఆర్‌పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈ రోజు విద్యావిధానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. ప్రభుత్వం చాలా పకడ్బందీగా విద్యావిధానాన్ని మెరుగుపరచాలని ఆలోచన చేయడం మంచి పరిణామము. రాష్ట్రానికి అనువైన విద్యా విధానం రూపొందించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి సిపిఎమ్ పార్టీ తరపున సమర్థిస్తున్నాము. అందుకు అవసరమైన కొన్ని సూచనలు ప్రభుత్వం దృష్టికి మీ ద్వారా తెలియ చేస్తాను.

ప్రాథమిక విద్యకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ భాగం చదువులో నాణ్యత కొరవడింది. సగం మందికి పైగా విద్యార్థులు కనీస అర్హత, సామర్థ్యం లేకపోవడం, చదవడం, వ్రాయడం రాని పరిస్థితి కనపడుతుందని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. కారణమేమిటంటే టీచర్సు ఒకరిద్దరు మాత్రమే ఉండడం వల్ల అరకొర విద్య బోధన చేయడం జరుగుతుంది . ఉన్నత పాఠశాలల్లో సబ్జక్టు టీచర్సు లేరు. కొన్ని చోట్ల హెడ్‌మాస్టర్సే ఎమ్ఇఒలుగా ఉండడం జరుగుతుంది. ప్రాథమిక పాఠశాలల్లో ఐదు క్లాసులుంటే ఐదుగురు టీచర్సు ఉండాలి. పాఠశాలల్లో తగిన వసతులు ఉండాలి. పిల్లలు పాఠశాలకు రావడానికి రవాణా సౌకర్యం ఉండాలి. రెండు మూడు కిలోమీటర్లు దూరమున్న పిల్లలకు రవాణా సౌకర్యం కల్పిస్తే ఎక్కువ మంది పిల్లలు స్కూలుకు రావడానికి సుముఖంగా ఉంటారు. ఆ విధంగా చేస్తే స్కూలుకు వచ్చే పిల్లల సంఖ్య మెరుగుపడుతుంది. ఇంగ్లీషు మీడియంలో నర్సరీ, ఎల్‌కెజీ, యుకేజి వ్యవస్థ ఉంది. మన రాష్ట్ర జనాభాలో 3, 4, 5 సంవత్సరాల వయస్సున్న పిల్లలు 18 లక్షలుగా ఉన్నట్లు విద్యాశాఖ గణాంకాల ద్వారా తెలుస్తుంది. ఇందులో మూడు లక్షల మంది ప్రయివేటు నర్సరీ, ఎల్‌కెజి, యుకెజీల పాఠశాలల్లో చదువుతున్నారు. మిగిలిన వారు ఖాళీగా ఉన్నారు. 3,4,5 సంవత్సరాల పిల్లల్లో శారీరక, భౌతిక ఎదుగుదల వేగంగా ఉంటుంది. ఈ సమయంలో విలువైన వయస్సు వృథాగా పోతుంది. ఆ లోపం జీవితాంతం కొనసాగుతుంది. అభివృద్ధి చెందిన దేశాలలో మూడవ ఏట నుండే బడిలో చేర్పిస్తున్నారు. మన రాష్ట్రతల్లిదండ్రుల కోరిక కూడా అదే. కాని ఆ అవకాశం కల్పించడం లేదు. కేరళ లాంటి రాష్ట్రంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత ఉంది. అక్కడ ప్రభుత్వం దానికి అన్ని విధాలుగా తోడ్పడుతున్నారు. నేను మొన్ననే కేరళవెళ్లి వచ్చాను. 97 శాతం గిరిజన ప్రాంతం, 97 శాతం అక్షరాస్యత కలిగి ఉంది. భారతదేశంలో అత్యంత మారుమూల ప్రాంతంలోని కొండ ప్రాంతాలలో 97 శాతం అక్షరాస్యత ఉంది. మన రాష్ట్రంలోని సర్కారు బడులలో నర్సరీ, కేజీ క్లాసులు లేకపోవడం ఇబ్బంది కలుగుతుంది. వల్ల ప్రయివేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రయివేటు

పాఠశాలలలో ఫీజుల బెడద ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ టీచర్ ట్రెయినింగ్ లేకపోవడం . మూడవ ఏట నుండే బడిలో పిల్లలను చేర్పించేలా ప్రభుత్వం అవకాశాలు కల్పించాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజీ క్లాసులు పెట్టాలి. పది మంది పిల్లలకు ఒక ప్రైమరీ టీచర్‌ను పెట్టాలి. స్కూల్‌కు ఒక ఆయాను నియమించాలి. కేజీ పిల్లలకు అవసరమైన వసతి, ఆట వస్తువులు కల్పించాలి. బొమ్మలు, బొమ్మల పుస్తకాలు, ఆహారం, మంచినీటి సదుపాయం, టాయిలెట్సు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి పాఠశాలల్లోని నూటికి అర్ధ శాతం పదవ తరగతి పాస్ అయి ఇంటర్‌లో చేరలేకపోతున్నారు. కారణాలు ఏమిటంటే ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో సరైన ఫ్యాకల్టీ లెక్చరర్స్ లేకపోవడం, ఇంగ్లీషు మీడియమ్ లేకపోవడం, ప్రయివేటు కాలేజీలలో ఫీజులు భరించలేకపోవడం, కాలేజీలు దూరాభారం వల్ల హాస్టల్సులో ఉండవలసి రావడం, అమ్మాయిలకు అభద్రతా భావం ఉండడం వల్ల పదవ తరగతి పాసైన వారికి హైస్కూలులోనే ఇంటర్ పూర్తి చేసే అవకాశం కల్పించాలి. అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్సులో ఇంటర్మీడియట్ క్లాసులు పెట్టాలి. అర్హత కలిగిన హైస్కూల్ టీచర్సుకు జూనియర్ లెక్చరర్స్‌గా ప్రమోషన్ ఇవ్వాలి.

**6.00 సా.** అర్హత గల హైస్కూల్ టీచర్లకు జూనియర్ లెక్చరర్స్‌గా ప్రమోషన్లు ఇవ్వాలి. హైస్కూళ్లను ఇంటర్ క్లాసులతో అప్‌గ్రేడ్ చేయడం వలన అవసరమయ్యే వసతి, లేబరేటరీ తదితర సదుపాయాలు కల్పించాలి. పాఠశాల విద్యా శాఖ లెక్కల ప్రకారం బడిపిల్లలు మొత్తం 60.63 లక్షలు అధ్యక్షా. ప్రభుత్వ పాఠశాలల్లో 27.92 లక్షలు ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 32.71 లక్షల మంది ఉన్నారు. 54 శాతం అంటే సగానికి పైగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న వారిలో 2.24 లక్షల మంది తెలుగు మీడియం కాగా 2.83 లక్షల మంది ఇంగ్లీష్‌మీడియం చదువుతున్నారు. తెలుగు అధికార భాష అయినప్పటికీ పాఠశాలల్లో మైనర్ భాషగా మారిపోతుంది. ఇంగ్లీష్‌మీడియం చదివితేనే ఉద్యోగాలు వస్తాయనే ఆకాంక్ష, ధనికుల పిల్లలు ప్రైవేటు స్కూళ్లలోనే ఉండటం, ప్రభుత్వం పాఠశాలల్లో లేకపోవటం, ప్రభుత్వ పరంగా తెలుగు మీడియకు మద్దతు లేకపోవడం వంటివి అందుకు కారణాలు అధ్యక్షా. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్‌మీడియాలు పెట్టాలి. ఇంగ్లీష్‌మాత్రమే ఉన్న స్కూళ్లలో తెలుగు నేర్పించడం, ఇంగ్లీష్ బోధనకు ప్రత్యేక టీచర్లను నియమించాలి. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో 500 పైగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు వెంటనే అనుమతి ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లోని 28 లక్షల మంది విద్యార్థుల్లో 90 శాతం మంది దళిత, గిరిజన, బీసి కుటుంబాల వారే ఉన్నారు. వారికి బడిలో నేర్పించడం తప్ప ఇంటి దగ్గర సహాయం అంతగా ఉండదు, వీరికి పాఠశాలేతర సమయంలో అదవు కోచింగ్ ఇప్పించాలి. మధ్యాహ్న భోజనంలో పౌష్టిక విలువలు పెంచేందుకు అవసరమైన నిధులు పెంచాలి. కొంత మంది పిల్లలు ఉదయం టిఫిన్ తినకుండానే అరకొర ఆహారం తిని బడికి వస్తుంటారు. వారికి ఉదయం బడికి రాగానే బ్రేక్‌ఫాస్ట్ పెట్టించాలి. లేకపోతే బలహీనం వల్ల విద్యార్జనలోనూ వెనుకబడిపోతారు. పట్టణాల్లో ప్రభుత్వ స్కూళ్లు, రేషనలైజేషన్ పేరున ప్రతి సంవత్సరం కొన్ని వందల పాఠశాలలు మూతబడుతున్నాయి. గిరిజన, దళిత జనావాసాల్లో ముఖ్యంగా గ్రామలలో ఉపాధి కరువై పెద్ద ఎత్తున ప్రజలు పట్టణాలకు వలసలు పోవటం వలన గ్రామీణ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గటానికి ముఖ్యమైన కారణాలు అధ్యక్షా. ప్రభుత్వ సూళ్లు ఎక్కడ ఉన్నాయో తెలియదు, ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు చెల్లించలేకపోతున్నారు. బస్తీ పిల్లల కోసం కొత్తగా స్కూల్స్ పెట్టాలి. పల్లెల్లో ఎన్ని స్కూళ్లు మూతపడుతున్నాయో అంతకన్నా ఎక్కువ స్కూల్స్ పట్టణాల్లో కావాలి. గ్రామాలు, పట్టణాల్లోని పేద పిల్లలకు మరియు వలస కార్మికుల పిల్లలకు, బాలకార్మికులకు రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో అయితే చదువుకోగలరు. పిల్లలకు ఉదయం టిఫిన్స్ మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇచ్చి సాయంత్రం దాకా చదువుకు తోడ్పడే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసి సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో మరో సమస్య బోధనేతర సిబ్బంది లేకపోవటం అధ్యక్షా. గుమాస్తా, అటెండర్ పనులు టీచర్లే చేస్తున్నారు. వాచ్‌మాన్ లేక పాఠశాలలకు రక్షణ లేదు. పాఠశాలలకు గుమాస్తా, అటెండర్, వాచ్‌మన్, స్వీపర్‌లను నియమించాలి. పాఠశాల పని విధానంలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు తగిన తర్ఫీదు యిచ్చి క్రియాశీలకంగా పనిచేయించాలి. పేరెంట్ టీచర్ అసోసియేషన్‌లను కూడా పునరుద్ధరించి యాక్టివ్‌గా పనిచేయించాలి. పది సంవత్సరాల నుండి పాఠశాల పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయకుండా ఖాళీగా ఉంచడం చాలా అన్యాయం. ప్రభుత్వ పాఠశాలల పనివిధానం దెబ్బతినటానికి అదొక ముఖ్య కారణం. ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్ల మధ్య వివాదం ఉంటే ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు చూడాలి, పర్యవేక్షణా యంత్రాంగాన్ని పునరుద్ధరించాలి, ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, వంటషెడ్లు, లేబరేటరీలు, డిజిటల్ క్లాస్

రూమ్స్ వంటి సదుపాయాలు లేకపోవడానికి నిధుల కొరతే ప్రధాన కారణం. బడ్జెట్ కేటాయింపులు తక్కువ వుండటం వలన అందులో అధిక భాగం జీతభత్యాలు, నిర్వహణా ఖర్చులకే సరిపోతుంది. మెరుగైన విద్య కోసం చాలా మంది తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. దానిని అలుసుగా తీసుకుని ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టా రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి సగటున నలభై వేల నుండి నాలుగు లక్షల రూపాయల దాకా స్కూల్ ఫీజులు వసూలు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని అధిక ఫీజులు మన రాష్ట్రంలో, హైదరాబాదులోనే ఉన్నాయి. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణకు ప్రత్యేక చట్టం చేసి పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ విద్యా రంగం కొన ఊపిరిలో ఉంది. ప్రభుత్వ లోపాల కారణంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా రంగం పుట్టగొడుగుల్లా రాష్ట్రమంతా విస్తరించాయి. ఈ పరిస్థితిలో చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువులు మానేస్తున్నారు. ఈ విషయమై ఆలోచన చెయ్యాలి. డిగ్రీ కాలేజీలు 90 శాతం ప్రైవేట్ రంగంలో ఉన్నాయి, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పేరు మీద ప్రభుత్వ కళాశాలకు అందాల్సిన నిధులను ప్రైవేట్ కళాశాలలకు మళ్లిస్తున్నారు. సబ్జెక్టుకు కనీసం ఒక్క ఉపాధ్యాయుడు లేనటువంటి కళాశాలలు చాలా ఉన్నాయి. కేవలం ప్రిన్సిపాల్ మాత్రమే ప్రభుత్వ పరిధిలో వుండి మిగతా లెక్చరర్స్ అంతా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నారు. దీని మూలంగా నాణ్యత దెబ్బతింటుంది. అజమాయిషీ కూడా లేదు. మారుతున్న కాలానుగుణంగా ప్రభుత్వ కళాశాలల్లో ఉద్యోగావకాశాలు పొందే కోర్సులు లేకపోవడం, పరిశోధనాత్మక విద్య లేకపోవడం, ల్యాబ్ సౌకర్యం లేకపోవడం, లైబ్రరీలు లేకపోవడం, వీటికి కావలసిన నాన్‌టీచింగ్ సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరడం లేదు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రభుత్వ కళాశాలల్లో లేవు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించిన కాలేజీలు పూర్తిగా మూలనపడిపోయాయి. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి, ప్రతి మండలానికి ఒక ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలి, ప్రతి మండలానికి ఒక హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈరోజు తెలంగాణ రాష్ట్ర విద్యావిధానం పై చర్చను తీసుకురావడం పట్ల సీపీఐ పార్టీ తరపున స్వాగతం చెబుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్య పట్ల వివక్ష జరిగిన మాట వాస్తవం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 మాసాలు అయ్యింది. కాని ఇప్పటి వరకూ వారు తీసుకున్న చర్యలు ఏమిటి? ఉపాధ్యాయులు, అధ్యాపకుల పోస్టుల భర్తీ విషయమై అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న పోస్టులను భర్తీ చేయడానికి వాళ్లు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలి. గత ప్రభుత్వాలు, విద్యకు బడ్జెట్‌లో 13 శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌లో 10.7 శాతం నిధులు, రెండవ బడ్జెట్‌లో 9.8 శాతం, మూడవ బడ్జెట్‌లో 8.17 శాతం కేటాయించడం జరిగింది. గ్రాడ్యువల్‌గా పర్సెంటేజ్ తగ్గుతూ వచ్చింది. దీని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. కొఠారి కమిటీ సిఫారసు ప్రకారం, ముప్పై శాతం నిధులను విద్యాశాఖకు కేటాయించాలి. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయి. 2011-12లో విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో ముప్పై లక్షల డెబ్బై ఆరు వేల మంది విద్యార్థులుంటే, 2015-16లో రెండు లక్షల ఎనభై మూడు వేల మంది విద్యార్థులు ఉన్నారంటే, డ్రాపవుట్స్ ఏ విధంగా ఉన్నాయో చూడాలి. 2011-12 విద్యా సంవత్సరంలో ప్రైవేట్ స్కూల్స్‌లో ముప్పై లక్షల అరవై నాలుగు వేల మూడు వందల నలభై మూడు మంది ఉంటే, 2015-16 విద్యా సంవత్సరంలో 32 లక్షల 76 వేల 796 మంది విద్యార్థులయ్యారు. ఒక సంవత్సరంలో రెండు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారంటే ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేట్ పాఠశాలలకు తేడా ఏమిటో చూడండి. మౌలిక సదుపాయాల కల్పనలో చాలా పాఠశాలల్లో ఇబ్బందులున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మంచినీళ్లు, త్రాగునీరు, కరెంట్ వంటి సౌకర్యాలు చాలా దారుణంగా ఉన్నాయి. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నా విద్యా ప్రమాణాలు ఎందుకు పెరగడం లేదో ఆలోచించాలి. డీఈఓ, ఎంఈఓ వంటి అధికారులు తక్కువ సంఖ్యలో ఉన్నారు.

**6.10 సా.** వాటన్నింటిని కూడా భర్తీ చేయాలి. అదే విధంగా ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 50 ఉపాధ్యాయ సంఘాలున్నాయి. ఇవన్నీ తెలంగాణ ఉద్యమంలో పుట్టగొడుగుల మాదిరిగా వివిధ సంఘాల పేరుతో ముందుకొచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగులు విధులకు వెళ్లకుండా ఉంటే ప్రభుత్వం ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలో ఆలోచన చేయాలి. మన రాష్ట్రం అక్షరాస్యత శాతంలో దేశంలోనే చివరి స్థానంలో ఉన్నది. దీని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

మన రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 790 ఉన్నాయి. ప్రైవేట్ జూనియర్ కళాశాలలేమో 2203 ఉన్నాయి. మొత్తం కలిపితే 2993 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాదాపుగా 4,552 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఉండగా అందులో దాదాపుగా 3,177 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే మన జూనియర్ కళాశాలల విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో అర్థమవుతున్నది. వీటితోబాటు 306 ఒకేషనల్ లెక్చరర్ పోస్టులు ఉండాల్సింది ఇప్పుడు 578 ఖాళీగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ రకంగా మొత్తం 3,758 పోస్టులు ఖాళీలుంటే 75 శాతం పోస్టులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీలుగా ఉన్నాయి. కాబట్టి వీటిని భర్తీ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా ఉత్తీర్ణత శాతం కూడా తగ్గిపోతున్నది. 2015 సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రిజల్ట్ చూస్తే 43.53% మాత్రమే ఉన్నది. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం రిజల్ట్ చూస్తే 52.12% మాత్రమే ఉన్నది. దీనికి ప్రధాన కారణం మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం మరియు ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయకపోవడం.

రాష్ట్రంలోని 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు బిల్డింగులు లేక హైస్కూళ్లలో, కిరాయి భవనాలలో కళాశాలలను కొనసాగిస్తున్నారు. కాబట్టి వీటికి కూడా ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయాలి. నాబార్డ్, ఆర్ఐడిఎఫ్ నిధులను మంజూరు చేయడానికి కనీసం వీటికి సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలను రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(6)ను ఉపయోగించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. వీటిపై నియంత్రణ ఉండాలి. అదే విధంగా 198 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు దాదాపుగా 1247 పోస్టులు ఖాళీగా ఉన్నాయి, వీటిని వెంటనే భర్తీ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి. 68 ఎయిడెడ్ కళాశాలలు ఉండగా అందులో 1130 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా 52 డిగ్రీ కళాశాలల్లో కనీసం సొంత భవనాలు లేవు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించే పరిస్థితులున్నాయి. కాబట్టి వీటికి ప్రభుత్వం వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలి.

మహిళా విద్యకు సంబంధించి కూడా చాలా దూరదృష్టితో ఆలోచన చేయాలి. మహిళా కళాశాలల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఐటిఐ కళాశాల, ఒక పాలిటెక్నిక్ కళాశాల ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని వృత్తి విద్యా కళాశాలలు 90% ప్రైవేట్ యాజమాన్యాల ఆధ్వర్యంలో ఉన్నాయి. అందులో దాదాపుగా 266 ఇంజనీరింగ్ కళాశాలలు, 147 బీఫార్మసీ, 347 ఎంబీఏ, 49 ఎంసీఏ కళాశాలలు ఉంటే ఇవన్నీ ప్రైవేట్ యాజమాన్యాల కింద నడుస్తున్నాయి. కాబట్టి వీటిని ప్రభుత్వం నడిపించే విధంగా ఆలోచన చేయాలి.

విశ్వ విద్యాలయాల్లోని స్థితిగతులు చాలా దారుణంగా ఉన్నాయి. మొత్తం 11 విశ్వవిద్యాలయాలలో ఇప్పటివరకు 2753 పోస్టులుండగా అందులో 1504 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే 50% పోస్టులు కూడా భర్తీ చేయలేని పరిస్థితి ఉన్నది, వీటిపైన కూడా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీలో 1264 పోస్టులకు గాను 669 ఖాళీలుగా ఉన్నాయి. కాకతీయలో 391కి 209 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జేఎన్‌టీయూలో 409కి 199 ఖాళీలుగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో యూనివర్సిటీలలో విద్యార్థులు పీజీ, పీహెచ్‌డీలు చదువుకునే పరిస్థితి లేదు. అదే విధంగా మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన కళాశాలలు కనీసం డిగ్రీ స్థాయిలో కూడా భవనాలు గానీ మౌలిక సదుపాయాలు గానీ, ఎక్విప్‌మెంట్లు గానీ లేని పరిస్థితుల్లో విశ్వ విద్యాలయాలు నడుస్తున్నాయి. కాబట్టి వీటిపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. రాష్ట్రంలో 11 యూనివర్సిటీలలో పనిచేసే 1300 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్టు బేసిస్ మీద పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేసి వారి సేవలను ఉపయోగించుకోవాలి.

అదే విధంగా గ్రామీణ పాఠశాలలను మూసివేసే పద్ధతులలో ప్రభుత్వం గ్రామపంచాయతీకి ఒక పాఠశాల అనే నినాదంతో ముందుకొస్తున్నది. ఇదే గనుక జరిగితే డ్రాపవుట్స్ పెరిగిపోయే ప్రమాదమున్నది. అదే విధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉండే టీచర్లు, లెక్చరర్లు, ఇతర బోధనేతర సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు, MEO, Dy.MEO పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. మధ్యాహ్న భోజనంతోబాటు ఉదయం పూట పాలు, టిఫిన్, సాయంత్రం పూట స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి మన విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాలి. ప్రైవేట్ విద్యా వ్యవస్థను నియంత్రించి కామన్ విద్యా విధానాన్ని ప్రభుత్వం అమలుచేయాలి. అంగన్‌వాడీ పాఠశాలలను ప్రైమరీ పాఠశాలల కిందకు కన్వర్ట్ చేయాలి. ఉన్నత సాంకేతిక విద్యను ప్రభుత్వమే నిర్వహించాలి.

విశ్వ విద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి. విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలి. ప్రాథమిక పాఠశాలల స్థాయిలో ఉండే కళాశాలలకు ఉన్నత స్థాయి కల్పించాలి. ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో చదువు చెప్పిస్తే ప్రైవేట్ పాఠశాలలకు ధీటైన పాఠశాలలుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు పోవడానికి అవకాశముంటుంది. ప్రధానంగా ఉపాధ్యాయులకు గానీ విద్యార్థులకు గానీ పాఠశాలల్లో హాజరు నమోదు చేయడానికి బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేయాలి.

పాఠశాల విద్యా విధానంలో నర్సరీ నుండి నాలుగో తరగతి వరకు ఒక విధానం, నాలుగో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు ఒక విధానం, తొమ్మిదో తరగతి నుంచి పన్నెండవ తరగతి వరకు ఒకే కామన్ విద్యా విధానం ఉండేటట్లుగా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి. మరీ ముఖ్యంగా హాస్టళ్లలో చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మెస్ చార్జీలకు సంబంధించి సంక్షేమ హాస్టళ్లకు రూ. 850 మాత్రమే ఇస్తున్నారు, అవి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు రూ.1050 మాత్రమే ఇస్తున్నారు. వీటిని రూ.1500 లకు పెంచి ఈ ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగా విద్యను నిర్లక్ష్యం చేయకుండా మేం ఇచ్చిన సలహాలు, సూచనలను పాటించి ప్రైమరీ విద్య నుంచి యూనివర్సిటీ స్థాయి విద్య వరకు సంస్కరణలు చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని ముందుకు సాగాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చాలా విషయాలను కవర్ చేశారు. కాబట్టి కేవలం కవర్ కాని విషయాలను మాత్రమే బ్రీఫ్‌గా, నేరుగా చెప్పండి.

శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుంట్ల): థ్యాంక్యూ అధ్యక్షా, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగుల పోరాటాలు, ప్రాణత్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. విద్యార్థుల ఆత్మబలిదానాలను చూసి చలించి శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అదే విద్యార్థి లోకం భవిష్యత్ తరాలు బంగారు బాటలో వెళ్లాలనే ఉద్దేశంతో ఈరోజు ఈ శాసనసభలో ఒక నూతన విద్యా విధానంపై చర్చ జరుపుకుంటున్నందుకు, చర్చలో మాట్లాడే అవకాశం కల్పించిందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, తెలంగాణ రాష్ట్రఏర్పాటులో ఏ విధంగానైతే 30 జూలై 2013నాడు శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో సిడబ్ల్యూసీ రెజల్యూషన్ పాస్ చేయడం జరిగిందో ఆ సిడబ్ల్యూసీ డాక్యుమెంట్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత కీలకంగా పనిచేసింది.

అలాగే తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఈరోజు ఈ శాసనసభలో మనం చేపట్టబోయే నూతన విద్యా విధానం తెలంగాణ పునర్నిర్మాణంలో అత్యంత కీలక డాక్యుమెంటుగా ఉండాలని నేను భావిస్తున్నాను. ఎలాంటి తెలంగాణనైతే ప్రొఫెసర్ జయశంకర్ గారు కలలు గన్నారో ఆ తెలంగాణ లక్ష్యంతో ఈ ఎడ్యుకేషన్ పాలసీ ఉండాలని నేను భావిస్తున్నాను. బాగా అనుభవజ్ఞులైన సహచర శాసనసభ్యులు మాట్లాడిన తరువాత నేను ఏది మాట్లాడినా అది రిపిటీషన్‌గా ఉండే పరిస్థితి ఉన్నది. మీ సూచన మేరకు వీలైనంత వరకు రిపిటీషన్‌లోకి వెళ్లకుండా ఎవరూ కవర్ చేయని అంశాలను మాట్లాడటానికి ప్రయత్నం చేస్తాను. మనం ఈరోజు ఈ శాసనసభలో నూతన విద్యా విధానంపై చర్చ ఎందుకు జరుపుకుంటున్నామనే ప్రశ్న నాకు నేను వేసుకుంటే నాకు తట్టిన సమాధానం జాతీయ స్థాయిలో మనం రెండుసార్లు 1968లో ఇందిరాగాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, 1986లో రాజీవ్‌గాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించుకోవడం జరిగింది.

**6.20 సా.** 1968లో శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, 1986లో శ్రీ రాజీవ్ గాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, మనము "నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని" రూపొందించుకోవడం జరిగింది. ఏ కాంగ్రెస్ ప్రభుత్వాల్లో అయితే ఈ విద్యా విధానాలను ప్రవేశ పెట్టుకున్నామో, అదే కాంగ్రెస్‌లో రాజకీయ ఓనమాలు దిద్దిన వ్యక్తి ఈ రోజు మన ముఖ్యమంత్రిగా, విద్యా వ్యవస్థ నుంచి వచ్చి, విద్యా వ్యవస్థలో అత్యంత అనుభవం ఉన్న వ్యక్తి గౌరవనీయులు కడియం శ్రీహరి గారు మన విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు.

బడ్జెట్ అంటే బడ్జెట్ పుస్తకాల్లో ఉండే లెక్కలు కాదని, బడ్జెట్ పుస్తకాల్లో మానవీయ కోణాన్ని చూడాలనే ఆలోచన ఉన్న వ్యక్తి ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నందున ఈ రోజు మనం చర్చను జరుపుకుంటున్నాము. విద్యా విధానం పై సూచనలు చేసే ముందు 1986లో శ్రీ రాజీవ్ గాంధీ గారు చెప్పిన మాటలతో ప్రారంభిస్తాను. ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించ బోతున్నటువంటి ఎడ్యుకేషనిస్టులందరితో మాట్లాడుతూ, education policy should target well resourced educational environment committed to excellence and should aim at reaching highest academic quality and professional standards. అని 1986లో రాజీవ్ గాంధీ గారు చెప్పారు.

నా ఉద్దేశ్యంలో, మనం రూపొందించే విద్యా విధానానికి కొన్ని నిర్దిష్టమైన లక్ష్యాలు ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం మన నూతన విద్యా విధానం యొక్క ప్రధాన లక్ష్యం. విద్యా ప్రమాణాలను పెంచే విధంగా, క్వాలిటి ఆఫ్ ఎడ్యుకేషన్‌ని ఇంప్రూవ్ చేసే విధంగా మన లక్ష్యాలు ఉండాలి. వేరియస్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ని తీసుకురావడం ద్వారా విద్యపై పెడుతున్న ప్రతి ఒక రూపాయి పక్కదారి పట్టకుండా నిజమైన లబ్ధిదారుడికి కచ్చితంగా వంద శాతం ఉపయోగపడే విధంగా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, హ్యూమన్ రిసోర్స్ విషయంలో పర్‌ఫెక్ట్‌గా ఉండేలా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌ని తీసుకురావాలి. టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి మన పాలసీ ద్వారా, స్కిల్స్ బేస్డ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ resulting or leading to employment generation ఉండాలి. మన రాష్ట్రంలో ఉన్నటువంటి 993 ఇంజనీరింగ్, మెడికల్, బిఫార్మసి, డిఫార్మసి, పాలిటెక్నిక్, ఎమ్‌బిఏ కాలేజీల ద్వారా 2,23,653 విద్యార్థులు ప్రతి సంవత్సరం బయటకు వస్తారు. వీరి కాలేజి చదువు అవగానే వీరందిరికి కూడా ఉద్యోగాలు వచ్చే విధంగా ఇండస్ట్రీస్‌తో టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సింక్రనైజ్ చేసే విధంగా ఎడ్యుకేషన్ పాలసీ ఉండాలి. హైయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో, Higher education institutions should not be mere degree producers. Higher education research orientationతో ఉండేలా మన ఎడ్యుకేషన్ పాలసీ ఉండాలి. అలానే, మనం చర్చ జరుపుతున్నప్పుడు ఎక్కువగా రాష్ట్ర స్థాయిలో జరిగే పరీక్షల గురించి, డిపీస్సీ గురించి మాట్లాడుతుంటాము. మనం తీసుకువచ్చే ఈ పాలసీ ద్వారా మన విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చే విద్యార్థులు సెంట్రల్ గవర్నమెంట్ నిర్వహించే UPSC, Banking, Railways, Defence మొదలైన వాటిల్లో మిగతా 28రాష్ట్రాల విద్యార్థులకి ఎన్ని ఉద్యోగాలు వస్తాయో అన్ని ఉద్యోగాలు మన తెలంగాణ బిడ్డలుకు వచ్చే విధంగా, సెంట్రల్ సర్వీసెస్‌లో 50శాతం ఉద్యోగాలు మన పిల్లలకు వచ్చే విధంగా మన ఎడ్యుకేషన్ పాలసి ఉండాలి. నూతన విద్యా విధానం సమాజంలో ఉన్న సోషియల్ గ్యాప్స్‌ని మినిమైజ్ చేసే విధంగా ఉండాలని, era of inclusive education గా ప్రపంచం మొత్తం మనని పొగిడే విధంగా మన విద్యా విధానం ఉండాలని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలకు, ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పోవడం ఈ రోజుల్లో ఎవరికీ ఇష్టం లేదు. కానీ, ప్రభుత్వ ఉద్యోగం మాత్రం కావాలి. ఈ ఆలోచన విధానంలో మార్పు వచ్చే ఎడ్యుకేషన్ పాలసీని మనం తీసుకురావాలి. ప్రభుత్వ పాఠశాలల్లోనే, ప్రభుత్వ ఇంటర్, ప్రభుత్వ డిగ్రి కళాశాలల్లోనే చదువుతానని ప్రతి ఒక్కరు భావించే విధంగా విద్యా విధానం ఉండాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్ మెంట్ తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్‌రోల్ మెంట్ పెరుగుతుంది. ఆ సమస్యల్లోకి వెళ్లను. ప్రభుత్వ పాఠశాలలెందుకు నిర్వీర్యం అవుతున్నాయనే కారణాలను, డిపార్ట్‌మెంట్‌వారి తాము ఇచ్చిన నోట్‌లో కారణాలను డీటేల్డ్‌గా చెప్పడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియంలో బోధన లేకపోవడమనేది ముఖ్యమైన కారణం. విద్యా విధానంలోదీనిని ముఖ్యమైన విషయమని భావిస్తున్నాను. ఖచ్చితంగా ఇంగ్లీష్ మీడియమ్‌లో బోధించాలనే నిర్ణయం తీసుకుంటే నాకు తెలిసి మన తెలంగాణలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఎవరికి తీసిపోవు. సాదారణంగా నేను ఏ గ్రామానికి వెళ్లిన అక్కడ ఉన్న పాఠశాలలను ముందుగా విజిట్ చేస్తాను. పాఠశాలల్లోకి వెళ్లినప్పుడు సక్సెస్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి ఇంగ్లీష్‌మీడియంలో బోధన ఉంటుంది. వాళ్లను, తెలుగు మీడియం వాళ్లని కూర్చోబెట్టి మాట్లాడుతుంటాను. తెలుగు మీడియంలో చదివే విద్యార్థుల సంఖ్య కన్నా ఇంగ్లీష్‌మీడియంలో చదివే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుంది. అందరు తల్లిదండ్రులు, విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదువాలను కొంటున్నారు. కానీ, 6వ తరగతి నుంచి ఏ ఊర్లో ఏ తరగతిలో చూసినా, తెలుగు మీడియం వాళ్లు ఎక్కువగా ఉంటున్నారు. మీరేమో ఇంగ్లీష్ మీడియం కావాలంటారు. కానీ, ఇంగ్లీష్‌మీడియమ్‌లో ఎందుకు చేరడంలేదని అడగ్గా మాకు మొదటి తరగతి నుంచి ఇంగ్లీష్‌మీడియంలో బోధిస్తే ఆంగ్ల మాధ్యమంలోనే చేరుతామని చెప్పారు. కానీ, మొదటి తరగతి నుంచి ఐదవ తరగతి వరకు తెలుగులో బోధన చేసి ఆరవ తరగతి నుంచి మమ్మల్ని ఇంగ్లీషు మీడియంలో చేరమంటే మాకు ఇబ్బంది అవుతుందని, మేము ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. మొదటి తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియమ్‌లో బోధించాలని, నోట్‌లో ప్యారలల్‌గా కాకుండా ఎక్స్‌క్లూజివ్ ఇంగ్లీష్‌మీడియమ్ పాఠశాలలను ప్రతిపాదిస్తున్నారనుకుంటున్నాను. ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ మీడియమ్‌లోనే చదవాలను కుంటున్నప్పుడు ఆ నిర్ణయం తీసుకోవడంలో తప్పేమి లేదని భావిస్తున్నాను. మొదటి తరగతి నుంచి ఇంగ్లీష్‌మీడియమ్ స్కూల్స్‌ని ప్రవేశ పెట్టాలి. ఇక్కడ మనకు చిన్న సమస్య వస్తున్నది. సుప్రీం కోర్టు జడ్జిమెంట్, విద్యా హక్కు చట్టం ప్రకారం ఎలిమెంటరి విద్యార్థులకు బోధించడానికి డిఈడి వారు మాత్రమే అర్హులు. మన రాష్ట్రంలో దాదాపు ప్రభుత్వ రంగంలో 10 డిఈడి, ప్రైవేట్ సెక్టార్‌లో 275 డిఈడి కళాశాలలు ఉన్నాయి. ప్రైవేట్ డైట్ కళాశాలన్నింటిలో తెలుగు మీడియం మాత్రమే ఉన్నాయి.

ప్రభుత్వ డైట్ కళాశాలలో తెలుగు, ఉర్దూ మీడియం మాత్రమే ఉన్నాయి. కానీ, మన రాష్ట్రంలో ఇంగ్లీష్‌మీడియంలో డైట్ కళాశాలలు లేవు. కావున, ఈ సమస్యను అధిగమించే ఉపాయాన్ని వెతుక్కోవాల్సి ఉంది.

**6.30 సా.** ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు ఎందుకు జాయిన్ అవడంలేదంటే మనం 5వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుకుంటున్నాము. ప్రైవేటు స్కూళ్లలో 3వ సంవత్సరం దాటగానే చేర్పించుకుని ఇంగ్లీషు మీడియంలో పాఠాలు బోధిస్తున్నారు. దీనికి పరిష్కార మార్గంగా 3వ సంవత్సరం నుండి ప్రీ స్కూల్‌ని ప్రారంభిస్తే బాగుంటుందని ఇంతకు ముందు రవీంద్ర కుమార్ గారు కూడా సూచించారు. మీరు నోట్‌లో కూడా ఇచ్చినట్టుగా ఉంది. మీరు ఇచ్చిన నోట్‌లో అంగన్‌వాడీలను ప్రైమరీ స్కూళ్లను ఇంటిగ్రేట్ చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్టుగా అందులో ఉంది. అంగన్‌వాడీలు ఐసిటిఎస్ స్కీమ్‌లో న్యూట్రీషియన్ యాస్పెక్ట్‌ని దృష్టిలో పెట్టుకుని పెట్టారు, వీటిని ఎడ్యుకేషన్ యాస్పెక్ట్‌తో కూడా పెట్టుకుంటే అంగన్‌వాడీల్లో ప్రీస్కూల్‌ను ఇంగ్లీషు మీడియంలో మొదలు పెట్టగలిగితే ప్రైవేటు పాఠశాలల్లో చేరే వారు కూడా టీసీలు తీసుకుని వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే అవకాశం ఉంది. కొఠారి కమీషన్ వారు కూడా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ ప్రత్యేకత గురించి చాలా వివరంగా చెప్తూ Modern researches have shown that the years between 3 to 10 are of the great importance in the child's physical, emotional and intellectual development. It has, also, been found that children who have been to pre-primary school show better progress at the primary stage and help in reducing wastage and stagnation. The modern trend in education policy, therefore, should be to emphasize on pre-primary education.

3వ సంవత్సరం నుండి 7వ సంవత్సరం వరకు పిల్లల బ్రెయిన్ గ్రోత్ డెవలప్‌మెంట్ ఉంటుందని ప్రపంచంలోని అనేక సర్వేలు చెబుతున్నాయి. కాబట్టి, పిల్లలకు మూడు సంవత్సరాలు వచ్చినప్పటి నుండే ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రభుత్వ అంగన్‌వాడీల్లో చేర్చుకుంటే బాగుంటుంది. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి చేర్చుకుని స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్ పెట్టి ఒక యూనిక్ ఐడి ఇచ్చి ఆధార్ కార్డుతో కూడా లింక్ చేసి ప్రతి విద్యా సంవత్సరానికీ ముందు, మధ్యలో మరియు చివరిలో కూడా ఆ స్టూడెంట్ యొక్క విద్యా సామర్థ్యం ఏ విధంగా ఉందనేది ట్రాక్ చేస్తూ ప్రీ స్కూల్ నుండి ఆ అబ్బాయికి లేదా అమ్మాయికి ఉద్యోగం వచ్చే వరకు యూనిక్ ఐడితో ట్రాక్ చేస్తే మనకు మంచి ఫలితాలు వస్తాయని తెలియజేస్తున్నాను.

ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ యొక్క ప్రత్యేకతను ఇండియన్ ఎర్లీ చైల్డ్‌హుడ్ ఇంపాక్ట్ సర్వే మన రాష్ట్రంలోని వరంగల్, నల్గొండ జిల్లాల్లో దేశవ్యాప్తంగా సర్వే చేసి రిపోర్ట్ కూడా ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో హయ్యర్ ఎడ్యుకేషన్‌లోమంచి ఫలితాలు రావాలంటే ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మంచి అవగాహన కల్పించాలని సర్వే చేసినవారు చెప్పారు. ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేసుకున్న వారమౌతామని తెలియ జేస్తున్నాను. మొదటిది ప్రభుత్వ పాఠశాలల్ని బలోపేతం చేయాలంటే ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టుకోవాలి. రెండవది, మూడు సంవత్సరాలకే ప్రీ ప్రైమరీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో పిల్లల్ని చేర్చుకోవాలి. ఇక్కడ ఉన్న చిన్న ఇబ్బంది ఏమిటంటే మన రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి ప్రైవేటు సెక్టార్‌లో ఒక్క సంస్థ మాత్రమే ఉంది. అందులో కేవలం 75మందిని మాత్రమే రిక్రూట్ చేసుకుంటున్నాము.

అంగన్‌వాడీల్లో ఈ వ్యవస్థను ప్రారంభించాలంటే గత సంవత్సరం, నేను చాలా పాజిటివ్‌గా మాట్లాడాలని అనుకున్నాను. కానీ కొన్ని విషయాలు చెప్పక తప్పట్లేదు. కేజీ టు పీజీ గురించి ముఖ్యమైన హామీ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దీనిని 2015-16సంవత్సరంలో మొదలు పెడతామని గౌరవ ముఖ్యమంత్రి గారు టీచర్స్‌డే రోజు రవీంద్ర భారతిలో చెప్పారు. కానీ చేయలేకపోయారు. ఈ సంవత్సరం మొదలు పెడతామని గౌరవ మంత్రి గారు సభలోనూ, బయట కూడా అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. అది కూడా ఆచరణలోకి రాలేదు. సరే ప్రారంభించడంలో అనేక సమస్యలు ఉండొచ్చు, కానీ, ప్రారంభించడానికి కావాల్సిన దూరదృష్టి కూడా ప్రభుత్వం దగ్గర లేదనే భావన మాకు కనిపిస్తోంది. ఎందుకంటే డైట్ కాలేజీలు ఇంగ్లీషు మీడియంలో లేవు, ప్రీ ప్రైమరీ విద్యా సంస్థలు మన దగ్గర లేవు, ఒకవేళ కేజీ టు పీజీ ప్రారంభిస్తే, అక్కడ చదువు చెప్పే ఎలిమెంటరీ టీచర్లే మన దగ్గర లేనప్పుడు ఏ విధంగా కేజీ టు పీజీ విద్యను ప్రారంభిస్తాము?ఒకవేళ ఇప్పటికిప్పుడు ప్రారంభిద్దామన్నా అది 2సంవత్సరాలకు సంబంధించిన కోర్సు. ఈరోజు డైట్‌కాలేజీలో గాని, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో అదే ఇంగ్లీషు మీడియంలో జాయిన్ అయితే ఆ కోర్స్ పూర్తి చేసుకుని రెండు సంవత్సరాల తరువాత బయటకు వస్తారు. అంటే రెండు సంవత్సరాల తరువాత మాత్రమే సంపూర్ణంగా కేజీ టు పీజీ ప్రారంభించుకునే పరిస్థితికి ప్రభుత్వం తీసుకువచ్చింది. అదే విధంగా 2015సం.లో ఎన్‌సిటిఇ

వాళ్లు డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌కి డిఎడ్ కోసము ప్రతి రాష్ట్రానికీ కొత్త కాలేజీలకు పర్మిషన్స్ ఇస్తారు. 2015-16 సం.లో మనం అడగలేదని మన రాష్ట్రంలో ఒక్క కాలేజీకి కూడా పర్మిషన్ ఇవ్వలేదు. రాష్ట్రం నుండి మనం ప్రపోజల్స్ పంపించాలి. కానీ, పంపించలేదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం 2015-16 విద్యాసంవత్సరానికి కూడ ఎన్‌సిటిఇని మనం అప్రోచ్ కాలేదు. I may be corrected, if I am wrong. మా రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియంలో డైట్ కాలేజీలు గాని డిప్లమా కాలేజీలు ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కావాలని మనం ఈ విద్యా సంవత్సరం కూడా అడగకపోవడం వలన ఇవ్వడం లేదు.

ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం కావాలంటే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా ఉండాలి. కేవలం మాటల్లో చెప్పి చేతల్లో చేయకపోతే ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం కావు. మొదటి సారి బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు మన ఆర్థిక మంత్రి గారు చెప్పిన మాటలు నాకు గుర్తు ఉన్నాయి. "విద్యపై పెట్టే ప్రతి పైసాని ఖర్చుగా కాకుండా మానవ వనరుల అభివృద్ధికి పెట్టే పెట్టుబడిగా భావించాలని" చాలా చక్కని మాట చెప్పారు. ఈ విషయాన్ని నేను అనేక సందర్భాల్లో నా నియోజకవర్గంలో చెప్తూ ఉంటాను. మాటల్లో చెబుతున్నారు కానీ, నిధుల రూపంలో ఎందుకో గౌరవ మంత్రులు ఆచరణలో పెట్టడం జరగడంలేదు. విద్యకు ఎక్కువ నిధులు కేటాయించండి, ఇది అన్నింటి కన్నా ముఖ్యమని నేను గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కూడా కోరడం జరిగింది. విద్యకు సంబంధించి బడ్జెట్ ఎంత ఘోరంగా ఉందంటే స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి 2014-15 సంవత్సరంలో టోటల్ బడ్జెట్‌లో 9.27 శాతం, 2015-16 సంవత్సరంలో టోటల్ బడ్జెట్‌లో 7.8 శాతం తగ్గింది, 2016-17 సంవత్సరంలో టోటల్ బడ్జెట్‌లో మరింత తగ్గి 6.57 శాతం అయింది. ఈ విధంగా ప్రతి సంవత్సరం తగ్గుతోంది.

6.40 సా. అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్ కోసం 6.57 శాతం మాత్రమే కేటాయించారు. ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తోంది. దయచేసి మంత్రి గారు వచ్చే సంవత్సరమైనా ఇలా కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వివిధ రాష్ట్రాలతో పోల్చి చూస్తే, ఆంధ్ర ప్రదేశ్ 13 శాతం, మధ్యప్రదేశ్ 13.2 శాతం, మహారాష్ట్ర 16.6 శాతం, స్కూలు ఎడ్యుకేషన్ కోసం ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వానికి పాఠశాలలను బలోపేతం చేయడానికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి మరొక కారణం....

(మైకు కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ : ఇన్నిసార్లు అవకాశం ఇచ్చినా కూడా మీరు కంక్లూడ్ చేయడం లేదు. ఇంత సమయం ఇచ్చినా కూడా మరల సమయం అడిగే ప్రయత్నం చేస్తున్నారు. ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి.

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లను మెర్జ్ చేసే ఆలోచన చేస్తున్నది. అప్పర్ ప్రైమరీ స్కూళ్లను దగ్గరలో ఉన్న హైస్కూళ్లలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. అడ్మినిస్ట్రేటర్ కుర్చీలో కూర్చుని చూస్తే కరెక్ట్ అనిపించవచ్చు. కానీ, విద్యార్థి తరపు నుంచి, విద్యార్థి తల్లితండ్రుల తరపు నుంచి గమనిస్తే, మనం పెట్టుకున్న "రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌కి" తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని అనిపిస్తున్నది. మన రాష్ట్రంలో అబ్బాయిల అక్షరాస్యత శాతం కంటే, అమ్మాయిల అక్షరాస్యత 20 శాతం తక్కువగా ఉంది. ఈ స్కూళ్లను మెర్జ్ చేస్తే అమ్మాయిల్లో ఉన్న అక్షరాస్యతా శాతం మరింత తగ్గి Human development indicators కి, అలాగే Gender equalityకి భవిష్యత్తులో తీవ్రమైన ప్రమాదం వాటిల్లే పరిస్థితులున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ యాక్ట్‌కి ఏ మాత్రం భంగం కలగకుండా నూటికి నూరు శాతం ఆ చట్టానికి లోబడి నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): అధ్యక్షా, విద్యా రంగం గురించి చాలా మంది సభ్యులు అనేక విషయాలు మాట్లాడారు. ఈ విషయంలో నాకు తెలిసిన సూచనలు, సలహాలు ఇవ్వాలని అనుకుంటున్నాను. ఈటల రాజేందర్ గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ పుస్తకంలోని పేజీ నెం.23లో ఒక విషయాన్ని నేను కోట్ చేస్తాను. Though considerable amount of money is spent every year there is no visible improvement in the quality of education. The Government determined to revamp the entire education system in the State. ఇంత సెల్ఫ్ క్రిటికల్‌గా ఏ ప్రభుత్వం చెప్పదు. ఎందుకు ఈ విధంగా చెప్పారంటే, అసలు విద్యావిధానానికి ఈ రాష్ట్రంలో గతంలో ఏమి జరిగిందనే విషయాలపై రాజకీయాల్లోకి వెళ్లదలచుకోలేదు. సిట్యుయేషన్ అనాలిసిస్ జరగకుండా మనం భవిష్యత్తులో ముందుకు వెళ్లలేము. తెలంగాణ రాష్ట్రమే విద్య, వైద్య రంగాలను తీసుకోవాల్సిన ఆలోచన ఎందుకు వచ్చింది? గతంలో ఇందిరాగాంధీ గారు, రాజీవ్ గాంధీగారు గొప్ప కార్యక్రమాలు చేశారు. వీరంటే భారతదేశంలో అందరికీ గౌరవం ఉంది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను విచ్చలవిడిగా

ప్రైవేటీకరణ చేసి లక్షలు, కోట్ల రూపాయలు సంపాదించుకోవాలనే కాంక్షతో విద్యను గ్రామాల్లో పిల్లలకి అందకుండా చేశారు. ప్రైవేటీకరణ అనే ఒక ముసుగు వేసుకుని మన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా కూడా ఇక్కడ వసతులు మంచిగా లేవు కనుక ప్రైవేటు పాఠశాలలకు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లమని, అక్కడ జరిగే చికిత్సకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తుందని చెప్పారు. ఇవన్నీ గతంలో జరిగిన నిర్వాకాలు. ఆ నిర్వాకాల వల్ల విద్య, వైద్య రంగాలు పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయి. దానిలో సమూలంగా మార్పు తీసుకురావాలంటే, కష్టమైన పని చిక్కులున్నాయి. ముఖ్య మంత్రి గారు, ఉప ముఖ్య మంత్రి గారు వీటిలో నుంచి బయటపడేందుకు వీటిని ఒక గాడిలో పెట్టేందుకు చేస్తున్న కృషి గణనీయమైనది. మంచి పని చేస్తే హేతుబద్ధంగా ఉండాలి. ఈ పరిస్థితుల నుంచి బయట పడటానికి ఏమైనా ఈజీ ఫార్ములా ఉన్నదా? 22నెలల్లో వీటి నుంచి బయటకు వస్తుందా? రీ డిజైనింగ్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ ఎలా చేస్తున్నామో, అదే విధంగా రీ డిజైనింగ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సిస్టమ్ జరగాలి.

(టిఆర్ఎస్ సభ్యుల నుంచి చప్పట్లు)

గతంలో జరిగిన తప్పుల నుంచి బయటపడడం కోసమే ఈ చర్చలు, ఈ స్టేటస్ రిపోర్టులు. ఇంకొక ముఖ్య విషయమేమంటే, The Government is ready. The Government wants to revamp the whole educational system in the State. మొత్తం సమూలమైన ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అనేదే ధైర్యం, పొలిటికల్ కమిట్‌మెంట్. ఒక అస్థిపంజర రూపముంది దానిని మనం Flesh and blood తో నింపాల్సిన అవసరం ఉందని నేను అనుకుంటున్నాను. ఒక ముఖ్య మంత్రి, ఒక ఉప ముఖ్య మంత్రి ఉంటే అంత చేయగలరని అనుకుంటాము, కానీ విద్య అనేది సమాజానికి సంబంధించిన విషయం. ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా, స్కూళ్ల ద్వారా, కాలేజీల ద్వారా, మొత్తం విద్యా విధానం మార్చే అవకాశం లేదు. సమాజంలో, మనందరిలో విద్యపై అవగాహన రావాలి. విద్య దేనికోసమని అడిగినప్పుడు పిల్లలు ఏమి చెప్తారు. ఉద్యోగం కోసమా, డబ్బు సంపాదన కోసమా, ఉన్నత శిఖరాలకు వెళ్లడం కోసమా, ప్రొఫెసర్ జయశంకర్ గారు చెప్పిన వ్యక్తిగత సామాజిక నిబద్ధత కోసమా, ఇవన్నీకావు అనుకుంటే ఆ విధానాలు రావడానికి ఏమి చేద్దాము, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఓనమాలు ఏవిధంగా దిద్దుదామనే విషయంలో చర్చ జరగాలి. ఆ విషయం ఒక రోజులో జరిగేది కాదు. నిజానికి ఇదొక పెద్ద సవాలు. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం, సమాజం రెండు కలిస్తేనే, ఈ ప్రక్షాళన జరిగే అవకాశం ఉన్నది. విద్య, వైద్య రంగాలు రెండూ పబ్లిక్ గూడ్స్. ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశ భవిష్యత్తు, ప్రగతినైనా అక్కడ ఉన్న విద్య, వైద్య సదుపాయాల ఆధారంగానే చెప్పవచ్చు. ఈ పబ్లిక్ గూడ్స్‌ని ప్రైవేట్ గూడ్స్‌గా మార్చి వ్యాపారం చేసి ఎవరి వల్ల బోర్లాపడ్డామనే విషయం అందరికి తెలుసు. ప్రస్తుతం ఆ పరిస్థితుల నుండి బయటపడి, నిలబడి నడవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మొన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ లక్ష్మారెడ్డి గారు శ్రీలంకకు వెళ్లారు. 1948వ సంవత్సరంలో శ్రీలంకకు స్వాతంత్ర్యం రాగా అప్పటి నుంచి నేటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికి విద్య, వైద్య రంగాలను, education and health are completely managed by the Government of Sri Lanka. ఆ మూలంగానే 100% literacy rate. 21 per thousand infant mortality. 74 years of women is living expectancy of life మొదలైనవన్ని వచ్చాయి. వీటిని చూసి ఆశ్చర్యపోవడం జరిగింది. గతంలో అమెరికా నుంచి ప్రైవేట్ విద్యా విధానాలను తెచ్చుకొని ఇక్కడ బ్రహ్మాండంగా చేస్తామని బోర్లా పడ్డారు. కానీ, తెలంగాణ మా ముఖ్యమంత్రి గారు భేషజాలకు పోకుండా తమిళనాడు మరియు శ్రీలంకలో ఉన్న మంచి విధానాలను తెలుసుకోవాలని అక్కడికి పంపించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వమే విద్య, వైద్య రంగాలను బ్రహ్మాండంగా ప్రజలకు అందించే మంచి కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు మేమెంతో గర్వపడుతున్నామని సభ్యులకు మరియు సభాపతి గారికి తెలియజేస్తున్నాను.

**6.50 సా.** అధ్యక్షా, నాలుగు రకాలైనటువంటి పిల్లర్స్ మీద ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఉంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. అంగన్‌వాడి కె.జి., ప్రైమరి, ఇది ఒక ట్యామ్‌ప్లెట్‌గా ఉండాలి. చాలా దేశాలల్లో ఈ విధానం విజయవంతం అయింది. 5వ తరగతి వరకు ఈ సిస్టమ్ ఉన్నది. ఫ్యామిలి అండ్ చైల్డ్ వెల్ఫేర్ కూడా దీనికి ఇంటిగ్రేట్ చేయాలి. చాలా దేశాలల్లో ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలి స్టడీ కూడా కలిపి ఉంటుంది. 5వ తరగతి వరకు పిల్లలు ఇంటి దగ్గరే ఉండి చదువుకునే విధంగా చాలా దేశాలల్లో ఈ విద్యా విధానాన్ని అవలంభిస్తున్నారు. ఆ తర్వాతనే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో వేస్తే బాగుంటుంది. అప్పటి వరకు పిల్లలు భాష, సంస్కృతిని నేర్చుకోవాలి. మన కట్టుబాట్లు నేర్చుకోవాలి, కాబట్టి పిల్లలు 5వ తరగతి వరకు ఇంట్లో ఉంటేనే బాగుంటుంది. అంగన్‌వాడి, ప్రైమరి, కె.జీ ఇదంతా ఒక సిస్టమ్ క్రింద మినిస్టర్ ఆఫ్ ఫ్యామిలి వెల్ఫేర్ క్రింద పెడతారా? ఎడ్యుకేషన్ క్రింద పెడతారో తర్వాత మంత్రిగారు నిర్ణయించాలి.

రెండవ ముఖ్యమైన ట్యామ్‌ప్లెట్ ఏమంటే ఆరవ తరగతి నుంచి యుపిఎస్‌సి హైస్కూల్‌లను మీరు ఎలాగో మెర్జ్ చేద్దామనుకుంటున్నారు. 8వ తరగతి నుంచి ఒకేషనల్ కోర్స్‌ను యాడ్ చేయాలి. చాలా దేశాలల్లో 8వ తరగతి నుంచే ఒకేషనల్ కోర్సు ట్రైనింగ్‌ను యాడ్ చేశారు. ఆ తర్వాత టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను పెట్టాలి. ఇలా పిల్లలను చదివించడం ద్వారా మనకు కావలసినటువంటి ఉద్యోగాలు త్వరగా వస్తాయి. కోటి ఎకరాలకు నీళ్లు ముఖ్యమంత్రిగారు ఇస్తే, అక్కడ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని నెలకొల్పితే, అక్కడ వేల ఉద్యోగాలు వస్తాయి. ప్రాసెసింగ్ ఇండస్ట్రీ వస్తే వ్యవసాయంలో ఉన్నటువంటి వారికి 50 శాతం వరకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నది. దాన్ని ఇంటిగ్రేట్ చేసి మనం ఒకేషనల్ ట్రెయినింగ్ కోర్స్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కలిపి చేసినట్లయితే ఉద్యోగాలు ఎక్కువగా వస్తాయి. మనకు కావలసినది Young rural entrepreneurs. చాలా దేశాలల్లో ఈ విధమైనటువంటి విద్యావిధానం విజయవంతం అయింది. Transition period లో అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎక్కడైతే ఉన్నదో ఈస్టర్న్‌యూరప్, వెస్టర్న్ యూరప్, ఈస్ట్ ఏషియా, చైనా వంటి దేశాలల్లో జాబ్స్ జాబ్స్ ఇవ్వాలంటే స్కిల్స్ తప్పని సరి అని చెబుతున్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ చేసిన తర్వాత మంచి మార్కులతో మళ్లీ ఆ పిల్లలు ఇంటర్మీడియట్‌కు వచ్చే అవకాశం ఉంటుంది. ఇంటర్మీడియట్ మాత్రము పూర్తిగా ప్రభుత్వం చేతిలో ఉండవలసిన అవశ్యకత ఉన్నది. మూడవ ట్యామ్‌ప్లెట్‌గా ఇంటర్మీడియట్‌ను తీసుకుంటే బాగుంటుంది. చివరగా కాలేజీలు, యూనివర్శిటీలను నాలుగవ ట్యామ్‌ప్లెట్‌గా తీసుకోవాలి. ఈ నాలుగు పిల్లర్స్ మీద విద్యావిధానాన్ని మనం అవలంభిస్తే బాగుంటుందని చెబుతున్నాను. ముఖ్యంగా జర్మనీ వంటి దేశాలల్లో ఈ విధానం చాలా బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారు.

స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను చూసినట్లయితే అందులో కొన్ని విచిత్రమైన విషయాలు ఉన్నాయి. Pupil and student ratio మొత్తం మీద చూస్తే ప్రైమరీలో 231, యూపిఎస్‌లో 351, హైస్కూల్‌లో 421మంది టీచర్లు ఉన్నారు. ఇంత మంది ఉంటే టీచర్ల కొరత ఎలా వస్తుంది. మళ్లీ ఒక సారి దీని మీద ఆలోచన చేయాలి. స్కూల్స్, విద్యార్థుల సంఖ్యను కలిపినట్లయితే You will get a correct picture how to streamline the student and teacher ratio. They are increasing, in fact. మీరు ఇచ్చిన రిపోర్టు కరెక్ట్‌గా ఉన్నట్లయితే నా అంచనా ప్రకారం అక్కడ టీచర్ల కొరత లేదు. స్కూల్స్ రిటెన్షన్ రేట్లలో కూడా బాయ్స్ కంటే గర్ల్స్ బెటర్‌గా ఉన్నారు. దీనికి కారణం మంత్రిగారు చెప్పాలి. ఆర్‌టిఇ రూల్స్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి క్లారిటీ రావాలి. చాలా రాష్ట్రాలు హ్యాపీగా లేవు. 25శాతం ఇష్యూ, ప్రైమరీ స్కూల్స్ ఒక కిలోమీటరు దూరంలో ఉండాలి. ఇవన్నీ కూడా They are out-dated. సెంట్రల్ గవర్నమెంట్ ఎడ్యుకేషన్ మీద కొత్తగా ఆలోచన చేయాలి. నీతీ ఆయోగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. ప్రైవేటు స్కూల్స్ ఎందుకు బాగుంటున్నాయంటే ఒక్కొక్క టీచర్ ఒక్క క్లాసుకు ఉండడం వలన ప్రైవేట్ స్కూల్స్ బాగున్నాయంటున్నారు. దానిని నేను ఒప్పుకోను. ఇంగ్లీష్ టీచింగ్ ఉండడం వలన ఆ ప్రైవేటు పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయి. మన విద్యా విధానం మారాలంటే ఇంగ్లీష్ టీచర్లను నియమించుకోవాలి. నాకు తెలిసి ఒక 5సంవత్సరాలు Transition period ఉండవలసిన అవసరం ఉన్నది. చాలా దేశాల వారు కూడా 5సంవత్సరాలు Transition period పెట్టుకున్నారు. ఎందుకంటే పిల్లల భవిష్యత్‌తో మనం త్వరగా నిర్ణయాలు తీసుకొని వాళ్లకు అభద్రతా భావం ఇవ్వడం సరైన పద్ధతి కాదు. At least five year plan is required to take a correct decision. ఈ విద్యావిధానంలో చాలా చిక్కులు ఉన్నాయి. దాన్ని చాలా జాగ్రత్తగా డీల్ చేయవలసిన అవసరం ఉన్నది. అలాగే మీరు 3ప్లస్1 ప్రైవేటులో ఉంది కదా, గవర్నమెంట్ 5 ప్లస్ 1 ఎట్లా అనే దాని మీద మనం ఇంటిగ్రేట్ చేయవలసిన అవసరం ఉన్నది. If you integrate Anganwadi with primary schools it will be fine. ఆ వయసులో పిల్లలు చాలా చురుకుగా ఉంటారు. It can become an area where the mother-child care will be taken. ఐసిడిసిని కేంద్ర ప్రభుత్వం తీసివేసినా కూడా మన ప్రభుత్వం ఇప్పుడు దాన్ని నడుపుతున్నాము. పెద్దమొత్తంలో డబ్బు ఖర్చు పెట్టి వారికి పౌష్టికాహారం ఇస్తున్నాము. The Anganwadi combined with primary schools will really become an asset for rural areas. దీని మీద ప్రభుత్వం గట్టి దృష్టి పెట్టి దీన్ని బలోపేతం చేస్తే బాగుంటుంది. Let us start with K.G.

**7.00 రా.** ట్రాన్స్‌పోర్ట్ ఫీజ్ గురించి కూడా చెప్పడం జరిగింది. చాలా దేశాల్లో పిల్లల ట్రాన్స్‌పోర్ట్ మొత్తం అక్కడ ఉన్న ప్రభుత్వాలే తీసుకున్నాయి. మొత్తం ప్రభుత్వమే తీసుకొనేట్లైతే, ఆర్.టి.సి. మనదే కాబట్టి సబ్సిడీ ఇవ్వాలి. పెద్ద పెద్ద దేశాలలో హ్యూమన్ డెవలప్‌మెంట్ అన్నప్పుడు, సబ్సిడీ ఇవ్వాలి. It is an investment in future. They have to invest. Nothing like that. అక్కడ ఇన్వెస్ట్ చేయాల్సిందే. మా శాసనసభ్యులకు తెలుసు, మేము టూర్‌లకు వెళ్లినప్పుడు గ్రామాలలోకి బస్సులు రావడం లేదనే మాట వినపడేది.

ప్రతి రెండవ గ్రామంలో బస్సులు రావడం లేదు. పిల్లలు స్కూళ్లకు సమయానికి చేరడం లేదు బస్సు రూట్లు వేయాలనేది ముఖ్యమైన అంశం. కే.జీ. టు పీ.జీ. లో పిల్లలందరికి కూడా ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ ఏర్పాటు చేసి, ఆ పిల్లలకు సంబంధించిన ట్రాన్స్‌పోర్ట్ మనమే తీసుకుంటే బాగుంటుంది.

Quality of education లో కూడా చాలా మార్పులు రావాల్సి ఉంది. Teacher Performance, Accountability, Teacher eligibility test, Recruitment లో కూడా చాలా మార్పులు రావాలి. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్రం అనుసరిస్తున్న పద్ధతి బాగుంది. డైరెక్ట్‌గా మనమే ఎమ్.ఇ.ఓ. లను హెడ్‌మాస్టర్లను రిక్రూట్ చేసుకోవాలి. టీచర్లనే తీసుకోవాల్సిన రూల్ లేదు. ఎక్కడైతే గవర్నమెంట్ క్వాలిటీ పిల్లల చదువు విషయంలో ఉంటుందో అక్కడ కాంప్రమైజ్ కావాల్సిన అవసరం లేదు.

లక్ష్మణ్ గారు ప్రయివేట్ స్కూళ్ల విషయం చెప్పడం జరిగింది. మనకున్న సిస్టమ్‌లో ప్రయివేట్ స్కూళ్లను ఏ విధంగా ఇంటిగ్రేట్ చేసుకోవచ్చు అనే ప్రశ్నను కూడా మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక ఇవాల్యూయేషన్ కమిటీ వేసి గ్రామాల్లో గాని మండలాల్లో గాని చాలా మంది రూ.5 లక్షలు, రూ.3 లక్షలు పెట్టుబడులు పెట్టి ఇంగ్లీషు మీడియంలో స్కూళ్లు పెట్టుకున్నారు. ఆ పిల్లలందర్నీ మనం తీసుకుంటామా, తీసుకుంటే ఆ పిల్లలందర్నీ ఇవాల్యుయేట్ చేసి మనం చేసుకోగలమా అనే విషయాన్ని కూడా టీచర్స్ క్వాలిఫికేషన్ నుంచి తీసుకునే అవకాశం ఉంటుంది. దాన్ని మనం తప్పకుండా చేసుకోవాలి.

డిగ్రీ కాలేజీల్లో కూడా ఆర్ట్స్, సైన్స్ చదివే వారు తక్కువ అయ్యారు. అంతా కూడా బి.ఇ.డి., ఎమ్.బి.ఎ. తప్పితే బి.ఎ. చదివి సోషియాలజీ గాని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ గాని చేసే వాళ్లు చాలా తక్కువ. మనకు అవసరం ఉన్న వాళ్లు గానీ, ఇతరత్రా తెలంగాణ పునర్నిర్మాణానికి అవసరమున్న వాళ్లు గానీ, మిషన్ కాకతీయ పునర్నిర్మాణానికి అవసరమున్న రిసోర్సస్ ఎకానమిస్ట్‌లు గాని లేరు. అగ్రికల్చర్ కు సంబంధించి 600 people are coming out. At least we need 2500. ఇప్పుడున్న పరిస్థితుల్లో. అవన్నీ ఇంప్రూవ్ చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఉద్యోగాలు సృష్టించబడతాయి.

మిషన్ కాకతీయ, హరితహారం, ఇరిగేషన్ అంటున్నాము. మిషన్ భగీరథ అంటున్నాము. వీటన్నింటికి కూడా నైపుణ్యం గల వ్యక్తులను మనం తీసుకోవాలి. మన ప్రభుత్వం ఎడ్యుకేషన్ తీసుకునేది ఎందుకంటే, We will redefine whom we would like to have. Which type of people we would like to have. తెలంగాణ పునర్నిర్మాణానికి మనకు కావాల్సిన వాళ్లు, మనం తయారు చేసుకున్న వాళ్లు కావాలి. కాబట్టే ఎడ్యుకేషన్‌ను మనం తీసుకుంటున్నాము. చాలా మంది వక్తలు కూడా చెప్పడం జరిగింది. దాన్ని మనం తప్పకుండా ఆచరించాల్సిన అవసరం ఉంది.

హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఛాలెంజెస్ గురించి కూడా చెప్పడం జరిగింది. Accessibility is 40% only. అదొక పెద్ద సమస్య. It is really very poor performance. ఒక 40 శాతం మంది మాత్రమే ఇవాళ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు వెళుతున్నారు. Affordability Fees reimbursement వాళ్లు చేస్తున్నారు. ఆ వేల కోట్ల రూపాయల Fees reimbursement మనమే చేసినట్లైతే, ఇంతకంటే గొప్పగా మనం ఎక్కువగా చదువు చెప్పించవచ్చు. ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ విషయంలో క్వాలిటీ విషయానికి వస్తే చాలా ఘోరమైన పరిస్థితి ఉంది. అక్కడ మార్పు రావాలి. ఇంటిగ్రేషన్ లేదు.

చాలా దేశాల్లో గాని మన దేశంలో కొన్ని చోట్ల గాని Integration of different subjects లేనే లేదు. సైన్స్, ఆర్ట్స్, హ్యూమానిటీస్ గాని, లా గాని వీటన్నింటిని ఇంటిగ్రేట్ చేసేటువంటి ఒక కొత్త సిలబస్ గాని కరిక్యులమ్ గాని రావాలి. ఒక ఇంజనీరు వచ్చి, నాకు చెరువు మాత్రమే తెలుసు, చెరువులకు, చెట్లకు, చేమలకు, వ్యవసాయానికి ఏమి లింకు ఉన్నదంటే నాకు తెలియదు, నా మటుకు నేను ఇంజనీరును నేను కొలుచుకొని వెళతాను అంటాడు. ఇలా వేరే ఏ దేశాల్లో కూడా అంగీకరించరు. మీకు అన్నీ తెలిసి ఉండాలి. హరితహారం అంటే ఏమిటి? మిషన్ కాకతీయ అంటే ఏమిటి? మిషన్ భగీరథ అంటే ఏమిటి? కన్జర్వేషన్ అంటే ఏమిటి? అగ్రికల్చర్ అంటే ఏమిటి ఇవన్నీ కూడా తెలిసి ఉండాలి. ఇవన్నీ తెలిసున్నప్పుడే ఆ పని సవ్యంగా జరుగుతుంది. కాబట్టే అలాంటి వాళ్లను తయారుచేయడం కోసమే ఇంటిగ్రేషన్ పాయింట్ ఇక్కడ పెట్టడం జరిగింది. దాన్ని మనం సంపూర్ణంగా అమలు చేయాలి.

మొత్తం రాష్ట్రంలో కేవలం 9,000 మంది పి.హెచ్.డి. చేసిన వారు ఉన్నారు. వేరే దేశాల్లో గానీ, ఆసియాలో గానీ మొత్తం పి.హెచ్.డి. ల పైననే 50 to 60% of research lies on them. ఒక ప్రొఫెసర్ ఉంటే ఆ ప్రొఫెసర్ దగ్గర కనీసం 5,6 మంది పి.హెచ్.డి.లు ఉంటారు. రీసెర్చ్ మొత్తం ఆ పి.హెచ్.డి. లే చేస్తారు. కాబట్టి ఇవన్నీ కూడా అమలులోకి రావాల్సిన అవసరం ఉంది. వీటన్నింటిని కూడా చాలా గొప్పగా ఈ స్టేటస్ రిపోర్ట్‌లో

పొందుపరిచారు. ఈ స్టేటస్ రిపోర్ట్‌ను ఆధారంగా చేసుకొని ఇప్పుడు వచ్చినటువంటి సలహాలన్నింటిని తీసుకొని ఈ కే.జీ. టు పీ.జీ. ట్రాన్స్‌మిషన్ ఫేజ్ 5 సంవత్సరాల వరకు పెట్టాలి. కచ్చితంగా కె.జి. నుంచి స్టార్ట్ చేసి అంగన్‌వాడీలను కూడా ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది కాబట్టి తప్పకుండా మంత్రి గారు దీన్ని అమలు చేయాలి. దానికి మా అందరి సంపూర్ణ సహకారాలు ఉంటాయని తెలియజేసుకుంటూ, మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## ప్రభుత్వ బిల్లు

## 2016, తెలంగాణ రాష్ట్ర (చిన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు మరియు గ్రామీణ వృత్తిదారులు) రుణ సహాయము కొరకు కమీషను బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI MOHAMMED MAHMOOD ALI: Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Commission for Debt Relief (Small Farmers, Agricultural Labourers and Rural Artisans) Bill, 2016."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## లఘు చర్చ (కొనసాగింపు)

## 2. విద్యా విధానం గురించి

శ్రీ కె. శ్రీహరి (ఉపముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి): అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థపైన ఈ రోజు తమరు చర్చకు అనుమతించడం, చాలా మంది గౌరవ సభ్యులు ఈ చర్చలో పాల్గొంటూ ఆవేదనను వ్యక్తపరచడం, విద్యావ్యవస్థను పటిష్ట పరచడానికి మా వంతు సహకారాన్ని అందచేస్తామని తెలియజేసినందుకు ముందుగా అందరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. సోదరులు సంపత్ కుమార్ గారు, మహేందర్ రెడ్డి గారు, డాక్టర్. లక్ష్మణ్ గారు, ఆర్. కృష్ణయ్య గారు, అహమద్‌పాషా ఖాద్రీ గారు, పాయం వెంకటేశ్వర్లు గారు సున్నం రాజయ్య గారు, రవీంద్ర కుమార్ గారు, వంశీచంద్ రెడ్డి గారు, చెన్నమనేని రమేష్ గారు చాలా చక్కటి విషయాలు చెబుతూ, విద్యా శాఖకు ఉపయోగపడేలా సలహాలు, సూచనల ద్వారా వారి అభిప్రాయాలను తెలియచేయడం జరిగింది.

7.10 రా. వంశీచంద్ రెడ్డిగారు, చెన్నమనేని రమేష్‌గారు విద్యశాఖకు ఉపయోగపడే సలహాలు, సూచనలు, వారి అభిప్రాయాలను చాలా చక్కగా తెలిపారు. గౌరవ సభ్యుల యొక్క సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని విద్యావ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చిత్తశుద్ధితో చేస్తామని, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఎవరూ శంకించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

నేను స్టేటస్ రిపోర్టు ఇచ్చాను. ఈ రిపోర్టులో చాలా విషయాలు చెప్పకూడనివి చెప్పవలసి వచ్చింది. ఎందుకంటే నిజమేంటో, వాస్తవమేంటో ఉన్న పరిస్థితి ఏమిటో గౌరవ సభ్యులకు తెలిసినప్పుడే ప్రభుత్వానికి సహకారం లభిస్తుంది. మా విద్యా వ్యవస్థ బాగుపడుతుందని ఆలోచనతో చాలా ఫాక్ట్స్ ఇందులో పొందుపరచడం జరిగింది. ఇది వంద శాతం ఆక్యురసీ అని నేను అనను. మేము సమాచారం ఇచ్చే ప్రయత్నం చేశామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. మనందరం ఆందోళన చెందుతున్నాము. అక్షరాస్యత విషయంలో కాని, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో విషయంలో కాని, విశ్వ విద్యాలయాలలోని రీసెర్చ్ విషయంలో కాని ఎడ్యుకేషన్ స్టాండెర్డ్స్‌లో కాని మనం వెనుకబడి ఉన్నామని అందరం భావిస్తున్నాము. ఆ భావించే క్రమంలో ఇప్పుడున్న ఈ స్టేటస్ ఆధారంగా తీసుకొని ఏ రకంగా ముందుకు వెళ్లాలి, ఏ రకంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన అని మీకు సవినయంగా తెలియ చేస్తున్నాను. మీరు ఇచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని ముందుకు వెళ్లాలని ఆలోచిస్తున్నాము.

బాధాకరమైన విషయం ఏమిటంటే ఒక వైపు అక్షరాస్యతలో దేశంలోనే అట్టడుగున ఉన్నామంటే గడచిన ఏడెనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల నుండి పిల్లలు ప్రయివేటు పాఠశాలల వైపు మైగ్రేట్ అవుతున్నారు. ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతున్నది, ప్రయివేటు పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెరుగుతుంది. ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో 46 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉంటే, ప్రయివేటు పాఠశాలల్లో 54 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉంది. అదే విధంగా ఈ మాదిరిగానే జూనియర్ కాలేజీలలో, డిగ్రీ కాలేజీలలో, టెక్నికల్ కాలేజీలలో అంతటా కూడా ఇదే పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తుందని అందరికీ

తెలియ చేస్తున్నాను. ఒకమాట చెప్పడానికి కూడా నేను వెనుకాడడం లేదు. ప్రభుత్వాల యొక్క ప్రాధాన్యతలు మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలు మారాయి. ఆ ప్రాధాన్యతలో విద్యా రంగానికి లభించవలసిన ప్రాధాన్యత లభించలేదు. అందుకే ఈ రోజు దేశంలోకాని, మన రాష్ట్రంలో కాని , అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాని వారసత్వంగా వచ్చిన అవలక్షణాలను, ఈ పరిస్థితికి కారణమని చెప్పడంలో నాకెలాంటి సందేహం లేదు. చాలా మంచిగా మాట్లాడారు. కాని వారు మాట్లాడేటప్పుడు అక్కడక్కడ కొంచెం రాజకీయం చేస్తూ మాట్లాడారు. మాట్లాడినా తప్పు ఏమీ లేదు. దానిని పాజిటివ్‌గానే తీసుకునే ప్రయత్నం చేస్తామని మీ అందరికీ సవినయంగా తెలియ చేస్తున్నాను. ప్రభుత్వాల యొక్క ప్రాధాన్యతలతో పాటు రాజకీయ పార్టీల యొక్క ప్రాధాన్యతలు కూడా మారాయి. ఆ మాటకు వస్తే ప్రజా ప్రతినిధుల యొక్క ప్రాధాన్యతలు మారాయి. ఒకప్పుడు ప్రజా ప్రతినిధులందరూ విద్యపై ఆసక్తి చూపించేవారు. విద్యా వ్యాప్తి ఎక్కువగా చేసేవారు. వారి నియోజక వర్గాలలో పాఠశాలలు, కళాశాలలు పనిచేస్తున్నాయి, తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎలా ఆసక్తి చూపిస్తున్నారనే విషయాల మీద ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపించేవారు. కాని ఈ రోజు మారిన రాజకీయ పరిణామాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు మొదలైన వాటి వల్ల మన విద్యా రంగం కంటే ఇతర విషయాలపైన దృష్టి పెడితే, మన సమయాన్ని వెచ్చిస్తే ఓట్లు ఎక్కువస్తాయనే ఆలోచన వచ్చి కూడా కొంత మంది ప్రజాప్రతినిధులు విద్యా రంగం పట్ల ఎక్కువ ఆసక్తి చూపడం లేదు. అందరని నేను అనను, ఎక్కువ మంది ఆసక్తి చూపించడం లేదని నేను చెప్పదలచుకున్నాను. అది వాస్తవం కూడా. సర్పంచ్ స్థాయి నుండి మొదలు పెడితే ఎమ్ఎల్ఏ కాని, ఎమ్ఎల్‌సి కాని, ఎమ్‌పిపి కాని వీళ్లందరిలో ఏ ఒక్కరైనా ఆ గ్రామ పాఠశాలపై ఆసక్తి చూపితే తప్పకుండా ఆ పాఠశాల బ్రహ్మాండంగా పని చేస్తుంది. దానికి అనేక కారణాలున్నాయి.

ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాలలో బ్రహ్మాండంగా పనిచేసేవి కొన్ని ఉన్నాయి. దానికి కారణం అక్కడున్న ఎమ్ఎల్ఏలో, ఎమ్ఎల్‌సిలో, జెడ్‌పిటిసిలో, ఎమ్‌పిపిలో, సర్పంచ్‌లో ఇంకెవరైనా హెడ్‌మాస్టరో, ఒక ఉపాధ్యాయుడో లేక అక్కడున్న ఆ ఊరికి సంబంధించిన వ్యక్తి అయి ఉంటే తప్పకుండా ఆ పాఠశాల బ్రహ్మాండంగా పని చేస్తుంది. నల్గొండ జిల్లా హెడ్‌క్వార్టర్‌లో బాలికల పాఠశాల ఉంది. అక్కడ 2వేల మంది బాలికలున్నారు. ఎలా ఉన్నారు? కిషన్ రెడ్డిగారి నియోజక వర్గంలో ఒక హైస్కూల్ ఉంది. అక్కడ 800మంది పిల్లలున్నారు. ఆ విధంగా ఎక్కడైతే కొంత చొరవ తీసుకుంటున్నారో, ఎమ్ఎల్ఏలు ముందుకు వచ్చి ఆ పాఠశాలను అభివృద్ధి చేయాలనుకుంటారో అక్కడ పాఠశాలలు బాగున్నాయి.

లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న అన్ని స్కూల్స్‌పై టోటల్‌గా ఎక్సర్‌సైజ్ చేసి అక్కడున్న అవసరాలు ఏమిటని వివరాలు సేకరించి తీసుకురావడం అంటే చాలా గొప్ప విషయం . ఆ రకంగా ప్రజా ప్రతినిధులము, అధికారులము, అందరం చొరవ తీసుకుంటేనే ఇప్పుడున్న విద్యావ్యవస్థను మనం గాడిలో పెట్టడానికి కాని, అభివృద్ధి చేసుకోవడానికి గాని, పటిష్టం చేయడానికి వీలు అవుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ఈ రోజు విద్యా వ్యవస్థను ఐదు భాగాలుగా చేశాము. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, డిగ్రీ కాలేజి, హయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ అని ఐదు భాగాలుగా సమాచారం ఇచ్చాము. ఏది కూడా దాచుకోవడానికి ప్రయత్నం చేయలేదు. ఇక్కడ నుండి ఏ రకంగా ముందుకు పోవాలని ఆలోచన చేసే క్రమంలో ఒకవైపు స్టేటస్ రిపోర్టు ఇస్తూనే కొన్ని సజెషన్సు కూడా ఇందులో ప్రపోజ్ చేశాము. ఈ రకంగా చేస్తే వ్యవస్థ కొంత బాగుపడుతుంది మనం ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉందని సభ్యులు తెలియచేయడం జరిగింది. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల పోరాటాల ఫలితంగా, అమరుల త్యాగాల ఫలితంగా కెసిఆర్‌గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. కెసిఆర్‌గారు కలలు కంటున్నారు. ఆ విధంగానే మనందరం ఆశిస్తున్నాము. నూతనంగా రాష్ట్రం ఏర్పడింది. భారతదేశంలోనే ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, బంగారు తెలంగాణగా రూపుదిద్దుకోవాలని కోరుకుంటున్నాము.

బంగారు తెలంగాణగా రూపు దిద్దుకోవాలంటే ముందుగా మానవ వనరుల అభివృద్ధిపై దృష్టి సారించకుండా, ఆ వైపు అడుగులు వేయకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఒకవైపు మన బిడ్డలు బడికి పోకుండా, ఒకవైపు మన బిడ్డలు ఇప్పటికీ కూడా బాల కార్మికులుగా పని చేస్తూ ఉంటే, పంట పొలాల్లో , బర్రెల వెంట, గొర్రెల వెంట తిరుగుతు ఉంటే బంగారు తెలంగాణ వస్తుందనుకుంటే కష్టము. అందుకే మనందరం బంగారు తెలంగాణ వైపు పయనిస్తూనే ఇంకొకవైపు మానవ వనరుల అభివృద్ధి పై కూడా ప్రత్యేక దృష్టి ప్రతి ఒక్కరం పెట్టినప్పుడే ఇది సాధ్యమవుతుందనే విషయాన్ని సభ్యులందరికీ తెలియ చేస్తున్నాను. అందుకే మేము కొన్ని ఇన్సెంటివ్స్ తీసుకుంటున్నాము. 2016-17 ఆర్థిక సంవత్సరానికి

సంబంధించి బడ్జెట్‌లో దాదాపు రూ. 10738 కోట్లు మొత్తం విద్యారంగానికి అంటే మా శాఖకు కేటాయించడం జరిగింది. దానిలో దాదాపు రూ.9044 కోట్లు నాన్ ప్లాన్‌కు పోయింది. మాకు మిగిలింది సుమారు రూ.1600కోట్లు మాత్రమే. ఆ రూ.1600కోట్లతో చిన్న చిన్న ఇంటర్‌వెన్షన్స్‌తో గ్యాప్స్ ఎక్కడున్నాయో వెతుక్కొని, బిల్డింగ్స్ ఎక్కడ లేవో తెలుసుకొని, డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు, టాయిలెట్సు ఇతరత్రా చిన్న చిన్న గ్యాప్స్‌ను పూర్తి చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ముందుగా ఇప్పుడున్న ఇన్‌స్టిట్యూషన్సు స్కూల్సు మొదలుకొని యూనివర్సిటీల వరకు ఉన్న ఎగ్జిస్టింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌ను స్టెబిలైజ్ చేసుకొని, స్ట్రెంగ్తెన్ చేసిన తరువాత కొత్త ఇన్‌స్టిట్యూట్స్ గురించి అభిప్రాయంతో ముందుకు వెళుతున్నామని తెలియ చేస్తున్నాను. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో, జిల్లా పరిషత్ స్కూల్స్, లోకల్‌బాడీస్కూల్స్ వీటన్నిటిలో బేసిక్ ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేయాలని వాటికి అవసరమైన నిధులు ఏ రకంగా మేము మొబిలైజ్ చేసుకోవాలని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుంటున్నాము. నేను మీకు ఒక నెలలోపల మొత్తం ఎమ్ఎల్ఏలందరికి మండల్ వైజ్ ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఒకటి తయారు చేసి మీకు ఇవ్వబోతున్నాము. మనరాష్ట్రంలోని ప్రతి మండలం యొక్క ఎడ్యుకేషనల్ ప్రొఫైల్ ఇస్తాము. ఆ మండలంలో ఎన్ని ప్రైమరీ స్కూల్సు ఉన్నాయి, ఎన్ని అప్పర్ ప్రైమరీ స్కూల్సు, ఎన్ని హైస్కూల్సు, ఎన్ని జూనియర్ కాలేజీలున్నాయి ఎన్ని ఇతర కళాశాలలున్నాయి అనే వివరాలు ఇవ్వబోతున్నాము.

**7.20 రా.** వాటికి ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి, అక్కడ ఉన్న స్టాఫ్ ఏమిటి? అక్కడున్న గ్యాప్స్ ఏమిటి అని మొత్తం ఇన్‌ఫర్మేషన్ మండలాల వారీగా ఇవ్వబోతున్నాము. అదే విధంగా డిస్ట్రిక్ట్ లెవల్‌లో ఒక ప్రొఫైల్ తయారుచేస్తున్నాము. మండల్ ఎడ్యుకేషనల్ ప్రొఫైల్ ఆధారంగా, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ప్రొఫైల్ ఆధారంగా ఎక్కడెక్కడైతే గ్యాప్స్ ఉన్నాయో, వాటిని ఫిల్‌చేయడానికి అవసరమైన మీ ఇంటర్వెన్షన్, గవర్నమెంట్ ఇంటర్వెన్షన్, ఫైనాన్షియల్ కాంట్రిబ్యూషన్స్‌ని మొబిలైజ్ చేసుకొని పర్‌ఫెక్ట్ యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నాము. ఎగ్జిస్టింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బేసిక్‌గా సిక్స్ ఫెసిలిటీస్‌ను క్రియేట్ చెయ్యాలని అనుకుంటున్నాము. సిక్స్ బేసిక్ ఫెసిలిటీస్‌ను ప్రతి స్కూల్‌లో ఉండే విధంగా చూడాలిని ప్రభుత్వ పరంగా ఆలోచిస్తున్నాము. మొట్టమొదట, బాయిస్ అండ్ గర్ల్స్‌కి సెపరేట్‌గా కంపల్‌సరీ టాయిలెట్స్ ఉండాలనేది మా మొదటి ప్రాధాన్యత. రెండవది, ప్రతి స్కూల్‌లో రన్నింగ్‌వాటర్ ఉండాలి. మూడవది, ప్రతి స్కూల్‌లో మిడ్ డే మీల్ ఇస్తున్నాము, కాని పిల్లలు ప్లేట్స్ కడుక్కోడానికి, చేతులు కడుక్కోడానికి బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ స్కూల్‌లో లేవు కాబట్టి థర్డ్ ప్రయారిటీ క్రింద బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ పెట్టాలి. మిడ్ డే మీల్ తిన్న పిల్లలకు, చేతులు, ప్లేట్లు కడుక్కోడానికి అక్కడ సదుపాయం కల్పించాలని థర్డ్‌కేటగిరీ కింద బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ పెట్టుకున్నాము. ఫోర్త్‌కేటగిరీ కింద ప్రతి స్కూల్‌కి, atleast, హైస్కూల్స్‌లో పవర్ సప్లై ఉండే విధంగా ఆలోచిస్తున్నాము. ప్రతి స్కూల్‌కి కాంపౌండ్‌వాల్ ఉండే విధంగా ఆలోచిస్తున్నాము. చివరికి కిచెన్ షెడ్స్ ప్రతి స్కూల్‌లో ఉండాలని, బేసిక్ ఫెసిలిటీస్‌ని ఐడెంటిఫై చేసి దీనికి యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని, మండల వారీగా ప్రొఫైల్ తయారుచేసుకొని, దానిని మీకిచ్చి మీ సహాయంతో, ప్రభుత్వ నిధులను జోడించి ఈ యాక్షన్ ప్లాన్‌ను వచ్చే సంవత్సరం ఇంప్లిమెంట్ చెయ్యాలని అనుకుంటున్నాము. ఎంత ఎర్లీగా వీలైతే అంత ఎర్లీగా, ప్రతి గవర్నమెంట్ స్కూల్‌లో ఈ సిక్స్ బేసిక్ ఫెసిలిటీస్ ఉండే విధంగా కమిట్‌మెంట్‌తో పనిచేస్తాము. అందుకు మీ సహకారం కావాలని కోరుతున్నాను. ప్రధానంగా ఇంకొక సమస్య పాఠశాలల్లో ఎదుర్కొంటున్నాము. మీకిచ్చిన స్టేటస్ రిపోర్ట్‌లో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న స్కూల్స్ ఉన్నాయి. పది మంది ఉన్న స్కూల్స్ ఉన్నాయి. ఇరవై మంది లోపల పిల్లలున్న స్కూల్స్ ఉన్నాయి. వీటిని ఏ రకంగా రేషనలైజేషన్ చెయ్యాలా అని చూస్తున్నాము. కొన్ని గ్రామ పంచాయతీలలో 5 -10 ప్రైమరీ స్కూల్స్ వరకూ ఉంటాయి. ఆ పది ప్రైమరీ స్కూల్స్‌లో సరిగ్గా ఎన్‌రోల్‌మెంట్ ఉండడం లేదు. ఆ పది ప్రైమరీ స్కూల్స్ ఒకే గ్రామ పంచాయతీలో, డిఫరెంట్ హ్యామ్‌లెట్స్, తండాలలో, ఆదివాసీ గూడాలలో, ఉండడం వల్ల స్టూడెంట్స్ డిస్ట్రిబ్యూట్ అవుతున్నారు. ప్రతి ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుంది, అక్కడ ఇద్దరి టీచర్లను ఇస్తున్నారు. ఒక టీచర్ స్కూల్‌కి వెళ్లి, ఇంకొక టీచర్ లీవ్‌లో ఉంటే ఆ రోజు ఆ స్కూల్‌మూతపడే పరిస్థితి వస్తుంది. అందుకని ఒక ఆలోచన చేస్తున్నాను. Atleast, ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో మూడు, నాలుగు ప్రైమరీ స్కూల్స్ ఉంటే, వాటిని ఒక ప్రైమరీ స్కూల్ క్రిందకి తీసుకొచ్చి, విద్యార్థులందరినీ ఒక దగ్గరకి తీసుకొచ్చి, ఆ నాలుగైదు స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లను ఒక దగ్గర పెడితే, ఒకటవ తరగతి నుండి అయిదవ తరగతి వరకూ ప్రైమరీ స్కూల్ ఉంటే, అయిదు నుండి ఆరుగురు టీచర్ల ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. ఒక టీచర్ లీవ్‌లో ఉన్నా మిగతా నలుగురు టీచర్లు స్కూల్‌కి వెళ్లి పాఠాలు చెప్పే అవకాశం ఉంటుంది కాబట్టి సరైన అడ్మినిస్ట్రేషన్ ఉంటుంది. సబ్జెక్ట్ వైజ్ టీచర్స్ ఉండాలనే ఆలోచన ఉంటుంది. స్కూల్స్ మూసి వేసే ప్రయత్నం చేస్తున్నారని ఎవరో మాట్లాడుతూ అన్నారు. స్కూల్స్

మూసి వేసే ప్రయత్నం కాదిది, స్కూల్స్‌ని సంరక్షించుకోవలసిన ఆలోచన అది అని మనవి చేస్తున్నాను. ఆ గ్రామంలో ఉన్న పిల్లలందరూ మన పాఠశాలలకే రావాలనే ఒక ఆలోచన తప్ప మరొకటి కాదు. ఆ ఎక్సర్‌సైజ్ చేసే ముందు, ఇప్పుడు మనం ఏర్పాటు చేయబోయే ప్రైమరీ స్కూల్స్, ఆ తండాకి గాని, ఆ ఆదివాసి గూడానికి, ఆ హ్యామ్‌లెట్స్‌కి ఎంత దూరంలో ఉన్నాయి, దానికి ట్రాన్స్‌పోర్టేషన్ ఎట్లా, అవసరం అనుకుంటే ప్రైమరీ స్కూల్స్‌ని మెర్జ్ చేసిన తరువాత ఒక పల్లె, ఒకటి, రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటే, ఆ పల్లె నుండి స్కూల్‌కి ప్రభుత్వమే ట్రాన్స్‌పోర్టేషన్ ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆర్‌టీసీ వాళ్లతో మాట్లాడి, స్కూల్ టైమింగ్స్‌కి అనుకూలంగా, ఆ హ్యామ్‌లెట్స్ నుండి, ఈ మెయిన్ గ్రామ పంచాయతీకి బస్సు వచ్చే విధంగా ఏర్పాటు చెయ్యాలని ఆలోచన చేస్తున్నాము. ఒక ప్రైమరీ స్కూల్‌లో అరవై నుండి డెబ్భై మంది పిల్లలు ఉన్నట్లయితే అయిదారు మంది టీచర్స్ అక్కడ ఉంటారు. అయిదారు మంది టీచర్స్ ఉంటే, ఆ పాఠశాలలు చక్కగా పనిచెయ్యడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు మనకు పదవ తరగతి వరకూ త్రీ టైర్ సిస్టమ్ ఉంది. ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ ఉన్నాయి. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఫంక్షనింగ్ ఆశించినంత విధంగా లేదు. ఎందుకంటే ఆరవ తరగతి, ఏడవ తరగతికి స్కూల్ అసిస్టెంట్స్ కావాలి. ఆ అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్స్‌ని మనం వెయ్యలేకపోతున్నాము కాబట్టి ఆ పిల్లలకు పాఠాలు చెప్పే వాళ్లు ఉండలేకపోతున్నారు. వాళ్లు నేర్చుకునే పరిస్థితి కూడా లేకపోతుంది. కాబట్టి అయిదవ తరగతి వరకూ ప్రైమరీ స్కూల్స్ గా కన్‌ఫైన్ చేసి, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ హైస్కూల్స్ గా పెట్టుకున్నట్లయితే, ఈ 6th to 7th సెక్షన్స్‌ని ఇప్పుడున్న హైస్కూల్స్‌కి అటాచ్ చేసినట్లయితే, ఇప్పుడున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతుంది. మనకు కొంత ఉపయోగంగా ఉంటుంది. మన పిల్లలకు మంచి విద్యను అందించడానికి వీలుగా ఉంటుందని తెలియజేస్తున్నాను. రేషనలైజేషన్ ఆఫ్ స్కూల్స్, రేషనలైజేషన్ ఆఫ్ టీచర్స్ చూసినప్పుడు మనకు ఎఫెక్టీవ్‌గా ఫలితం రావడానికి అవకాశం ఉంటుంది. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న స్కూల్స్‌ని, పది మంది లోపు ఉన్న స్కూల్స్‌ని కంటిన్యూ చేయడానికి ప్రభుత్వానికి, ఆ గ్రామంలో ఉన్న వారికి ప్రజలకు అది ఉపయోగకంగా ఉండడం లేదని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. విద్యా ప్రమాణాలను పెంచాలంటే ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచాలి. ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచాలంటే, కొన్ని ఇంటర్వెన్షన్స్ అవసరమని స్పష్టంగా చెప్పాము. ఇవ్వాళ మనకున్న గైడ్‌లైన్స్ ప్రకారం ఆర్‌టీఈ, యునిసెఫ్, యునెస్కో, లేబర్ యాక్ట్ గైడ్‌లైన్స్ ప్రకారం మన పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసుకోవాలంటే, ఫైవ్ ప్లస్ ఏజ్ ఉండాలి. అప్పుడు మాత్రమే వీలవుతుంది. ఇప్పుడు మారిన పరిస్థితులలో తల్లిదండ్రులు, త్రీ ప్లస్‌లోనే స్కూల్స్‌కి పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ వయసులో పిల్లవాడు ఒక ప్రైవేట్ స్కూల్‌లో ప్లే గ్రూప్‌లోనో, నర్సరీలోనో, ఎల్‌కేజీలోనో, యూకేజీలోనో జాయిన్ అవుతున్నాడు. ఫస్ట్ క్లాస్‌కి మళ్లీ ప్రభుత్వ స్కూల్‌కి రావాలి, అది కూడా తెలుగు మీడియం స్కూల్‌కి రావాలంటే తల్లిదండ్రులు పంపించడానికి ఇష్టపడడం లేదు. అలాంటి ప్లే స్కూల్ సిస్టమ్‌ను, ప్రీ స్కూల్ సిస్టమ్‌ను, నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతోపాటు ప్రైమరీ సెక్షన్స్‌ను కూడా మనం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఇంగ్లీష్ మీడియంకి క్రేజ్ ఎక్కువ అయ్యింది. కారణాలు ఏమైనప్పటికీ ఇంగ్లీష్ మీడియంలోనే తమ పిల్లలను చదివించాలని పేరెంట్స్ ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం ఉంది, ఉపాధ్యాయులు సరిగ్గా రావడం లేదు, అంతేకాకుండా, ఇంగ్లీష్ మీడియం చదివితే మా పిల్లలు యోగ్యులవుతారు, తొందరగా ఉద్యోగాలు వస్తాయి, ఆర్థిక భారమైనా పరవాలేదని, వ్యవసాయ కూలీలుగా ఉన్న వాళ్లు అందరూ ఈరోజు ప్రైవేట్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం చదివస్తున్నారు. అందుకే మనం కూడా తప్పకుండా ప్రీ స్కూల్ సిస్టిమ్‌ను ఇంట్రడ్యూస్ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ఇంట్రడ్యూస్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. వంశీచంద్ రెడ్డి గారు ఆ విధంగా మీరు అనుకుంటున్నారు కాని చెయ్యలేరని ఒక మాట చెప్పారు. యస్, అది మాకు తెలుసు. ఇప్పటికిప్పుడు ప్రీ స్కూలింగ్, ఇంగ్లీష్ మీడియంను ఇంట్రడ్యూస్ చేసే పరిస్థితిలో లేము. ట్రెయిన్డ్ టీచర్స్ లేరు. దానికి కూడా ఒక యాక్షన్ ప్లాన్ కావాలి. ముందుగా టీచర్స్‌ని ట్రెయిన్ చేసుకోవాలి, తరువాత రిక్రూట్ చేసుకోవాలి. అంగన్‌వాడీ సెంటర్లను మెర్జ్ చేసుకోవడమా, ప్రీ స్కూల్ అంతా కలసి పనిచేయడమా అనేవి ఆలోచించి తరువాత మనం యాక్షన్ ప్లాన్‌లో తయారు చేసుకోవచ్చని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ రంగంలో విద్య అందుబాటులో ఉండాలి అంటే, ప్రమాణాలు కలిగిన విద్య అందాలి అంటే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తోబాటు ప్రైమరీ స్కూల్స్ ఇంగ్లీష్‌మీడియంతో ఉండాలి, తరువాత హైస్కూల్స్‌లో కూడా ఇంగ్లీష్ మీడియంకు స్లోగా కన్వర్ట్ చేసుకుంటూ పోతుంటేనే మన స్కూల్స్ సర్వైవ్ అవుతాయనే విషయాన్ని ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నాను. ఆ ఆలోచనతో ప్రభుత్వం ఉందని

తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేజీ టు పీజీ అని ఒక ఆలోచన చేయడం జరిగింది.

7.30 రా. ప్రభుత్వ పాఠశాలల్లో పేదబిడ్డలు ఎక్కువ మంది చదువుకుంటున్నారు. వారికి సరైన విద్యను మనం అందించలేకపోతున్నాం. ఉచిత విద్య పేరిట ప్రమాణాలతో కూడిన విద్యను అందించలేకపోతున్నాం. ఈ పేద బిడ్డలు ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పిల్లలతో పోటీ పరీక్షలలో పోటీ పడలేకపోతున్నారు. కాబట్టి మన పేద పిల్లలకు కూడా ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలంటే కేజీ టు పీజీ విద్యను ఇంట్రడ్యూస్ చేయాలి, అది కూడా సిబియస్‌సి సిలబస్‌తోనే ఇంట్రడ్యూస్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించి టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. కానీ ఇప్పటి స్టేటస్ రిపోర్టు గమనిస్తే ఇప్పటికిప్పుడు ఇంట్రడ్యూస్ చేయడానికి వీలవుతుందా అని ఆలోచించాల్సి వస్తున్నది. మన ఆలోచనలతో పాఠశాలలను బలోపేతం చేసుకుంటూ మన ఆలోచనలకు తగినట్లుగా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకున్న తరువాతనే కేజీ టు పీజీ కూడా పకడ్బందీగా అమలు చేయడానికి వీలవుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. మిత్రులు రమేష్‌గారు మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ వరకు ఫస్ట్ కంపార్ట్‌మెంటు కింద హైస్కూల్ వరకు సెకండ్ కంపార్ట్‌మెంటు కింద జూనియర్ కళాశాలలను థర్డ్ కంపార్ట్‌మెంటు కింద డిగ్రీ కళాశాలలను నాలుగవ కంపార్ట్‌మెంటు కింద విభజిస్తే బాగుంటుందని చెప్పారు.

నూతన రాష్ట్రానికి సంబంధించిన విద్యా విషయంలో ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసే విషయంలో నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఒకవైపు మేం చేసే ప్రయత్నం చేస్తూనే ఎక్కడెక్కడైతే గ్యాప్స్ ఉన్నాయో వాటన్నింటిని బ్రిడ్జ్ చేసే ప్రయత్నం చేసుకుంటూనే నూతన విద్యా విధానం తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒకే రకంగా ఉండాలనే దాని గురించి ఒక కమిటీని ఏర్పాటుచేసి మూడు మాసాలలోనే వారి నుంచి నివేదిక తీసుకొని ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని ముందుకెళ్లాలని ఆలోచిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. మీకు వనరులు ముఖ్యం కాదు, అవసరమనుకుంటే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఉన్నదని అన్నారు. వాస్తవానికి I am very thankful to our Finance Minister Mr.Eatela Rajender Garu. వారికి విద్య మీద ఆసక్తి ఉన్నది. నాకు సహకరించాలనే ఆలోచన కూడా ఉన్నది. మమ్మల్ని ప్రపోజల్స్‌తో వస్తే అవసరానికనుగుణంగా వారు ఏమైనా చేయడానికి సర్ధంగా ఉన్నాం, మనందరం బడుగు, బలహీన వర్గాల నుంచి వచ్చాం, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకొని వచ్చాం కాబట్టి మన వంతు బాధ్యతగా మనం చేద్దామనే తపనతో ఆర్థిక శాఖ మంత్రిగారు ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నదని తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ బడ్జెట్ అలకేషన్ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఇప్పుడున్న ఇన్‌స్టిట్యూషన్‌లను స్ట్రెంగ్తెన్ చేయడానికి, స్టెబిలైజ్ చేయడానికి ఏం అవసరమున్నదో చెప్పండి అవసరమనుకుంటే వారి దగ్గర ఉన్న స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి కూడా ఇస్తానని చెప్పారు.

ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి గతంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌లో ఏ పని కావాలన్నా పైసలు ఖర్చు అవుతున్నాయి, సదరు బోర్డులో అవినీతి అక్రమాలు ఎక్కువగా ఉన్నాయనే విషయమై చర్చ జరిగేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌ను ప్రక్షాళనచేసి దాని ద్వారా ఎక్స్‌టెండ్ చేస్తున్న 22 రకాల సర్వీసెస్‌ను ఇప్పుడు ఆన్‌లైన్‌లో పెట్టడం జరిగింది. ఒక సర్టిఫికేట్ తీసుకోవడానికి గానీ, ఒక మెమో తీసుకోవడానికి గానీ ఇంకే రకమైన సర్టిఫికేట్ తీసుకోవడానికి గానీ ఏ ఒక్క విద్యార్థి కూడా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌కు రావలసిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో క్లిక్ చేసి ఏది కావాలన్నా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంకొక ముఖ్యమైన నిర్ణయాన్ని కూడా ఇంటర్మీడియట్‌లో తీసుకున్నాం.

గత సంవత్సరం దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు వారి ఆమోదం మేరకు మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ను ఫ్రీ ఎడ్యుకేషన్ చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో 20వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని తెలియజేస్తున్నాను. ఫ్రీ బుక్స్ ఇవ్వడంతోబాటు ఫీజు వసూలు చేయడం లేదు. ప్రభుత్వపరంగా 404 జూనియర్ కళాశాలలున్నాయి. ఈ 404 జూనియర్ కళాశాలలో కొత్తగా 2008 తరువాత 79 జూనియర్ కళాశాలలను మంజూరు చేశారు. 2008-14 వరకు 79 జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తే కేవలం 11 జూనియర్ కళాశాలలకు మాత్రం స్టాఫ్‌ను మంజూరు చేశారు. మిగతా 68 జూనియర్ కళాశాలలకు స్టాఫ్ శాంక్షన్ లేకపోవడం వల్ల వాటిల్లో కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరి సర్వీసెస్‌ను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం మొన్ననే కేబినెట్‌లో కూడా ఒక నిర్ణయం తీసుకున్నది. ఎక్కడైతే జూనియర్ కళాశాలలకు

ల్యాండు ఉండి బిల్డింగులు లేవో వాటన్నింటికి దాదాపుగా రూ.248 కోట్లు వెచ్చించి జూనియర్ కళాశాలల బిల్డింగుల నిర్మాణం మినిమం ఫెసిలిటీస్‌తో చేపట్టబోతున్నామని తెలియజేస్తున్నాను. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బ్రహ్మాండంగా ఉండే విధంగా మన పిల్లలు కార్పోరేట్ కళాశాలలతో పోటీపడే విధంగా తయారుచేయాలని ఆలోచిస్తున్నాము.

దేశంలో ఎక్కడా లేని విధంగా కార్పోరేట్ కళాశాలలన్నీ మన హైదరాబాదు నగరంలోనే ఉన్నాయి. వీటిని కూడా నియంత్రించే ప్రయత్నం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కార్పోరేట్ కళాశాలలకు ఎక్కడ కూడా అదనంగా అనుమతి ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. క్రిష్ణయ్య గారు మాట్లాడుతూ రెండు పేర్లతో ఉన్న కళాశాలలే మొత్తం డామినేట్ చేస్తున్నాయని చెప్పారు. అది వాస్తవం. I agree with his statement. కానీ మేం వాటిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నాము. సదరు కళాశాలల యాజమాన్యాలు కొత్త శాఖలకు మంజూరు కావాలనే ప్రతిపాదనలతో మా ముందుకు వస్తే మేం ఒప్పుకోలేదని తెలియజేస్తున్నాను. ఇంటర్మీడియట్ స్థాయిలో ఎక్కడ కూడా కరప్షన్‌కు అవకాశం లేకుండా, ఇర్రెగ్యులారిటీస్‌కు అవకాశం లేకుండా సర్వీసెస్ మొత్తం ఆన్‌లైన్ చేసి 404 జూనియర్ కళాశాలలను పటిష్టం చేస్తూ ముందుకు పోతున్నాం.

అదే విధంగా డిగ్రీ కళాశాలలకు సంబంధించి ఒక విచిత్రకరమైన పరిస్థితి ఉన్నది. మన తెలంగాణ రాష్ట్రంలో 130 డిగ్రీ కళాశాలలున్నాయి. వీటిల్లో 59 డిగ్రీ కళాశాలలకు ఈరోజు వరకు న్యాక్ అక్రెడేషన్ కొరకు అప్లై చేయడానికి కూడా అర్హత లేదు. అంటే సదరు డిగ్రీ కళాశాలలకు భవనాలు లేవు, సరిపడినంత సిబ్బంది లేరు. అక్రెడేషన్ కొరకు అప్లై చేయాలంటే సొంత భవనాలు, సరిపడినంత సిబ్బంది తప్పనిసరిగా ఉండాలి. ఇవన్నీ లేకపోవడం వల్ల న్యాక్ అక్గ్రెడేషన్ కొరకు పంపించి అనుమతులు పొందలేకపోయాము. 2008-14 వరకు మంజూరైన కళాశాలల్లో నుంచి 31 కళాశాలలకు ప్రతి కళాశాలకు రూ.2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా అదనంగా మా శాఖకు రూ.45 కోట్లు కేటాయించారు. వీటిని ఉపయోగించుకొని 31 డిగ్రీ కళాశాలలకు ఎక్కడైతే ల్యాండ్స్ అందుబాటులో ఉన్నాయో వాటికి ఈ సంవత్సరం పక్కా భవనాల కోసం మంజూరు ఇచ్చాం. వచ్చే ఆరు మాసాలలో ఈ 31 డిగ్రీ కళాశాలలకు కూడా సొంత భవనాలు ఉంటాయి. కొత్తగా మంజూరైన కళాశాలల్లో స్టాఫ్ రిక్రూట్‌మెంటుకి సంబంధించి స్టాఫ్‌ను మంజూరు చేయలేదు, అక్కడ కూడా కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. శాంక్షన్ పోస్టులు లేవు కానీ కాంట్రాక్టు లెక్చరర్లు మాత్రం ఉన్నారు. కాబట్టి పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. వారిని రెగ్యులరైజ్ చేయాలా వద్దా అనే మీమాంసలో ప్రభుత్వమున్నది. అది వీలైతుందో కాదో కూడా తెలియడం లేదని తెలియజేస్తున్నాను.

2008-14 మధ్య కాలంలో కొత్తగా మంజూరైన జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలకు కొత్తగా పోస్టులు క్రియేట్ చేస్తూ శాంక్షన్ తీసుకొని త్వరలోనే ఆ ఖాళీలన్నింటిని భర్తీ చేసేందుకు TSPSC ద్వారా ఆ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. 2008-14 మధ్య కాలంలో కొత్తగా 14 పాలిటెక్నిక్ కళాశాలలను మంజూరు చేశారు. వీటిల్లో కూడా స్టాఫ్ లేరు, సొంత భవనాలు లేవు. 2013-14లో బిల్డింగులు ఇచ్చారు కానీ స్టాఫ్‌ను మాత్రం రిక్రూట్ చేయలేదు. వీటికి కూడా స్టాఫ్ శాంక్షన్ తీసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ విద్యా వ్యవస్థ ఈ రకంగా ఉండటానికి అనేక రకాలు కారణాలు ఉన్నాయి. అవి ఏమిటంటే బిల్డింగులు లేకపోవడం, స్టాఫ్ లేకపోవడం, సరైన సూపర్‌విజన్ లేకపోవడం వల్లనో ఇలాంటి పరిస్థితి దాపురించిందని తెలియజేస్తున్నాను.

యూనివర్సిటీల పరిస్థితి ఇంకా చాలా అధ్వాన్నంగా ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో 11 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. నేను కేవలం విద్యాశాఖ కింద ఉన్న 11 విశ్వవిద్యాలయాలలో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాదాపుగా 2,758 శాంక్షన్ పోస్టులుంటే 1249 మంది మాత్రమే పని చేస్తున్నారు. 1500 వేకెన్సీలు ఉన్నాయి. దాదాపుగా రెండు దశాబ్దాల నుండి యూనివర్సిటీలలో నియామకాలు లేవు. ఆ నియామకాలు లేకపోవడం వల్ల రీసెర్చ్ లేదు, ఉత్సాహం లేదు, ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో 2018 సంవత్సరాంతానికి దాదాపుగా 80% ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు.

**7.40 రా.** మన ఖాద్రీ సాబ్‌గారు చెప్పినట్లుగా 2018వ సంవత్సరంలో సెంటినరి సెలబ్రేషన్స్ చేసుకోవాల్సిన ఉస్మాయానియా యూనివర్సిటిలో, 2018వ సంవత్సరం తరువాత ఈ ప్రొఫెసర్లందరూ రిటైర్ అయితే, ఉస్మానియా యూనివర్సిటి కూడా న్యాక్ అక్రెడేషన్ కోల్పేయే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. ఇంత బ్రహ్మాండంగా మన విద్యా వ్యవస్థ నడిచింది. మీ ముందర ఫ్యాక్ట్స్ పెట్టాలని ఈ స్టేటస్‌ని మీ ముందు ఉంచడం జరిగింది.

డా. జి.చిన్నారెడ్డి: (మైక్ లేకుండా) ఫ్యాకల్టిని రిక్రూట్ చేయాలి.

శ్రీ కడియం శ్రీహరి: చిన్నారెడ్డి గారు మీరు చెప్పింది నిజమే. ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్స్ ఏవిధంగా చేసుకోవాలని ఆలోచిస్తున్నాము. యూనివర్సిటీలను, వాటి అక్రిడేషన్స్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాము. We have alternative proposals and we have action plan with us. మేము ఈ విషయాలు తెలియకుండా లేము. ఈ రోజు ఉన్న పరిస్థితిని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు రెండు విషయాలు తెలియజేయాలని అనుకుంటున్నాను. వైస్ ఛాన్సలర్స్‌కి సంబంధించి, డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటికి సంబంధించిన యాక్ట్, ఆర్‌జేయుకెటి యాక్ట్‌లో సవరణలు తీసుకువచ్చినప్పుడు మేము ఈ యూనివర్సిటి పాలన వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం లేదని, యూనివర్సిటీలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఈ యూనివర్సిటీలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. అందుకే సవరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. త్వరలోనే వీసీ, ఛాన్సలర్స్ నియామకాలు చేపడతాము. యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తాము.

యూనివర్సిటీల్లో, జూనియర్ కళాశాలల్లో, డిగ్రి కళాశాలల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న వారి క్వాలిఫికేషన్స్ ఆధారంగా, వాళ్ల యొక్క రోస్టర్ పాయింట్స్ ఆధారంగా రెగ్యులరైజ్ చేయగా, మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్ ఇద్దామని చెప్పడం జరిగింది. త్వరలోనే టిఎస్‌పిఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తామని ఆ విషయంలో కూడా స్పష్టత ఇచ్చారు. ఒక వైపు బేసిక్ ఫెసిలిటీస్‌ని, మరోవైపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌ని ఇచ్చే ప్రయత్నం చేస్తూ, మూడో వైపు స్కూల్స్ నుంచి మొదలుకొని యూనివర్సిటి స్థాయి వరకు గల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇవన్నీ ఒకవైపు చేస్తూనే, ఇప్పుడున్న ఇన్‌స్టిట్యూట్‌లను బలోపేతం చేస్తూ, ఏరకమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు పోతే తెలంగాణ విద్యా వ్యవస్థ గాడిన పడుతుందా అని, పేద ప్రజలకు ఉపయోగపడుతుందా అనే ఆలోచనతో ముందుకు పోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గ్రామ స్థాయిలో ఉన్న సర్పంచ్ మొదలుకొని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ వరకు ఉన్న వారందరూ విద్యా వ్యవస్థకు సహకరించి, విద్యా వ్యవస్థను పట్టించుకోవాల్సిన అవసరం ఉన్నదని, మీ పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి మీ సహకారం కూడా అవసరం ఉన్నదని ఈ సభద్వారా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉపాధ్యాయ సంఘాలతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారిని పాజిటీవ్‌గా మోటివేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఆ ఉపాధ్యాయులతోనే మంచి ఫలితాలు సాధించవచ్చనే నమ్మకం నాకుంది. గౌరవ సభ్యులు కృష్ణయ్య గారు చెప్పిన విధంగా కేవలం 5-10 శాతం ఉపాధ్యాయులు ఉండవచ్చు. కానీ, వారిని కూడా ఏవిధంగా పాజిటివ్‌గా మోటివేట్ చేయాలి, ఏవిధంగా వాళ్లతో వర్క్ టేకప్ చేయాలనే ఆలోచనతో ఉన్నాను. ఉపాధ్యాయ సంఘాలు మాకొక అకడమిక్ క్యాలెండర్‌ని ఇస్తే, దాని ప్రకారం పని చేస్తామని వారు చెప్పడం జరిగింది. ఆ ఉపాధ్యాయులను మోటివేట్ చేసి, ప్రజల, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో, ప్రభుత్వ సహకారంతో విద్యా వ్యవస్థను మెరుగు పరుచుకునే ప్రయత్నం చేద్దాం. మన విద్యా విధానం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే ప్రయత్నం చేస్తూనే, వచ్చే రోజుల్లో మనం కంటెంప్లేట్ చేస్తున్న మార్పులన్నింటిని యాక్షన్ ప్లాన్ రూపంలో తయారు చేసుకొని, అవసరం అనుకుంటే మరొకసారి ఈ సభ ముందుకు యాక్షన్‌ప్లాన్‌ని తీసుకువచ్చి, మీ అందరి సమ్మతితో యాక్షన్ ప్లాన్‌ని ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. జై తెలంగాణ.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రి గారు యాక్షన్ ప్లాన్ ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పడం సంతోషకరం. నేను ప్రస్తావించిన రెండు, మూడు అంశాలపై గౌరవ మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వలేదు. ఆ విషయాలను మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తాను. 12 కార్పొరేట్ పాఠశాలలకు నోటీసులు ఇవ్వగా వారు ఏమి సమాధానం ఇచ్చారు? మీరేమి చర్యలు తీసుకున్నారు? ఆ 12 పాఠశాలలను ఆన్ రికార్డ్‌లో సభ ముందు పెడితే బాగుంటుంది. దాని ద్వారా అందరికి ఫ్యాక్ట్స్ తెలుస్తాయి. చాలా స్పష్టంగా 50శాతానికి పైగా లాభం పొందుతున్నారని స్పష్టంగా చెప్పినందున దానిపై చర్యలేమిటనే విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాల్సి ఉంది.

రెండోది, నేను "కొత్త గూడెం స్కూల్ ఆఫ్ మైన్స్" యొక్క విద్యార్థిని. కొత్త గూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్‌లో రెండు సంవత్సరాలు జియాలజీ కోర్సుని చేశాను. ఇక్కడ 390 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. ఈ విషయమై గౌరవ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితోకూడా మాట్లాడటం జరిగింది. ఇది గతంలో సింగరేణి కాలరీస్‌తో టైఅప్ అయి ఉండేది. కానీ, ఇప్పుడు కాకతీయ యూనివర్సిటికి అఫ్లియేట్ చేశారు. I do not know as to why the Government is not coming forward to declare it as a Mining University. దయచేసి అక్కడ ఉన్నటువంటి ఆ ప్రాంతంలో వారికి చదువుకునే అవెన్యూస్ ఉన్నాయి, మైనింగ్ ఇంజనీర్స్‌కి మంచి స్కోప్ ఉన్నది. ఆ ప్రాంతంలోని

కోల్ బెల్ట్ చాలా ఉన్నది. ఖనిజ సంపద కూడా రాష్ట్రంలో బాగుంది. ఈ రోజు జియాలజిస్ట్‌లకు మంచి డిమాండ్ ఉన్నది. కావున, ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితంగా ఆలోచన చేయాలి. కొత్తగూడెంలో స్కూల్ ఆఫ్ మైనింగ్ యూనివర్సిటీకి కావాల్సిన ల్యాండ్ ఉన్నది. కావాల్సిన ఫ్యాకల్టీని కూడా క్రియేట్ చేసుకునే ఆస్కారం ఉన్నది. దానికి సింగరేణి సంస్థ సపోర్ట్ కూడా ఉంటుంది.

గవర్నమెంట్ ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలలో పోస్టులన్నీ ఖాళీ అయ్యాయి. వాటిని భర్తీ చేయలేకపోతున్నారు. చాలా మంది ఫిలాంత్రఫిస్టులు ఆ రోజు పాఠశాలలు, కళాశాలలు పెట్టారు. ఎయిడెడ్ పోస్టుల ద్వారా మంచి పేరుగాంచిన పాఠశాలలు ఉన్నాయి. ఎయిడెడ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చే ఆస్కారం ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను. ఎయిడెడ్ పోస్టులను భర్తీ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని కూడా చెప్పాలని కోరుతున్నాను. మీరు ప్రస్తుతం ప్రకటించిన డిఎస్సీకి పాత పద్ధతిలో పరీక్ష పెడుతారా? ట్రాన్స్‌పరెన్సీ నిమిత్తం ఇంటర్వ్యూ అనే సిస్టమ్‌ని ట్రాన్స్‌పరెన్సీకోసం తగ్గించుకోవాల్సిన లేదా వదులుకోవాల్సిన అవసరం ఉన్నది. పాత పద్ధతిలో డిస్క్రిప్టివ్ విధానం ఉండగా, ప్రస్తుతం మీరు ఆబ్జెక్టివ్ విధానంలో కండక్ట్ చేస్తారనే ఆందోళన విద్యార్థులకు కలుగుతుంది. కావున, దీనిని కూడా క్లారిఫై చేయాలని కోరుతున్నాను. 2003వ సంవత్సరం డిఎస్సిలో చేరిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పద్ధతి అమలు చేయాలి. వారు నిజానికి 2003వ సంవత్సరం రిక్రూట్ అయినప్పటికి, అంతకు ముందే పరీక్షలు వ్రాశారు, పాసై ఉన్నారు. వారికి అప్పాయింట్‌మెంట్ లెటర్స్ లేటుగా ఇచ్చారు. పిఈటిల అప్‌గ్రెడేషన్, పిఆర్‌సి విషయాన్ని కూడా చూడాలని కోరుతున్నాను. యూనివర్సిటీల్లో ఉన్న ఫ్యాకల్టీ ఖాళీలను ఎప్పటిలోగా భర్తీచేస్తారనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. ఈ రోజు గైడ్ షిప్ తీసుకోవడానికి ప్రొఫెసర్స్‌కి ఎలిజిబిలిటీ పోతున్నది. దాని వల్ల అనేక మంది పిహెచ్‌డి సీకర్స్‌కు ఇబ్బంది కలుగుతున్నది. ఈ రోజు వారికి పిహెచ్‌డి అడ్మిషన్ వస్తేనే గానీ భవిష్యత్‌లో ఇంజనీరింగ్, ఇతర కళాశాలలను కాపాడుకునే పరిస్థితి ఉంటుంది. కావున, ఈ విషయాల్లో క్లారిటీ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, పాలసీ ఫ్రేమ్ వర్క్‌పై ప్రస్తుతం డిస్కషన్ జరుగుతోంది. ఇండివిడ్యువల్ ఇష్యూస్ లోకి వెళ్లి, డిమాండ్స్ మీద మాట్లాడినప్పుడు అడిగే ప్రశ్నలు ఇప్పుడు అడిగితే కొంత ఇబ్బందిగా ఉంటుంది. రేపు రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన స్టెప్స్ గురించి, యాక్షన్ ప్లాన్ ఏవిధంగా ఉండాలనే విషయం గురించి మాట్లాడుతున్నాము. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని, వాటిపై నియంత్రణ చేయడం లేదని, హైదరాబాద్ పట్టణంలో అధికంగా దోపిడి జరుగుతున్నట్లుగా మాట్లాడటం జరిగింది.

**7.50 రా.** దానిని నియంత్రణ చేయడానికి మా శాఖ పరంగా మేము చర్యలు తీసుకుంటున్నాము. ఏం చేయాలనే విషయమై ఒక యాక్షన్ ప్లాన్‌ను కూడా తయారు చేసుకున్నాము. దానికి తోడుగా హైదరాబాదు సిటీలో ఇంటర్నేషనల్ స్కూల్స్ పేరు మీద 12స్కూళ్లు పెద్దమొత్తంలో ఫీజు కలెక్ట్ చేస్తున్నాయి, డొనేషన్స్ కలెక్ట్ చేస్తున్నాయనే ఫిర్యాదులు మాకు అందినప్పుడు, మేము వాటిని ఇన్స్‌పెక్ట్ చేసి 12 స్కూళ్లకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆ స్కూళ్లు ఏవంటే షెరిక్ స్కూల్– కొండాపూర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ – నాచారం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ – కాజాగుడ, గ్లెడేల్ అకాడమీ సన్ సిటీ – రంగారెడ్డి, జాన్సన్ గ్రామర్ స్కూల్ హబ్సిగూడ, మెరీడియన్ స్కూల్ – , ఓక్రిడ్జ్ స్కూల్ – కాజాగూడా, శాంతా మీడియా ఇంటర్‌నేషనల్ స్కూల్ – శేర్‌లింగంపల్లి, సంగమిత్ర స్కూల్ – నిజాంపేట్, అభ్యుదయ హైస్కూల్ – గాంధీ నగర్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ – జూబ్లీహిల్స్, విద్యారణ్య హైస్కూల్ – ఆపోజిట్ టు సెక్రటేరియట్. ఈ 12 ఇంటర్‌నేషనల్ స్కూళ్లకు నోటీసులు ఇచ్చాము, రిప్లైస్ వచ్చాయి, త్వరలోనే వాళ్లపై యాక్షన్ తీసుకుంటాము, రిప్లైస్ ఆధారంగా మా వాళ్లు అలైన్ చేస్తున్నారు. నేను అసెంబ్లీ సమావేశాల వలన వివరంగా చూడలేదు. వాళ్లు గనుక రూల్స్‌కి వ్యతిరేకంగా, నార్మ్స్‌కి వ్యతిరేకంగా వారి యాక్టివిటీ ఉన్నట్లైతే తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, ఫీజులు నియంత్రించే కార్యక్రమం కూడా చేస్తున్నాము. ఈ విద్యా సంవత్సరంలో తప్పకుండా మా విద్యాశాఖ ఏ రకమైన చర్యలు తీసుకున్నది, దాని ఎఫెక్ట్ ఏ విధంగా ఉంటుందనేది మీరు చూస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, ఈ రాష్ట్ర అభివృద్ధికి బాగా ఉపయోగపడే విద్యారంగంపై విస్తృత చర్చకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, కొన్ని మౌలికమైన ప్రశ్నలు అడుగుతాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యా రంగానికి సంబంధించి ప్రధానమైన హామీని ఇచ్చారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి మంత్రి గారు సవివరంగా సమాధానం చెప్తారేమో అని ఎదురు చూస్తూ ఉన్నాను. కానీ దానికి సంబంధించి ప్రభుత్వం నుండి ఆశించినంత మేరకు సమాధానం

రాలేదని నేను భావిస్తున్నాను. ఉదాహరణకు రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉన్న సహజ వనరులతోబాటు, మానవ వనరుల అభివృద్ధి కూడా పెద్ద ఎత్తున చేసుకుంటే తప్పా రాష్ట్రం ముందుకు పోలేదు కాబట్టి, రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అది కూడా కేజీ నుండి పీజీ వరకు సిబిఎస్ సిలబస్‌తో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ఒక్కొక్క మండలంలో 5 నుండి 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని వారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే మానవ వనరులతోబాటు సహజ వనరులు రాష్ట్ర అభివృద్ధి కోసం మేము చెప్పిన లెక్కల ప్రకారం రూ.1,60,000కోట్ల నుండి రూ.2,00,000 వరకు పెట్టుబడుల కోసం లెక్కలు చూపిస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్న సందర్భంలో కేవలం జల వనరులకు సంబంధించి రూ.1,50,000కోట్ల వరకు లెక్కలు చెప్పారు. మరి మానవ వనరులకు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించి అంతే ప్రత్యేకం, అంతే అవసరం ఉంది. దీనికి సంబంధించి గత ప్రభుత్వాలు ఏం చేశారని మీరు అడగవచ్చు, దానికి కూడా నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. నూతనంగా రాష్ట్రం ఏర్పడితే పెద్ద ఎత్తున వనరులు అందుబాటులోకి వస్తాయి, ఆ వనరులతో అన్ని పనులు చేసుకోవచ్చు అనే ఆలోచనతోనే కొత్త రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. ఈ సందర్భంలో ఉమ్మడి రాష్ట్ర లెక్కలతో పోల్చుకోకుండా ఇప్పుడు ఉన్న సహజ వనరులతోబాటు మానవ వనరులు ఖర్చు పెడుతున్నది ఎంత అనేది చూసుకుంటే అప్పుడు మనం వేసుకున్న పునాదులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది తెలుస్తుంది. వారు చెప్తున్న లెక్కల ప్రకారం ఇప్పుడు ఉన్న సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లను 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చేస్తామన్నారు. ఒక్కొక్క రెసిడెన్షియల్ స్కూలు కట్టడానికి రూ.15కోట్లు ఖర్చు అవుతోంది. మరి ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ కట్టాలంటే ఇదే ఖర్చుతో లెక్క వేస్తే ఒక్కొక్క స్కూలుకు రూ.20కోట్లు ఖర్చు అవుతున్నట్టుగా అంచనాలు తెలుస్తున్నాయి. అంటే ఒక మండలానికి 5 నుండి 6 గ్రామాలు కలిపి ఒక పాఠశాల నిర్మిస్తే దాదాపు ఒక మండలంలో 5 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. మనకు ఉన్న 459 మండలాల్లో 5 గురుకుల పాఠశాలలు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏర్పాటు చేసుకుంటే రూ.100కోట్లు అవసరం అవుతుంది. అటువంటిది 459 మండలాల్లోనూ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసుకోవాలంటే దాదాపు రూ.45900కోట్ల నిధుల అవసరం ఉంది. విద్యా రంగానికి రూ.10,600కోట్లు మాత్రమే కేటాయించారు, అందులో నాన్ ప్లాన్ ఖర్చుల క్రింద రూ.9వేల కోట్లు పోతోంది, మా దగ్గర ఉన్నది రూ.600కోట్లే అని మన మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో కేవలం రూ.16వందల కోట్లే కేటాయించుకుంటే రూ.45900కోట్లకు ఎప్పటికి చేరుకోగలం అనే ఒక టార్గెట్ పెట్టుకుంటే, అంటే ఈ సంవత్సరమే అన్ని మండలాల్లో పాఠశాలలు నిర్మించాలని నేను అనడంలేదు.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, ఇంత మంచి ఉద్దేశంతో తెలంగాణ యావత్ ప్రజానీకానికీ మంచి విద్యను ఇవ్వాలని మంచి ఆలోచనతో నిర్ణయం తీసుకుంటే ఏం లెక్కలు వేస్తున్నారు, అవి లెక్కలేనా? పద్దేనా? కేజీ నుండి పీజీ అంటే ఆకాశం నుండి ఊడి పడదని ముఖ్యమంత్రి గారు మాకు చెప్పారు. కేజీ నుండి పీజీ అంటే మొత్తం ప్రైవేటు సూళ్లు అన్నీ మూసేసి కొత్త స్కూళ్లు వస్తాయని, కొత్త భవనాలు వస్తాయని చెప్పలేదు. మీరు అనుభవం కలిగిన వారు, ప్రతిపక్ష పార్టీలో గొప్ప పదవి ఉన్నవారు కాబట్టి, అణగారిన వర్గాలకు చదువు అందించాలనే గొప్ప సంకల్పం తీసుకున్నందుకు ప్రభుత్వానికి మంచి సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయండి తప్పా, దారి తప్పించే ప్రయత్నం చేయకండని తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క : అధ్యక్షా, నేను ఎక్కడా తప్పు మాట్లాడలేదు. కేవలం వారు ఇచ్చిన పుస్తకంలో వారు ఇచ్చిన సంఖ్యను మాత్రమే తమరి ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. లెక్కలు తప్పని మేము ప్రూవ్ చేస్తే మీరు ఇచ్చిన పుస్తకం తప్పని భావించినట్టే.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అభ్యంతరం)

మీరు ఇచ్చిన పుస్తకాన్ని మీర్ డిస్‌ప్యూట్ చేస్తే చెప్పలేను. అధ్యక్షా, నేను ఇప్పటికి కూడా చాలా స్పష్టంగా చెప్తాను, మీరు ఇచ్చిన పుస్తకంలోని లెక్కలే నేను చెబుతున్నాను. దానితోబాటు, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌లో కొన్ని అమెండ్‌మెంట్ల కోసం మీరు ప్రపోజ్ చేస్తున్నారు. దానిని కూడా మేము వ్యతిరేకిస్తున్నాము. 25శాతం పేద బలహీన వర్గాల విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడం కోసం యుపిఏ ప్రభుత్వం సోనియా గాంధీ గారి నాయకత్వంలో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను పార్లమెంట్ తీసుకొచ్చింది. ఆ 25శాతం పాఠశాలలకు పంపిస్తే దాదాపు రూ.218కోట్లు రాష్ట్ర ప్రభుత్వం . . .

(మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ : చర్చ అంతా ముగిసింది, ఇది క్లారిఫికేషన్ల సమయం, క్లారిఫికేషన్లు ఏ విధంగా ఉంటాయో మీకు అవగాహన ఉంది. మళ్లీ మీరు సబ్జెక్ట్ మొత్తంలోకి పోతున్నారు. స్ట్రెయిట్‌గా ప్రశ్న అడగండి.

శ్రీ మల్లు బట్టి విక్రమార్క : అధ్యక్షా,25శాతం అమలు చేయడానికి రూ.218కోట్ల భారం పడుతుంది కాబట్టి, మేము చేయలేము, దానిని అమెండ్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్టుగా అర్ధమవుతోంది.

8.00 రా. భారత పార్లమెంటు తీసుకు వచ్చిన రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టిఇ) యాక్ట్‌ని యథాతథంగా రాష్ట్రం అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలకి అంతిమంగా మానవ వనరులకి పెద్ద ఎత్తున ఉపయోగం ఉంటుంది, కనుక దయచేసి దానిలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దని, ఒకవేళ అటువంటి ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. క్రిష్ణయ్య : అధ్యక్షా, మంత్రి గారు అనేక విషయాలపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే విషయంలో చాలా సూచనలు చేశారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థను కంట్రోలు చేయడానికి కొన్ని స్టెప్స్ తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రధానంగా ఫీజు స్ట్రక్చరుపై అసెంబ్లీలో చట్టం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే జీ.ఓ.లపై స్టే తెచ్చి, దానిని కంటిన్యూ చేస్తారు. అసెంబ్లీలో పకడ్బందీగా చట్టం తీసుకు వచ్చినట్లైతే బాగుంటుంది. రెండవ విషయం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాల్లో, జీతాల విషయంలో, విద్యార్థుల సంఖ్య, సిలబస్‌కు సంబంధించిన విషయాల్లో స్కూళ్ల వారిని పట్టుబిగించి, వాళ్ల స్వేచ్ఛకు సంకెళ్లు వేయకుంటే, వారు హద్దుపద్దూ లేకుండా పోతున్నారు. ఆ విషయంపై కార్పొరేటు స్కూళ్లకు, కాలేజీలకు పకడ్బందీ చర్యలు అనుమతులు ఆపేశారు. కానీ ఇప్పుడున్న సిస్టమ్‌ని ఇంకా నిరోధించి షరతులు విధించాలి. మైనారిటీ సోదరులకు మొన్న ముఖ్య మంత్రి గారు 70 పాఠశాలలను మంజూరు చేశారు. మంచి పని చేశారు. వారి విద్యను ప్రోత్సహించాలి. కానీ సోషల్‌వెల్ఫేర్ స్కూళ్లు, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జనాభా ప్రకారం పెంచవలసిన అవసరం ఉంది. వీటిని డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. కనుక మైనారిటీ సోదరులకు 70 పాఠశాలలు ఏవైతే మంజూరు చేశారో అదే విధంగా, బిసిలకు, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు, ఆ విద్యా విధానం ద్వారానే కొత్త పాఠశాలలను పెట్టాలని, ఈ విషయమై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడున్న స్కూళ్లలో మంచి ఫలితాలు వస్తున్నందున వాటిని డిగ్రీ వరకు అప్‌గ్రేడ్ చేయాలి. అక్కడ చదివిన వారందరూ సివిల్స్ వరకు వెళుతున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యేందుకు మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ వస్తుంది. మానవ వనరులు మంచిగా అభివృద్ధి చెందుతాయి. వాటిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పరంగా దీనిపై కూడా నిర్దిష్టమైన ప్రకటన జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): మీ ద్వారా ఉప ముఖ్య మంత్రి గారికి ఒక చిన్న విషయం తెలియచేస్తాను. జుక్కల్ నియోజక వర్గంలో 5 మండలాలున్నాయి. 4 మండల కేంద్రాల్లో జూనియర్ కాలేజీలున్నాయి. నిజాంసాగర్ మండలంలో జూనియర్ కాలేజీ లేదు. గతంలో 5 సంవత్సరాలు నేను ప్రయత్నం చేసినా శాంక్షన్ సాధించలేకపోయాను. ఉప ముఖ్య మంత్రిగారు ఏమంటున్నారంటే, ఉన్న కాలేజీలను పటిష్ట పరుస్తాము, కొత్త కాలేజీలకు శ్యాంక్షన్ ఇవ్వమని అంటున్నారు. ఉన్న కాలేజీలను పటిష్ట పరచడం చాలా సంతోషకరమైన విషయం, కానీ కాలేజీని మంజూరు చేయడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. జుక్కల్ నియోజక వర్గం మహారాష్ట్ర, కర్ణాటక బార్డర్‌లో ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మా ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్న విధంగా మీరు నా నియోజక వర్గంలో కొన్ని ప్రత్యేకమైన శ్యాంక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇంటర్మీడియట్‌లో బాలికలు, బాలుర కంటే ఎక్కువగా చదువుతున్నారు. మహిళా డిగ్రీ కాలేజీ ఈ నియోజక వర్గం హెడ్‌క్వార్టర్స్‌లో ఒకటి, మద్నూర్‌లో ఒక పాలిటెక్నిక్ కాలేజీ, పిట్లంలో ఒక డిగ్రీ కాలేజీ, బిచుకుందాలో పి.జి. కాలేజీల కోసం శ్యాంక్షన్స్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు : అధ్యక్షా, యాక్షన్ ప్లాన్ ప్రోగ్రామ్ గురించి మంత్రి గారు చక్కటి వివరణ ఇచ్చారు. ఆ పాయింట్లను వచ్చే ప్లాన్‌లో పాఠశాలల్లో అమలు చేస్తామని చెప్పారు. ఈ విషయం సంతోషకరమైనప్పటికీ, జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు లెక్చరర్లు పని చేస్తున్నారు. కొన్ని కాలేజీల్లో కొన్ని పోస్టులు మంజూరు కాలేదు. వాటిని మంజూరు చేసి క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించే విధంగా ఆలోచన చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, నా నియోజక వర్గంలో వెంకటాపురం మండలంలో కాలేజీ లేదు. గతంలో 15 సంవత్సరాల క్రితం మంజూరైన కాలేజీ ఖమ్మం జిల్లాలోని శాంతినగర్‌కి మార్చారు. తక్షణం జూనియర్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కావాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, నాలుగు గంటల చర్చల తరువాత మనకు వచ్చిన సారాంశమేమంటే, సిబ్బంది కొరత, మౌలిక

వసతుల కారణంగా అందరూ ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఈ విషయంపై మంత్రి గారు ఆలోచించాలి. గ్రామ పంచాయతీల్లో పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ఆలోచన చేసి, అవసరమైతే మారుమూల గిరిజన ప్రాంతాలకు ఆర్‌టిసి బస్సుల ద్వారా విద్యార్థులను పాఠశాలలకు చేరుస్తామంటున్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ పరిధిలో 7-8 తాండాలుంటాయి. కానీ బస్సు వచ్చే దారి లేదు. ఆ పాఠశాల పరిధిలో గ్రామ పంచాయతీలో ప్రభుత్వానికి సంబంధించిన పాఠశాల బస్సుంటేనే తప్ప, వీలు పడదు, కనుక ఈ విషయాన్ని ఆలోచన చేయమని కోరుతున్నాను. మా దేవరకొండలో ఎమ్‌కెఆర్ డిగ్రీ కళాశాలకు చాలా చరిత్ర ఉంది. ఒక గొప్ప వ్యక్తి కళాశాల కోసం స్థలం ఇచ్చాడు దానిలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్టాఫ్ కొరత ఉంది, గతంలో తమరికొక రెకమెండేషన్ ఇచ్చాను. ఈ పోస్టులను మంజూరు చేయాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి): అధ్యక్షా, సాంకేతిక విద్యకు సంబంధించి మాట్లాడతాను. ముఖ్యమంత్రి గారు సభలో లేరు నిన్న మరియు 21వ తేదీనాడు ఫీ రీఇంబర్స్‌మెంటు మొత్తాన్ని ఏప్రిల్ మాసం చివరాంతానికి జీరో చేస్తామన్న మాట చెప్పినందుకు నేను మా పార్టీ పక్షాన అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలు నాణ్యమైన విద్యను ఇవ్వాలంటే, ఆ కళాశాలలోని అధ్యాపకులకు జీతాలు సమయానికి ఇస్తేనే తప్ప గ్రామీణ విద్యార్థులకు మంచి విద్యా బోధనను ఇచ్చే అవకాశం ఉండదని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నందుకు నేను అభినందిస్తున్నాను. ఆ కాలేజీలను అభివృద్ధి పరచాలి. ఎందుకంటే ఎమ్‌సెట్ విద్యావిధానంలో ఇతర రాష్ట్ర విద్యార్థులకు పరీక్ష వ్రాయడానికి ఇప్పుడు అర్హత లేదు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్లు మన రాష్ట్రంలో ఇప్పుడు అమలులో ఉన్నాయి. వాటిని రిలాక్స్ చేసి కౌన్సిలింగ్ కోటాలో ఇతర రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పిస్తే తక్కువ ఫీజుతో రూ.35వేలకు మన కాలేజీల్లో చదివే అవకాశం ఉంటుంది. దాని మూలంగా మన కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగి, నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

**8.10 రా.** శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని అశ్వారావ్‌పేట నియోజక వర్గం ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్నది. నా నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలప్పుడు ఆరు మండలాలు ఉండేవి. ఈ రోజున రెండు మండలాలు ఆంధ్రకు వెళ్లాయి. రెండు మండలాల్లో కూడా జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఉన్నటువంటి రెండు కళాశాలను ఆంధ్రకు వెళ్లడం వలన నా నియోజకవర్గంలోని హెడ్‌క్వాటర్లలో డిగ్రీ కళాశాల లేదు. ఉన్న నాలుగు మండలాల్లో రెండు మండలాల్లోనే జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఒక్కొక్క కళాశాల మండలానికి 100కిలోమీటర్ల దూరం ఉన్నది. కాబట్టి దయచేసి గౌరవ మంత్రివర్యులు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులకు ఆ ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు ఉన్నారు. వారు ప్రక్క మండలాల్లో కాలేజీలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ, వారి మండలంలో మాత్రం కాలేజీ నిర్మాణం చేపట్టలేదు. తప్పనిసరిగా నా నియోజకవర్గంలో కాలేజీలను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: ఈ స్టేటస్ రిపోర్ట్‌పై ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ముందుకు ఏ రకంగా వెళ్లాలో గౌరవ సభ్యులను వారి సలహాలను సూచనలను అడిగాను. స్టేటస్ రిపోర్ట్‌పైన విమర్శ చేయడానికి ఏమి ఉండదు. ఇది విమర్శ చేసుకునే రిపోర్ట్ కాదు. డిమాండ్స్ మీద మీరు మాట్లాడండి. ప్రభుత్వం ఈ రకంగా చేయవలసి ఉండే, కానీ చేయలేదని చెప్పండి. కానీ, స్టేటస్ రిపోర్ట్ మీద మీ సలహాలు సూచనలు అడిగినప్పుడు వాస్తవ పరిస్థితి ఇది అయినప్పుడు ఈ రకంగా అందరం కలసి ముందుకు పోతే బాగుంటుంది. మేము ఈ రకంగా సహకరిస్తామని చెప్పవలసింది పోయి రాజకీయ విమర్శలు చేయడం సరైంది కాదు. ప్రధానంగా భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, మీరు గురుకుల పాఠశాలలను స్థాపిస్తామని చెప్పారు. మండలానికి 5 చొప్పున చేస్తామని చెప్పారు. బడ్జెట్‌లో ఆ రకమైన ప్రొవిజన్ లేదని చెప్పారు. కానీ 2016-2017 విద్యాసంవత్సరంలో మైనారిటీ విద్యార్థుల కొరకు 70 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఇంగ్లీషు మీడియంలో ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నాము. ఆ మేరకు ఉత్తర్వులు కూడా ఇచ్చాము. స్థలాలను కూడా గుర్తించడం జరిగింది. ఈ విద్యాసంవత్సరం నుంచి 70 కళాశాలలు పని చేస్తాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా ఆర్‌టిఇని మీరు అమలు చేయడం లేదని చెప్పారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకపోవడానికి రాష్ట్రానికి కొన్ని రిజర్వేషన్లు ఉన్నాయి. ఆర్‌టిఇని కనుక అమలు చేస్తే కొన్ని లాభాలు, కొన్ని నష్టాలు ఉన్నాయి. ఆ వివరాలల్లోకి వెళ్లాము. వెళ్లిన తర్వాతనే కేంద్రప్రభుత్వానికి వివరణ కోరుతూ లేక రాశాము. కేంద్రప్రభుత్వం కూడా దీనిపైన సమీక్ష చేయాలని ఆలోచన ఉన్నది. దేశంలో సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు కూడా దీన్ని అమలు చేయడం లేదు. ఏ రాష్ట్రం కూడా వంద శాతం ఆర్‌టిఇని అమలు చేయడం లేదనే విషయాన్ని మీ ద్వారా

గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను. క్రిష్ణయ్య గారు మాట్లాడుతూ, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ వాళ్లకు కూడా అడిషనల్‌గా రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తే బాగుంటుందని అడిగారు. అవి డిగ్రీ స్థాయిలో కూడా చేస్తే బాగుంటుందని అన్నారు. ఇప్పటికే మూడు మహిళా డిగ్రీ కళాశాలలు ఇచ్చాము. మూడు కూడా రెసిడెన్షియల్ స్థాయిలో పనిచేయాలని ముఖ్యమంత్రిగారు ఒకటి గద్వేల్‌లో, ఒకటి వరంగల్‌లో, మరొకటి జడ్చర్లలో మూడు డిగ్రీ కళాశాలను ఇప్పటికే మంజూరు చేయడం జరిగింది. అవి మూడు కూడా రెసిడెన్షియల్ సిస్టమ్‌లోనే పని చేస్తున్నాయని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రేపటి విద్యా సంవత్సరంలో సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్‌వెల్ఫేర్‌లో అదే విధంగా బిసి వెల్ఫేర్ లో ఎస్‌సిపిని, టిఎస్‌పిని ఉపయోగించుకొని మరికొన్ని కొత్తరెసిడెన్షియల్‌స్కూల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో చాలా మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. వాళ్లకు శ్యాంక్షన్ పోస్టులు లేవు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ప్రభుత్వ పరంగా ఒక పాలసీ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంటుంది. చేయగలుగుతామా లేదా సర్వీసు రూల్స్ ఒప్పుకుంటాయా లేదా అన్నది కూడా ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. ఎక్కడైతే శ్యాంక్షన్ పోస్టులు ఉన్నాయో వాటికి అగైనెస్ట్‌గా ఎవరైతే కాంట్రాక్టు లెక్చరర్స్ పని చేస్తున్నారో కావలసిన క్వాలిఫికేషన్ ఉండి రోస్టర్ పాయింట్సు ఫాలో అవుతున్నారో వాళ్ల సర్వీసును రెగ్యులరైజ్ చేయడానికి ఇది వరకే ఒక జి.వోను విడుదల చేశాము. శ్యాంక్షన్ పోస్టులు లేని దగ్గర పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఏమి చేయాలని ప్రభుత్వం పరిశీలనలో ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

సున్నం రాజయ్యగారు వెంకటాపురంలో ఒక జూనియర్ కళాశాల కావాలని, ఒక డిగ్రీ కళాశాల కావాలని కోరడమైనది. అదే విధంగా రవీంద్రకుమార్ గారు దూరంగా ఉన్న తండాల గురించి కూడా మీరు ఆలోచన చేయండని చెప్పారు. ఏ రకమైన రవాణా సౌకర్యం లేనప్పుడు ఆ తండాలలోని విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. రేషనలైజేషన్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులకు కానీ, ప్రజలకు నష్టం కలిగే విధంగా చేయకూడదని మేము ఆలోచనతో ఉన్నాము. ఆ కాస్త మంది పిల్లలకు కూడా విద్యను దూరం చేయకూడదని ఆలోచిస్తున్నాము. అన్ని జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న మేరకే రేషనలైజేషన్ ఆఫ్ స్కూల్స్ చేస్తామని అదే విధంగా ఎమ్‌కెఆర్ డిగ్రీ కాలేజ్ నాకు తెలిసి ఇది మునగాల కొండల్‌రావ్ డిగ్రీ కాలేజి, మీరు ఎమ్‌కెఆర్ అన్నారు నాకు ఆ పేరు కూడా గుర్తు ఉన్నది. ఈ కాలేజీలో కొన్ని వసతులు కావాలన్నారు. మీకు వాటి కోసం నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేస్తాను. తాటి వెంకటేశ్వర్లు, రామ్మోహన్ రెడ్డిగార్లు, ఫీ రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడారు. ఏప్రిల్ చివరి వరకు ముఖ్యమంత్రిగారు ఆ ఫీజ్ క్లియర్ చేస్తామని చెప్పారు. మీరు ఒక సూచన ఇచ్చారు. వేరే రాష్ట్రాల విద్యార్థులను కూడా మన దగ్గర చదువుకోవడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని చెప్పారు. ఇది చాలా మంచి సూచన మేము పర్యవేక్షిస్తాము. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. తాటివెంకటేశ్వర్లు గారు వారి నియోజకవర్గంలో డిగ్రీ కాలేజి లేదని అన్నారు. రెండు మండలాల్లో జూనియర్ కళాశాలలు లేవని చెప్పారు. ఇవన్నీ కూడా ప్రభుత్వ పరంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటాము. షిండే గారు కూడా జూనియర్ కాలేజీలను కావాలన్నారు. ఇవన్నీ కొత్తగా జూనియర్ కళాశాలు, డిగ్రీ కళాశాలలు నిర్మించే విషయం కాకుండా మనమందరం కలసి నూతన రాష్ట్రంలో తెలంగాణలో పేద విద్యార్థులందరికి విద్యను అందుబాటులోకి తీసుకొని రావడమే కాకుండా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే ప్రయత్నం చేస్తూ విద్యావ్యవస్థను మెరుగు పరచుకోవలసిన అవసరం, కాపాడుకోవలసిన అవసరం, పటిష్టపరచుకోవలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకొని వస్తూ దయచేసి అందరూ కూడా సహకరించడానికి ముందుకు రావలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet at 11AM tomorrow

(The House then adjourned at 8.20 PM., to meet again at 11am on Thursday, the 31st day of March, 2016)

**“Published under Rule 350 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**